



# గ్రామ ప్రయాణం

ప్రభువైన యేసు ప్రేమ, ఆయన సందేశాన్ని ఏవిధంగా పంచుకోవాలో తెలుసుకోండి

DIGNITY

www.dignityonline.org.uk

**గ్రామ ప్రయాణం**

డిగ్నిటీ తర్ఫీదు పాఠ్యక్రమం

**గ్రామ ప్రయాణం**

రెండవ ముద్రణ, 2023

తెలుగు

**కాపీరైట్, చట్టపరమైన ప్రకటనలు (రెండవ ముద్రణ, డిసెంబర్ 2023)**

ఈ సమాచారం అంతటా ఫుట్‌నోట్ లో ప్రస్తావించబడిన భాగాలు మినహాయించి ఈ రచన పూర్తిగా కాపీరైట్ © డిగ్నిటీ 2023 చెయ్యబడింది.

ఈ ముద్రణలో ఉన్న ఆరంభ రచనలన్నిటిపై ఈ కాపీరైటును ప్రత్యేకింపు లేకుండా అమలు చేసే హక్కును రచయితలు కలిగి ఉన్నారు. ఈ రచన పూర్తిగా పునరుత్పత్తి చెయ్యబడవచ్చు, డిగ్నిటీ (వరల్డ్ వైడ),ఎ కంపెనీ లిమిటెడ్ బై గ్యారెంటీ,ఇంగ్లండ్,  వేల్స్ లో రిజిస్టర్ చేయబడ్డ నం. 6394480. రిజిస్టర్డ్ ఛారిటీ నం. 1122656 ద్వారా పంపిణీ చేయబడవచ్చు.

వ్యక్తులు తమ స్వీయ వ్యక్తిగత ఉపయోగం కోసం ఈ పూర్తి రచన ప్రతి ఒక దానిని అచ్చు వేయడానికి అనుమతించబడతారు. ఈ సమాచారం ఎల్లప్పుడూ ఒక పూర్తి పత్రముగా ముద్రించబడాలి. ఏ విధంగానూ మార్పు చెయ్యబడకూడదు. బహుళ ప్రతులు ముద్రించబడకూడదు.

మీరు లేదా మీ సంస్థ పంపిణీ కోసం బహుళ ప్రతులను తయారు చేయాలనుకున్న యెడల, దయచేసి అనుమతిని అభ్యర్థించడానికి డిగ్నిటీని సంప్రదించండి. రుసుము చెల్లించవలసి ఉంటుంది.

ఎట్టి పరిస్థితులలోనూ డిగ్నిటీ (వరల్డ్‌వైడ్) లిమిటెడ్ కాకుండా మరే ఇతర సభ్యుల ద్వారా ఈ సమాచారాన్ని విక్రయించడానికి పునరుత్పత్తి చేయబడకూడదు.

Dignity
6 Barlow Moor Road
Didsbury
Manchester
M20 6TR
United Kingdom

ఈ మెయిల్: hello@dignityonline.org.uk

టెలె ఫోను: +44 (0)7340 573 937

**ఈ జర్నీ వెనుక ఉన్న జట్టు**

రచయితలు & సంపాదకులు: జోన్ పాల్ విట్, రెబెక్కా బర్, ఈతన్ విట్, జో కింబాల్

డిజైన్ & లే అవుట్: ఆకాష్ సన్నీ, జో కింబాల్

*పాఠం 8: కలిసి ప్రార్థించడం*లో సారా స్మాల్, టోబియా స్నాలా రాసిన విభాగాలు ఉన్నాయి

అనువాదకుడు: సహో. కాకి ప్రదీప్ కుమార్

**బైబిలు ఉల్లేఖనాలు**

లేఖన ఉల్లేఖనాలు ది హోలీ బైబిల్, BSI - తెలుగు - (O.V.) నుండి ప్రచురించబడ్డాయి: ది బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**మార్గదర్శక చిహ్నం గ్రాఫిక్స్**

సింక్‌ఫ్యూజన్ ప్రచురించిన మెట్రో ఐకాన్ స్టూడియో **5**తో రూపొందించబడిన గైడెన్స్ ఐకాన్ గ్రాఫిక్స్. అనుమతితో ఉపయోగించబడిన చిహ్నాలు.

# విషయసూచిక


జర్నీ గురించి ........................................................................................1
ఈ పుస్తకాన్ని ఏ విధంగా ఉపయోగించాలి.................................................................. 3
ప్రయాణంలో స్నేహితులు .......................................................................................... 7
లైఫ్ గ్రూపులలో ఉన్నప్పుడు పిల్లలను సురక్షితంగా ఉంచడం ........................................... 9
1: నీతి యొక్క శక్తివంతమైన వృక్షాలు ..........................................................................10
2: డిగ్నిటీ ప్రయాణం ................................................................................................ 26
టూల్‌కిట్:యేసుతో నడవండి ....................................................................................... 39
3: సువార్త అంటే ఏమిటి?............................................................................................ 42
4: కుటుంబం ద్వారా జీవం .......................................................................................... 57
టూల్ కిట్: దేవుని ప్రజలను సన్నద్ధం చేయడం.............................................................. 68
5: ప్రతి ఒక్కరికీ స్థలం ఉంది ....................................................................................... 72
6: గ్రేట్ లైఫ్గ్రూపులను నడిపించడం ........................................................................... 86
టూల్ కిట్: కాపరిగాఉండండి ..................................................................................... 101
7: ప్రభుపైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ పంచుకోవడం.................................................104
8:ప్రజల కోసం ప్రార్థించడం....................................................................................... 118
టూల్‌కిట్: విభేదించడానికినేర్చుకోవడం ....................................................................132
9: విశ్వాసం కలిగి ఉండండి .......................................................................................135
10:సారాంశం – నేను ఏమి నేర్చుకున్నాను?.....................................................................148
చిత్రాల జాబితా.........................................................................................................160

# జర్నీ గురించి

అపొస్తలులు ఆదిమ సంఘం చేత 'బయటికి పంపబడినవారు'గా ఉన్నారు.. పౌలు, ఇతర అపొస్తలులు విశ్వాసంతో గొప్ప ప్రయాణాలు చేశారు. వారు ప్రభువైన యేసు గురించిన సందేశాన్ని మనుష్యులకు చెప్పడానికి మార్గాలను కనుగొన్నారు. అనేక సమాజాలు, గ్రామాలలో ప్రభువైన యేసు ప్రేమనూ, ఆయన శక్తినీ చూపించడానికి సమయాన్ని వెచ్చించారు. ఆరంభం నుండి వారు ప్రభువైన యేసు సత్యాన్ని అనుసరించడానికి మనుష్యులను శిష్యులుగా చేసారు, ప్రభువైన యేసు సందేశాన్నీ, ఆచరణాత్మక ప్రేమనూ తమ కోసం వ్యాప్తి చేశారు. ఇది అపొస్తలులపై ఆధారపడి ఉండదు, ఇది ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంటుంది.

మీరు ఇక్కడ ముఖ్యమైన అంశానికి వచ్చారు. డిగ్నిటీ ఈ ***జర్నీ***ని అభివృద్ధి చేసింది. ఇది ప్రభువైన యేసు ఆదిమ అనుచరుల అడుగుజాడలను అనుసరించడంలో మీకు సహాయపడే పాఠ్యక్రమం. మీ కోసం ఆ దశను ఏ విధంగా తీసుకోవాలో మీరు నేర్చుకోవాలని మేము కోరుకుంటున్నాము.

***జర్నీ***ని అధ్యయనం చేయడం మీ స్వంత గ్రామం లేదా సమాజంలో ప్రారంభించి దేవునితో పని చేయడం గురించి తెలుసుకోవడానికి మీకు అవకాశాన్ని ఇస్తుంది. మీరు పాఠశాలకు హాజరు కానవసరం లేదు. మీరు ఉన్న చోటే, మీ చుట్టూ ఉన్న స్నేహితులతో కూడా మీరు నేర్చుకోగలుగుతారు. ఈ పాఠ్యక్రమం అభివృద్ధి చెందుతున్నప్పుడు మీరు మీ చుట్టూ ఉన్న గ్రామాలకూ, సమాజాలకూ ప్రభువైన యేసు సందేశాన్నీ, దైనందిన ప్రేమనూ పంచుకుంటారు.

***జర్నీ*** అనేది నాలుగు పుస్తకాల శ్రేణి. ప్రతి పుస్తకంలో మీరు లైఫ్ గ్రూపులను స్థాపించడం ద్వారా లేదా అలా చేయడానికి ఇతరులకు సహాయం చేయడం ద్వారా ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ ఏ విధంగా పంచుకోవాలో నేర్చుకుంటారు. ఆచరణాత్మక కర్తవ్యాలు, పని చేయడం ముఖ్యం. ఇది దేవుని పనిని గురించి కేవలం నేర్చుకోవడం కంటే ఆచరణాత్మకంగా స్థిరపరచడానికే మిమ్మును అనుమతిస్తుంది. ఆచరణాత్మక పని పూర్తయిన తరువాత మీరు తదుపరి పుస్తకానికి వెళ్లవచ్చు.

వ్యక్తులు తమ గ్రామంలోని ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవడానికీ, లైఫ్ గ్రూపు ప్రభువైన యేసు ప్రేమను ఏ విధంగా తీసుకురాగలదో, ఐక్యతను ఏ విధంగా నిర్మించగలదో అర్థం చేసుకోవడానికీ ***గ్రామ ప్రయాణం*** సహాయపడుతుంది. ఈ పుస్తకం ముగిసే సమయానికి వ్యక్తులు లైఫ్ గ్రూపుని ప్రారంభిస్తారు.

వ్యక్తులు ఇతరులను పాల్గొనజేయడం ద్వారా లైఫ్ గ్రూప్‌ల పనిని పెంచుకోవడానికీ, విస్తరించడానికీ ***ప్రాంత ప్రయాణం*** వారికి సహాయం చేస్తుంది, ఇతర లైఫ్ గ్రూపులను కూడా స్థాపించడంలో సహాయం చేస్తుంది. ఈ పుస్తకం ముగిసే సమయానికి ఒక లైఫ్ గ్రూపు మరొక గుంపును స్థాపించడానికి వ్యక్తులు సహాయం చేస్తారు.

నూతన వ్యక్తులతో నూతన ప్రాంతాలలో నూతన లైఫ్ గ్రూపులను ఏ విధంగా ప్రారంభించాలో ***ప్రయాణానికి మార్గదర్శకత్వం వహించడం*** అన్వేషిస్తుంది. ఈ పుస్తకం ముగిసే సమయానికి నూతన ప్రాంతంలో నూతన లైఫ్ గ్రూపులను ప్రారంభించడానికి వ్యక్తులు ఇతరులకు సహాయం చేస్తారు.

ఒక దేశం అంతటా నాటబడే లైఫ్ గ్రూప్‌ల కోసం వ్యక్తులు దర్శనాన్ని పొందడంలో ***ప్రయాణాన్ని నడిపించడం*** సహాయపడుతుంది. ఈ పుస్తకం ముగిసే సమయానికి వ్యక్తులు దేశవ్యాప్తంగా డిగ్నిటీ పనిలో పాల్గొంటారు.

# ఈ పుస్తకాన్ని ఏ విధంగా ఉపయోగించాలి

**ఈ పుస్తకంలో ఏముంది?**

ఈ పుస్తకంలో మీరు లైఫ్ గ్రూపులను స్థాపించడం ద్వారా లేదా అలా చేయడంలో ఇతరులకు సహాయం చేయడం ద్వారా ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ ఏ విధంగా పంచుకోవాలో నేర్చుకుంటారు. మీరు ఈ పుస్తకంలోని 10 పాఠాల నుండి పని చేయడం ద్వారా దీనిని జరిగిస్తారు, ఇవి ప్రధాన బోధనా తరగతులు. ప్రతి పాఠం 1.5 - 2 గంటలు సమయం పడుతుంది. మీరు వారానికి ఒకటి పూర్తి చేయాలని సిఫారసు చేయబడింది.

మనలో ప్రతి ఒక్కరూ దేవునితో కలిసి బాగా పనిచేయాలని కోరుకుంటారు. ఈ పుస్తకంలో దేవునితో పనిచేయడం (పరిచర్య చేయడం) గురించి, మీ స్వంత జీవితాన్ని నిర్మించుకోవడం గురించి లేదా మీకు సమాచారం అందించడం గురించి ఆలోచించడంలో మీకు సహాయపడే నాలుగు '*టూల్‌కిట్* (సాధనాల పెట్టె) వ్యాసాలు కూడా ఉన్నాయి. ప్రతి వ్యాసం చదవడానికీ, ఆలోచించడానికీ మీకు దాదాపు **30** నిమిషాల సమయం పడుతుంది. మీరు చదివిన సమాచారం, నైపుణ్యం లేదా మార్గదర్శకత్వం గురించి ఆలోచించడంలో మీకు సహాయపడే ప్రశ్నలు వాటిలో ఉన్నాయి.

**ప్రతి పాఠం కోసం మీకు ఏమి కావాలి**

పాఠాలు సరళంగా ఉండేలా రూపొందించబడ్డాయి. ఎక్కువ వనరులు అవసరం లేదు. మీకు ఇవి అవసరం అవుతుంది:

- ఈ పుస్తకం ప్రతి, ***విలేజ్ జర్నీ***
- నోట్‌బుక్ లేదా పాఠశాల వ్యాయామ పుస్తకం
- ఒక బైబిలు
- ఒక పెన్

డిగ్నిటీ వ్రాసిన ఇతర వనరులు అందుబాటులో ఉన్నాయి, మీరు పాఠాలు, వ్యాసాలూ చదివేటప్పుడు వీటి గురించి మరింత తెలుసుకుంటారు.

**మీ నోటు పుస్తకం**

ఈ పుస్తకంలో ఏదైనా ప్రశ్న లేదా కార్యాచరణ ఉన్నప్పుడు మీరు మీ సమాధానాలను మీ నోటు పుస్తకంలో వ్రాయవచ్చు.

మీ నోటు పుస్తకంలో ప్రశ్నలకు వివరణ, సమాధానాలు రాయడం అనేది మీ అవగాహనను మరింతగా పెంచుకోవడానికీ, మీరు నేర్చుకున్న వాటిని జ్ఞాపకం ఉంచుకోవడానికీ ఒక మార్గం. మీ సమాధానాలను వ్రాయడానికి సమయాన్ని వెచ్చించడం, వాటి గురించి జాగ్రత్తగా ఆలోచించడం, మీరు ***విలే జ్ జర్నీ*** ని అధ్యయనం చేస్తున్నప్పుడు వాటిని తిరిగి చదవడం కూడా దేవుడు మీకు ఏమి చెప్పుచున్నాడో వినడానికి మీకు సహాయం చేస్తుంది.

**మీకు సహాయపడే చిహ్నాలు**

పాఠాల ద్వారా పని చేయడంలో మీకు సహాయపడడానికి మేము ప్రతి విభాగం గురించి మీకు తెలియజేయడానికి చిహ్నాలను చేర్చుతున్నాము. చిహ్నాలు వాటి అర్థాలతో క్రింద చూపబడ్డాయి. ప్రతి చిహ్నానికి అర్థం తెలుసుకోవడానికీ, కొన్ని పాఠాల

ద్వారా గమనించడానికీ, చిహ్నాలు ఏ విధంగా ఉపయోగించబడుతున్నాయో చూడటానికీ ఇప్పుడు కొంత సమయాన్ని వెచ్చించండి. మీరు చదువుతున్నప్పుడు ఇది మీకు సులభంగా ఉంటుంది.

**లక్ష్యం**

ప్రతి పాఠం 2 లేదా 3 లక్ష్యాలను కలిగి ఉంటుంది. పాఠం మిమ్ములను తీసుకెళ్లబోయే దిశను చూపించే ఇవి గురుతు స్థంభము లాంటివి.

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, చివరి పాఠాన్ని తిరిగి చూసేందుకు మీరు ఏమి చేసారో, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించమని మేము మిమ్ములను ప్రోత్సహించాలని కోరుతున్నాము. మీరు గత వారం ఏమి నేర్చుకున్నారు, మీరు దానిని ఏ విధంగా ఆచరణలో పెట్టారు, మీరు ఎవరితో పంచుకున్నారు అనే దాని గురించి ఆలోచించమని మిమ్ములను ఇది అడుగుతుంది.

**వృత్తాంతం**

తెలిసినవాటి నుండి నేర్చుకోవడానికి వృత్తాంతములు ఒక అద్భుతమైన మార్గం. ఈ చిహ్నాన్ని మీరు ఎక్కడ చూసినా మొత్తం వృత్తాంతమును చదవడం, ఇది మనకు ఎలాంటి పాఠాలు నేర్పిస్తుందో ఆలోచించడం చాలా ముఖ్యం. మీరు ఒక గుంపుతో కలిసి చదువుతున్నట్లయితే, వృత్తాంతములను బిగ్గరగానూ, ఆసక్తికరంగానూ చదవండి, తద్వారా గుంపు అంతా అర్థం చేసుకుంటారు.

**బోధన**

మీరు ఈ చిహ్నాన్ని చూసినప్పుడు ఇది పాఠం ప్రధాన బోధన అని గుర్తుంచండి. కాబట్టి ఈ విభాగాలను నెమ్మదిగానూ, జాగ్రత్తగానూ చదవండి. మీరు ఒక గుంపుతో కలిసి చదువుతున్నట్లయితే, బోధనను బిగ్గరగా చదవండి, తద్వారా గుంపు అంతా వింటారు. ప్రతివ్యక్తి అర్థం చేసుకునేలా నెమ్మదిగా చదవండి. గుంపులోని వ్యక్తులకు అర్థం కాని పదాలు లేదా వాక్యాలు ఏమైనా ఉంటే వారిని అడగండి. మీరు వీటిని పునరావృతం చేయవచ్చు. వాటిని మీ స్వంత మాటలలో మరల వివరించవచ్చు.

**<u>బైబిలు</u> వచన భాగం**

మీరు ఈ చిహ్నాన్ని చూసినప్పుడు, మీరు బైబిలు భాగాన్ని నెమ్మదిగా చదివాలని నిర్ధారించుకోండి, మీరు దీనిని రెండు సార్లు చదువవచ్చు, మీ బైబిల్‌లో కూడా ఈ భాగాన్ని కనుగొనవచ్చు. మీరు ఒక గుంపుతో చదువుతున్నట్లయితే, మీ గుంపులోని వ్యక్తులు చదవడానికి సౌకర్యంగా ఉన్నట్లయితే, మీరు బైబిలు భాగాలను ఒకరి తరువాత ఒకరు చదువవచ్చు. ప్రతి ఒక్కరూ వాటిని విన్నారని, అర్థంచేసుకున్నారని నిర్ధారించుకోవడానికి మీరు వీటిని రెండుసార్లు చదవవచ్చు.

**ప్రశ్నలు**

నేర్చుకోవడంలోనూ, ఆలోచించడంలోనూ ప్రశ్నలు మీకు సహాయపడే గొప్పమార్గం. మీ నోటు పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానమివ్వండి, ఆ విధంగా మీరు వాటి వద్దకు తిరిగి రావచ్చు. మీరు గుంపుతో

చదువుతున్నట్లయితే, ఈ పాఠంలోని ప్రశ్నలను చర్చకు ఉపయోగించండి, తద్వారా ప్రతివ్యక్తి వారి సమాధానాలను పంచుకోవచ్చు. ప్రశ్నలను కలిసి చర్చించుకోవడం ప్రతిఒక్కరూ వాటిని జ్ఞాపకం ఉంచుకోడానికి సహాయపడుతుంది.

**కార్యాచరణ**

కార్యాచరణ చిహ్నం అంటే మీరు నేర్చుకోవడంలో సహాయపడడానికి మీరు ఏదైనా చేయవలసి ఉంటుంది. మీరు ఈ విభాగాలలో మీ నోటు పుస్తకాన్ని ఉపయోగించవచ్చు. మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే, మీరు కలిసి కార్యకలాపాలు చేయవచ్చు. వ్యక్తులు నేర్చుకోవడంలో సహాయపడడానికి మీరు చర్చను ఉపయోగించవచ్చు.

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

ఇవి డిగ్నిటీతో ప్రమేయం ఉన్న వ్యక్తుల నిజ జీవిత వృత్తాంతాలు. ఈ వృత్తాంతాలు మీ గ్రామంలో ఇలాంటివి చేయడానికి మిమ్ములను ప్రేరేపించాలని మేము కోరుకుంటున్నాము. మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే, మీరు ఈ వృత్తాంతములలో కొన్నింటిని కలిసి నటించడానికి ఎంచుకోవచ్చు. ఈ విధంగా చెయ్యడం వాటిని చిరస్మరణీయం చేస్తుంది!

**ప్రార్థించండి**

సాధ్యమైన చోట ప్రార్ధనను ప్రోత్సహించాలని మేము కోరుకుంటున్నాము. మీరు ఈ జ్ఞాపికను చూసినప్పుడు పాఠంలో నేర్చుకొన్న ప్రతిదాని కోసం ప్రార్థించడానికి సమయం తీసుకోండి. మీరు ప్రార్థించడానికి దేవుడు కొందరు నిర్దిష్ట వ్యక్తులను లేదా పరిస్థితులను జ్ఞాపకానికి తీసుకు రావచ్చును. మీరు ఒక గుంపుతో కలిసి అధ్యయనం చేస్తున్నట్లయితే, కలిసి లేదా చిన్న గుంపులలో ప్రార్ధన చేయండి. బిగ్గరగా ప్రార్థించడానికీ, దేవుడు చెపుతున్నట్లు మీకు అనిపించే దేనినైనా పంచుకోవడానికీ ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వండి.

**ఈ వారం చేయడానికి**

మీరు 'ఈ వారం చేయడానికి' విభాగాల ద్వారా పని చేస్తున్నప్పుడు, మీరు కొత్త లైఫ్ గ్రూపును స్థాపించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. మీరు ఈ పుస్తకాన్ని పూర్తి చేసే సమయానికి, మీరు ఒక గుంపును సేకరించి, ప్రభువైన యేసు ప్రేమ, ఆయన సందేశాన్ని పంచుకునే మార్గాలను కనుగొనడం ప్రారంభించి ఉంటారు.

**మీ సంప్రదింపు వ్యక్తికి కాల్ చెయ్యండి.**

***విలేజ్ జర్నీ (గ్రామ ప్రయాణం)*** పుస్తకం అధ్యయనం చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఒక **'సంబంధితవ్యక్తి'** ఉండాలి – ఈ ప్రయాణంలో స్నేహితుడిగా, నిన్ను ప్రోత్సహిస్తూ, మీకు సహాయం చేసే వ్యక్తి. మీ సంప్రదింపు వ్యక్తితో సన్నిహితంగా ఉండడానికి ఇది ఒక జ్ఞాపిక.

**దానిని వ్రాయండి**

ఆచరణీయ కార్యకలాపాలు చేసిన తరువాత, మీకు జ్ఞాపకం ఉండేలా కొన్ని వివరణలు రాయడం మంచిది. ప్రతి పాఠం మీకు సహాయం చేయడానికి కొన్ని ప్రశ్నలతో పాటు దీనిని చేయడానికి ఒక జ్ఞాపికను కలిగి ఉంటుంది.

**గుంపుతో ఈ పుస్తకాన్ని ఉపయోగించడం**

ఈ పుస్తకం వ్యక్తిగత అధ్యయనం కోసం రూపొందించబడింది, అయితే దీనిని గుంపు అధ్యయనం కోసం ఇతరులతో ఉపయోగించవచ్చు. ఇతరులతో కలిసి ఈ పాఠ్యక్రమం ద్వారా పని చేయడం వల్ల వారి గ్రామాల్లో కూడా ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ వ్యాప్తి చేయడంలో వారికి సహాయపడుతుంది. మీకు సహాయం చేయడానికి, గుంపుతో పాఠాలను మరింత పరస్పరం చర్చించేలా చేయడంలో మీకు సహాయపడే ఆలోచనలు ఉన్నాయి, తద్వారా అందరూ కలిసి నేర్చుకోగలరు.

మీరు ఈ పుస్తకాన్ని ఇతరులతో ఉపయోగిస్తున్నట్లయితే, పాఠాలలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడం ముఖ్యం. ఇది కేవలం పాఠం చదివి ప్రజలకు ఏమి చేయాలో చెప్పడం కాదు. ప్రతి వ్యక్తి ఇతరులకు అందివ్వడానికి ఒక విశిష్టమైన దానిని కలిగియుంటాడు. మన చుట్టూ ఉన్న వారి ద్వారా దేవుడు మనకు బోధిస్తాడని మేము నమ్ముతున్నాము. గుంపు నాయకుడిగా మీరు సంభాషణను నడిపించాలి. అది సరైన దిశలో వెళ్లడానికి సహాయం చేయాలి, అయితే ప్రతిదీ మీరే చేయవలసిన అవసరం లేదు. సిగ్గుపడే వారు, నిశ్శబ్దంగా ఉండే వ్యక్తులు వారు వీలైనప్పుడు మాట్లాడడానికి ప్రయత్నించమని మీరు వారిని ప్రోత్సహించాలి. ఇతర వ్యక్తులు కూడా వారి ఆలోచనలను పంచుకోవడానికి అవకాశం ఇవ్వాలని మీరు బిగ్గరగా, మాట్లాడే వ్యక్తులను ప్రోత్సహించాలి. గుంపు ఇంగ్లీష్ బాష మాట్లాడకపోతే లేదా వారు చదవలేకపోతే, మీరు దానిని వారికి అనువదించవచ్చు లేదా చదవవచ్చు.

# ప్రయాణంలో స్నేహితులు

స్నేహితులతో ప్రయాణం చేయడం ఎల్లప్పుడూ మంచిది. స్నేహితులు మంచి సమయాలనూ, కష్ట సమయాలనూ మనతో పంచుకొంటారు. అవి మనలను సవాలు చేయవచ్చు, ప్రోత్సహించవచ్చు, విజేతగా నిలుపవచ్చు.

స్నేహం ప్రాముఖ్యతను ప్రభువైన యేసు మనకు చూపించాడు. 12 మంది శిష్యులతో తన జీవితాన్ని పంచుకున్నాడు. లూకా 24లో క్లియోపా, అతని స్నేహితుడు ఎమ్మాయి వైపు నడుస్తున్న వృత్తాంతాన్ని మనం కనుగొంటాము. నడుస్తున్నప్పుడు, వారు ప్రభువైన యేసు మరణించిన మునుపటి రోజుల సంఘటనల గురించి సంఘుంస్తున్నారు, ఆయన తిరిగి లేచాడని వదంతులు వినిపించాయి. *"వారు సంభాషించుచు ఆలోచించుకొనుచుండగా, యేసు తానే దగ్గరకువచ్చి వారితోకూడ నడిచెను; అయితే వారాయనను జ్ఞాపకం పట్టలేకుండ వారి కన్నులు మూయబడెను"* (లూకా 24:15-16)

మీరు ***జర్నీ*** కోర్సులో ఆరంభిస్తూ ఉండగా, స్నేహితులతో అలా చేయడం చాలా ముఖ్యం.

**మీ సంప్రదింపు వ్యక్తి**

మీరు *జర్నీ* ద్వారా అధ్యయనం చేస్తూ, లైఫ్ గ్రూపుని ప్రారంభించినప్పుడు అక్కడ హెచ్చు తగ్గులు ఉంటాయి. నేర్చుకోవడానికి చాలా విషయాలు, మీరు అడగాలనుకుంటున్న ప్రశ్నలు ఉంటాయి. మీరు ఎదుర్కొనే సవాళ్లతో పాటు జరిగే గొప్ప విషయాల గురించి ఎవరైనా మాట్లాడాలని మీరు కోరుకోవచ్చు. ఈ కోర్సును అభ్యసించడానికి మిమ్ములను ఆహ్వానించిన వ్యక్తి మీ ప్రయాణంలో ముఖ్యమైన స్నేహితుడు. లైఫ్ గ్రూపులను ప్రారంభించడంలో వారికి కొంత అనుభవం ఉంటుంది. దీనిని చేయడంలో ఉన్న హెచ్చు తగ్గులను అర్థం చేసుకోవచ్చు. మీరు ఒకరితో ఒకరు సన్నిహితంగా ఉంటే అది మీ ఇద్దరికీ ప్రోత్సాహకరంగా ఉంటుంది.

మీరు సంప్రదించడానికి ఒక వ్యక్తి లేనట్లయితే, మీరు డిగ్నిటీని **hello@dignityonline.org.uk** లేదా WhatsAppలో **+447340 573 937లో** సంప్రదించవచ్చు. మేము మీ ప్రాంతంలో లైఫ్ గ్రూప్‌లలో పాలుపంచుకున్న వారితో మిమ్ములను సంబంధ పరుస్తాము.

**ఆగ్నెస్, ముటాంబో & అసిసి**

మీరు ***విలేజ్ జర్నీ*** ద్వారా కొనసాగుతున్నప్పుడు, మీరు ***జర్నీ లో*** వివిధ దశలలో ఉన్న ముగ్గురు కథాత్మకమైన పాత్రల జీవితాలను అనుసరిస్తారు. మీరు పుస్తకం అంతటా ఈ పాత్రల నుండి వింటారు, కాబట్టి వారి కోసం చూడండి! వారు మీ స్వంత గ్రామం గురించి, మీరు తదుపరి ఏమి చేయగలరో ఆలోచించడానికి మీకు సహాయం చేస్తారు.



**ఆగ్నెస్**

ఆగ్నెస్ కలాంబ్వాలో నివసిస్తుంది. దాదాపు 500 కి.మీ దూరంలో ఉన్న తన బంధువు ఫ్రెడ్ ద్వారా ఆమెకు డిగ్నిటీ పాఠాలు పరిచయం చేయబడ్డాయి. ఆమె ***జర్నీ*** *కోర్సులో చేరడానికి అంగీకారాన్ని చూపింది.* కొన్ని వారాలుగా లైఫ్ గ్రూపు అంటే ఏమిటి?, దానిని ప్రారంభించడం ఎందుకు మంచిది అని నేర్చుకుంటుంది. ఆమె నిజంగా గుంపును ప్రారంభించడానికి ఆసక్తిగా ఉంది. అనేక మంది వ్యక్తులతో మాట్లాడింది. జాంబియాలో కోర్సు నడుపుతున్న జూలియస్‌తో ఆమె పరిచయాన్ని కలిగి ఉంది, అతడు ఆమెను ప్రోత్సహిస్తున్నాడు. ఆగ్నెస్,

కొంతమంది స్నేహితులు రాబోయే రెండు వారాల్లో తమ లైఫ్ గ్రూపును ప్రారంభించబోతున్నారు.



**ముటాంబో**

ముటాంబో దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ వెలుపల ఉన్న హై ఫెయిత్ సంఘ నాయకుడు. సంఘం కలిసి రావడానికీ, వారి చుట్టూ ఉన్న సమాజాలను చేరుకోవడంలో ప్రేరేపించడానికీ అతనికి హృదయ భారం ఉంది. అతడు డిగ్నిటీతో భాగస్వామిగా ఉన్నాడు, అతని ప్రాంతంలోని ఇతరులకు పరిచయ వ్యక్తిగా వ్యవహరిస్తున్నాడు. అతడు *విలేజ్ జర్నీ*, *ఏరియా జర్నీ* ద్వారా పని చేయడంలో వారికి సహాయం చేస్తున్నాడు. ముటాంబో ఈ పుస్తకాలను ఒక సంవత్సరం క్రితం స్వయంగా అధ్యయనం చేశాడు. అతడు వాటిని అధ్యయనం చేసి, పాఠాలను ఆచరణలో పెట్టాడు. ఇతరులకు కూడా అలా చేయడంలో సహాయపడడానికి అతడు ప్రేరణ పొందాడు.



**అసిసి**

అసిసి కెన్యాలో నివసిస్తున్నాడు. డిగ్నిటీ విషయం ఆన్‌లైన్ ప్రకటనను చూసాడు. కోర్సు ఉచితం కావడంతో అతడు సుముఖత చూపారు, లైఫ్ గ్రూపు ఏ విధంగా స్థాపించాలో నేర్చుకుని వెళ్లి దానిని అమలు చేశాడు. గుంపులను స్థాపించడానికి ఇతరులను ఏ విధంగా ప్రోత్సహించాలో అసిసి నేర్చుకున్నాడు. ఇప్పటికే ఉన్న లైఫ్ గ్రూపు, ఇతరగుంపులను ఏ విధంగా ప్రారంభించవచ్చు, గుంపులను ఏర్పరవచ్చు అని ఆయన అన్వేషిస్తున్నాడు. జరుగబోతున్న దాని విషయంలో అతడు నిజంగా ఆశాజనకంగా ఉన్నాడు.

# లైఫ్ గ్రూపులలో ఉన్నప్పుడు పిల్లలను సురక్షితంగా ఉంచడం

మేము కలిసి కొన్ని సాధారణ నియమాలను రూపొందించాము, తద్వారా మన పిల్లలు ఇంట్లో ఉన్నా లేదా లైఫ్ గ్రూపులో మనతో ఉన్నా వారు సురక్షితంగా ఉంటారు. ఈ నియమాలు మన జీవితంలోని ఇతర ప్రాంతాలకు కూడా సరిగా వర్తిస్తాయి. మనం మన పొలాల్లో, సంఘంలో లేదా స్నేహితులతో పనిచేస్తున్నా, మన పిల్లలు సురక్షితంగా ఉండేలా చూడాలని దేవుడు కోరుకుంటున్నాడు.

సమూహానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ తమ పిల్లలు ఇంట్లో సురక్షితంగా ఉన్నారని, బాధ్యతాయుతమైన వ్యక్తి ద్వారా చూసుకునేలా చూసుకోవాలి లేదా వారి పిల్లలను వారితో తీసుకురావాలి.

గుంపు నాయకులు తమ పిల్లలు ఇంట్లో సురక్షితంగా ఉన్నారనీ, బాధ్యతాయుతమైనవ్యక్తి ద్వారా చూసుకోబడుతున్నారనీ, పిల్లలు గుంపులో స్వాగతించబడేలా చూడాలనీ గుంపు సభ్యులకు జ్ఞాపకం చేయాలి.

పిల్లలతో పనిచేసే గుంపులో ఎవరైనా ఒంటరిగా పని చేయకూడదు, మరొకరు లేదా ఇద్దరు వ్యక్తులతో కలిసి పనిచేయాలి. ఇద్దరు వ్యక్తులు అయితే, వారు ఒకే కుటుంబానికి చెందినవారుగా ఉండకూడదు. (వారు వేరు వేరు కుటుంబాలకు చెందినవారై ఉండాలి.)

ఒక గుంపులో పిల్లలతో పనిచేసేవారు తప్పని సరిగా కనీసం 3 నెలలపాటు ఒక గుంపుకు క్రమం తప్పకుండా హాజరవుతూ ఉండాలి.

లైఫ్ గ్రూపు కార్యకలాపాలలో పాల్గొన్నప్పుడు గ్రూపు నాయకులు, సభ్యులు ఎట్టి పరిస్థితులలోనూ పిల్లల ఫోటోలు తీయకూడదు.

పిల్లలు గుంపు సమావేశాలలో ఆహారాన్ని పంచుకుంటున్నట్లయితే, వారు తినడానికి సురక్షితంగా ఉండేలా చూసుకోండి.

సమాజంలోని కుటుంబాలను సందర్శించే గుంపు సభ్యులు తప్పనిసరిగా జంటగా వెళ్లాలి, ఉదాహరణకు ఒక పురుషుడిని సందర్శించడానికి ఇద్దరు పురుషులు లేదా స్త్రీని సందర్శించడానికి ఇద్దరు మహిళలు.

# 1



# నీతి శక్తివంతమైన వృక్షాలు

యెహోవా తన్ను మహిమ పరచుకొనునట్లు నీతి అను మస్తకి వృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును.

యెషయా 61:3

**లక్ష్యం**

మీరూ, ప్రభువైన యేసును వెంబడించే ఇతరులూ మీ గ్రామంలో ముఖ్యమైన బాధ్యతను కలిగియున్నారు. యెషయా 61:1-4ని చూడడం ద్వారా మీ గ్రామం గురించి దేవుడు మీకు ఏమి చెపుతున్నాడో అర్థం చేసుకోవడానికి ఈ పాఠం మీకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు:**

- దేవుని శక్తివంతమైన చెట్టు ఏమిటో అర్థం చేసుకుంటారు
- దేవుడు చేస్తున్న పనిలో మీకు ముఖ్యమైన స్థానం ఉందని అర్థం చేసుకుంటారు
- మీ స్వంత గ్రామం లేదా సమాజంలోని పరిస్థితి గురించి ఆలోచిస్తారు

**వృత్తాంతం: పిలియస్ చర్య తీసుకుంటాడు**

పిలియస్ గ్రామీణ జాంబియాలోని లోతైన గ్రామంలో నివసించాడు. అతని తల్లి, తండ్రి ఇద్దరూ కుటుంబం కోసం చాలా కష్టపడ్డారు. తరతరాలుగా వ్యవసాయం చేసిన వారు ప్రతి వర్షాకాలంలో తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి తమ పంటలను పండించేవారు. ప్రతీ ఏటా ఇదే వారి జీవన విధానం. పిలియస్‌కు పదేళ్ల వయస్సు వచ్చేసరికి, జీవితంలో అతనికి తెలిసిపోయిన జీవితం ఇదే.

అతని కుటుంబం చాలా పేదది, కాబట్టి వారు తరచుగా ఆహారం లేకుండా ఉంటారు. వారి పిల్లలను పాఠశాలకు పంపలేరు. పుస్తకాలు, దుస్తులు, పరీక్షల ధర వారికి చాలా ఎక్కువ. పిలియస్, అతని కుటుంబానికి భవిష్యత్తు అంత ప్రకాశవంతంగా కనిపించలేదు.

ఒకరోజు పిలియస్ ఒక మోపాని చెట్టును చూశాడు. మోపని చెట్లు చాలా దృఢంగా ఉంటాయి. అవి పెరగడానికి ఎక్కువ సమయం తీసుకున్నప్పటికీ, అవి చాలా డబ్బు విలువతో కూడిన పంటను ఉత్పత్తి చేస్తాయి. అంతే కాదు, దాని నీడలో విశ్రాంతి తీసుకునే గ్రామస్థుల కష్టానికి ఆ నీడ ఉపశమనం కలిగిస్తుంది. మోపని చెట్టు చుట్టూ చాలా విత్తనాలు ఉంటాయి. పిలియస్ వాటిని ఒకచోట చేర్చాడు, ఇంటికి వెళ్ళాడు. చీకటి పడకముందే అతడు వాటిని నాటాడు. అవి పెరగడానికి ఏదైనా ఇవ్వడానికి ఆఖరులో కొన్ని ఎరువులను ఉపయోగించాడు.

సంవత్సరాలు గడిచాయి, పిలియస్ పెరిగేకొద్దీ, అతని చెట్టు కూడా పెరిగింది. 10 సంవత్సరాల తరువాత, అతడు ఒక పెద్ద వ్యక్తిగా మారాడు. అయితే చెట్టు పెరుగుతూనే ఉంది. ఎక్కువ విత్తనాలు ఉత్పత్తి చేయబడ్డాయి, ఎక్కువ చెట్లు నాటబడ్డాయి. 20 సంవత్సరాల తరువాత, పిలియస్ ఒక పెద్ద వ్యక్తి, అతనికి 30 సంవత్సరాలు. అతడు తన గ్రామం చుట్టూ తిరిగి తాను నాటిన అనేక చెట్లను చూశాడు. అది నీడగా ఉండే ప్రదేశం, ఎండ వేడిమికి తాళలేక పని చేసే ప్రదేశం. ఆ కలప ఎంత విలువైనదో పిలియస్ జ్ఞాపకానికి తెచ్చుకున్నాడు, కాబట్టి వారు ఒక రోజున ఒక చెక్కను నరికివేసి దానిని అమ్మారు. ఆ సంవత్సరం ఇంతకు ముందు ఎన్నడూ జ్ఞాపకం లేనంత ఎక్కువ ఆహారాన్ని వారు కలిగి ఉన్నారు.

ఇతర గ్రామస్థులు జరిగినదానిని చూశారు, వారు కూడా చెట్లను పెంచారు. కాలక్రమేణా అనేక మంది చెట్లు గ్రామానికి తీసుకువచ్చిన నీడ, డబ్బు, మార్పుల గురించిన ప్రయోజనాన్ని పొందారు.

ఇదంతా ఒక చిన్న పిల్లవాడు ఒక విత్తనం నాటడంతో ప్రారంభమైంది. అతడు దానిని పోషించాడు, దానిని జాగ్రత్తగా చూసుకున్నాడు. దాని జీవం వృద్ధి చెందేలా చూసాడు, అవి పెరిగేలా చూసుకున్నాడు. పిలియస్ చర్యలు అతని గ్రామాన్ని శాశ్వతంగా మార్చాయి.

**ప్రశ్నలు**

(మీ సమాధానాలను మీ నోట్‌బుక్‌లో రాయాలని జ్ఞాపకం ఉంచుకోండి)

- పిలియస్ ఏ చర్యలు తీసుకున్నాడు?
- పిలియస్ చర్యలు అతని కుటుంబం, మొత్తం గ్రామం మీద ఎటువంటి ప్రభావం చూపాయి?
- పిలియస్ చర్య తీసుకోకపోతే ఏమి జరిగేది?
- పిలియస్ వృత్తాంతం మనకు ఏమి నేర్పుతుందని మీరు అనుకుంటున్నారు?

**బోధన: శక్తిగల చెట్లు**

మోపాని చెట్టు శక్తివంతమైన చెట్టుకు ఉదాహరణ. చెట్లు పగటిపూట సూర్యుని వేడి నుండి మనకు నీడను ఇస్తాయి, అవి రాత్రి చీకటి నుండి మనకు ఆశ్రయాన్ని ఇస్తాయి. ఒక బలమైన చెట్టును నాటినప్పుడు, ప్రతి ఒక్కరికీ నీడనూ, ఆశ్రయాన్నె కల్పించేలా గ్రామంలో చెట్లతో కూడిన మొత్తం అడవిని చేయడానికి ప్రారంభించడం సులభం.

దేవుని ప్రజలు బలమైనచెట్లు అని బైబిలు తరచుగా మాట్లాడుతుంది. ఈ వ్యక్తులు గ్రామంలో తలెత్తే ప్రశ్నలు, సమస్యల నుండి నీడనూ, ఆశ్రయాన్నె తీసుకువస్తాయి. ఆహారంలేని చీకటి సమయంలో దేవుని వ్యక్తి ఒకరికి సహాయంచేస్తాడు. వితంతువులు లేదా అనాథ పిల్లలకు సహాయం చేయడం ద్వారా లేదా సాధారణంగా మినహాయించబడిన వారిని చేర్చడం ద్వారా గ్రామానికి ఉపశమనం కలిగించవచ్చు. ప్రతి ఒక్కరికీ నీడ, ఆశ్రయం, ప్రేమను అందించడం ద్వారా శక్తివంతమైన వృక్షాల గుంపు మొత్తం వారి గ్రామంలో గొప్ప మార్పును తీసుకురాగలదు!

బైబిలు దీనికి మించి చెపుతుంది. దేవుని ప్రజలు నీతి వృక్షాలు అని చెపుతుంది. నీతి అంటే మంచి వ్యక్తిగా ఉండడం కాదు; అంటే దేవునితోనూ, వ్యక్తుల మధ్య సరైన సంబంధాలను కలిగి ఉండడం. ఇతరులను గౌరవంతోనూ, ప్రేమతోనూ చూసుకోవడం. మనం దీనిని చేయగలము, ఎందుకంటే మనం దేవుని నుండి ప్రేమను పొందాము, ఆయనతో సరిచేయబడ్డాము. కాబట్టి నీతి అంటే కేవలం 'దేవునితో సరిగా ఉండడం, మనుష్యులతో సరిగా ఉండడం' అని అర్థం.

*జర్నీ అనేది మీ స్వంత జీవితంలోనూ, ఇతరుల జీవితంలోనూ మార్పు తీసుకురావడమే. డిగ్నిటీ అనేది వ్యక్తులు వారి సమాజాలలో, వారు ఎక్కడ ఉన్నా మార్పు తీసుకొనే వచ్చే వ్యక్తుల ఉద్యమం. మీ సమాజంలో*

*మార్పును తీసుకురావడానికి ఉత్తమమైన వ్యక్తులు మీరూ, మీ చుట్టూ ఉన్న వ్యక్తులూ అని మేము నమ్ముతున్నాము.*

**వృత్తాంతం: గ్రామ సంఘం**

మీ గ్రామంలో జరిగే కొన్ని సంగతులు, అవి ఎందుకు జరుగుతాయో అర్థం చేసుకోవడానికి ఈ వృత్తాంతం మీకు సహాయం చేస్తుంది. ఇది సంఘ బాధ్యతను పరిశీలిస్తుంది, అది సహాయకారిగా లేదా నిరుపయోగంగా ఏ విధంగా ఉంటుందో పరిశీలిస్తుంది.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే:**

మీరు ఈ వృత్తాంతమును చెప్పినప్పుడు విభిన్న పాత్రలను పోషించడానికి మీరు వివిధ వాలంటీర్లను ఎంచుకోవచ్చు. మీరు వృత్తాంతమును చదువుతూ ఉన్నప్పుడు వారు మీ ప్రోత్సాహంతో విభిన్న పాత్రలను పోషించాలి. పాత్రలను పోషించడం వల్ల జరుగుతున్నదానిని ప్రజలు అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఇది చాలా విచిత్రంగా కూడా ఉంటుంది. వృత్తాంతమును అనుసరించండి, మీరు దానిని చదివేటప్పుడు ప్రతి ఒక్కరూ నాటకీయంగా నటించేలా చేయండి.

ఈ విభిన్న పాత్రల కోసం మీకు వాలంటీర్లు అవసరం:

- ముగ్గురు కాపరులు
  - పాస్టర్ దాకా
  - పాస్టర్ కెన్నెత్
  - పాస్టర్ లుంగు
- గ్రామస్థులు
  - గ్రేస్
  - ముపెటా, హోప్
  - బ్రైట్, మాసియే
  - జాన్, బెర్నార్డ్
- యన్.జి.ఓ/సహాయ కార్యకర్త - రెబెక్కా
- సంఘ స్థాపకులు – మాబో, చేస్వా
- యెహోవా సాక్షులు

ఇది ఒక ఊరి వృత్తాంతం, బహుశా మీలాంటి పల్లెటూరు! ఇది నైరుతి జాంబియాలోని ఒక చిన్న గ్రామం. ప్రజలు కష్టపడి పనిచేస్తారు, ఉత్తమమైన దానికోసం ప్రయత్నిస్తారు. అయితే గ్రామంలో ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. ఈ గ్రామంలో మూడు సంఘాలు ఉన్నాయి.

ఆంగ్లికన్ సంఘానికి పాస్టర్ డాకా నాయకత్వం వహిస్తున్నారు. అతడు బాగా అర్థం చేసుకుంటాడు. తన వంతు ప్రయత్నం ఉత్తమంగా చేస్తాడు. తాను విజయవంతం కావడానికి తన సంఘంలో అనేక మంది వ్యక్తులు

అవసరమని అతడు భావిస్తాడు. అతడు సంఘం తనదnee, దేవుని సంఘం కాదని భావిస్తాడు. అతడు ప్రోత్సాహకరమైన సందేశాలను ఇస్తాడు. అయితే కొన్నిసార్లు అతడు తన సభ్యులు తన సంఘంలోనే నిలిచి ఉండేలా చేయడానికి మాత్రమే సంగతులు చెపుతాడు. ప్రతి సమావేశంలోనూ ఎంత మంది ఉన్నారో లెక్కపెట్టేవాడు!

బాప్టిస్ట్ సంఘం ఒక పెద్ద సంఘ శాఖలో భాగం, అయితే సంఘం కష్టపడుతోంది ఎందుకంటే ఈ శాఖ గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ప్రయత్నం చేస్తుంది. అంటే పాస్టర్ కెన్నెత్ కూ, సంఘానికీ పెద్దగా సహకారం లేదు. బోధ లేదు, బైబిళ్ళు లేవు. క్రైస్తవులుగా ఉండడం అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి సంఘం కష్టపడుతోంది.

పెంతెకోస్తు సంఘానికి పాస్టర్ లుంగు నాయకత్వం వహిస్తున్నాడు. అతడు మంచి బోధకుడు, కొంతమంది సంఘంలో క్రైస్తవులుగా మారారు. ఈ వ్యక్తులు ప్రభువైన యేసును వెంబడించడానికి ఉత్సాహంగా ఉన్నారు, బదులుగా ఆంగ్లికన్ లేదా బాప్టిస్ట్ సంఘానికి హాజరు కావడానికి ఎంచుకున్నారు. ఎందుకంటే వారి స్నేహితులు కొందరు అక్కడికి వెళతారు. పాస్టర్ లుంగు దీని విషయంలో బాధపడ్డాడు. అతడు కోపం తెచ్చుకున్నాడు. ఇతర సంఘాలు తన సంఘం నుండి ఈ వ్యక్తులను దొంగిలించారని ఆరోపించాడు!

గ్రామంలో అనేక మంది, అనేక మంది కష్టపడుతున్నారు! అనేక మంది ఆకలితో ఉన్నారు, హెచ్.ఐ.వితో బాధపడుతున్నారు. మద్యంతో పోరాడుతున్నారు. ఆంగ్లికన్ సంఘానికి చెందిన గ్రేస్ అనే వృద్ధురాలు ఈ వ్యక్తులను చేరుకోవడానికి దేవుడు ఆమె హృదయాన్ని తాకాడు. ఆమె వెళ్లి వారితో మాట్లాడుతుంది, ఆమె వారి స్నేహితురాలు అవుతుంది. వారి అవసరాలు ఏమిటో తెలుసుకుంటుంది. చాలా పట్టుదలతోనూ, ప్రేమ చూపించిన తరువాత, వారిలో కొందరు ప్రభువైన యేసును తెలుసుకున్నారు. వారు ఆమెతో సంఘానికి వెళ్తున్నారు, - ఇది అద్భుతమైనది! అయితే ఇతర సంఘాలలోని వ్యక్తులు అసూయపడుతున్నారు. వారు తమ సంఘంలో కూడా కొత్త వ్యక్తులను కోరుకుంటారు! కాబట్టి వారు వెళ్లి బాధితులకు సహాయం చేస్తున్నారు. అయితే వారు దాని గురించి స్వార్థపూరితంగా ఉంటున్నారు. వారి సమస్యలను వినరు. ఇది గ్రేస్ కూ, దేవునికీ ఇద్దరికీ కలతను కలిగిస్తుంది. సంఘ నాయకులు కూడా చేరి, ఈ వ్యక్తులు ఏ సంఘానికి వెళ్లాలి అనే దాని గురించి వాదిస్తున్నారు!

గ్రామంలో ఇతరులను ప్రేమించే మంచి వ్యక్తులు అనేక మంది ఉన్నారు, అయితే కొన్నిసార్లు క్రైస్తవులుగా ఉండడం అంటే ఏమిటో పూర్తిగా అర్థం చేసుకోలేరు. సంఘ సమావేశానికి వెళ్లడం చాలా ముఖ్యమైన విషయం అని వారు భావిస్తున్నారు. అంటే, గ్రామంలో అవసరమైన వారికి సహాయం చేయడం తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉంది, వాస్తవానికి ఇది ప్రాముఖ్యం అని ప్రజలు పట్టించుకోరు. ఉదాహరణకు, ముపెటా తాను సంఘానికి వేగంగా వెళ్తున్న కారణంగా ఆకలితో ఉన్నవారిని విస్మరిస్తున్నాడు. హోప్ తాను సమావేశానికి వెళ్ళవలసి ఉన్న కారణంగా ఒంటరిగా ఉన్న విధవరాలిని చూడనట్లు ఆమె నటిస్తుంది. ఎంత విచారకరం! ఈ వ్యక్తులలో ఎవరూ నిజంగా ప్రభువైన యేసును తెలుసుకోవడంలోని వాస్తవికతను అర్థం చేసుకోలేదు లేదా అనుభవించలేదు.

గ్రామం వెలుపల నుండి సహాయం వస్తుందని అనేక మంది అనుకుంటారు, అప్పుడు ఒక రోజు రెబెక్కా, ఒక యన్.జి.ఓ/సహాయ కార్యకర్త మంచి భవిష్యత్తును వాగ్దానం చేస్తూ గ్రామానికి వచ్చింది! ఉచిత వస్తువులు,

బట్టల కట్టలు, రుణాలను అందించే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిస్తుంది. దీని గురించి అనేక మంది ఉత్సాహంగా ఉన్నారు! బాప్టిస్ట్ సంఘం నుండి ఇద్దరు కొత్త తల్లులు, బ్రిట్, మాసియే దంపతులు తమ పిల్లలకు బట్టలు తీసుకున్నారు. అయితే ఇతరులు ఆ బట్టలు తీసుకుని మరొకరికి అమ్ముతున్నారు. ఆంగ్లికన్, పెంతెకోస్తు సంఘాల నుండి కొందరు యువకులు, జాన్, బెర్నార్డ్ రుణాలు తీసుకున్నారు. అయితే వారు తెలివిగా లేరు, ఆ డబ్బు మొత్తాన్ని కోల్పోయారు. ఇది ప్రతి ఒక్కరినీ నిరుత్సాహపరుస్తుంది, ఎందుకంటే బయటి నుండి వచ్చే సహాయం గ్రామాన్ని మంచి ప్రదేశంగా మారుస్తుందని వారు ఆశించారు, అయితే అది మరింత దిగజారిపోతుంది.

మాటో, చేస్వా నగరంలోని ఉత్సాహభరితమైన సంఘ స్థాపకులు, వారు గ్రామానికి వచ్చారు. మరల ప్రజలు తమ గ్రామంలో మార్పు జరుగుతుందని సంతోషించారు. ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి కోరుతున్నారు. మాటో, చేస్వా దయగలవారు. ప్రభువైన యేసును ప్రేమిస్తారు. అయితే వారు నగరానికి చెందినవారు కాబట్టి గ్రామంలోని సమస్యలను వారు నిజంగా అర్థం చేసుకోలేదు. కొంతమంది ప్రజలు ప్రభువైన యేసు వద్దకు వచ్చారు, నూతన సంఘంలో చేరారు. పెరుగుతున్న నూతన సంఘాన్ని బట్టి ఇతర సంఘ నాయకులు తమకు అది బెదిరింపుగా ఉంది అని భావిస్తున్నారు. దీనిని వారు అస్సలు ఇష్టపడలేదు. వారు సణుగుతూ, గొణుగుతూ ఉన్నారు, ఒక్క రోజు కూడా వారిని ఎదుర్కోడానికి వెళ్ళలేదు!

యెహోవాసాక్షుల సంఘం ఒకటి గ్రామంలోనికి వచ్చింది. మొదట ఎవరూ గమనించలేదు. సంఘ పెద్దలు వాదించడంలో చాలా బిజీగా ఉన్నారు, గ్రామస్థులు గ్రామంలోని సమస్యల విషయంలో కలత చెంది ఉన్నారు. ఒకరిమీద ఒకరు సణుగుతూ ఉన్నారు. ఇంకా కొంతమంది వ్యక్తులు యెహోవాసాక్షుల సంఘంలో చేరడం ప్రారంభించారు, మరికొంత మంది ఆపై ఇంకా మరికొంత మంది చేరుతూ వచ్చారు. చివరికి సంఘ నాయకులు, గ్రామస్థులు గమనించారు. వారు తమ ప్రక్కన ఉన్న వ్యక్తులను పట్టించుకోకుండా వాదించడం, సణుగుతూ ఉండడంలో చాలా ఎక్కువగా నిమగ్నమై ఉన్నారని గ్రహించారు.

?

**ప్రశ్నలు: గ్రామ సంఘం**

- ఈ గ్రామంలో ప్రజలకు ప్రభువైన యేసు నిజంగా తెలుసునని మీరు అనుకుంటున్నారా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
- ఆకలితో ఉన్నవారు లేదా మద్యానికి బానిసలైన వారు ఏమి చూస్తున్నారు? ఇది వారిని ఏ విధంగా ప్రభావితం చేస్తుందని మీరు అనుకుంటున్నారు?
- గ్రామం వెలుపల ఉన్న వ్యక్తులు (యన్.జి.ఓ కార్యకర్త, సంఘ స్థాపకులు) గ్రామం పట్ల దీర్ఘకాలిక నిబద్ధత కలిగి ఉన్నారని లేదా అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన ఉందని మీరు భావిస్తున్నారా?
- సంఘ నాయకులు వాదించడంలో చాలా ఎక్కువగా నిమగ్నమై ఉండకుండా, వారు కలిసి పనిచేసినట్లయితే, బదులుగా ఏమి జరిగి ఉండవచ్చు?

సంఘ పెద్దలు, సభ్యులు అందరూ కలిసి పనిచేసిన యెడల, ఆకలితో అలమటించే వారికి భోజనం పెట్టేవారు, మద్యానికి బానిసలైన వారికి విముక్తి కల్పించి, ప్రజలు ఐక్యంగా ఉండేవారు! ఇది ప్రభువైన యేసు ప్రేమకు

శక్తివంతమైన ఉదాహరణగా ఉంటుంది. అనేక మంది ప్రజలు ఆయనను తెలుసుకుంటారు.

ఇప్పుడు మీ స్వంత గ్రామం గురించి ఆలోచించండి.

- అందులో ఆకలితో ఉన్నవారు లేదా మద్యానికి బానిసలైన వ్యక్తులు ఉన్నారా?
- వారిని ఎవరు చూసుకుంటున్నారు?
- బయటి వ్యక్తులు మీ గ్రామానికి వచ్చి సహాయం చేస్తారా? ఏం జరుగుతుంది?
- మీ గ్రామంలోని సంఘాలు వాదించుకుంటాయా? విభేదించుకొంటూ ఉంటాయా?
- ఇది మొత్తం గ్రామంపై ఎటువంటి ప్రభావం చూపుతుంది?



*"మా గ్రామంలో అనేకమంది గ్రామం మార్పు చెందుతుంది అని తలంచరు. స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, సంఘ స్థాపకులు గ్రామంలో సానుకూల మార్పులు చేయడానికి ప్రయత్నిస్తారు, అయితే వారికి మా గురించి లేదా మా అవసరాలు తెలియవు. మనకు ఏమి అవసరమో తెలుసుకోవడానికి వారు ఎక్కువసేపు ఉండరు. గ్రామస్థులు తాము తమ కుటుంబాలలో, సమాజాలలో, గ్రామాలలో మార్పు తీసుకురాగమని విశ్వసించాలి. ఒకరికొకరు సహాయం చేయడానికి కలిసి పనిచేయాలి. ప్రజలు తమ జీవితాలను పూర్తిగా ప్రభువైన యేసు కొరకు జీవించినప్పుడు ఇది జరగుతుంది. అప్పుడు గ్రామం మంచిగా మారుతుంది!"- **ఆగ్నెస్***



*"బయటి సంస్థల నుండి అనేక మంది సహాయం చెయ్యడానికి మా గ్రామానికి రావడం నేను గమనించాను, అయితే తరచూ అది పరిస్థితిని మరింత దిగజార్చింది. ప్రజలు అత్యాశతో ఉంటారు. వస్తువులను తీసుకుంటారు, చాలా స్వార్థపూరితంగా ఉంటారు. డిగ్నిటీ కూడా ఇలాంటి సంస్థ కావచ్చునని నేను అనుకున్నాను, అయితే గ్రామస్థులు తమకు తాముగా మార్పు చేయగలరని వారు నాకు చూపించారు. మా గ్రామంలోని అనేక మంది ప్రజలు తాము మార్పు తీసుకురాగలరని అనుకోరు, అయితే దేవుని సహాయంతో వారు తమకు తాము సహాయపడగలరు, ఇతరులకూ సహాయపడగలరు! "- **అసిసి***

**బోధన: బదులుగా ఏమి జరగవచ్చు?**

మా వృత్తాంతంలో గ్రామంలో మరొక సంఘ స్థాపన సమస్య పరిష్కారం కాదు. మనం చూసిన విధంగా, మరొక సంఘం పోటీని సృష్టించవచ్చు. అంతిమంగా గ్రామంలోని ప్రజలను ఏకం చేయడంలో సహాయపడదు. సంఘములు కలిసి రావడం, సంఘం సమాజంలో పాలుపంచుకుంది. ప్రజలు ప్రభువైన యేసును తెలుసుకునేలా చెయ్యడం, ఆచరణాత్మకంగా ప్రజలకు సహాయం చెయ్యడం లాంటి భిన్నమైనవి జరుగుతున్నాయని ఊహించండి.

**మీ గ్రామంలో ఇది ఇలా జరిగినట్లయితే ఏమవుతుంది?**

గ్రామం నుండి కొంత మందిని సమకూర్చగల్గితే ఏమవుతుంది. మీరు వివిధ సంఘముల నుండి ప్రజలను ఆహ్వానించవచ్చు, వారి సాధారణ సంఘమునకు హాజరుకాకుండా వారిని ఆపివేయని సమయంలో కలుసుకోవడానికి జాగ్రత్త తీసుకోండి. మీరు కలిసి నేర్చుకోవడం, కలిసి ప్రార్థించడం, ఎవరినైనా స్వాగతించేలా చేయడం ప్రారంభించవచ్చు. ఆకలితో ఉన్న వారినీ, దుఃఖంలో ఉన్న వారినీ, మద్యానికి బానిసలైన వారినీ గుంపులో భాగం చేయడానికి మీరు ఆహ్వానించవచ్చు. మీరు కలిసి కానుక ఇవ్వడం ప్రారంభించవచ్చు. గ్రామంలోని ప్రజలకు సహాయం చేయవచ్చు. ఇది అద్భుతమైన పరిస్థితి! ఎందుకంటే ప్రతి ఒక్కరూ ప్రభువైన యేసు ప్రేమను పంచుకోవడం ప్రారంభిస్తారు.

ప్రారంభించడానికి, కొంతమంది సంఘ నాయకులు ప్రతిఘటించవచ్చు, అయితే కాలక్రమేణా వారు ఈ గుంపు మరొక సాధారణ సంఘం కాదని చూస్తారు, అయితే ఇది విస్తృత సంఘానికి సహాయం చేయడానికీ, గ్రామానికి సహాయం చెయ్యడానికీ ఉద్దేశించబడింది. కాలక్రమేణా, గుంపులోనూ, గుంపు ద్వారానూ ప్రభువైన యేసు ప్రేమను పంచుకోవడం ద్వారా సంఘంలోని మిగిలిన వారు ప్రోత్సహించబడతారు, బలపరచబడతారు.

గందరగోళానికి బదులు మనలో ఐక్యత ఉంది, వాదించుకోవడానికి బదులు కలిసి పని చేస్తున్నాం. మీ గ్రామాలను మార్చడానికి అదే ఆరంభం. ప్రభువైన యేసుతో మనం కలిసి పని చేస్తాము. మీరు దానిలో భాగం కావచ్చు!

అదే **మీ గ్రామంలో ఒక శక్తివంతమైన చెట్టు**కావడానికి నాంది!



*"మా గ్రామంలో అనేకమంది గ్రామం మార్పు చెందుతుంది అని తలంచరు. స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, సంఘ స్థాపకులు గ్రామంలో సానుకూల మార్పులు చేయడానికి ప్రయత్నిస్తారు, అయితే వారికి మా గురించి లేదా మా అవసరాలు తెలియవు. మనకు ఏమి అవసరమో తెలుసుకోవడానికి వారు ఎక్కువసేపు ఉండరు. గ్రామస్థులు తాము తమ కుటుంబాలలో, సమాజాలలో, గ్రామాలలో మార్పు తీసుకురాగమని విశ్వసించాలి. ఒకరికొకరు సహాయం చేయడానికి కలిసి పనిచేయాలి. ప్రజలు తమ జీవితాలను పూర్తిగా ప్రభువైన యేసు కొరకు జీవించినప్పుడు ఇది జరగుతుంది. అప్పుడు గ్రామం ఉత్తమంగా మారుతుంది!"- **అగ్నెస్***



**బైబిలు వచన భాగం**

ఈ క్రింది రెండు బైబిలు వచన భాగాలు దేవుని సత్యం గురించీ, ప్రతి ఒక్కరికి జీవం పోయడానికి మా గ్రామంలో ఏ విధంగా పనిచేస్తున్నాయనే దాని గురించీ మాట్లాడుతున్నాయి. మొదటి వచనం అపొస్తలుడైన పౌలు రోమాలోని విశ్వాసులకు వ్రాసిన పత్రిక నుండి. రెండవ వచన భాగం యెషయా అనే పురాతన దేవుని మనిషి నుండి వచ్చాయి.

*16సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది.*

రోమా 1:16

*1ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికివచ్చి యున్నది*
*దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను*
*నలిగిన హృదయము గలవారిని దృఢపరచుటకును*
*చెరలో నున్నవారికి విడుదలను బంధింపబడిన వారికి*
*విముక్తిని ప్రకటించుటకును*
*2యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన*
*దినమును ప్రకటించుటకును దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును*
*3సీయోనులో దుఃఖించు వారికి ఉల్లాసవస్త్రములు ధరింపజేయుటకును*
*బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనంద తైలమును*
*భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును వారికిచ్చుటకును*
*ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను*
*మహిమపరచుకొనునట్లు నీతి అను మస్తకి వృక్షములనియు*
*యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరుపెట్టబడును.*
*4చాలకాలము నుండి పాడుగా నున్న స్థలములను*
*వారు కట్టుదురు పూర్వమున పాడైన స్థలములను*
*కట్టుదురు పాడైన పట్టణములను నూతనముగా*
*స్థాపింతురు తరతరముల నుండి శిథిలములై యున్న*
*పురములను బాగుచేయుదురు..*

*యెషయా* 61:1-4

**కార్యాచరణ: యెషయా61:1-4**

రోమా పత్రికలోని వచనాలు, సువార్త, ప్రభువైన యేసు క్రీస్తు సత్యం, ప్రతి ఒక్కరికీ రక్షణ కోసం దేవుని శక్తి అని మనకు తెలియజేస్తుంది. యెషయాలోని వచనాలు, సువార్త కేవలం వ్యక్తులకు సంబంధించినది కాదని, అది అన్నిటినీ పునరుద్ధరిస్తుందని చెపుతుంది. దేవుడు ప్రాచీన శిథిలాలను పునర్నిర్మించాలని కోరుకుంటున్నాడనీ, అంటే మనలను, మన గ్రామాలను, ప్రపంచాన్ని పునర్నిర్మించాలని కోరుకుంటున్నాడనీ యెషయా మనకు చూపాడు. ఆయన తన తేజస్సును కనుపరచే, వారి చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరికి నీడ, ఆశ్రయం, ఉపశమనాన్ని అందించే తన శక్తివంతమైన చెట్లను (తన ప్రజలు) స్థాపించడం ద్వారా దీనిని చేస్తాడు.

దీనిని అర్థం చేసుకోవడానికి యెషయాలోని వచనాలు మనకు సహాయం చేస్తాయి. లూకా 4లో మెస్సీయ (ఇది రక్షకునికి హీబ్రూ పదం) ఏమి చేయాలని పిలువబడ్డాడు అనే దాని గురించి మాట్లాడినప్పుడు వాటిని ప్రభువైన యేసు స్వయంగా ఉపయోగించాడు. ఆయన తన గురించి మాట్లాడుతున్నాడు! కాబట్టి ఈ వచనాలు ఏమి

చెపుతున్నాయి? (మీ సమాధానాలను మీ నోట్‌బుక్‌లో రాయాలని జ్ఞాపకం ఉంచుకోండి.)

- యెషయా 61:1-4ని పరిశీలించి, ప్రజలను ఆత్మీయంగా స్వతంత్రులను చేసే అన్ని చర్యలను వ్రాయండి (ఉదాహరణకు, వారికి స్తుతి ఆత్మ అనుగ్రహించబడుతుంది)
- ప్రజలను మానసికంగానూ, శారీరకంగానూ విముక్తి చేసే అన్ని చర్యలను వ్రాయండి (ఉదాహరణకు, దుఃఖిస్తున్న వారికి ఓదార్పు)

మన స్వంత జీవితం, గ్రామం లేదా సమాజం నుండి ఒకటి తప్పిపోయిందని మనం తరచుగా అనుకుంటాము. ఇది దానిలో కొంత భాగం సరైనది, అయితే ఒకటి తప్పిపోయింది. మన జీవితం లేదా మన గ్రామం 'సంపూర్ణం' కాదు - తప్పిపోయిన అనుభవం అని మనం చెప్పగలం. మరలా యెషయా 61:1-4 చూడండి.

- ఈ వచన భాగంలో ఏ చర్యలు సంపూర్ణ వ్యక్తికి సంబంధించినవి?
- ఈ వచన భాగంలోని ఏ చర్యలు సంపూర్ణ సమాజానికి సంబంధించినవి?

అన్నిటినీ పునరుద్ధరించడమే దేవుని లక్ష్యం. పాపం (దేవుడు, ఆయన మార్గాల నుండి వేరుగా జీవించే వ్యక్తులు) మన ప్రపంచాన్నీ, మన జీవితాలనీ నాశనం చేసిన చోట, ఆయన మనలనూ, ప్రపంచాన్నీ మరల సంపూర్ణం చెయ్యాలని కోరుకుంటున్నాడు, మనం శాశ్వతంగా (నిరంతరం ఆయనతో పరలోకంలో) జీవించేలా చేస్తాడు. పురాతన శిథిలాలను పునర్నిర్మించాలనీ, శిథిలమైన నగరాలను పునరుద్ధరించాలన్నీ దేవుడు కోరుకుంటున్నాడు. దానిని మన గ్రామాలకు అన్వయింపచేసిన యెడల మన గ్రామాలను సంపూర్ణంగా మంచి పరిస్థితిలో తయారు చేయాలనుకుంటున్నాడు. అదే ముఖ్యమైన విషయం! సువార్త మన గ్రామాన్ని సంపూర్ణం చేస్తుంది.

దేవుడు దీనిని ఏ విధంగా చేస్తాడు? ఆయన దానిని 'నీతి అను మస్తకివృక్షము' ద్వారా చేస్తాడు (వచనం 3 చూడండి). మస్తకివృక్షము శక్తివంతమైన చెట్లు. ఈ వచనభాగంలో వారు తమ గ్రామంలో దేవుని కోసం బలమైన వృక్షాలు వంటి వ్యక్తుల చిత్రం. అందరికీ ఆశ్రయం, ఫలం, నీడ ఇచ్చే మనుష్యులు. వచనభాగంలోని మాటలలో, దేవుని తేజస్సు వారి ద్వారా ప్రదర్శించబడుతుంది, దేవుడు తానే నాటాడు. మనం మన గ్రామంలో శక్తివంతమైన వృక్షాలుగా మార్పు చెందుతాము, ఇతరులు వారి గ్రామాలలో శక్తివంతమైన వృక్షాలుగా మారడానికి మనం సహాయం చేస్తాము.

మన గ్రామాలలో సువార్త, దేవుని సత్యం, దేవుని చొరవ నీతికి సంబంధించిన శక్తివంతమైన చెట్లపై ఆధారపడి ఉంటుంది. ఇది ఆయన ప్రజలు, ప్రభువు చేత నాటబడడంలో వారి ఇష్టత మీద ఆధారపడి ఉంటుంది.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతి వ్యక్తి వారి సమాధానాలను వ్రాయడానికి చూడండి, ఆపై ప్రతి ఒక్కరూ వారి మాధానాలను ఒకరితోఒకరు పంచుకోగలరు, తద్వారా వ్యక్తులు వారు తప్పిపోయిన సమాధానాలను వినగలరు.

ఈ వ్యాయామం కోసం కొంతమందికి అదనపు సహాయం లేదా ఎక్కువ సమయం అవసరం కావచ్చు. వారు సమాధానాలు పొందడానికి కష్టపడినట్లయితే, ఆ భాగాన్ని తిరిగి జాగ్రత్తగా చదవమని, ఇతరుల సమాధానాలను వినమని వారిని ప్రోత్సహించండి.

**బోధన: మర్రి చెట్టు, అరటి చెట్లు - మనం ఎలాంటి చెట్టు**?

ఒక మర్రి చెట్టు మొత్తం ప్రాంతాన్ని ఆక్రమిస్తుంది. ఇది ఇప్పటికే ఉన్న చెట్టుపై దాని వేళ్ళను నాటుతుంది. దాని చుట్టూ పెరుగుతుంది, అసలు చెట్టును 'గొంతు పిసికివేస్తుంది'. మర్రి చెట్టు బలమైన మూలాలను అణిచివేసి, ఆ ప్రాంతంలో ఆధిపత్యం చెలాయిస్తుంది. "మర్రిచెట్టు కింద ఏదీ పెరగదు" అనే సామెత ఉంది. అస్సలు ఏమీ ఉండదు! వావ్! మర్రి చెట్టు ఆక్రమించడం వల్ల అంతా చనిపోతుంది. ఇక్కడ ఒక చిత్రం ఉంది, అసలు చెట్టు చుట్టూ ఉన్న బహుళ మూలాలను మీరు చూడవచ్చు.



**ప్రశ్నలు: మర్రిచెట్టు, అరటిచెట్లు – మనం ఎలాంటి చెట్టు**?

- అరటి చెట్టు ఏ విధంగా పెరుగుతుందో తెలుసా?
- ఇది మర్రిచెట్టుకు ఏ విధంగా భిన్నంగా ఉంటుంది?

అరటి చెట్టు భిన్నంగా ఉంటుంది. చెట్టు పెరిగి ఫలాలను ఇచ్చే కొద్దీ, చెట్టు అడుగున కొత్త 'చిన్న' మొక్కలను కూడా అభివృద్ధి చేస్తుంది. కాలక్రమేణా, అసలు అరటి చెట్టు చనిపోతుంది. అలా చేయడం ద్వారా, అది ఖాళీచేస్తుంది. దాని చుట్టూ ఉన్న కొత్త 'చిన్న' మొక్కలకు జీవాన్ని ఇస్తుంది. ఒక అరటి చెట్టుగా మొదలయ్యేది త్వరగా అనేక అరటి చెట్లుగా మారుతుంది, ఎందుకంటే ప్రతి చెట్టు పండ్లను ఉత్పత్తి చేస్తుంది, దాని చుట్టూ పెరుగుతున్న చిన్న చెట్లపైకి జీవం పోస్తుంది. ప్రతి చెట్టు తనకు తానుగా చనిపోతూనే ఉంటుంది.



కాబట్టి మీరు ఏ రకమైన చెట్టుగా ఉన్నారు? మీరు మీ గ్రామంలో దేవుణ్ణి సేవిస్తారా లేదా అనేది మీరు ఎలాంటి చెట్టుగా ఉన్నారనే దాన్ని బట్టి నిర్ణయించబడుతుంది.

అనేక మంది మంది మర్రి చెట్టులా ఉంటారు, తమను తాము పెద్దగానూ, శక్తివంతులుగానూ చేసుకుంటారు. అంటే ఇతర వ్యక్తులు వారి చుట్టూ అభివృద్ధి చెందలేరు. మరికొందరు అరటి చెట్లలాంటి వారు. వారు తమ జీవితాన్ని, వారి సమయాన్ని, వారి వనరులను ఇతరులకు అందించడానికీ, వారి చుట్టూ ఉన్నవారికి జీవితాన్ని ఇవ్వడానికీ ఉపయోగిస్తారు.

క్రైస్తవ జీవిత లక్ష్యం మిమ్ములను మీరు సంపన్నం చేసుకోవడం కాదు, దేవుణ్ణి ఆరాధించడం, ఇతరులకు సేవ చేయడం. ఇలా చేయడం ద్వారా దేవుడు మన పట్ల కలిగి ఉన్న ఉద్దేశ్యాన్ని మనం కనుగొంటాము. యెషయా 61:1-4లోని భాగాన్ని మనం వెనక్కి తిరిగి చూస్తే, మొదటి రెండు వచనాల్లోని ప్రతిదీ రక్షకుడైన ప్రభువైన యేసు చేయుచున్న దానిని చెపుతుంది. అది మారుతుంది. 3వ వచనంలో అకస్మాత్తుగా 'వారు' ప్రభువు చేత నాటబడినవారు, మనం కాదు. ఇతరులను అభివృద్ధి చేయడమే మన లక్ష్యం. మనం అరటి చెట్టులా ఉండాలని, ఇతరులకు జీవం పోసి, వాటిని గొప్ప వృక్షాలుగా ఎదగనివ్వాలని పిలువబడ్డాము.

**బోధన: లైఫ్ గ్రూపులు - ఇది గ్రామంలో ఏ విధంగా పని చేస్తుంది**

పల్లెటూరి వృత్తాంతం జ్ఞాపకం ఉందా?

బలమైన నీతి వృక్షాల వంటి వ్యక్తులు, కలిసి బలంగా నిలబడి, అలాంటి గ్రామంలో పెద్ద మార్పును తీసుకురాగలరు. వారు మీ గ్రామంలో కూడా మార్పు తీసుకురాగలరు!

గ్రామంలోని ప్రతి ఒక్కరూ ప్రభువైన యేసు గురించి నేర్చుకునే క్రైస్తవుల గుంపుతో మంచిగా ఉంటారు, ఈ గుంపు తమ గ్రామం పట్ల మక్కువతో కట్టుబడి, నీతి వృక్షాల వలె ఉంటారు.
డిగ్నిటీ ఈ వ్యక్తుల గుంపులను లైఫ్ గ్రూపులు అని పిలుస్తుంది. వారు మీ గ్రామంలో పని చేయడానికి దేవుడు ఉపయోగించే చాలా శక్తివంతమైన సాధనం. ఈ గుంపులకు సంబంధించి కొన్ని విషయాలు ముఖ్యమైనవి:

- అవి ఒక సంఘ శాఖకు సంబంధించినవి కావు.
- కాపరి బోధించు చోట వారు అక్కడ ఉండరు, అందరూ కలిసి నేర్చుకునే చోటే ఉంటారు.
- వారు మొత్తం సంఘం కోసం, ప్రతి ఒక్కరూ స్వాగతించబడతారు.
- వారు మన సంఘం కోసం మాత్రమే ఉద్దేశించబడలేదు (కొన్నిసార్లు సంఘాలలో బోధన ఉపయోగించబడుతుంది).
- వారు దేవుణ్ణి ప్రేమించడం, తమ పొరుగువారిని ప్రేమించడం కోసం తమను తాము సమర్పించుకొంటారు.
- వారు తమ సమాజంలో అవసరమైన వారికి సేవ చేయడానికి, ప్రేమించడానికి మార్గాలను కనుగొంటారు.
- వారు ప్రభువైన యేసును అందరికీ చూపిస్తారు.

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

టాంజానియాలో అనేక లైఫ్ గ్రూపులు ప్రారంభించబడ్డాయి. వారి సమాజాలలో వారు ఎదుర్కొనే ప్రధాన సవాళ్లలో ఒకటి, అనేక మంది ప్రజలు మతపరమైనవారు, అయితే ఆత్మీయమైన వారు కాదు. అంటే సంఘానికి హాజరయ్యే వ్యక్తులు నియమాలను అనుసరించడానికి ప్రయత్నిస్తారు, అయితే తరచుగా సంఘర్షణ పడతారు. తరచుగా వారి విశ్వాసం వారి చుట్టూ ఉన్న వ్యక్తులపై సానుకూల, ఆచరణాత్మక లేదా ప్రేమగల ప్రభావాన్ని కలిగి ఉండదు.

మొదటి లైఫ్ గ్రూప్ ఆరంభమైనప్పుడు, సమాజంలోని అనేక మంది సభ్యులు తాము కొత్త సంఘాన్ని లేదా నూతన మతాన్ని కూడా ప్రారంభిస్తున్నారని అనుమానించారు. అందులో పాల్గొనడానికి ఇష్టపడలేదు. అయితే కొంత సమయం గడిచిన తరువాత, ప్రజలు నిజానికి ప్రభువైన యేసులో పాతుకుపోయారనీ, ప్రభువైన యేసును తెలుసుకోవడం కోసం సమయాన్ని వెచ్చిస్తున్నారనీ గ్రహించారు. ఆ అనుమానం క్రమంగా వాడిపోవడం మొదలైంది. సమాజం సభ్యులు వారిని విడిచి పెట్టారు. ఇది అనేక్ సమాజాలలో ఇది జరుగుతుంది.

మినోజి* కేవలం 3 నెలలుగా లైఫ్ గ్రూపుకి హాజరవుతున్నారు. ఇప్పటికే తనలో మార్పును చూడగలరు:

> *"నేను లైఫ్ గ్రూప్‌లో చేరినప్పటి నుండి నాలో చాలా మార్పులు వచ్చాయి. నేను విముక్తి పొందినట్లు నేను భావిస్తున్నాను, ఎందుకంటే నేను ఎన్నడూ అర్థం చేసుకోని అనేక విషయాలు, ఇప్పుడు నేను వాటిని అర్థం చేసుకున్నాను!"*

దేవుని వాక్యం సుదూర ప్రాంతాలకు విస్తరించబడాలని లైఫ్ గ్రూపు నాయకులు నిరీక్షించారు. వారి గుంపుల

ఐక్యత చివరికి వారు నూతన మతాన్ని ప్రారంభించడానికి లేదా వారి ప్రయత్నాల నుండి డబ్బు సంపాదించడానికి ప్రయత్నించడం లేదని వారి సమాజానికి రుజువు చేస్తుందని వారు ఆశిస్తున్నారు, అయితే ప్రభువైన యేసు నామంలో వారిని ప్రేమిస్తారు. లైఫ్ గ్రూపులు అప్పుడు మరింత ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయనీ, విభిన్న మతాలు, సంఘాలను ఐక్యంగా ఒకచోట చేర్చి, తమ సమాజానికి మరింత సహకారం అందించడంలో ప్రతి ఒక్కరూ సహాయపడగలరనీ వారు ఆశిస్తున్నారు.

లైఫ్ గ్రూపు గ్రామంలో శక్తివంతమైన వృక్షాలుగా ప్రవర్తించడం, ఒకరు మహావృక్షంగా మారడం, వారి పూర్తి సంఘం మీద ఆ గుంపు ప్రభావం చూపుతుందనడానికి ఇది ఒక ఉదాహరణ!

**గోప్యత కోసం పేరు మార్చబడింది*

**ప్రార్థించండి**

తరతరాలుగా తమనూ, ఇతరులనూ ఖైదీలుగా ఉంచిన ప్రవర్తనా విధానాలను దేవుడు మార్చగలడనే ఆశతో మీ గ్రామంలో (ఆకలితో ఉన్నవారు గానీ లేదా మద్యానికి బానిసలుగా ఉన్నవారు గానీ కావచ్చు) బాధపడుతున్న వారి కోసం ప్రార్థించండి.

మీ గ్రామంలోని క్రైస్తవులకు తమ గ్రామం పట్ల పరిశుద్ధాత్మ దర్శనం ఇవ్వాలనీ, దేవుని కార్యాన్ని చేయాలనే మక్కువతో కూడిన అభిలాషను ఇవ్వాలనీ వారి కోసం ప్రార్థించండి. మీ గ్రామంలో వారు నీతి వృక్షాలుగా ఎదగడానికి సహాయం చేయమని దేవుణ్ణి అడగండి.

**ఈ వారం చేయడానికి: మీ గ్రామాన్ని అర్థం చేసుకోవడం ప్రారంభించండి**

ముందుగా, ఈ ప్రశ్నల గురించి ఆలోచించడానికీ, ప్రార్థించడానికీ కొంత సమయం కేటాయించండి, మీ ఆలోచనలను మీ నోట్‌బుక్‌లో వ్రాసుకోండి:

- దేవుడు మిమ్ములను ఏమి చేయమని పిలుస్తున్నాడు?
- దేవుడు మిమ్ములను బలమైన వృక్షంగా ఉండమని, ఇతరులు కూడా బలమైన వృక్షాలుగా ఉండేందుకు సహాయం చేయమని అడుగుతున్నాడని మీరు అనుకుంటున్నారా?
- మీరు ఇప్పటి వరకు అరటి చెట్టులా లేదా మర్రి చెట్టులా ఉన్నారా?
- ఇతరులు ఎదగడానికి తమ ప్రాణాలను వదులుకునే అరటి చెట్టులా ఉండేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా?
- లైఫ్ గ్రూపుని ప్రారంభించమని దేవుడు మిమ్ములను అడుగుతున్నాడా? మీరు ఆయన పిలుపును అనుసరించడానికి సిద్ధంగా ఉన్నారా?

మీ గ్రామంలోని పరిస్థితి గురించి ఆలోచించడం ప్రారంభించడం ఈ వారంలో మీ కర్తవ్యం. అంటే గ్రామంలో నివసించే వారితో వారి అనుభవాల గురించి మీరు కొంతమంది గ్రామస్తులతో మాట్లాడుతున్నారు, గ్రామంలో నివసించడం విషయంలో వారికి ఏది సులభంగా ఉంది లేదా ఏది కష్టంగా ఉంది, సంఘం గ్రామానికి ఏ విధంగా సహాయం చేస్తుంది అని వారు గమనించారా అని అడుగుతారు. పాఠంలోని బైబిలు భాగాలను వారితో

పంచుకోండి. మీ గ్రామంలోని బలమైన వృక్షాల వలె దేవుడు తన ప్రజలను ఉపయోగించడం గురించి వారు ఏమనుకుంటున్నారో వారిని అడగండి.

మీ గ్రామం చుట్టూ ప్రార్థన నడకకు వెళ్లండి. ప్రార్థన నడక అంటే మనం ఉద్దేశపూర్వకంగా దేవునితో మాట్లాడటానికీ, మీరు కలిసిన వ్యక్తులు, ప్రదేశాల కోసం ప్రార్థించటానికీ నడకకు వెళ్లడం అని అర్థం. మీరు మీ గ్రామం గుండా వెళుతున్నప్పుడు, గొప్ప వృక్షాలుగా ఆయన పెంచాలనుకుంటున్న వ్యక్తులను, మంచి సంబంధాలు లేని వ్యక్తులను, బాధపడే వ్యక్తులను మీకు చూపించమని దేవుణ్ణి అడగండి. మీరు నడుస్తున్నప్పుడు ఒకపరిస్థితిని, వ్యక్తి లేదా వ్యక్తుల సమూహాన్ని మీరు గమనించినట్లయితే, ఇది దేవుడు తాను చూసే దాని గురించి మీతో మాట్లాడడం కావచ్చు. మీరు ఏ విధంగా సహాయం చేయాలనుకుంటున్నారో దేవుణ్ణి అడగండి.

**దానిని వ్రాయండి**

- గ్రామంలో నివసించిన వారి అనుభవాల గురించి గ్రామస్థులు ఏ విషయాలు చెప్పారు?
- మీరు వారితో బైబిలు భాగాలను పంచుకున్నప్పుడు వారు ఏ విధంగా ప్రతిస్పందించారు. దేవుడు తన ప్రజలను బలమైన చెట్లలా ఏ విధంగా ఉపయోగించుకుంటాడు? వారు అంగీకరించారా? వారు విభేదించారా? వారు ప్రోత్సహించబడ్డారా? వారు దేవుని గొప్ప వృక్షంగా ఉండాలని కోరుకున్నారా?
- మీ ప్రార్థన నడకలో మీరు ఏమి గమనించారు? మీరు ఇంతకు ముందు గమనించని వ్యక్తిని మీరు కలుసుకుని ఉండవచ్చు లేదా గ్రామస్థులు ఒకరికొకరు సహాయం చేసుకోవడం చూసి ఉండవచ్చు.
- ఈ ప్రజలకు, గ్రామంలోని పరిస్థితులకు మీరు సహాయం చేయాలని దేవుడు కోరుకుంటున్నాడని మీరు ఏ విధంగా అనుకుంటున్నారు?

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికీ ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: వెళ్ళండి, ఒక అరటి చెట్టును కనుగొనండి, మీరు ఏదైనా చిన్న చెట్లు పెరగడం లేదా మాతృ చెట్టు చనిపోతున్నట్లు చూడగలరా. మీరు క్రింద చూసిన దాని గురించి వ్రాయండి లేదా దానిని గీయండి.

**ఎంపిక 2**: అరటి చెట్టును నాటండి, తద్వారా మీరు రాబోయే నెలల్లో అది పెరగడాన్ని చూడవచ్చు. కొన్ని నెలల్లో మీరు చూసిన వాటిని వ్రాయండి.

**ఎంపిక 3**: వివిధ సంఘముల నుండి కొంతమంది స్నేహితులతో కలవండి. మీరు వారిని అడగవచ్చు:

- సంఘంలో ఉండటంలో ఏది కష్టం? ఏది సులభం?
- సంఘములు పోరాడుతున్న వృత్తాంతాన్ని పంచుకోండి. మీ సమాజంలోని సంఘం అలాంటిదని వారు భావిస్తున్నారా అని అడగండి
- విస్తృత సమాజానికి సంఘం సహాయం చేయడం వారు ఏ విధంగా చూశారు?
- సమాజంలో సంఘాన్ని వెనుకకు పట్టి లాగుతున్న దేమిటి?
- సంఘం పెరుగుతోందా? ఇలా జరుగుతుందని వారు ఎందుకు అనుకుంటున్నారు?
- పాఠంలోని బైబిలు భాగాలను వారితో పంచుకోండి, వారు ఏమనుకుంటున్నారో, దేవుని బలమైన వృక్షాలుగా వారు ఏ విధంగా ఉండగలరో వారిని అడగండి.

మీ సంభాషణ నుండి వివరణలను మీ నోట్‌బుక్‌లో నమోదు చెయ్యండి.

**ఎంపిక 4**: మీ గ్రామంలో అతిపెద్ద చెట్టును కనుగొని, దాని కింద 20 నిమిషాలు కూర్చోండి. ఆ చెట్టు ఎంత పెద్దది, సూర్యుడు లేదా వర్షం నుండి మీకు ఏ విధంగా ఆశ్రయం ఇస్తుంది అని ఆలోచించండి
ఏవైనా పక్షులు లేదా ఏవైనా ఇతర జంతువులు వాటి వాటి సురక్షితమైన నివాసాలను ఆ చెట్టు మీద తయారు చేశాయో లేదో చూడండి. మీతో మాట్లాడమని దేవుణ్ణి అడగండి. మీరు మీ సంఘంలోని ఇతరులతో కలిసి, మీ విస్తృత సంఘానికి భద్రతనూ, జీవాన్నీ అందించే శక్తివంతమైన చెట్ల వలే ఏ విధంగా ఉండగలరో ఊహించుకోవడానికి మీకు సహాయం చేయమని దేవుణ్ణి ప్రార్థించండి. మీ ఆలోచనలనూ, దేవుడు మీకు చెప్పుచున్న వాటినీ మీ నోట్‌బుక్‌లో రాయండి.

# 2



# డిగ్నిటీ ప్రయాణం

‘ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు అమూల్యమునగు మూలరాతిని సీయోనులో స్థాపించుచున్నాను; ఆయన యందు విశ్వాసముంచువాడు ఏమాత్రమును సిగ్గుపడడు.’

1 పేతురు 2:6

**లక్ష్యం**

మీరు డిగ్నిటీ ప్రయాణంలో భాగం కావచ్చు! ఎఫెసీయులు 2:19-22ని ఉపయోగించి మీ గ్రామం గురించి దేవుడు మీకు ఏమి చెపుతున్నాడో అర్థం చేసుకోవడానికి ఈ పాఠం మీకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు:**

- డిగ్నిటీ ఏ విధంగా ఆరంభమైంది, మీరు డిగ్నిటీ ప్రయాణంలో ఏ విధంగా భాగం కాగలరో అర్థం చేసుకుంటారు
- మీ గ్రామంలో కొత్తగా ఏదైనా ప్రారంభించేందుకు ప్రేరణ పొందుతారు
- మీ గ్రామంలో ప్రతి వ్యక్తి ఎంత ప్రాముఖ్యమో, కలిసి పని చేయడం ఎంత ప్రాముఖ్యమో అర్థం చేసుకుంటారు

**వెనుతిరిగి చూడడం**

ప్రతిపాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికి, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్ములను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- దేవుని బలమైన చెట్ల గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు ఈ వారం ప్రార్థన నడకకు వెళ్లారా? మీరు ఏమి చూశారు? దేవుడు ఏమి చెప్పాడు?
- మీరు నేర్చుకున్న వాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**వృత్తాంతం: డిగ్నిటీ జర్నీ**

దేవుని శక్తివంతమైన చెట్లు మీ గ్రామంలో ఎంత మార్పును కలిగిస్తాయో అర్థం చేసుకోవడంలో మీకు సహాయపడడానికి, మేము మీకు డిగ్నిటీ జర్నీ గురించి చెప్పాలనుకుంటున్నాము.

ఇంగ్లండ్‌కు చెందిన జోన్ అనే వ్యక్తి అనే సంవత్సరాలుగా ఇంగ్లండ్‌లో, ఆఫ్రికాలో క్రైస్తవులతో కలిసి పనిచేస్తున్నాడు. 2004లో తరచూ సంఘం పని చేసే విధానం ఎటువంటి వ్యత్యాసాన్ని కలిగించడం లేదని చూడడం ప్రారంభించాడు. సంఘం నాయకులు శిక్షణ పొందడం, ఆలోచనలు కలిగి ఉండడం, ఏమీ జరుగకుండా ఉండడం చూసి అతడు విసుగు చెందాడు. దేవుడు తనకు భిన్నమైన మార్గాన్ని చూపించాలని జోన్ ప్రార్థించాడు. దేవుడు జోన్‌కి ఈ వచనాన్ని ఇచ్చాడు:

*యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు*
*నీతి అను మస్తకి వృక్షములనియు*
*యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరుపెట్టబడును.*

*యెషయా* 61:3*బి*

చివరి పాఠంలోని ఈ వచనం మీకు జ్ఞాపకం ఉందా?

జోన్ దేవుణ్ణి అడిగిన ప్రశ్న: *'ప్రభువు మహిమను కనుపరచే ప్రతి ఒక్కరినీ గొప్ప చెట్టుగా ఏ విధంగా తయారుచేస్తావు?'*

దేవుడు ఇప్పటికే ప్రతి ప్రదేశంలోనూ, ప్రతి గ్రామంలోనూ ప్రజలను ఉంచాడని, వారు ఎదగడానికీ, దేవుణ్ణి అనుసరించడానికీ, వారి కోసం దేవుడు కలిగి ఉన్న వాటిని హత్తుకోవడానికీ సహాయం అవసరమని జోన్ అర్థం చేసుకున్నాడు. అప్పుడు పురుషులు, స్త్రీలు వారి స్వంత ప్రపంచాన్ని మార్చుకోవచ్చు. మరిన్ని కార్యాలు చేయవచ్చు. అంటే నాయకులతో ఆరంభించడానికి బదులు, మీరూ, నేనూ **సాధారణ మనుషులతో** ఆరంభించడం అని అర్థం!

2007లో, జోన్ జాంబియాలోని మారుమూల ప్రాంతాన్ని సందర్శించి అక్కడి ప్రజల వృత్తాంతాలను విన్నాడు. వారికి అద్భుతమైన వృత్తాంతాలు ఉన్నాయి! చనిపోయిన ప్రజలు తిరిగి లేచారు, స్వస్థతలు పొందారు, అనేక మంది క్రైస్తవులుగా మారారు. వారు ఆఫ్రికాలోని మారుమూల ప్రాంతాలకు ప్రయాణాలు చేసారు, దేవుడు నమ్మశక్యం కాని కార్యాలు చేయడం చూశారు. అయినప్పటికీ వారు నిరుత్సాహంగానూ, తగ్గింపబడినవారిగానూ కనిపించారు. కారణం వారు చేసినది ఏదీ నిలవలేదు.

కాబట్టి 2008లో జోన్ '*ప్రభువు యొక్క తేజస్సును కనుపరచే ప్రతి ఒక్కరినీ మనం గొప్ప వృక్షంగా ఏ విధంగా తయారు చేయగలం?*" అనే ప్రశ్న గురించి ప్రార్థించడానికీ, ఆలోచించడానికీ కొంతమందిని సమావేశపరచాడు. వారు జాంబియాలోని కాపర్‌బెల్ట్ లో కొంతమందిని కలుసుకున్నారు. కలిసి వారి గ్రామాలలో ఐదు లైఫ్ గ్రూపులను ఏ విధంగా ప్రారంభించాలి అని ప్రణాళిక చేసారు. ఈ గుంపులు మట్టి ఆలయాలలో, పాఠశాలలలో, ఒక చెట్టు కింద కూడా కలుసుకున్నారు!

1 సంవత్సరం తరువాత 200 మంది వ్యక్తులు పాల్గొన్న 10 లైఫ్ గ్రూపులు ఉన్నాయి.
10 సంవత్సరాల తరువాత 14,000 మంది వ్యక్తులతో 700 లైఫ్ గ్రూపులు ఉన్నాయి!

ఈ లైఫ్ గ్రూపులు విస్తరించడం కొనసాగుతోంది. నూతనమైనవి నిరంతరం ప్రారంభించబడుతున్నాయి.
మరో 10 సంవత్సరాలలో ఎన్ని ఉంటాయో ఊహించండి?

మీ గ్రామంలో ఒక మార్పును తీసుకొని వచ్చే లైఫ్ గ్రూపు ఉందా అని ఆలోచించండి? అది మీ గ్రామంలో అనేక లైఫ్ గ్రూపులుగా మారిందా? ఆపై సమీప గ్రామాలలో లైఫ్ గ్రూపులు ప్రారంభమయ్యాయా? ఎందుకంటే ఏమి జరుగుతుందో వారు విన్నారు.

జోన్ అనేక లైఫ్ గ్రూపులు ప్రారంభించబడడం చూసే ప్రయాణంలో ఉన్నాడు, అయితే ఇది జరగడానికి అసలు కారణం దేవుడే. ప్రభువైన యేసు కోసం అసాధారణమైన కార్యాలు చేయడానికి సాధారణ వ్యక్తుల శక్తి కారణం. ఉప-సహారా ఆఫ్రికా అంతటా గ్రామాలలోని ఈ సాధారణ ప్రజలే **దేవునికి శక్తివంతమైన చెట్లు**!
డిగ్నిటీ ప్రయాణం ఇంకా వ్రాయబడుతోంది. మీరు దానిలో భాగం కావచ్చు. మీ గ్రామంలోనూ, వెలుపల దేవుడు చేస్తున్న దానిలోనూ మీరు భాగం కావాలని కోరుతున్నారా? మీరు శక్తివంతమైన వృక్షంగా మారవచ్చు.

ఇతరులు కూడా శక్తివంతమైన వృక్షాలుగా ఎదగడంలో సహాయపడగలరు.

జోన్ ఒక శక్తివంతమైన వృక్షం, దేవుడు కోరినది చేయడానికి అతడు ప్రయత్నించాడు. ప్రతిగా అతడు కలిసిన వ్యక్తులు అదే విధంగా మారారు, దేవుడు తమను కోరినది చేయడానికి వారు ప్రయత్నించారు. ఇంకా అనేక మంది దేవుడు అడుగుతున్నదానిని చేస్తున్నట్లు డిగ్నిటీ వృత్తాంతం రాయబడుతూ ఉంది.

మీరు నాయకుడిగా ఉండాల్సిన అవసరం లేదు. మీకు విస్తృతమైన తర్ఫీదు అవసరం లేదు. మీకు పెద్దగా డబ్బు అవసరం లేదు. దేవుడు ప్రతి ఒక్కరినీ, ఎవరినైనా ఉపయోగించగలడు - కాబట్టి ఆయన మిమ్ములను ఉపయోగించుకోగలడు!

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

ప్రెషియస్, ఎస్తేర్, జాన్ లు తమ గ్రామంలోని లైఫ్ గ్రూపుల గురించి ఏమి చెప్పారో చదవండి.

**ప్రెషియస్**: *"అప్పటికే నేను చెడ్డవాడిగా ఉన్నాను. నేను చెడు పనులు చేసాను, నేను డిగ్నిటీ కార్యక్రమంలో ఉండలేనని అనుకున్నాను. అయితే ఇప్పుడు నేను దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను, ఆయన నన్ను మార్చాడు. ఇప్పుడు, నేను ఉపాధ్యాయుడిని, ఇతరులకు బోధిస్తున్నాను. ప్రజలు లైఫ్ గ్రూపులలో సంతోషంగా ఉండడం నేను చూస్తున్నాను, ఎందుకంటే వారు తమ పనిలో నమ్మకాన్ని పొందారు. బాధ్యతలు అప్పగింపబడ్డారు. వారు వేచి ఉన్న సైన్యంలా ఉన్నారు."*

**ఎస్తేర్**: *"డిగ్నిటీ అనేది గ్రామాలలోనూ, చుట్టుపక్కల ప్రజల మధ్యకూ ప్రేమను తీసుకువచ్చింది. ప్రజలు ఒకరినొకరు ప్రేమించుకోవడం, ఒకరికొకరు సహాయం చేసుకోవడం నేర్పుతుంది."*

**జాన్**:*"డిగ్నిటీ సందేశం గ్రామాలలో పరిష్కారంలో భాగం కావడానికి నన్ను ప్రేరేపించింది. మనుషులను మార్చే శక్తి దానికి ఉంది."*

**బైబిలు వచన భాగం: సజీవపు రాళ్ళు**

మనం దేవుని కోసం శక్తివంతమైన చెట్ల గురించి మాట్లాడేటప్పుడు, ఒక వ్యక్తి అధిక ఫలాలను ఇచ్చే అందమైన, ఆరోగ్యకరమైన చెట్టుగా మారడం గురించి ఆలోచించడం సహాయకరంగా ఉంటుంది. వారు ఇతరులకు నీడను అందిస్తారు (వారు ఇతరులను ప్రేమిస్తారు, వారి విశ్వాసంలో వారికి సహాయం చేస్తారు). వారు ఫలాలను అందిస్తారు (వారు దయతో, ఆనందంగా, అందరితో సమాధానంగా ఉంటారు).

అయితే, చెట్లు కొన్నిసార్లు తమంతట తాముగా నిలుస్తాయి. ఒక గ్రామంలో ఒంటరిగా నిలబడి ఉన్న ఒక శక్తివంతమైన చెట్టును మనం కోరుకోవడం లేదు, ప్రతి ఒక్కరూ ప్రభువైన యేసును ప్రేమించాలని, ఇతరులను ప్రేమించాలని, మార్పును తీసుకురావాలని మనం కోరుకుంటున్నాము!

*కాబట్టి ఈ పాఠంలో మనకు సహాయం చేయడానికి భిన్నమైన చిత్రాన్ని ఉపయోగించబోతున్నాం. మీ గ్రామంలో ప్రతి వ్యక్తి ఒక్కో రాయి అని మాట్లాడతాం. మీ గ్రామంలోనూ, చుట్టుపక్కలా అనేక రాళ్ళు ఉన్నాయి. మీ*

గ్రామంలో అనేక మంది ఉన్నారు.

ఊహించుకోండి. ప్రతి రాయి భిన్నమైన ఆకారం, భిన్నమైన పరిమాణం, భిన్నమైన రంగు కలిగియుంటాయి. ఒక్క రాయి తనంతట తానే మార్పును తెచ్చేలా కనిపించకపోవచ్చు, అది సులువుగా విసిరివేయబడవచ్చు. అయితే ఈ విలువైన రాళ్లన్నింటినీ సేకరించి వాటిని ఒకచోట చేర్చమని దేవుడు నిన్ను కోరాడు. మీరు రాళ్లను కలిపితే అవి బలమైన గోడను తయారు చేయగలవు, అవి ఒకదానికొకటి కలిసి అందంగానూ, ఒక్క రాయి ఉండేదాని కంటే మరింత బలంగానూ ఉండేదానిని నిర్మించడానికి సంపూర్ణంగా సరిపోతాయి.

> [4]మనుష్యులచేత విసర్జింపబడినను, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు అమూల్యమును
> సజీవమునైన రాయియగు ప్రభువు నొద్దకువచ్చిన వారై, [5]యేసుక్రీస్తు ద్వారా దేవునికి
> అనుకూలములగు ఆత్మసంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా
> ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మసంబంధమైన మందిరముగా
> కట్టబడుచున్నారు.[6]. ఏలయనగా
>
> ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు
> అమూల్యమునగు మూలరాతిని సీయోనులో
> స్థాపించుచున్నాను; ఆయన యందు విశ్వాసముంచువాడు
> ఏ మాత్రమును సిగ్గుపడడు అను మాటలేఖనమందు వ్రాయబడియున్నది.
> [7]విశ్వసించుచున్న మీకు, ఆయన అమూల్యమైనవాడు;
> విశ్వసింపని వారికైతే ఇల్లు కట్టువారు ఏ రాతిని నిషేధించిరో
> అదే మూలకు తలరాయి ఆయెను. మరియు
> అది అడ్డురాయియు అడ్డుబండయు ఆయెను.
>
> [8]కట్టువారు వాక్యమునకవిధేయులై తొట్రిల్లుచున్నారు,
> దానికే వారు నియమింపబడిరి.
>
> [9]అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన
> వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను
> ప్రచురము చేయునిమిత్తము, ఏర్పరచబడిన వంశమును,
> రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును,
> దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.[10]. ఒకప్పుడు
> ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి; ఒకప్పుడు
> కనికరింపబడక యిప్పుడు కనికరింపబడినవారైతిరి.

1 పేతురు 2:4-10

*[19]కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని*
*యింటివారునై యున్నారు.[20]క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును*
*ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు.[21]ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా*
*అమర్చబడి, ప్రభువు నందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది.[22]ఆయనలో మీరు*
*కూడ ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు.*

*ఎఫెసీయులు* 2:19-22

**బోధన: సజీవపు రాళ్ళు**

మీరు ఎప్పుడైనా ఒక గోడ లేదా ఇల్లు నిర్మించారా? అడుగుభాగాన్న పెట్టబడిన మొట్టమొదటి రాళ్ళు ఎల్లప్పుడూ చాలా ప్రాముఖ్యమైనవి. ఎందుకంటే మిగిలిన భవనం వాటిపై నిలుస్తుంది. అవి చాలా బలంగానూ, చాలా సురక్షితంగానూ ఉండాలి.

1 పేతురు 2:4-10లో ప్రభుపైన యేసు 'సజీవమైన రాయి' గా ఉండడం గురించి మాట్లాడుతున్నాడు. మనలో ప్రతి ఒక్కరు 'సజీవమైన రాళ్ల' వలే ఉండాలి. ప్రభుపైన యేసు దేవుని భవనానికి పునాది, మనం ఆయనలో విశ్వాసం ఉంచిన సజీవ రాళ్లం. ప్రభుపైన యేసు అను పునాది మీద మన జీవితాలను ఉంచుతాము.

ఎఫెసీయులకు 2:19-22లో ఇది ప్రభుపైన యేసును ప్రధాన మూలరాయిగా చూపిస్తుంది. ఆయన మన జీవితాలను నిర్మించుకునే బలమైన రాయి, ఆయన దృఢమైన, స్థిరమైన పునాది.

కొందరు వ్యక్తులు ప్రభుపైన యేసును సజీవ రాయిగా తిరస్కరిస్తారు, తమ జీవితాలను వారి స్వంత మార్గంలో నిర్మించుకుంటారు. మనం ఇప్పటికీ ఈ వ్యక్తులను ప్రేమిస్తున్నాము. ప్రభుపైన యేసుమీద తమ జీవితాన్ని కట్టుకోవడమే వారు చేయగలిగిన ఉత్తమమైన పని అని అర్థం చేసుకోవడంలో వారికి సహాయం చేస్తాము!

విశ్వసించే మన విషయంలో, సజీవ రాళ్ల వలే మనం ప్రభుపైన యేసుతో కలిసి అందమైన దానిని నిర్మించగలము! 1 పేతురు నుండి వచనభాగాలు దేవుడే ప్రధాన నిర్మాణకుడు అని మాట్లాడుతున్నాయి. దేవుడు సంతోషపడే ఆత్మీయ గృహంగా మనలను నిర్మించడం గురించి మాట్లాడుతుంది. దేవుడు తనను ఎన్నుకున్న ప్రజలుగా ఉండటానికి మనందరినీ కలుపుతున్నాడు, ఆయన ప్రతి రాయిని చాలా జాగ్రత్తగా ఎన్నుకున్నాడు (అంటే మీరూ, మీ గ్రామంలోని ప్రజలూ). వారికి సరిగ్గా సమకూరుస్తున్నాడు. ఈ భవనం అప్పుడు పరిశుద్ధాత్మ కోసం నివాస స్థలం అవుతుంది; దేవుడు అందులో నివాసిస్తాడు, ఆయన ప్రజల ద్వారా నివసిస్తాడు. దేవుడు ప్రతి రాయిని విలువైనదిగా చూస్తాడు, అయితే మనమందరం సంబంధపరచబడి, అద్భుతమైనదానిని నిర్మించడంలో మరింత బలంగా ఉండటానికి కలిసి పనిచేయాలని ఆయన కోరుకుంటున్నాడు! ఆ కారణంగా మన సంఘములలో, మన గ్రామాలలో, మన సమాజాలలో, మన దేశంలో మనం ఐక్యంగా ఉండడం, కలిసి పనిచేయడం చాలా ముఖ్యం అని దేవుడు చెప్పాడు.

**ప్రశ్నలు: సజీవపు రాళ్ళు**

- మీరు ఎప్పుడైనా దేనినైనా నిర్మించారా లేదా ఏదైనా నిర్మించబడడాన్ని చూశారా? అలా అయితే,

ఏమిటి?

- మీరు నిర్మిస్తున్నప్పుడు, మీరు నిర్మాణాన్ని పూర్తి చేసినప్పుడు మీకు ఏ విధంగా అనిపించింది?
- దీనిని నిర్మించడానికి ఏ పదార్థాలు ఉపయోగించబడ్డాయి?
- ఉపయోగించిన పరికరాలు ఏవైనా ఎక్కువ ముఖ్యమైనవిగా ఉన్నాయా లేదా పూర్తి చేసిన వస్తువును తయారు చేయడానికి అవన్నీ అవసరమా?

**బోధన: డిగ్నిటీ విలువలు**

సమాజం ద్వారా ప్రజలను ప్రభువైన యేసు వద్దకు తీసుకురావడానికీ, ఆ విధంగా చెయ్యడం ద్వారా అన్ని రూపాలలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించడానికీ డిగ్నిటీ ఉనికి కలిగి ఉంది. దీనిలో ఆత్మ, ఆరోగ్యం, సమాజం,ఆర్థిక, పర్యావరణముల పేదరికాలు ఉన్నాయి.

ఈ పనిలో కీలకమైన మూడు అంశాలు:

1. మార్గదర్శకత్వం
2. ప్రజలు
3. కలిసి పని చేయడం

**1.మార్గదర్శకత్వం**

సంఘం అత్యంత బలహీనంగా ఉన్న ప్రాంతాలలో సహాయం చేయడమే డిగ్నిటీ లక్ష్యం. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలోని వ్యక్తులను వారి సమాజాలలో నూతనంగా ప్రారంభించేందుకూ, పెద్ద మార్పును తీసుకురావడానికి వారిని కట్టడం, శక్తితో నింపడానికీ మేము కోరుతున్నాము!

లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికీ, మీ గ్రామంలో ప్రభావం చూపడానికీ మీకు కావలసినవన్నీ ఇప్పటికే మీ వద్ద ఉన్నాయని మేము నమ్ముతున్నాము. మీ గ్రామంలో మీకు ఇప్పటికే బంధుత్వాలు, సంబంధాలు ఉన్నాయి. మీరు ఈ కోర్సు చేస్తున్న కారణంగా దేవుణ్ణి వెంబడించే, ఇతరులను ప్రేమించే హృదయం మీకు ఉందని మేము యెరుగుదుము. మీకు సహాయం చేసే దేవుడు మీ పక్షాన ఉన్నాడు!

మీరు ఈ పుస్తకాన్ని అధ్యయనం చెయ్యడానికి విశ్వాసంతో ఒక అడుగు వేయడం అద్భుతమైనదని, మీరు నేర్చుకోవాలనుకుంటున్నారనీ, మీ సమాజంలో మార్పు తీసుకురావడానికి మీకు హృదయం ఉందనీ మేము తలస్తున్నాము. మీకు అవసరమైనవన్నీ మీ వద్ద ఉన్నాయి, మేము కేవలం మీకు సహాయం చేయాలని కోరుతున్నాము, మీ కోసం అన్ని పనులు చేయడం ద్వారా కాదు, మీకై మీరే చేయడం, ఇతరులకు బోధించడం నేర్చుకోవడంలో మీకు సహాయం చేయడం అని తలస్తున్నాము. అన్నింటికంటే ముఖ్యంగా, మీ గ్రామం మీకు బాగా తెలుసు! మీరు ఎదగడానికి చాలా కాలం పాటు కొనసాగే సామర్థ్యాన్ని కలిగిఉన్నదానిని ప్రారంభించబోతున్నారు, ఇది మీ పూర్తి గ్రామాన్ని, దానికి మించి ప్రభావితం చేస్తుంది.

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

టెంబో* కెన్యాలోని గాంజేలో నివసిస్తున్నాడు. అతడు తన గ్రామంలోనూ, సమీప గ్రామాలలో అనేక నూతన

సంగతులను ప్రారంభించాడు, అతడు అనేక లైఫ్ గ్రూపులను స్థాపించాడు, కాబట్టి అతడు ఎందుకు, ఏ విధంగా చేస్తున్నాడని మేము అతనిని అడిగాము!

గంజే ప్రాంతంలో కొన్ని మసీదులు నిర్మించబడ్డాయని, అనేక మంది ప్రజలు సంఘానికి బదులుగా మసీదుకు హాజరుకావడం ప్రారంభించారని టెంబో వివరించారు. ఇది టెంబోను ఇబ్బంది పెట్టింది. విస్తృత సమాజాన్ని ఇస్లాం హస్తగతం చేసుకోడానికి ముందే చర్య తీసుకునే అవకాశం ఉందని అతడు నమ్ముతున్నాడు.

టెంబో తన ఇంటి దగ్గర 2018లో లైఫ్ గ్రూపుని ప్రారంభించాడు. ఇటీవల మసీదుకు హాజరుకావడం ప్రారంభించిన ఒక స్నేహితుడు బైబిలు చెప్పే దాని గురించి మరింత తెలుసుకోవడానికి తన వెంట రావడం చూసి ప్రోత్సహించబడ్డాడు. ఆ వ్యక్తి ప్రభువైన యేసును వెంబడించాలని నిర్ణయించుకున్నాడు. సంఘానికి తిరిగి వచ్చాడు, అలాగే లైఫ్ గ్రూపుకు హాజరయ్యాడు. ప్రభువైన యేసును వెంబడించడం అంటే ఏమిటో అన్వేషించడంలో, అర్థం చేసుకోవడంలో ప్రజలకు సహాయం చేయడానికి లైఫ్ గ్రూపులు ఒక ఉపయోగకరమైన సాధనం అని ఇది టెంబోకు చూపించింది. ఇది తన సంఘంలో చాలా అవసరమని అతడు భావిస్తున్నాడు.

అప్పటి నుండి టెంబో లైఫ్ గ్రూపులను స్థాపించడానికి తన స్వంత పద్ధతిని అభివృద్ధి చేసాడు. అతని మొదటి గుంపును ప్రారంభించిన తరువాత, గుంపులో మరొకరు దానిని నడిపించేలా చూసుకొనేవాడు. అప్పుడు అతడు, అతని గుంపులోని మరికొందరు పొరుగు సంఘంలోని కొంతమంది స్నేహితులతో మాట్లాడి, వచ్చి వారికి లైఫ్ గ్రూపుని ప్రారంభించడంలో సహాయం చేయమని ప్రతిపాదించారు. గుంపు తమంతట తాముగా కొనసాగగలదని వారు విశ్వసించే వరకు వారు కలిసి ప్రతి వారం ఈ కొత్త గుంపుతో కలవడానికి వెళ్ళారు.

టెంబో, అతని స్నేహితుడు మరొక సంఘానికి వెళ్లి మళ్లీ అ విధానాన్ని అనుసరించారు! అతడు సమూహాలను ప్రారంభించాలనుకునే సమాజాల జాబితాను కలిగి ఉన్నాడు. అతని ఇటీవలి వివరాల ప్రకారం, అతడు దానిని సాధించగలడని మేము ఆశిస్తున్నాము!

**గోప్యత కోసం పేరు మార్చబడింది*

?

**ప్రశ్నలు: టెంబో వృత్తాంతం**

- టెంబో నూతనమైన దానిని ఏమి చేసాడు?
- టెంబో తన గ్రామంలో, సమీప గ్రామాలలో ఎలాంటి ప్రభావం చూపాడు?
- టెంబో తన లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి చాలా డబ్బు, పెద్ద ఇల్లు లేదా చాలా చదువులు ఉన్నాయని మీరు అనుకుంటున్నారా? గ్రూపులను ప్రారంభించడానికి అతడు ఏమి ఉపయోగించాడు?
- లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి మీకు సహాయపడేవి మీరు ఇప్పటికే ఏమి కలిగి ఉన్నారు?



*"నా గ్రామంలో మార్పు తీసుకురావడానికి నాకు చాలా వనరులు లేదా పరికరాలు అవసరమని నేను భావించాను. వ్యత్యాసాన్ని కలిగించే విలువైనది నా వద్ద లేదని నేను అనుకున్నాను. నేను లైఫ్ గ్రూపుని ప్రారంభించడం గురించి ఆలోచించినప్పుడు, వ్యక్తులతో స్నేహం చేయడం, నా సంఘంలోని పరిస్థితిని అర్థం*

*చేసుకోవడం అత్యంత విలువైన విషయాలు అని నేను గ్రహించాను. నేను ఇప్పటికే ఈ రెండు విషయాలను కలిగి ఉన్నాను! " –* ***ముతాంబో***

**2. ప్రజలు**

వ్యక్తులు చాలా ముఖ్యం. సాధారణ ప్రజలు ప్రభువైన యేసు కోసం అసాధారణమైన పనులు చేయగలరు!

దేవుడు అక్కడ ఉంచిన వారు, పని చేయాలనుకుంటున్న వ్యక్తులు ప్రతి సమాజంలో ఉన్నారని మేము నమ్ముతున్నాము. అది నువ్వే! దేవుడు నిన్ను సజీవ రాయిగా ఉపయోగించాలని ఆయన కోరుకుంటున్నాడు, ఇతర సజీవరాళ్లను సేకరించాలని కోరుకుంటున్నాడు కాబట్టి దేవుడు నిన్ను మీ గ్రామంలో ఉంచాడు అని నీకు తెలుసా? ఇది ఎంత అద్భుతం!

మీ గ్రామంలో ప్రజలే అత్యంత ముఖ్యమైన వనరు. వారు దేవుడు ఉపయోగించాలనుకునే విశిష్టమైన, ప్రత్యేకమైన సజీవ రాళ్లు.

**కార్యాచరణ: సజీవపు రాళ్ళు**

ప్రతి వ్యక్తి సజీవ రాయి అని మేము మాట్లాడాము. ప్రతి వ్యక్తి భిన్నంగా ఉంటారు. రాళ్ళు అనేక రకాల ఆకారాలు, పరిమాణాలు, రంగులు కలిగి ఉంటాయి. మీ నోట్‌బుక్‌లో ఒక రాతి గోడను గీయండి. మీ గ్రామంలోని ప్రజల గురించి, వారు ఏ విధంగా జీవించగలరో ఆలోచించండి. మీ నోట్‌బుక్‌లోని ప్రతి రాళ్లపై వారి పేర్లను రాయండి. ఇతరులు చూడని వ్యక్తుల పేర్లను వ్రాయడానికి జ్ఞాపకం ఉంచుకోండి. దేవుడు వారిని కూడా ఉపయోగించాలనుకుంటున్నాడు!

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

మీ నోట్‌బుక్‌లో రాతి గోడ రూపురేఖలను కనుగొని దానిని గుంపుకు చూపించండి. వారి గ్రామంలోని ప్రజల గురించి, వారు జీవించే రాళ్లు ఏ విధంగా ఉండవచ్చో ఆలోచించేలా చేయండి. ఈ గోడలోని ప్రతి రాతిపై ఆ వ్యక్తుల పేర్లను వ్రాయండి. ఇతరులు చూడని వ్యక్తుల పేర్లను వ్రాయడానికి జ్ఞాపకం ఉంచుకోండి. దేవుడు వారిని కూడా ఉపయోగించాలనుకుంటున్నాడు!

**3. కలిసి పని చేయడం**

ప్రభువైన యేసు ద్వారా అనేక మంది వ్యక్తులను వారి సమాజంలో ఒకచోట చేర్చడం మార్పు కోసం బలమైన శక్తి అని మేము నమ్ముతున్నాము!

ప్రజలు కలిసి పనిచేస్తేనే గ్రామం మరింత బలంగా ఉంటుందని మేము నమ్ముతున్నాం. అంటే సంఘములలో ప్రజలు కలిసి పని చేస్తారు. అంటే వివిధ సంఘముల నుండి ప్రజలు కలిసి పని చేస్తారు. అంటే సంఘముకు వెళ్ళని వ్యక్తులు సంఘముకు వెళ్ళే వ్యక్తులతో కలిసి పని చేస్తారు. అంటే వివిధ కుటుంబాలకు చెందిన వారు కలిసి పనిచేస్తారు. అంటే వివిధ గ్రామాలు కలిసి పని చేస్తాయి. ఒకరికొకరు సహాయం చేస్తాయి!

లైఫ్ గ్రూపులు గ్రామాలు కలిసి రావడానికీ, వారి సమాజాలను సుసంపన్నం చేయడానికీ కలిసి పని చేయడం శక్తివంతమైన మార్గం.

ఫెస్టస్ తన ప్రాంతంలోని అనేక గ్రామాలలో లైఫ్ గ్రూపులను ప్రారంభించడంలో సహాయపడ్డారు. అతడు ఇలా అన్నాడు, *"మేము మా ప్రాంతంలో డిగ్నిటీని ప్రారంభించినప్పటి నుండి, వివిధ సంఘముల నుండి ప్రజలు కలిసి పనిచేయడానికీ, సహకరించడానికి ప్రారంభించారు. మేము సహకరించడం ప్రారంభించినప్పుడు, సంఘమునకు రాని వ్యక్తులు, క్రీస్తును ఎరుగని వారు మా మధ్య చూసిన సహకారం కారణంగా ఇప్పుడు క్రీస్తును తెలుసుకుంటున్నారు."*

**కార్యాచరణ: కలిసి పని చేయడం**
మీ నోట్‌బుక్‌కి తిరిగి వెళ్ళండి, రాతి గోడ రూపురేఖలను కనుగొనండి. మీరు కలిసి పనిచేయడం గురించి ఆలోచించినప్పుడు, ప్రజలు కలిసి పని చేస్తే ఏమి జరుగుతుందో ఆలోచించినప్పుడు జ్ఞాపకమునకు వచ్చే అన్ని పదాలను రాళ్ల చుట్టూ రాయండి. ఇవి కొన్ని ఉదాహరణలు:

- ఐక్యత
- స్నేహం
- మార్పు

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**
మీ నోట్‌బుక్‌లో రాతిగోడ రూపురేఖలను కనుగొనండి, కలిసి పనిచేయడం గురించి ఆలోచించినప్పుడు, వ్యక్తులు కలిసి పనిచేస్తే ఏమి జరుగుతుందో ఆలోచించినప్పుడు మనసుకు వచ్చే అన్ని పదాలను బిగ్గరగా చెప్పమని అడగండి. రాళ్లచుట్టూ ఈ పదాలను వ్రాయండి. ఇవి కొన్ని ఉదాహరణలు:

- ఐక్యత
- స్నేహం
- మార్పు

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**
స్కందు* తనని లైఫ్ గ్రూపు సమావేశానికి ఆహ్వానించిన స్నేహితుడి నుండి డిగ్నిటీ గురించి విన్నాడు. స్కందు మీటింగ్‌కి వెళ్లాడు, లైఫ్ గ్రూపు చేస్తున్నదానిని, నేర్చుకుంటున్నదానిని చూసి అతడు ఆశ్చర్యపోయాడు. స్కందు ఆ గ్రామంలో నివసించలేదు, అయితే తన గ్రామంలో ఏదైనా ప్రారంభించాలనుకున్నాడు. ఇది చాలా సులభం అని, అతనితో చేరడానికి ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు మాత్రమే అవసరమని, సమావేశాలను ప్రారంభించడంలో సహాయపడడానికి అతడు పుస్తకం ప్రతిని తీసుకోవచ్చని గుంపు అతనికి

చెప్పింది.

కాబట్టి, అతడు ఇంటికి వెళ్ళాడు ప్రజలను సేకరించడం ప్రారంభించాడు. ప్రారంభంలో, అతడు తన స్వంత ఆంగ్లికన్ సంఘం నుండి ప్రజలను ఆహ్వానించాడు. వారందరూ వచ్చి లైఫ్ గ్రూపును ఏర్పాటు చేయడం ప్రారంభించారు - అయితే తదుపరి చర్చ తరువాత, వారు ఇతర వ్యక్తులను మరింతగా కలుపుకొని ఉండాలని, ఇతరులను చేరేలా ప్రోత్సహించాలని వారు గుర్తించారు. వారు దాని గురించి ప్రార్థించారు. న్కండు వారు వెళ్లి, ప్రతి ఒక్కరూ ఇతర సంఘం నుండి మరొక వ్యక్తిని తిరిగి గుంపుకు తీసుకురావాలని వారికి చెప్పాడు. మరుసటి వారం, అనేక మంది వచ్చారు. లైఫ్ గ్రూపు చాలా పెద్దది కాబట్టి వారు రెండు వేరు వేరు గుంపులుగా విడిపోవలసి వచ్చింది!

**గోప్యత కోసం పేరు మార్చబడింది*

**ప్రశ్నలు: లైఫ్ గ్రూప్‌ల తేడా**

చివరి పాఠం నుండి గ్రామం గురించిన వృత్తాంతం మీకు జ్ఞాపకం ఉందా? అనేక వాదనలు, పోటీలు, ఎవరూ కలిసి పని చేయకపోవడం ఉన్న గ్రామం గురించి మాట్లాడిన సందర్భం.

- ఈ రోజు మీరు చదివిన లైఫ్ గ్రూపులు గత వారం వృత్తాంతంలోని గ్రామానికి ఏ విధంగా భిన్నంగా ఉన్నాయి?
- లైఫ్ గ్రూపులు ఏమి చేసాయి?
- వ్యక్తులు ఆహ్వానించబడినప్పుడు, లైఫ్ గ్రూపుకు వెళ్లినప్పుడు వారు ఏ విధంగా భావించారని మీరు అనుకుంటున్నారు?

*"మా గ్రామంలో నూతనమైన దానిని ప్రయత్నించడానికి నేను భయపడ్డాను, ఎందుకంటే అనేక మందికి మార్పు ఇష్టం లేదు, సంఘాలు చాలా సంవత్సరాలుగా అదే పని చేస్తున్నాయి. సంఘములు కలిసి పనిచేయడం, బాధపడువారిని చేరుకోవడం చూడాలని నేను కోరుకున్నాను. నేను నూతనంగా ప్రయత్నించాలని దేవుడు చెప్పినట్లు నేను భావించాను. లైఫ్ గ్రూపు అద్భుతమైన కార్యాలు జరిగించింది, అంటే వివిధ సంఘముల నుండి ప్రజలు కలిసి పనిచేయడం ప్రారంభించారు, వారు కలిసి ఆకలితో ఉన్న వారికి సహాయం చేస్తూ వచ్చారు. వారు కలిసి పని చేయడం కాపరులు చూసి సంతోషిస్తున్నారు. నేను దేవుణ్ణి విశ్వసించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఆయన నాకు ధైర్యాన్ని ఇచ్చాడు ఎందుకంటే ఇప్పుడు నేను అనేక సమాజాలలో లైఫ్ గ్రూపులను ప్రారంభించడంలో ప్రజలకు సహాయం చేస్తున్నాను!"* - ***ముతాంటో***

**ప్రార్థించండి**

రాళ్లపై వ్యక్తుల పేర్లతో మీ నోట్‌బుక్‌లో మీరు గీసిన చిత్రాన్ని తిరిగి చూడండి. ఆ ప్రజలలో ప్రతి ఒక్కరు సజీవ రాళ్లుగా మారాలని, వారు ప్రభువైన యేసుపై విశ్వాసం ఉంచాలని, ప్రభువైన యేసు పునాదిపై తమ జీవితాలను ఉంచాలని ప్రార్థించండి. గ్రామంలో మార్పు తీసుకురావడానికి కలిసి పని చేయాలనీ, గ్రామంలో మార్పు

తీసుకురావడానికి సంఘములు కలిసి పనిచేయాలనీ ప్రార్థించండి.

*"అనేక గ్రామాలలో వివిధ సంఘములకు చెందిన ప్రజలు తమ సంఘానికి ఎవరు వస్తారు, ఎవరు బాగా పనులు చేస్తారనే దానిపై వాదిస్తారు, పోటీ పడుతుంటారు. న్కుండు వేరు వేరు సంఘముల నుండి ప్రజలను ఒకచోట చేర్చగలిగాడు, తద్వారా వారు వాదించడానికి బదులు వారు ఒకే కుటుంబం, దేవుని కుటుంబంలో భాగమని గ్రహించగలిగారు. వారు కలిసి పనిచేస్తే ఎక్కువ మందికి సహాయం చేయగలరు."- **అసిసి***

**ఈ వారం చేయడానికి**

ఈ ప్రయాణంలో మీకు సహాయాన్ని చెయ్యగల వ్యక్తిని, ప్రభువైన యేసును వెంబడించే, గ్రామంలో పరివర్తనను చూడాలనే ఆసక్తిగల వ్యక్తిని మీకు చూపించమని ఈ వారం దేవుణ్ణి ప్రార్థనలో అడగండి. వారు అంగీకరిస్తే ఆ వ్యక్తి మీకు ఏ విధంగా సహకారాన్ని ఇవ్వాలని మీరు కోరుకుంటున్నారో ఆలోచించండి. వారితో కలవడానికి, వారితో గౌరవప్రదమైన ప్రయాణాన్ని పంచుకోవడానికి ఏర్పాటు చేసుకోండి, దాని విషయంలో మీకు ఏది స్ఫూర్తినిచ్చిందో, మీరిద్దరూ అందులో ఏ విధంగా భాగం కాగలరో వారికి చెప్పండి. లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి వారు మీకు సహకారాన్ని ఇస్తారా అని అడగండి. మీ గ్రామంలో కొత్తగా ఏదైనా ప్రారంభించేందుకు దేవుడు మీకు సహాయం చేయమని కలిసి ప్రార్థించండి.

వారు మీకు ఏ విధంగా సహకారాన్ని ఇవ్వాలని మీరు కోరుకుంటున్నారో మీరు వారికి చెప్పేలా నిర్ధారించుకోండి!

ఈ వ్యక్తి మీతో కలిసి ***విలేజ్ జర్నీ*** ద్వారా కూడా పని చేయాలని నిర్ణయించుకోవచ్చు లేదా మీరు ప్రతి పాఠాన్ని చదివిన తరువాత వారితో సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. మీరు నేర్చుకున్న వాటిని వారితో పంచుకోవచ్చు.

**దానిని వ్రాయండి**

- డిగ్నిటీ వృత్తాంతాన్ని పంచుకోవడానికి మీరు ఎవరితో కలిశారు?
- లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి వారు మీకు సహకారాన్ని ఇస్తారా?
- వారు మీకు ఏ విధంగా సహకారాన్ని ఇవ్వాలని మీరు కోరుకుంటున్నారు?
- ఈ వ్యక్తి మీతో పాటు పుస్తకాన్ని పరిశీలిస్తారా లేదా ప్రతి పాఠం తరువాత మిమ్ములను కలుస్తారా?

**ఈ వారం, మీ పరిచయ వ్యక్తితో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయండి**

- మీ గ్రామంలోని పరిస్థితి, మీరు ఏమి చేయాలనుకుంటున్నారో వారికి చెప్పండి.
- మీరు ఇప్పటికే మాట్లాడిన వ్యక్తుల గురించి వారికి చెప్పండి.
- డిగ్నిటీ లేదా లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి వారి విషయంలో మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని సిద్ధం చేయండి.

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికి, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికి ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్మలను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: వెళ్ళండి. మీ గ్రామంలోని రాళ్లను కనుగొనండి, మీరు చుట్టూ తిరిగేటప్పుడు దేవుడు మీ గ్రామంలోని ప్రతి వ్యక్తిని సజీవ రాయిగా మార్చమని ప్రార్థించండి.

**ఎంపిక 2**: మీ జేబులో ఒక చిన్న రాయిని ఉంచండి. దానిని వారమంతా మీతో తీసుకెళ్లండి. మీకు రాయి గురించిన ఆలోచన వచ్చిన ప్రతీ సారీ, మీ గ్రామంలోని సజీవ రాళ్లను కలిసి పనిచేయడానికీ, ఐక్యంగా ఉండటానికి దేవుడు మిమ్మును ఉపయోగించమని ప్రార్థించండి.

**ఎంపిక 3**: మీ గ్రామంలో ఒక గోడ లేదా భవనాన్ని కనుగొనండి, వెళ్ళండి అది ఏ విధంగా తయారు చేయబడిందో చూడండి.

- ఇది బలంగా ఉందా?
- రాళ్లు ఏ విధంగా కలిసి ఉంటాయి?
- రాళ్లు వేరు వేరు ఆకారాలు, పరిమాణాల్లో ఉన్నాయా?
- గోడ/భవనం దేనిపై నిర్మించబడింది? ఇది బలమైన లేదా బలహీనమైన పునాదేనా?

**ఎంపిక 4**: మీకు సంఘ నాయకుడిగా ఉన్న స్నేహితుడు ఉన్నట్లయితే అతని దగ్గరకు వెళ్ళండి, వారితో ఈ ప్రశ్నలను చర్చించండి.

- వారు ఏ విధంగా పని చేస్తున్నారో వారిని అడగండి?
- సంఘ నాయకుడిగా వారు ఏ విధంగా ఉన్నారో వారిని అడగండి. వారు ఆనందిస్తున్నారా? వారికి కష్టంగా అనిపిస్తుందా? సవాళ్లు ఏమిటి?
- అతని సంఘంలోని వ్యక్తులు విషయంలో వారు ఏ విధంగా భావిస్తున్నారో వారిని అడగండి.
- సంఘాలు కలిసి పనిచేస్తాయా, ఎందుకు లేదా ఎందుకు చేయవు అని వారిని అడగండి.
- గ్రామంలో లైఫ్ గ్రూపును ప్రారంభించడం మంచి ఆలోచన కాదా, మీరు ఎవరితో ఈ ఆలోచనను పంచుకోగలరో వారిని అడగండి.

మీ సంభాషణ నుండి గమనికలను మీ నోట్‌బుక్‌లో రాయండి.



## టూల్కిట్:యేసులో నడవండి

**మే 1832లో జన్మించిన జేమ్స్ హడ్సన్ టేలర్ బ్రిటీష్ మిషనరీ, అతడు సువార్తతో అప్పటికి చేరుకోని చైనా దేశానికి సువార్తను పంచుకున్నాడు. అతడు చైనా దేశంతో ప్రభువైన యేసును పంచుకోవడానికి వందలాది మంది మిషనరీలను పంపిన చైనా ఇన్‌ల్యాండ్ మిషన్ వ్యవస్థాపకుడిగా ప్రసిద్ధి చెందాడు.**

హడ్సన్ టేలర్ ఆ సమయంలోని మిషనరీలకు చాలా భిన్నంగా పరిచర్యను గురించి అర్థం చేసుకొన్నాడు. అతడు భాషను నేర్చుకోవడం ద్వారా, స్థానిక దుస్తులను స్వీకరించడం ద్వారా, స్థానికుల వలె తన జుట్టును కలిగియుండడం ద్వారా సంస్కృతిలో తనను తాను కలుపుకున్నాడు. అతని జీవితంలో ఎక్కువ భాగం బైబిలును మాండరిన్ బాష లోనికి అనువదించడానికి గడిపాడు. ప్రజలకు సేవ చేయడంలో సహాయం చేయడానికి అతడు వైద్యుడిగా తర్ఫీదు పొందాడు. అతడు చిన్న గుంపులను కూడా నడిపించాడు, ప్రజలతో సమయం గడిపాడు, దేవునితో వారి నడకలో ఎదగడానికి వారికి సహాయం చేశాడు.

తన స్వంత ఒప్పుకోలు ప్రకారం, హడ్సన్ టేలర్ బలమైన వ్యక్తి కాదు. మిషనరీగా అతని జీవితం శ్రమ, కష్టాలతో నిండిపోయింది. అతని భార్య ముప్పై మూడు సంవత్సరాల వయస్సులో మరణించింది, వారి ఎనిమిది మంది పిల్లలలో నలుగురు పది సంవత్సరాల వయస్సులోపు మరణించారు, హడ్సన్ స్వయంగా లెక్కలేనన్ని వైద్యసంబంధ పరిస్థితులతో బాధపడ్డాడు. అయినప్పటికీ, అతడు తన మనస్సులో చైనా ప్రజలతో శుభవార్త పంచుకోవడం కంటే ముఖ్యమైనది ఏమీ లేదని నొక్కి చెప్పాడు.

అతని పరిచర్య కేంద్రంలో దేవుని పట్ల లోతైన అభిరుచి ఉంది. అతడు ప్రార్థనా యోధుడిగా ప్రసిద్ధి చెందాడు, అతడు క్రమంగా దేవుని వాక్యంలో సమయాన్ని గడిపాడు. తన బలహీనత, బాధల సమయాలలో కూడా, తనను ప్రేమించే దేవుని పాదాల చెంతకు రాగలదని అతనికి తెలుసు. తన దినచర్య పుస్తకం ఒకదానిలో అతడు ఇలా వ్రాశాడు, *"నేను నా బైబిలు చదవలేనంత బలహీనంగా ఉన్నాను ... ప్రార్థన కూడా చెయ్యలేని స్థితిలో ఉన్నాను, నేను చిన్న పిల్లవాడిలాగా దేవుని చేతుల్లో పరుండి విశ్వసించగలను."*

దేవునితో ఉన్న ఈ సంబంధమే హడ్సన్ టేలర్‌ను అతని పనిలో ముందుకు నడిపించింది, అది అతనిని ప్రోత్సహించింది. చైనా ప్రజల కోసం తన సర్వస్వాన్ని సమర్పించేలా చేసింది. దేవునితో అతని సంబంధం అతని పని అంతటికీ పునాది. అతని ప్రార్థన సమయాలు, బైబిలు అధ్యయనం, దేవునితో సహవాసం లేకుండా, హడ్సన్ టేలర్ విజయాలు ఏవీ సాధ్యం కాదు.

హడ్సన్ టేలర్ వంటి మిషనరీల పని, ఉదాహరణ ద్వారా వేలాది మంది చైనా ప్రజలు ప్రభువైన యేసును తెలుసుకున్నారు. ఈ రోజు వరకు, చైనా ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సంఘములలో ఒకటి. ఇదంతా వంద సంవత్సరాల క్రితం నాటిన విత్తనాల నుండి వచ్చింది.

హడ్సన్ టేలర్ వంటి వృత్తాంతములు స్ఫూర్తిదాయకంగా ఉంటాయి. దేవుడు మన జీవితంలో ఆ పనులను చేయలేడని భావించడానికి మనం శోధించబడవచ్చు. వాస్తవానికి, మనలాగే, వారు అసాధారణమైన దేవునితో సంబంధం కలిగి ఉన్న సాధారణ వ్యక్తులు. హడ్సన్ స్వంత మాటలలో, *"దేవుడు గొప్ప విశ్వాసం ఉన్న వ్యక్తుల కోసం చూడడంలేదు, అయితే ఆయనను వెంబడించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తుల కోసం చూస్తున్నాడు."* అంటే ఏదైనా నేపథ్యం, ప్రదేశం లేదా జీవిత నడక నుండి వచ్చిన వ్యక్తులు అని అర్థం. మనం దేవుణ్ణి వెంబడించాలని ఎంచుకున్నప్పుడు, మనం ఆయనతో జీవితాన్ని మార్చే నడకలోనికి ప్రవేశిస్తాము.

కొలొస్సయులు 2:6-7 ప్రభువైన యేసుతో ఈ నడక గురించి మాట్లాడుతుంది.

> 6 *కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు,* 7 *మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయన యందుండి నడుచుకొనుడి.*

మనం ప్రభువైన యేసును మన జీవితాలలోనికి స్వాగతించాము, ఆయనను స్వీకరించాము అంటే మనం ఆయనతో యదార్థమైన, చురుకైన సంబంధంలో జీవిస్తున్నాము. బైబిలులోని ఒక వచనం 'ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు' అని చెప్పుచున్నది. (గలతీ 2:20). మన చేతులు ఆయన చేతులుగా, మన పాదాలు ఆయన పాదాలుగా అవుతాయి.

మనం ఆయన జీవితాన్ని మన కోసం ఎంచుకున్నాము, మన జీవితాలనూ, మన నిర్ణయాలనూ ఆయన ఎవరై ఉన్నాడూ, ఆయన మన కోసం ఏమి కోరుకుంటున్నాడూ అనే విషయాలపై ఆధారపడి ఉంచుకొంటాము. ప్రభువైన యేసు బండ మీద తన ఇల్లు కట్టుకున్న వ్యక్తి గురించిన ఒక ఉపమానం చెప్పాడు (మత్తయి 7:24-27). వరదలు వచ్చి ఇంటిని కొట్టాయి అయితే అది బండ మీద నిర్మించబడింది, సరైన పునాది, కాబట్టి ఇల్లు స్థిరంగా ఉంది. ప్రభువైన యేసు ఈ ఉపమానంలోని బండలాంటివాడు, మనం మన విశ్వాసంలో, మన జీవితంలో స్థిరంగా నిలబడాలంటే, ఆయన చుట్టూ మన జీవితాలను నిర్మించుకోవాలి.

మనం విశ్వాసంలో బలపడాలని కొలొస్సయుల పత్రిక చెపుతుంది. మనం మన విశ్వాసాన్ని ప్రభువైన యేసుతో సంబంధంగా భావించినట్లయితే, మన విశ్వాసాన్ని బలపరచుకోవడమంటే ప్రభువైన యేసుకు దగ్గరవ్వడమే. మనం ఆయనతో సమయం గడపడం ద్వారా దీనిని చేస్తాము.

హడ్సన్ టేలర్ తన విశ్వాసాన్ని పెంపొందించుకోవడంలో ఒక మార్గం బైబిలు. బైబిలు అనేది దేవుని వ్రాతపూర్వక వాక్యం, వేల సంవత్సరాలుగా ఆయన దాని ద్వారా మనుష్యులతో మాట్లాడుతున్నాడు. మనం దేవుని వాక్యంలో సమయాన్ని వెచ్చించినప్పుడు, ఆయన మనకు సత్యాలను వెల్లడిస్తాడు, ఆయన ఎవరో మనకు చూపిస్తాడు, ఆయన వలే కనిపించేలా మన

జీవితాలను రూపొందిస్తాడు. మన విశ్వాసాన్ని పోషించడానికీ, బలపరచడానికీ దేవుని వాక్యమే ఆహారం అని మనం అర్థం చేసుకోవాలి.

ఏదైనా సంబంధంలో, సంభాషణ చాలా ప్రాముఖ్యమైనది. ప్రార్థన ద్వారా మనం దేవునితో సంభాషణ చేస్తాము. ఇది దేవునితో మాట్లాడటమే కాదు, వినడం కూడా ఉండాలి. ప్రార్థన అనేది మనకూ, పరలోకంలో ఉన్న మన తండ్రికీ మధ్య రెండు-మార్గాల సంభాషణగా ఉండాలి, అది ఆయనను మరింత లోతుగా, మరింత సన్నిహితంగా తెలుసుకునేలా చేస్తుంది. ప్రభువైన యేసు జీవితంలో ప్రార్థన చాలా ముఖ్యమైన భాగం. ఇది ఆయన భూమిమీద తన జీవితాన్ని గడపడానికి బలం, ధైర్యం, నిరీక్షణనూ ఇచ్చింది. ప్రభువైన యేసు వలె, మనం ప్రార్థనకు ప్రాధాన్యతనివ్వాలి.

మీరు ఆయనతో సమయం గడపాలని దేవుడు కోరుకుంటున్నాడు. మీరు ప్రార్థన చెయ్యాలని ఆయన కోరుకుంటున్నాడు; ఆయనతో మాట్లాడడానికి, ఆయన నుండి వినడానికి కోరుకుంటున్నాడు. ఆయన మీ జీవితానికి ఒక మార్గాన్ని నిర్దేశించాడు, ఆయన మీతో నడవాలనుకుంటున్నాడు. మనలో ప్రతి ఒక్కరినీ తనతో లోతైన సంబంధాన్ని పెంచుకోవాలని ఆయన ఆహ్వానిస్తున్నాడు. ఈ సంబంధమే పునాది, దీని నుండి దేవుడు మీ జీవితంలో మీరు అడిగే లేదా ఊహించిన దానికంటే ఎక్కువ చేయగలడు (ఎఫెసీయులకు 3:20).

**దాని గురించి ఆలోచించండి**

- ప్రస్తుతం దేవునితో మీ సంబంధం ఏ విధంగా ఉంది? మీరు ఆయనతో సన్నిహితంగా ఉన్నారా లేదా ఆయనకు దూరంగా ఉన్నట్లు భావిస్తున్నారా?
- మీరు ప్రభువైన యేసు చుట్టూ మీ జీవితాన్ని నిర్మిస్తున్నారా? మీరు ఎదుర్కొనే ప్రతి పరిస్థితిలో మీరు ప్రభువైన యేసును ఎంచుకుంటున్నారా?
- దేవునికి దగ్గరవ్వడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు? దేవునితో గడపడానికి మీరు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించగలరా?

మీ ఆలోచనలను మీ నోట్‌బుక్‌లో వ్రాయండి.

# 3



## సువార్త అంటే ఏమిటి?

ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను
గనుక దీని వలన ప్రేమ యెట్టిదని
తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల
నిమిత్తము మన ప్రాణములను పెట్టబద్ధులమై
యున్నాము. 1 యోహాను 3:16

**లక్ష్యం**

ఈ పాఠం సువార్తను, ప్రభువైన యేసు సందేశాన్ని అర్థం చేసుకోవడానికీ, వివరించడానికీ మీకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు**

- సువార్త అంటే ఏమిటో అర్థం చేసుకోవడం
- మీకు, మీ గ్రామాలకు, ప్రపంచం మొత్తానికి సువార్త ఎందుకు శుభవార్త అయ్యింది అని అర్థం చేసుకోవడం

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికీ, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్ములను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- డిగ్నిటీ వృత్తాంతంలో భాగం కావడం గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు డిగ్నిటీ వృత్తాంతాన్ని ఎవరితోనైనా పంచుకున్నారా? వారు ఏ విధంగా స్పందించారు?
- మీ గ్రామంలో నూతనమైన దానిని ప్రారంభించడం గురించి దేవుడు మీతో ఏమి చెప్పాడు?

**బోధన: సువార్త అంటే ఏమిటి?**

బైబిలు బోధకుడు, రచయిత జాన్ పైపర్, ఒకసారి సువార్తను ఈ క్రింది విధంగా నిర్వచించాడు:

> *"యేసుక్రీస్తు పాపాన్ని క్షమించే మరణం, నిరీక్షణనిచ్చే పునరుత్థానంపై విశ్వాసం ఉంచడం ద్వారా ఎప్పుడూ విసుగు చెందని, ఎప్పుడూ సంతృప్తినిచ్చే క్రీస్తు శాశ్వతమైన, పెరుగుతున్న ఆనందం ఉచితంగా మనదౌతుంది. శాశ్వతంగా లభిస్తుందనే శుభవార్తే సువార్త."*[1]
>
> జాన్ పైపర్

మరో మాటలో, ప్రభువైన యేసుక్రీస్తుకు మార్గం తెరిచి ఉంది, క్షమాపణ ఉచిత వరమునూ, చనిపోయినవారి నుండి పునరుత్థానంలో ఖచ్చితంగా భవిష్యత్తునూ అందజేస్తాడు!

**కార్యాచరణ: సువార్త అంటే ఏమిటి అని మీరు అనుకుంటున్నారు?**

యేసు గురించి ఏమీ తెలియని వ్యక్తికి సువార్త అంటే ఏమిటో వివరించడానికి మీరు ప్రయత్నిస్తున్నారని ఊహించుకోండి. మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

---

[1] పైపర్, జె. 2002, *క్రైస్తవ సువార్త అంటే ఏమిటి?* 5 అక్టోబర్ 2020న చూడడం జరిగింది. అందుబాటులోఉంది:https://www.desiringgod.org/articles/what-is-the-christian-gospel

- సువార్త అంటే ఏమిటి?
- సువార్త ఎవరి కోసం?
- మీరు సువార్త విన్నప్పుడు, స్వీకరించినప్పుడు ఏమి జరిగింది?
- మీకు తెలిసిన ఇతర వ్యక్తులు సువార్తను విన్నప్పుడు, స్వీకరించినప్పుడు వారికి ఏమి జరిగింది?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతివ్యక్తి వారి సమాధానాలను వ్రాసుకునేలా చేయండి, ఆపై ప్రతి ఒక్కరూ వారి సమాధానాలను ఒకరితోఒకరు పంచుకోగలరు, తద్వారా సభ్యులు అందరి సమాధానాలను వినగలరు.

కొందరు వ్యక్తులు ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి కష్టపడవచ్చు లేదా మరింత సమయం కావాలి. ఈ పాఠం ముగిసే సమయానికి వారు సువార్త ఏమిటో అర్థం చేసుకుంటారని, ఇతరులకు చెప్పగలరని వారికి నిశ్చయత ఇవ్వండి.

**వృత్తాంతం: భారతీయ ప్రముఖుడు**

ఒకప్పుడు ఒక నిర్దిష్ట భారతీయ తెగ తీవ్ర కరువు ప్రభావంతో బాధపడేది. ఆహారం కొరత, తెగ సభ్యులు మనుగడ కోసం ఒకరి నుండి ఒకరు దొంగిలించడం ప్రారంభించారు.

దొంగతనం చేస్తే ఆ తెగ అతనిని మృత్యువాతకు గురి చేస్తుంది అని ఆ ప్రముఖుడికి తెలుసు కాబట్టి దొంగతనం చేస్తూ పట్టుబడిన వ్యక్తిని ఊరి మధ్యలోనికి తీసుకొని వెళ్లి ఒక స్తంభానికి కట్టి బహిరంగంగా కొరడా ఝులిపిస్తానని చట్టాన్ని జారీ చేశాడు. న్యాయం జరిగించబడవలసి ఉందని ఆ ప్రముఖునికి తెలుసు.

మరుసటి రోజు, ఖచ్చితంగా, ఒక దొంగ పట్టుబడ్డాడు. అది ఎవరో చూడటానికీ, శిక్షను చూడడానికీ అందరూ వచ్చారు. అందరినీ నిర్ఘాంతపరచే విధంగా, ఆ దొంగ ఆ ప్రముఖునికి సొంత తల్లి అని తేలింది. అతడు ఏమి చేయబోతున్నాడు? అతడు మంచి ప్రముఖుడు, అతడు ముందు రోజు చేసిన చట్టాన్ని న్యాయంగా విస్మరించలేడు. అతడు న్యాయంగా ఉండాలి.

అయితే ఇది అతని తల్లి. అతడు ఆమెను చాలా ప్రేమించాడు. ఆమె కూడా వృద్ధురాలు, బలహీనమైనది; కొరడా దెబ్బ ఆమెను బాగా చంపగలదు. అతడు ఆమెను ఏ విధంగా బాధపెట్టగలడు?

**ప్రశ్నలు: భారతీయ ప్రముఖుడు**

- ప్రముఖుడు ఏమి చేయాలని మీరు అనుకుంటున్నారు?
- ప్రముఖుడు తన తల్లిని శిక్షిస్తే, **న్యాయం** జరిగేలా చూస్తాడు. అతడు ఇలా చేయాలా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
- ప్రముఖుడు తన తల్లిని వెళ్ళనిచ్చినట్లయితే, ఆమెను శిక్షించకపోయినట్లయితే, అతడు **ప్రేమ** చూపేలా చూస్తాడు. అతడు ఇలా చేయాలా? ఎందుకు లేదా ఎందుకు కాదు?

- ప్రముఖుడు ప్రేమ, న్యాయం రెండింటినీ చూపించగలడా?

**వృత్తాంతం**: **భారతీయ ప్రముఖుడు (కొనసాగింపు)**

కొరడా ఝుళిపించడం ప్రారంభించడానికి అతని తల్లి మణికట్టును స్తంభానికి కట్టివేయాలని ప్రముఖుడు ఆదేశించాడు. అతడు శిక్షకుని చేతిలో కొరడాతో ముందుకు అడుగు పెట్టమని పిలిచాడు.

కొరడా ఝుళిపించడం ప్రారంభించడానికి అతడు ఆజ్ఞ ఇవ్వబోతున్నప్పుడు, ఆ ప్రముఖుడు తన తల్లికీ, శిక్షకునికీ మధ్య అడుగు పెట్టాడు. అతడు తన విశాలమైన భుజాలను ఆమె బలహీనమైన వీపుపైకి విస్తరించి, ఆమె శరీరాన్ని పూర్తిగా తన శరీరానికి దిగువన ఉంచి, శిక్షను అమలు చేయమని ఆదేశించాడు.


కొరడా త్రాడులు పడినప్పుడు, అవి అతనిపై పడ్డాయి, అతడు ఆమె శిక్ష పూర్తి భారాన్ని భరించాడు. ఆ చర్యలో అతడు శిక్షను అమలు చేయడంలో న్యాయంగా ఉన్నాడు, దానిని స్వయంగా అనుభవించడం ద్వారా తన తల్లిని ప్రేమించాడు.

ఆ ప్రముఖుడు తన తల్లిపై ప్రేమను చూపించాడు, అదే సమయంలో అతడు న్యాయం చూపించాడు.

ప్రభువైన యేసు మనకు చేసినది అదే.

**బోధన: 4 అంశములు**

సువార్తను అర్థం చేసుకోవడానికీ, ఇతరులకు వివరించడానికీ ఒక గొప్ప మార్గం, 4 **అంశములు**[2] అనే సాధారణ పద్ధతిని ఉపయోగించడం. ఇది సువార్తను జ్ఞాపకం ఉంచుకోవడానికీ, సువార్తను అర్థం చేసుకోవడానికీ, పంచుకోవడానికి **4** చిత్రాలను ఉపయోగించడానికీ సులభమైన మార్గం.



మొదటి **3** చిత్రాలు సువార్త సత్యం, ప్రభువైన యేసు శుభవార్త గురించి మాట్లాడటానికి మనకు సహాయపడతాయి. చివరి చిత్రం ప్రభువైన యేసును వెంబడించాలని నిర్ణయించుకోవడానికి మనలను ఆహ్వానిస్తుంది.

**అంశం1: దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు**

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. ప్రేమ అనేది కేవలం అనుభూతి కాదు; అది ఒక చర్య. ప్రేమ ఒక కార్యాన్ని చేస్తుంది. అలాగే, దేవుని ప్రేమ ఒక చర్య, అది ఒక కార్యాన్ని చేస్తుంది. అయితే ప్రేమ అనేది దేవుడు చేసే పని మాత్రమే కాదు. దేవుడు ప్రేమయై ఉన్నాడు. దేవుడు దాని స్వచ్ఛమైన, శ్రేష్ఠమైన రూపంలో ప్రేమకు గొప్ప

[2]**www.the4points.com**లో మరింత తెలుసుకోండి

ఉదాహరణ. దేవుడు చేసే ప్రతి పని ప్రేమచే ప్రేరేపించబడింది.
దేవుడు ఇలా అంటున్నాడు:

*శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను.*

*యిర్మీయా 31:3*

దేవుడు మనలను ఎంతో ప్రేమించాడు, మన స్థానంలో చనిపోవడానికి తన కుమారుడైన ప్రభువైన యేసును పంపాడు.

*ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీని వలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్టబద్ధులమై యున్నాము.*

1 *యోహాను* 3:16

ఈ వృత్తాంతంలో ప్రముఖుడు తన తల్లిని ప్రేమిస్తున్నాడని, అతడు ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పలేదు, అయితే అతడు తీసుకున్న చర్యల ద్వారా అతడు ఆమెను ప్రేమిస్తున్నానని చూపించాడు.

**అంశం 2: నేను పాపం చేశాను**

మనం తప్పు పని చేసినప్పుడు అది పాపం అని అనేక మంది నమ్ముతారు. పాపం అంతకంటే ఎక్కువ. పాపం అనేది మన జీవితంలో మనం మన జీవితాన్ని దేవునితో జీవించాలని ఎంచుకొన్నా లేదా దేవుడు లేకుండా జీవించాలని ఎంచుకున్నా అది ఒక వైఖరి అని బైబిలు చెపుతుంది. మనం దేవునికి మన జీవితాన్ని సమర్పించుకొన్నప్పుడు మనం పూర్తిగా సజీవంగా ఉంటాము. మనం మన జీవితాన్ని ఆయన నుండి దూరంగా ఉంచినప్పుడు, మనం ఆత్మీయంగా చనిపోతాము. దేవుడు లేకుండా జీవించడానికి మన జీవితంలో ఎప్పుడూ ఒక సమయం ఉంది కాబట్టి మనమందరం పాపం చేశామని బైబిలు చెపుతుంది.

*ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.*

*రోమా* 3:23

మనం మన జీవితాన్ని దేవుని నుండి దూరంగా ఉంచినప్పుడు, 'పాపం' అని ఆయన పిలిచేది మన జీవితంలోనూ, మన ప్రపంచంలోనూ పెరుగుతుంది. అది ఒక చిన్న అబద్ధం, అసూయ, వ్యభిచారం లేదా హత్య అయినా కావచ్చు, ప్రతి పాపం దేవుని ప్రమాణాన్ని చేరుకోకుండా చేస్తుంది, అది పరిణామాలనూ, శిక్షనూ కలిగి ఉంటుంది.

పాపం విషయంలో అనేక పరిణామాలు ఉన్నాయి. పాపం దేవునితో మన సంబంధాన్ని ప్రభావితం చేస్తుంది, అది ప్రజలతోనూ, మన సంఘంతోనూ, మన దేశంతోనూ మన సంబంధాన్ని ప్రభావితం చేస్తుంది, అది మన ప్రపంచాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.
మనం పాపం చేసినప్పుడు, మన కోసం జీవించాలనీ, దేవునికి వ్యతిరేకంగా వెళ్లాలనీ నిర్ణయించుకుంటాము.

మనం తీసుకునే నిర్ణయాల పర్యవసానాలతో జీవించాలి. పాపానికి శిక్ష మరణం అని బైబిలు చెపుతుంది.

*పాపము వలన వచ్చు జీతము మరణము*

*రోమా* 6:23

మనం ఇక్కడ, ఇప్పుడు దేవునితో జీవించకూడదనుకుంటే, మనం ఎప్పటికీ ఆయన లేకుండా జీవించాలని ఎంచుకుంటున్నాము. ఈ లోకంలో మన జీవితాన్ని దేవునితో గడపడానికీ, 'తప్పు'తో జీవించడానికీ ఎన్నుకోకుండా ఉండటానికి ఇది శిక్ష. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, మనలను తెలుసుకోవాలని కోరుకుంటాడు, ఆయన ఈ లోకాన్ని మరల సరిచేయాలని కోరుకుంటున్నాడు. దేవుడు మన న్యాయాధిపతి, ఆయన న్యాయాన్ని తీసుకొనివస్తాడు, కాబట్టి ఆయన ఈ లోకాన్నీ, మనలనూ తీర్పుతీరుస్తాడు. మనం పాపం శిక్షను ఎదుర్కొంటాము.

మన వృత్తాంతంలోని ప్రముఖునికి తన తల్లి చేసిన చర్యలకు వెల చెల్లించాల్సి ఉంటుందని తెలుసు, వాటికి శిక్ష ఉంది, కాబట్టి అతడు కొరడాతో కొట్టమని ఆదేశించాడు.

**అంశం 3: ప్రభువైన యేసు నా కోసం మరణించాడు**

ప్రభువైన యేసు మానవుడు, దేవుడై ఉన్నాడు, ఆయన భూమిపై పాపం చేయలేదు, ఆయన తన జీవితాన్ని పూర్తిగా దేవునితో జీవించాడు. మీ పాపానికీ, ప్రతి ఒక్కరి పాపానికీ శిక్షను చెల్లించడానికి ప్రభువైన యేసు తన ప్రాణాన్ని సమర్పించాడు. ఇలా చేయడం ద్వారా మనం పునర్జన్మ పొందేందుకు, ఆత్మీయంగా జీవించడానికీ, దేవునితో జీవించడానికీ ఆయన మార్గం తెరచాడు. మనం ఈ లోకంలో, ఎప్పటికీ తనతో జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడు.

*[16]దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను .[17]లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు .[18]ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పుతీర్చబడదు; విశ్వసింపని వాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను.*

*యోహాను* 3:16-18

దేవుడు లోకాన్ని ఎంతగానో ప్రేమించాడు కాబట్టి ఆయన తన కుమారుడైన ప్రభువైన యేసును ఈ లోకంలోనికి పంపాడు. మనుష్యులను నిందించడానికి లేదా నేరారోపణ చెయ్యడానికి ఆయన తన కుమారుడిని పంపలేదు, అయితే లోకాన్ని తిరిగి తనతో సమాధానపరచడంలో తన కుమారుడిని పంపాడు.
ప్రభువైన యేసు సిలువపై మరణించాడు. మూడు రోజుల తరువాత తిరిగి సజీవుడిగా లేచాడు. ఆయన మృతుడిగా ఉండలేదు ఎందుకంటే ఆయన దేవుని కుమారుడు, మరణం కంటే శక్తివంతమైనవాడు.

మన వృత్తాంతంలో ప్రముఖుడు తన తల్లిని ఎంతగానో ప్రేమించాడు, ఆమె చేసిన తప్పుకు శిక్షను

స్వీకరించడానికి ఆయన ఆమె కోసం శిక్షను తనమీదకు తీసుకున్నాడు, ఆమె స్థానంలో నిలబడ్డాడు.

**అంశం 4: నేను దేవుని కోసం జీవించాలని నిర్ణయించుకోవాలి**

మీరు చేయడానికి ఒక ఎంపిక ఉంది.

ప్రేమ ఒకరి జీవితంలోనికి బలవంతంగా ప్రవేశించదు. ప్రేమ ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇస్తుంది. దేవుడు ప్రేమా స్వరూపి అయినందున, ఆయన మనపై తనను తాను బలవంతం చేయడు అయితే మన స్వంత నిర్ణయం తీసుకునేలా అనుమతిస్తాడు. మనము శిక్ష నుండి విముక్తి పొంది, మన జీవితాలను దేవునికి అప్పగించి, ఇప్పటి నుండి ఆయన మార్గంలో జీవించడానికి ఆయన ఉచిత బహుమతిని అంగీకరించాలని నిర్ణయించుకోవాలి.

మనము దేవుని కోసం జీవించినప్పుడు, ఆయన ఆత్మ మనలో నివసించుటకు, మనలను క్రొత్తగా చేయుటకు వస్తాడు. మనం, ఇతరులు ఈ లోకంలో దేవునికి శక్తిగా ఉండగలిగేలా ప్రభువైన యేసులా ఎక్కువగా ఆలోచించడానికీ, ప్రవర్తించడానికీ ఆయన మనకు సహాయం చేస్తాడు.

> *అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు.*
>
> *రోమా* 10:9

మనం ఈ నిర్ణయం చేసినప్పుడు, మనం ఇప్పుడు ప్రభువైన యేసులో నూతన జీవితాన్ని పొందుతాము, దేవునితో శాశ్వతం జీవించడానికి మనం నిత్యజీవాన్ని పొందుతాము.

> *దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే.*
>
> 1 *యోహాను* 5:11

**ప్రశ్నలు**: **4అంశములు**

- మీరు ***4 అంశములు*** చదివినప్పుడు**,** మిమ్ములను ఆశ్చర్యపరిచినది ఏమిటి?
- మీరు సువార్తను ఏ విధంగా అర్థం చేసుకున్నారో దానికి భిన్నంగా ఏదైనా చదివారా – అలా అయితే ఏమిటి?
- సువార్త మీకు ఎందుకు శుభవార్త?
- మీ గ్రామానికి సువార్త ఎందుకు శుభవార్త?



*“నేను దేవుని కోసం ఏమి చేశాను అనే దాని గురించి నేను సువార్త అనుకున్నాను, నేను ఎల్లప్పుడూ ఆయనను మెప్పించడానికి మంచి పనులు చేయడానికి ప్రయత్నిస్తున్నాను, నేను ఏదైనా తప్పు చేస్తే చాలా అపరాధభావాన్ని అనుభవించాను. అయితే రక్షణ ప్రభువైనయేసు ఇచ్చిన ఉచిత బహుమతి అని నేను అర్థం చేసుకున్నప్పుడు, నేను పూర్తిగా మారిపోయాను! నేను చేయాలనుకుంటున్నాను కాబట్టి నేను ఇకపై పనులు చేయలేదు, బదులుగా నేను కోరుకున్నందున నేను ప్రజలను ప్రేమించాను. నేను మంచి సంబంధాలు కలిగి ఉండాలని కోరుకున్నందున నేను ఇకపై ప్రజలతో కఠినతను కలిగి ఉండను. నేను చేసిన లేదా కొన్ని సార్లు చేసే చెడుపనులకు నేను అపరాధభావాన్ని అనుభవించలేదు, అయితే నేను దాని గురించి ప్రార్థించాను, దేవుని క్షమాపణను అంగీకరించాను”.-* ***అసిసి***



**బోధన: సువార్త ఏమి కాదు**

సువార్త అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి, సువార్త అంటే ఏమి కాదో అర్థం చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది. ఇక్కడ కొన్ని ఉదాహరణలు ఉన్నాయి:

- సువార్త దేవుడు మనకు వస్తువులను ఇవ్వడం గురించి కాదు. దీని అర్థం:
    - దేవుడు మనకు అధికమైన డబ్బు ఇవ్వడం గురించి కాదు.
    - దేవుడు మనకు విజయాన్ని ఇవ్వడం గురించి కాదు.
    - దేవుడు మనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడం గురించి కాదు.
    - మనము బాధపడని చోట మంచి జీవితాన్ని గడపడం కాదు.
    - సౌకర్యవంతంగా ఉండడం గురించి కాదు.
    - దేవుడు మనకు అదృష్టాన్ని ఇవ్వడం గురించి కాదు.
- సువార్త కేవలం మంచి పనులు చేయడం గురించి కాదు. దీని అర్థం:
    - మరోకరకంగా మెరుగ్గా ఉండటం గురించి కాదు.
    - మంచి పనులు చేయడం ద్వారా దేవుని ప్రేమను సంపాదించడం గురించి కాదు.
- సువార్త అనేది 'మతపరమైనపని' కాదు. దీని అర్థం:
    - ఇది మతపరంగా ఉండడం గురించి కాదు.
    - ఇది కేవలం మంచి బోధన కలిగి ఉండటం గురించి కాదు.
    - ఇది పరలోకానికి వెళ్ళడం గురించి మాత్రమే కాదు. (దేవుడు ఇప్పుడు మీ జీవితంపై ఆసక్తి కలిగి ఉన్నాడు.)
- సువార్త నా గురించి మాత్రమే కాదు. దీని అర్థం:
    - దేవుడు కేవలం నన్ను రక్షించడం గురించి కాదు. (ప్రభువైన యేసు ప్రతి ఒక్కరికోసం మరణించాడు.)
    - రక్షణకు అనేక మార్గాలలో ఇది ఒకటి కాదు. (ప్రభువైన యేసే ఏకైక మార్గం.)

**ప్రశ్నలు: సువార్త ఏమి కాదు**

ఈ జాబితాను నెమ్మదిగా చదవండి. మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

- సువార్తలో మీకు అనుకూలంగా లేని సంగతులు ఏమైనా ఉన్నాయా? ఎందుకు?
- సువార్త వీటిలో ఒకటి అని మీరు ఎప్పుడైనా అనుకున్నారా?
- వీటిలో ఒకటి లేదా రెండు ప్రకటనలు ఎంచుకోండి. ఇప్పుడు మీరు సువార్త అంటే (అది కాదు అని కాకుండా) ఇవే అని అనుకున్నారనుకోండి. దీనిని ఏ విధంగా చేయాలో ఉదాహరణ కోసం ముటాంబో క్రింద ఏమి చెపుతుందో చూడండి.
    - దేవుడు ఎవరని మీరు అనుకుంటున్న దానిని అది ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?
    - మీరు క్రైస్తవునిగా ఏ విధంగా వ్యవహరిస్తారు అనే దానిని అది ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

*"సువార్త అంటే దేవుడు మనకు విజయాన్ని ఇస్తాడని మనం విశ్వసిస్తే, దేవుడు ఈ జీవితం, మన అవసరాల గురించి మాత్రమే శ్రద్ధ వహిస్తాడని మనం అనుకుంటాము. మనం ఇతరుల గురించి మరచిపోయి స్వార్థపరులమవుతాము. మనం దీనిని విశ్వసిస్తే, మన గ్రామంలో విజయవంతమైన వ్యక్తులను దైవభక్తిగల వ్యక్తులుగా భావిస్తాము, విజయవంతం కాని వారిని (పేదలు, అనారోగ్యం, మద్యానికి బానిసలు) విస్మరిస్తాము. వాస్తవానికి దేవుడు మన శీలము విషయంలో, మనం ఇతరులను ఏ విధంగా ప్రేమిస్తాం అనే విషయంలోనూ, మన శాశ్వతమైన భవిష్యత్తు మీద ఆసక్తి చూపుతున్నాడు. విజయం సాధించిన వారినే కాకుండా ప్రతి ఒక్కరినీ దేవుడు తనతో సంబంధం కలిగి ఉండమని ఆహ్వానిస్తున్నాడు."* - ***ముటంబో***

**కార్యాచరణ: సువార్త అంటే ఏమిటి అని మీరు అనుకుంటున్నారు?**

ఇప్పుడు మీరు బోధనలో ఉన్నారు, మీరు ప్రభువైన యేసు గురించి ఏమీ తెలియని వ్యక్తికి సువార్తను వివరించడానికి ప్రయత్నిస్తున్నారని మరల ఊహించుకోండి. మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

- సువార్త అంటే ఏమిటి?
- సువార్త ఎవరి కోసం?
- ప్రభువైన యేసు ఎందుకు చనిపోయాడు?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

మరల, ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతి వ్యక్తి తమ సమాధానాలను వ్రాసుకునేలా చేయండి, ఆపై ప్రతి ఒక్కరూ తమ సమాధానాలను ఒకరితో ఒకరు పంచుకోగలరు, తద్వారా సభ్యులు అందరి సమాధానాలను వినగలరు.



*"సువార్త మీ జీవితాన్ని సులభతరం చేయడమేనని నేను అనుకున్నాను, మీరు మీ వంతు ప్రయత్నం చేస్తే దేవుడు మిమ్మలను సంపన్నులుగా, విజయవంతంగా చేస్తాడని నేను అనుకున్నాను. అయితే ఇది సరైనది కాదు. దేవుని కోసం జీవించడం ఎల్లప్పుడూ సులభం కాదని నేను గ్రహించాను, అయితే ఆయన ఎల్లప్పుడూ మనతో ఉంటాడు, ఆయన మనకు సహాయం చేయాలని కోరుకుంటున్నాడు. అంటే ఇప్పుడు నేను పేదలను లేదా బాధితులను తీర్పు చేయను. అయితే దేవుడు మనకు సహాయం చేసినట్లే వారికి నేను సహాయం చేయాలనుకుంటున్నాను. నేను దీనిని నా లైఫ్ గ్రూపుతో పంచుకున్నాను. వారానికి ఒకసారి మా గ్రామంలోని పేద కుటుంబాలకు ఆహారం అందివ్వాలని మేమంతా నిర్ణయించుకున్నాము."-* ***ఆగ్నెస్***



**ప్రార్థించండి**

ఇప్పుడు మనం సువార్తను అర్థం చేసుకున్నాము, మీరు మీ జీవితాన్ని తిరిగి దేవునికి సమర్పించాలని అనుకోవచ్చు, మీరు చేసిన తప్పులకు క్షమాపణ అడగండి, ఆయన క్షమాపణను అంగీకరించండి. మీరు ఈ ప్రార్థనను ప్రార్థించవచ్చు:

*ప్రియమైన దేవా,*
*నీవు నా కోసం మరణించినందుకు ధన్యవాదాలు. ప్రతి పరిస్థితిలో నాకు శ్రేష్టమైనది జరగాలని కోరుకున్నందుకు వందనములు.*
*నిన్ను విస్మరించి, నా స్వంత మార్గంలో కార్యాలు చేస్తున్నందుకు నన్ను క్షమించండి.*
*నా పాపం నిన్నూ, నా చుట్టూ ఉన్న వ్యక్తులను బాధ పెట్టిందని నేను ఇప్పుడు గ్రహించాను. దీని కోసం నన్ను క్షమించండి.*
*ప్రభువైన యేసూ నీవు వచ్చి నా పాపానికి రావలసిన శిక్షను భరించినందుకు వందనములు.*
*నా కోసం నీ ప్రాణాన్ని అర్పించినందుకు నీకు కృతజ్ఞతలు.*
*దయచేసి నన్ను క్షమించండి. ఇప్పుడు నేను మీ కోసం మాత్రమే జీవించాలని నిర్ణయించుకున్నందున నాకు సహాయం చేయండి.*
*ఆమేన్*

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

గుంపు ప్రతిస్పందించడానికి అవకాశం ఇవ్వండి, సువార్త అంటే ఏమిటో ఆలోచించడానికి కొన్ని క్షణాలు మౌనంగా ఉండండి. గుంపులో ఎవరైనా తమ జీవితాన్ని తిరిగి దేవునికి సమర్పించుకోవాలని తలంచినట్లయితే పుస్తకంలోని ప్రార్థనను కలిసి ప్రార్థించండి.

**బోధన: నీతి**

దేవుని ప్రజలు నీతి వృక్షాలు అని మనం నేర్చుకున్న 1వ పాఠం మీకు జ్ఞాపకం ఉందా? నీతి అంటే ఏమిటో నీకు జ్ఞాపకం ఉందా?

నీతి అంటే దేవునితో సమాధానము కలిగియుండడం, ప్రజలతో సమాధానము కలిగియుండడం. ప్రభువైన యేసు అత్యుత్తమమైన నీతిమంతుడు –ఆయన దేవునితోనూ, మనుష్యులతోనూ సరిగా ఉన్నవాడు. మనం దేవునితోనూ, ఇతర వ్యక్తులతోనూ సరిగా లేము. ప్రభువైన యేసు మన పక్షమున చనిపోయినప్పుడు మన తప్పును (మన అనీతిని) ఆయన తీసుకున్నాడు. ఆయన విషయంలో సరైన వారిమిగా (ఆయన మనలను కూడా నీతిమంతులుగా చేసాడు) ఉండడం కోసం మార్చుకున్నాడు. మనము దేవునితోనూ, ఇతర వ్యక్తులతోనూ సమాధానపరచబడ్డాము. ఇది మనం చేసిన దానిని బట్టి కాదు, ప్రభువైన యేసు చేసిన దాని వల్లనే.

ప్రభువైన యేసు మనలను దేవునితో సమాధానపరిచాడు. ఇది శుభవార్త!

- ప్రతి ఒక్కరూ దేవునితో సమాధానపరచబడాలని ఆయన కోరుకుంటున్నాడు.
- ప్రతి ఒక్కరూ ఒకరితో ఒకరు సమాదానపరచబడి ఉండాలని ఆయన కోరుకుంటున్నాడు.
- మంచిది, సంపూర్ణమైనది, ప్రేమతో కూడిన ప్రతిదీ మన గ్రామంలో, మన ప్రపంచంలో కనిపించాలని కోరుకుంటున్నాడు.

ప్రభువైన యేసు మరల ప్రతీదానిని సమాధానపరచడానికి వచ్చాడు. ఎందుకంటే ఆయన ప్రస్తుతం జరుగుతున్న దాని విషయంలో శ్రద్ధ వహిస్తున్నాడు! ప్రపంచం శాంతి, సామరస్యం, ప్రేమ, న్యాయములతో నిండి ఉండాలని ఆయన కోరుకుంటున్నాడు. ఇది ప్రతి పరిస్థితిలోనూ దేవుని నీతిగా ఉంటుంది.

**కార్యాచరణ: అది సరికాదు!**

తరచుగా, అన్యాయం మన స్వంత వ్యక్తిగత జీవితంలో మనకు ఉన్న విభేదాలు, సంఘర్షణలలో ప్రారంభమవుతుంది.

**1. మీ జీవితం**: మీరు ఎవరితో ఘర్షణతో ఉన్నారో, ఇష్టపడని వారు లేదా తప్పుగా, అన్యాయంగా వ్యవహరించిన వారి గురించి ఆలోచిస్తూ 5 నిమిషాలు గడపండి. మీరు మోసం చేసిన లేదా అన్యాయం చేసినవారు ఎవరైనా ఉండవచ్చు. గతంలో ఒకరి జీవితంలో విషాదాన్ని సృష్టించిన దానిలో మీరు భాగమైన విపరీతమైనది ఏదైనా ఉండవచ్చు. మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

- మీ జీవితంలో ఏ పరిస్థితిని లేదా సంబంధాన్ని దేవుడు మీ మనస్సులోనికి తెచ్చాడు?
- మీరు ప్రేమతో చర్య తీసుకోవాలని ఎంచుకొన్నట్లయితే ఏ విధంగా ఉంటుంది?
- మీరు న్యాయంగా వ్యవహరించాలని ఎంచుకొన్నట్లయితే ఏ విధంగా ఉంటుంది?

**2. మీ సమాజం**: మీ సమాజంలో సరికాని దాని గురించి ఆలోచించడానికి కొంత సమయం కేటాయించండి. మీ

నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

- **ఏ సంబంధాలు సరైనవి కావు? వాటిలో ఎవరెవరు ఉన్నారు?**
- **ఏ పరిస్థితులు సరైనవి కావు? ప్రజలు అలా ప్రవర్తిస్తున్నారని మీరు ఎందుకు అనుకుంటున్నారు?**

దేవుడు మనలను నీతిమంతులుగా చేసాడు కాబట్టి, మనం దానిని ఇతరులతో పంచుకోవచ్చు. ప్రేమ, న్యాయం, నీతి గల వ్యక్తులుగా మనం ఉండాలనీ, ఈ లక్షణాలను మన జీవితాలలోనూ, సమాజాలలోనూ మనం ఎదుర్కొనే ప్రతి పరిస్థితిలోనూ నిలబెట్టుకోవాలని పిలువబడ్డాము. నేడు దేవుని పరిశుద్ధాత్మ లోకంలో పని చేయడం ద్వారా, పరిశుద్ధాత్మను కలిగి ఉన్న వారి జీవితాల ద్వారా ఇది తీసుకురాబడింది. మనం ప్రభువైన యేసును వెంబడిస్తున్నామని చెప్పి, మన లోకంలో జరుగుతున్న చెడు విషయాలను పట్టించుకోకపోవడం లేదా వాటికి కారణమవ్వడం సరైనది కాదు. ఇది ఎల్లప్పుడూ సులభం కాదు, అంటే ధైర్యంగా ఉండడం అని అర్థం ఎందుకంటే ప్రజలు దేవునితోనూ, ఒకరితో ఒకరూ సరిగా ఉండాలని మనం కోరుకుంటున్నాము.

**3. క్రియాత్మకంగా ఉన్న సువార్త**: మనం దేవునితో సమాధానపరచబడినవారమని మనకు తెలిసిన యెడల, ఇతరులను ప్రేమించే స్వేచ్ఛ మనకు ఉంటుంది. ఇతరులు సువార్తను తెలుసుకోవాలనే కోరిక మనకు ఉంటుంది. మీరు వ్రాసిన పరిస్థితుల గురించి ఆలోచిస్తూ, మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

- పాల్గొన్నవారు ఒకరినొకరు ప్రేమించుకోవాలని ఎంచుకుంటే ఏ విధంగా ఉంటుంది?
- న్యాయం జరగాలంటే ఏ విధంగా ఉంటుంది?
- ఫలితాలు ఏ విధంగా ఉండవచ్చు?
- పాల్గొన్నవారినీ, వారిచుట్టూ ఉన్నవారినీ ఏ విధంగా ఇది ప్రభావితంచేస్తుంది?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

**1. మీ జీవితం**: గుంపును ఈ ప్రశ్నలకు స్వయంగా సమాధానమివ్వనివ్వండి**,** ఆపై వారి సమాధానాలను పంచుకోవడానికి వారిని ఇద్దరు లేదా ముగ్గురిగా ఉంచండి.

**2: మీ సమాజం**: గుంపును ఈ ప్రశ్నలు అడగండి. చర్చకు నాయకత్వం వహించండి.

**3: క్రియాత్మకంగా ఉన్న సువార్త**: ఈ ప్రశ్నలను గుంపును అడగండి. చర్చకు నాయకత్వం వహించండి.



**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

మాన్సాకు దక్షిణాన ఉన్న కుండంపుమా గ్రామంలో లైఫ్ గ్రూపు ఉంది. గ్రామంలో ఇద్దరు పురుషులు, సలాకా* న్గోమా* లు ఇద్దరు అనారోగ్యంతో ఉన్న సలాకా బిడ్డ గురించి వాదించుకున్నారు. చిన్నబిడ్డ అనారోగ్యంతో ఉన్నాడు, ఎందుకంటే న్గోమా చిన్నబిడ్డను శపించాడు, అతనికి అనారోగ్యం కలిగించాడు అని స్థానిక మంత్రగాడు సలాకాతో చెప్పాడు.

ఇది అలా కాదు, న్గోమా చాలా కలత చెందాడు. కోపపడ్డాడు. దీంతో వారు గ్రామ పెద్దను కలవవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఆ పెద్ద కూడా ఈ వాదనకు ముగింపు పలకలేక పోయాడు. కాబట్టి నిర్దోషి అయిన న్గోమా,

ఇది తన జీవితాన్ని ఏ విధంగా ప్రభావితం చేసిందో దానిని తిరిగి చెల్లించాలని కోరుతూ సలాకాను కోర్టుకు తీసుకెళ్లాడు.

ఈ తరుణంలో తమ గ్రామంలోని పరిస్థితిని చూసి మనస్తాపానికి గురైన లైఫ్ గ్రూపు నాయకులు పెద్దను సంప్రదించాలని నిర్ణయించుకున్నారు. అధికారిక కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభమైనప్పటికీ, లైఫ్ గ్రూపు వారు వెళ్లి ఇద్దరు వ్యక్తులను రాజీ చేసేందుకు ప్రయత్నించవచ్చా అని అడిగారు. ఇతర వ్యక్తులు సహాయం చేయాలనుకున్నందుకు ఆ పెద్ద కృతజ్ఞతలు తెలిపారు.

మొదట, వారు న్గోమా వద్దకు వెళ్లి సలాకాను క్షమించమని అడిగారు - అతడు అద్భుతంగా చేసాడు! కోర్టు నుండి కేసును తీసివేసినందుకు అతని రుసుమును చెల్లించడానికి లైఫ్ గ్రూపు అతనికి సహాయం చేసింది. అప్పుడు వారు సలాకా వద్దకు వెళ్లి అతని కోసం ప్రార్థించారు, పరిస్థితిని అదుపులోనికి తీసుకురావాలని దేవుణ్ణి ప్రార్థించారు. అతని బిడ్డ అనారోగ్యం మంత్రవిద్య వల్ల కాదని అర్థం చేసుకోవాలని కోరారు. సలాకా అర్థం చేసుకున్నాడు, తాను చేసిన ఆరోపణలు అన్నిటిని విడిచిపెట్టాడు.

ఈ లైఫ్ గ్రూపు చొరవ తీసుకొని ముందుకు వచ్చి ఈ వ్యక్తులను మళ్లీ ఒకచోట చేర్చింది. వారు ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో భారీ సానుకూల ప్రభావాన్ని కలిగి ఉన్నారు. వారు సంఘముపై సానుకూల ప్రభావాన్ని చూపారు. గ్రామం ఇకపై వాగ్వాదానికి గురికాలేదు, వాదనలతో వ్యవహరించడానికి ఒక మంచి మార్గం ఉందని వారు గ్రహించారు, గ్రామంలోని క్రైస్తవులు ఒక మార్పును చూశారు, వారు సువార్త క్రియాత్మకంగా పనిచెయ్యడం వారు చూసారు!

** గోప్యత కోసం పేర్లు మార్చబడ్డాయి*

**ప్రశ్నలు: లైఫ్ గ్రూపు వృత్తాంతం**

- ఈ వృత్తాంతం నుండి మనం ఏమి నేర్చుకోవచ్చు?
- లైఫ్ గ్రూపు ఏమి చేసింది?
- పురుషులు ఒకరితో ఒకరు సమాధానపరచబడడం ద్వారా ఏ విధంగా ప్రయోజనం పొందారు?
- వారు ఒకరితో ఒకరు సమాధానపరచబడడం ద్వారా గ్రామం ఏ విధంగా ప్రయోజనం పొందింది?
- లైఫ్ గ్రూపు ఏమీ చేయకుంటే ఏం జరిగి ఉండేది?

**ప్రార్థించండి**

మీ గ్రామంలో సరిగ్గా లేని మీ జాబితాను పరిశీలించండి, పరిస్థితిని, ప్రమేయం ఉన్న వ్యక్తులను ఆయన చూసే విధంగా మీరు చూసేలా మీకు సహాయం చేయమని దేవుణ్ణి ప్రార్థించండి. ప్రతి పరిస్థితిలో దేవుని ప్రేమ, న్యాయం కోసం ప్రార్థించండి. మీ గ్రామంలో సువార్త సజీవంగా ఉండాలని ప్రార్థించండి.

**ఈ వారం చేయడానికి**

ఈ వారం మీ గ్రామంలో మీరు యెరిగిన దేవుని కోసం జీవించే వారు, గ్రామంతో ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశానీ పంచుకోవాలనే కోరిక ఉన్నవారి జాబితాను రూపొందించండి. మీరు మీ జాబితాలో ఎవరి పేర్లు

వ్రాయాలి అని దేవుణ్ణి అడగండి. వారిలో ప్రతి ఒక్కరి కోసం ప్రార్థించండి, వారు దేవుని శక్తివంతమైన వృక్షాలు అవుతారు. వివిధ సంఘములు, వివిధ తెగల వ్యక్తులు, పురుషులు, మహిళలు, యువకులు, వృద్ధులు, వివిధ హోదాల వ్యక్తుల గురించి ఆలోచించండి.

మీ జాబితాలోని **5** మంది వ్యక్తులను సంప్రదించండి, మీరు వారికి సహాయం చేయాలనుకుంటున్నారని, ఈ పుస్తకంలో మీరు ఏమి నేర్చుకుంటున్నారో వారికి నేర్పించాలనుకుంటున్నారని వారికి స్పష్టంగా వివరించండి, తద్వారా వారు మీ నుండి నేర్చుకున్న వాటిని ఇతరులకు అందించవచ్చు. గ్రామంలో గుంపును ప్రారంభించేందుకు కలిసి పని చేయడం ద్వారా మీరు దీనిని చేయాలనుకుంటున్నారని వివరించండి, మనం దీనిని లైఫ్ గ్రూపు అని పిలుస్తాము. మీరు దీనిని చేయడానికి కలిసి పని చేస్తున్నప్పుడు, మీరు కలిసి నేర్చుకోవడానికి, ఒకరినొకరు విశ్వాసంలో పెరిగేలా ప్రోత్సహించడానికి, ఇతర గ్రామస్థులకు సహాయం చేయడానికీ, మీ చుట్టూ ఉన్న ఇతరులకు బోధించడానికీ మీకు అవకాశాలు ఉంటాయి.

వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనుకుంటున్నారా అని వారిని అడగండి. ఈ అవకాశాన్ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి వారిని అనుమతించండి. కొంతమంది దానిలో భాగం కావడానికి ఇష్టపడరు. అది మంచిది. కొంతమంది చాలా ఆసక్తిగా ఉంటారు. తరువాతి వారంలో వారు మిమ్ములను కలవగలరా అని వారిని అడగండి. ఈ వ్యక్తుల గుంపు మీ లైఫ్ గ్రూప్‌లో మొదటి సభ్యులుగా ఉంటారు. మీరు లైఫ్ గ్రూపును ప్రారంభించే ముందు ప్రణాళిక చేయడానికీ, ప్రార్థన చేయడానికీ, కొన్ని వారాలలో ఇతరులను ఆహ్వానించడానికీ వారిని కలుస్తారు.

**దానిని వ్రాయండి**

- మీ గ్రామంలో మీకు తెలిసిన దేవుని కోసం జీవించేవారు, గ్రామంతో ప్రభువైన యేసు ప్రేమ, సందేశాన్ని పంచుకోవాలనే కోరిక ఉన్న వారి జాబితా సిద్ధపరచండి. ఈ వారంలో సంప్రదించడానికి **5** ని ఎంచుకోండి.
- లైఫ్ గ్రూపులో భాగం కావడం గురించి మీరు ఈ వారం ఎవరితో మాట్లాడారు?
- వారు ఏ విధంగా స్పందించారు? వారు ఉత్సాహంగా ఉన్నారా? వారు సంకోచించారా? మీరు వారిని అడిగిన దానిని వారు అర్థం చేసుకున్నారని మీరు అనుకుంటున్నారా? కాకపోతే వారు అర్థం చేసుకోవడానికి మీరు ఏ విధంగా సహాయపడగలరు?

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికీ, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికీ ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1:** మీ నోట్‌బుక్‌లో ప్రతి **4** అంశాల చిహ్నాలను గీయండి. దాని ప్రక్కన ఒక వాక్యాన్ని వ్రాయండి**,** దాని అర్థం ఏమిటో వివరించండి.

**ఎంపిక 2: సరైనది కాదు** కార్యాచరణకు మీ సమాధానాలను తిరిగి చూడండి! మీ జీవితంలో సరైనవి కాని పరిస్థితులను మీరు జాబితా చేసారు. ఈ వారం మీరు పరిస్థితిని ఏ విధంగా సరిదిద్దవచ్చు అనే దాని గురించి ప్రార్థించండి. మీరు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందా? మీరు మీ మార్గాలను మార్చుకోవలసిన అవసరం ఉందా? మీరు ఎవరికైనా ప్రేమ చూపించాల్సిన అవసరం ఉందా? పరిస్థితిని సరిదిద్దడానికీ, పరిస్థితికి దేవుని మార్పు తీసుకురావడానికీ సమయాన్ని ఏర్పాటు చేసుకోండి. అవకాశం వస్తే**,** మీరు పరిస్థితిని ఎందుకు సరిగా ఉంచుతున్నారో, ఈ వారం పాఠంలో మీరు నేర్చుకున్న విషయాలను వివరించినట్లు నిర్ధారించుకోండి. మీరు చేయాలని నిర్ణయించుకున్న వాటినీ, మీ చర్యల ప్రభావాన్నీ గమనించండి.

**ఎంపిక 3: సరైనది కాదు** కార్యాచరణకు మీ సమాధానాలను తిరిగి చూడండి! అక్కడ మీరు మీ సమాజంలో సరికాని పరిస్థితులను జాబితా చేసారు. ఈ వారం మీ స్నేహితులలో ఒకరు లేదా ఇద్దరితో కలిసి వెళ్లడానికి సమయాన్ని ఏర్పాటు చేసుకోండి. పరిస్థితులలో ఒకదానిని సరిగ్గా ఉంచడంలోనూ, పరిస్థితిలోనికి దేవుని మార్పు తీసుకురావడంలోనూ మీరు ఏ విధంగా సహాయపడగలరో ఆ వ్యక్తులతో మాట్లాడండి. అవకాశం వస్తే**,** మీరు పరిస్థితిని ఎందుకు సరి చేస్తున్నారో, ఈ వారం పాఠంలో మీరు నేర్చుకున్న విషయాలను వివరించినట్లు నిర్ధారించుకోండి. మీరు చేయాలని నిర్ణయించుకున్న వాటిని, మీ చర్యల ప్రభావాన్ని గమనించండి.

4



# కుటుంబం ద్వారా జీవం

*తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామము నందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.*

యోహాను 1:12

**లక్ష్యం**

దేవుడు మనలను తన కుటుంబంలోనికి ఆహ్వానిస్తున్నాడు! కుటుంబాలు కలిసి పని చేస్తాయి, వారి విభాగాల ద్వారా పని చేస్తాయి, వారిని ఏకం చేసే వాటిపై దృష్టి పెడతాయి, ఇతర వ్యక్తులను తమలో భాగమవ్వాలని ఆహ్వానిస్తాయి.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు:**

- దేవుని కుటుంబం అంటే ఏమిటి? అందులో దేవుడు ఏ విధంగా పనిచేస్తాడు అని అర్థం చేసుకుంటారు?
- ఏది ప్రజలను విభజిస్తుంది? ప్రజలను ఏది ఏకం చేస్తుంది అనేదాని గురించి తెలుసుకుంటారు.
- లైఫ్ గ్రూపు గ్రామాన్ని ఏ విధంగా ఏకం చేయగలదో తెలుసుకుంటారు

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికీ, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్మల్ని ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- సువార్త గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు, అది కలుగజేసే వ్యత్యాసం?
- మీరు ఎవరితోనైనా ***4 అంశములను*** ఉపయోగించి సువార్తను పంచుకున్నారా? మీరు దానిని సులభంగా లేదా కష్టంగా ఉన్నట్టు కనుగొన్నారా? వారు ఏ విధంగా స్పందించారు? వారు తమ జీవితాలను దేవునికి సమర్పించుకోవాలని కోరుకున్నారా?
- మీరు ఈ వారం ఏదైనా పరిస్థితిని సరిదిద్దారా? మీరు ఏమి చేసారు? దాని వల్ల ఎలాంటి వ్యత్యాసం వచ్చింది?
- మీరు నేర్చుకున్న వాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**ప్రశ్నలు: నా కుటుంబం**

- మీరు కుటుంబంలో భాగమైతే, మీ కుటుంబం ఏ విధంగా ఉంటుంది?
- మీకు కుటుంబం లేకపోతే, ఇతర కుటుంబాల నుండి మీరు ఏమి చూశారు?
- కుటుంబంగా ఉండడంలో ఉత్తమమైనది ఏమిటి?
- కుటుంబంగా ఉండడంలో కష్టమేమిటి?

**వృత్తాంతం: ప్రధాని విందు**

ఒకప్పుడు ఒక ప్రధాని ఒక పెద్ద విందుకి తన రాజ్యానికి చెందిన అనేక మందిని పిలిచాడు. ఇది చాలా పెద్ద సందర్భం కావడంతో ప్రజలు అన్ని ప్రాంతాల నుండి విందుకు వెళ్ళారు. ప్రతి ఒక్కరూ తమ ఉత్తమ దుస్తులు

ధరించి ప్రధానికి శుభములు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి అనేక మంది ప్రజలు ఉన్నారు. అది ప్రధానికి సంతోషాన్ని కలిగించింది. అతడు తన రాజ్యాన్ని, అతడు పాలించిన ప్రజల కుటుంబాన్ని చూడాలని కోరుకున్నాడు కాబట్టి అతడు వారిని ఆహ్వానించాడు.

రెండు రోజుల తరువాత, తన తెగలోని అనేక మంది వ్యక్తులు వాదించుకోవడం గమనించాడు. సంప్రదాయాన్ని పాటించడంలో ఎవరు ఉత్తములు అని వారు వాదించారు. ఎవరు ఉత్తమ పాటలు పాడారు అనేదానిపై వారు వాదించారు. అదే గ్రామానికి చెందిన వారితో కూడా వాగ్వాదానికి దిగారు. వేరు వేరు ప్రముఖులు వేరు వేరు వ్యక్తులతో కలిసే ప్రదేశం, ప్రజలు అరుదుగా కలిసి ఉండే ప్రదేశానికి కూడా ఇది వచ్చింది.

దీంతో ప్రధాని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తన ప్రజలు ఇంతగా ఏ విధంగా చీలిపోయారు అని ఆయన ఆశ్చర్యపోయాడు. అతడు దాని గురించి ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు.

ఒక రాత్రి అతడు కలిసి వచ్చిన వివిధ గుంపుల ప్రధాన వ్యక్తులను సమావేశపరిచాడు. ఒక గొప్ప గదిలో పైన అతడు కప్పు నుండి ఒక బాకును వేలాడదీశాడు. ఆ బాకును చేరుకోగలిగిన వ్యక్తి ప్రధాని కాగలడని ఆయన చెప్పాడు. అతడు తన రాజ్యమంతా అతనికి ఇస్తాను అని చెప్పాడు.

హాజరైన ప్రముఖులు చాలా ఆశ్చర్యపోయారు, తొందరతో ఒకరితో ఒకరు పోరాడటం ప్రారంభించారు. ఒక్కొక్కరు గోడ ఎక్కేందుకు ప్రయత్నించారు, అయితే విఫలమయ్యారు. వారిలో అనేక మంది ఘర్షణ పడడంలో చాలా ఒత్తిడి కలిగి ఉన్నారు, వారు బాకును అందుకోవడం గురించి పూర్తిగా మర్చిపోయారు. ఇది జరిగిన ఒక గంట తరువాత అందరూ అలసిపోయారు, నిరుత్సాహపడ్డారు.

అప్పుడు తెలివైన ప్రధాని వారి దగ్గరకు వెళ్ళాడు, ఇలా చెప్పాడు, “మీలో ఎవరైనా ఈ పని చేయగలరని ఎందుకు అనుకుంటున్నారు? ఇది అసాధ్యం, మీరు చేరుకోవడానికి పైకప్పు చాలా ఎత్తులో ఉంది.” ఆ తరువాత అతడు ఐదుగురు వ్యక్తులను నేలపై నిలబడమని సమీకరించాడు. మరో ముగ్గురిని వారి భుజాలపై నిలబడమని ఆదేశించాడు, ఆపై వారిపై మరో ఇద్దరు. ఆ ప్రముఖులు ఆయన చెప్పిన విధంగా చేసి ఒకరిపై ఒకరు నిలబడ్డారు. వారు దాదాపు చేరుకోగలిగారు, అయితే చాలా వరకు కాదు. ప్రధాని స్వయంగా వారిపైకి ఎక్కి తాను బాకు వద్దకు చేరుకున్నారు.

ప్రధాని చెప్పాలనుకుంటున్నది అందరికీ తెలిసిందే. తమంతట తాముగా పనిని పూర్తి చేయాలనే ప్రయత్నాలలో వారు గొడవలు, వాదప్రతివాదనలతో ఒత్తిడి కలిగియున్నారు. అది కుదరలేదు. అందరూ కలిసి బాకు వద్దకు చేరుకున్నారు. ప్రధానికి కూడా అందరి సహకారం కావాలి.

**ప్రశ్నలు: ప్రధాని విందు**

- ఈ వృత్తాంతం మనకు ఏమి నేర్పిస్తుందని మీరు అనుకుంటున్నారు?
- బాకు కోసం ప్రయత్నించమని ముఖ్యమంత్రి ప్రజలను ఎందుకు అడిగారు?
- కలిసి పనిచేసినప్పుడు వారు ఏమి నేర్చుకున్నారు?

- దీని తరువాత ప్రజల ప్రవర్తన ఏ విధంగా మారిందని మీరు అనుకుంటున్నారు?
- వారు తమ గ్రామాలకు తిరిగి వెళ్ళినప్పుడు భిన్నంగా ఏమి జరిగి ఉండవచ్చు?

**బోధన: సంఘం చిత్రం**

ఆఫ్రికాలోని గ్రామీణ గ్రామాల్లో సంఘం ఏ విధంగా ఉంటుందో తెలిపే చిత్రమిది. ఇది ఎక్కడైనా సంఘం విషయంలో కూడా నిజం కావచ్చు. దేవుడు అనే గొప్ప నాయకుడు ఉన్నాడు, ఆయన మన వైపు చూస్తున్నాడు. ఆయన ప్రజల సంఘం విడిపోవడాన్ని చూస్తున్నాడు, మనలో ఒకరితో ఒకరు పోట్లాడుకోవడం, చిల్లర సంప్రదాయాల గురించి వాదించుకోవడం చూస్తున్నాడు. మన వృత్తాంతంలోని ప్రధాని వలే ఆయన తన ప్రజలను, తన దేశం ఐక్యంగా ఉండడం చూడాలనుకుంటున్నాడు.

మనం వాదించుకుంటూనే, ఆ ప్రముఖులు బాకు గురించి మరచిపోయినట్లే, మనకున్న పనిని మనం మరచిపోతున్నాము. అనేక మంది శ్రమలు పడుతున్నారు, అనేకులు దేవుణ్ణి యెరుగకుండా ఉన్నారు. మనం మనకు సహాయం చేసుకుంటాము లేదా ఒకరితో ఒకరు వాదించుకుంటూ నిలబడియున్నాము.

ఎడ్మండ్ బర్క్ ఇలా అన్నాడు, "చెడు విజయానికి అవసరమైనది మంచి వ్యక్తులు ఏమీ చేయకపోవడమే."[3] మనం పరధ్యానంలో ఉన్నప్పుడు మన శత్రువు మనకు సమీపంగానే తన స్వంత పనిని నిర్మించుకుంటున్నాడు.

**కార్యాచరణ: నా గ్రామంలోని విభజనలు**

మొదటి పాఠంలో చాలా గ్రామాలు ఏ విధంగా విభజించబడ్డాయో మనం చూశాము. మీరు మీ గ్రామంలోని ఇతరులతో దీని గురించి మాట్లాడి ఉండవచ్చు. మీ నోట్‌బుక్‌లో క్రింది ప్రశ్నకు మీ సమాధానాన్ని వ్రాయండి:

- ప్రధాని విందుకు హాజరైన వ్యక్తుల వలె, గొప్ప అధిపతి అయిన దేవుణ్ణి యెరిగిన వ్యక్తులను విభజించే సంప్రదాయాలు, ఆచారాలు ఉన్నాయి. మీ గ్రామంలోని ప్రజలు విభేదించే వాటిలో కొన్ని ఏమిటి?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

మీ గ్రామంలోని ప్రజలు ఏకీభవించని విషయాలను ఒక గుంపుగా చర్చించండి.

*"ధనవంతులు, పేదలు కలవరని, వేరు వేరు సంఘ శాఖలు ఎప్పుడూ కలవవని, వివిధ తెగలు ఎప్పుడూ కలిసి పనులు చేయవు లేదా ఒకరితో ఒకరు మాట్లాడుకోలేరని నా తల్లిదండ్రులు ఎప్పుడూ నాకు చెపుతుండే వారు. కాబట్టి మనం ఇలాగే నడవాలి అని అనుకున్నాను. అయితే చేయడానికి కొత్త మార్గం*

[3]బర్క్, ఎడ్మండ్ (1770) థాట్స్ ఆన్ ది కాజ్ ఆఫ్ ప్రెసెంట్ డిస్ కంటెంట్స్, 3వ ఎడిషన్, పాల్ మాల్, జె డాడ్స్ లీ నుండి స్వీకరించబడింది

*ఉందనీ, పరలోకంలో గుంపులు లేదా తెగలు ఉండవనీ దేవుడు నాకు చూపించాడు. కాబట్టి నేను మా లైఫ్ గ్రూపుకి వివిధ తెగల వ్యక్తులను ఆహ్వానించాలని నిర్ణయించుకున్నాను. మనమందరం ప్రభువైన యేసును విశ్వసిస్తున్నాము కాబట్టి అదే మనలను ఏకం చేసే విషయం. దానిపై దృష్టి పెట్టాలని నేను నిర్ణయించుకున్నాను. నేను ముఖ్య వ్యక్తితో మాట్లాడాను. ఆయన వివిధ తెగల నాయకులతో మాట్లాడటానికి నాకు సహాయం చేసాడు, ఐక్యతను తీసుకురావడానికి మనం ఏదైనా చేయగలమా అని నేను వారిని అడిగాను. వారు కొన్ని తోటపని సామగ్రిని అడిగారు. మేము కొత్త పరికరాలను కొనుగోలు చేయలేము, అయితే మేము వాస్తవానికి మా సమయాన్ని వెచ్చించి, మా స్వంత సాధనాలను ఉపయోగించాలని నిర్ణయించుకున్నాము. ఇప్పుడు మేము కలిసి తోట పని చేస్తాము, ఆహారం పంచుకుంటాము, దేవుడు మనందరినీ తన కుటుంబంలోనికి ఏ విధంగా ఆహ్వానిస్తాడో నేను వారికి చెప్తాను."* - **అసిసి**

**బోధన: మాసాయి ప్రమాణం**

విభజించబడిన గ్రామాలు, సంఘాలు, సమాజాలను దేవుడు కోరుకోడు. మనం కలిసి పనిచేయాలని, ఒకరినొకరు చూసుకోవాలని, ప్రేమించాలని ఆయన కోరుకుంటున్నాడు. మనం **ఒకే కుటుంబంలా** కలిసి పనిచేయాలన్నదే దేవుని కోరిక.

కలిసి పని చేయడం ప్రారంభించే ఒక మార్గం, మనం అంగీకరించే వాటిని కనుగొనడం. వృత్తాంతంలో ప్రధాని చెప్పాలనుకున్న అంశం ఇదే. ప్రజలు తమ విభేదాలపై దృష్టి పెట్టవచ్చు లేదా వారిని ఏకం చేసే వాటిపై దృష్టి పెట్టవచ్చు. బాకును పొందడం **ప్రతి ఒక్కరూ** చేయాలనుకున్నది, కాబట్టి వారు దానిపై దృష్టి సారించి, దానిని పొందడానికి కలిసి పని చేసి ఉండవచ్చు.

**1960**లో తూర్పు ఆఫ్రికాలోని మసాయి ప్రజలు *మసాయి ప్రమాణాన్ని* వ్రాయడానికి మిషనరీలతో కలిసి పనిచేశారు. క్రైస్తవ విశ్వాసం ఆవశ్యకతలను వివరించడానికి ఇది ఒక చిన్న రచన.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ప్రమాణాన్ని నెమ్మదిగా చదవండి. నెమ్మదిగా మరల చదవండి. ఏదైనా నిర్దిష్ట భాగం ప్రత్యేకంగా ఉందో లేదా వారిని ఆశ్చర్యపరుస్తుందో, ఎందుకు అని గుంపును అడగండి.

మీకు వీలైతే దీనిని బిగ్గరగా చదవండి. నెమ్మదిగా చదవండి, తద్వారా మీరు ప్రతి పదబంధాన్ని తీసుకోవచ్చు.

*ఏకైక సర్వోన్నతుడైన దేవుణ్ణి మేము విశ్వసిస్తున్నాము. ఆయన ప్రేమతో అందమైన విశ్వాన్నీ, దానిలోని మంచిదైన సమస్తమునూ సృష్టించాడు. ఆయన మానవుడిని సృష్టించాడు, లోకంలో మానవుడు సంతోషంగా ఉండాలని కోరుకున్నాడు. దేవుడు లోకాన్నీ, భూమిపై ఉన్న ప్రతిజాతినీ, తెగనూ ప్రేమిస్తున్నాడు. మనము ఈ సర్వోన్నతుడైన దేవుణ్ణి చీకటిలో ఎరిగియున్నాము. ఇప్పుడు వెలుగులో*

*ఆయనను తెలుసుకున్నాము. దేవుడు తన వాక్యమైన బైబిలులో లోకాన్నీ, సమస్తజాతులనూ, తెగలనూ రక్షిస్తానని వాగ్దానం చేశాడు.*

*దేవుడు తన కుమారుడైన ప్రభువైన యేసుక్రీస్తును పంపడం ద్వారా తన వాగ్దానాన్ని మేలైనదిగా చేసాడని మేము విశ్వసిస్తున్నాము, శరీరదారియైన మానవుడు, గోత్రమును బట్టి ఒక యూదుడు, ఒక చిన్న గ్రామంలో పేదవాడిగా జన్మించాడు, ఆయన తన ఇంటిని విడిచిపెట్టి, ఎల్లప్పుడూ మంచి కార్యములు జరిగిస్తూ, దేవుని శక్తిచేత మనుష్యులను స్వస్థపరుస్తూ, దేవుని గురించీ, మనిషి గురించీ బోధిస్తూ, మతం అర్థం ప్రేమ అని చూపిస్తూ యాత్రలు చేసేవాడు. ఆయన మనుష్యుల చేత తిరస్కరించబడ్డాడు, హింసించబడ్డాడు, ఒక సిలువపై చేతులు, కాళ్ళతో వ్రేలాడదీయబడ్డాడు, మరణించాడు.ఆయన సమాధిలో పూడ్చి వేయబడ్డాడు, అయితే గురుపోతులు ఆయనను తాకలేదు, మూడవరోజు ఆయన సమాధి నుండి సజీవుడిగా తిరిగి లేచాడు. ఆయన పరలోకానికి ఆరోహణుడయ్యాడు, ఆయనే ప్రభువు.*

*మన పాపములన్నీ ఆయన ద్వారా క్షమించబడ్డాయని మేము విశ్వసిస్తున్నాము. ఆయనలో విశ్వాసం ఉన్న వారందరూ తమ పాపముల విషయంలో పశ్చాత్తాపపడాలి, దేవుని పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందాలి, ప్రేమ నియమాలను జీవించాలి, ప్రేమతో కలిసి రొట్టెను పంచుకోవాలి ,ప్రభువైన యేసు తిరిగి వచ్చే వరకు ఇతరులకు శుభవార్త ప్రకటించాలి. మనం ఆయన కోసం ఎదురుచూస్తున్నాము. ఆయన సజీవుడు. ఆయన జీవిస్తున్నాడు. దీనిని మేము విశ్వసిస్తున్నాము. ఆమేన్.*[4]

క్రైస్తవులుగా ఉండటమంటే ఏమిటో మసాయి ప్రమాణం వివరిస్తుంది, క్రైస్తవులు సంఘంలోని వివిధ విషయాల గురించి విభేదించవచ్చు అయితే వారు ఇది నిజమని నమ్మాలి. ఎందుకంటే ఈ విషయాలపై వారందరూ అంగీకరిస్తారు కాబట్టి వారు కలిసి పని చేస్తారు. మనకు ఉమ్మడిగా ఉన్న వాటిని చూసినప్పుడు, మనలను విడదీసే అంశాలు మసకబారుతాయి.

**బైబిలు వచన భాగం**

ఈ బైబిలు పఠనం మనం భాగంగా ఉన్న నూతన గుర్తింపు, నూతన కుటుంబం గురించి మాట్లాడుతుంది. యోహాను గ్రంథాన్ని ప్రభువైన యేసును యెరిగిన శిష్యుడైన యోహాను రాశాడు. తన పుస్తకం ప్రారంభంలోనే అతడు కుటుంబం గురించి, మనం ఎవరిమై ఉన్నాము అనే దాని గురించి మాట్లాడుతున్నాడు. అది అతనికి ప్రాముఖ్యమై ఉండాలి.

*[10]ఆయన లోకములో ఉండెను, లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు. [11]ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను*

[4]మాసాయి ప్రమాణం తూర్పు ఆఫ్రికాలోని మాసాయి ప్రజలు, హోలీ ఘోస్ట్ కు చెందిన మిషనరీల సహకారంతో రూపొందించబడింది. మేము ఈ క్రింది వెబ్ సైటు నుండి వచనభాగాన్ని కాపీ చేసాము: అజ్ఞాతుడు, 9 మార్చి 2018, మసాయి క్రీడ్. 27 ఆగస్టు 2020న చూడడం జరిగింది. అందుబాటులో ఉంది: https://en.wikipedia.org/wiki/Maasai_Creed

*అంగీకరింపలేదు. 12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు*
*విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. 13 వారు దేవుని వలన*
*పుట్టినవారేగాని, రక్తమువలననైనను శరీరేచ్ఛ వలననైనను మానుషేచ్ఛ వలననైనను పుట్టినవారు కారు.*

*యోహాను 1:10-13*

**ప్రశ్నలు: పిల్లలు మీకు ఎవరిని జ్ఞాపకం చేస్తారు?**

- మీకు పిల్లలు ఉన్నారా లేదా మీ కుటుంబంలో లేదా గ్రామంలో ఎవరైనా పిల్లలు మీకు తెలుసా?
- వారు ఎవరిలా కనిపిస్తారు?
- వారు ఎవరిలా ప్రవర్తిస్తారు?

**బోధన: ఒక నూతన తెగ**

మనం ఇప్పుడే అడిగిన ప్రశ్న పిల్లలు తమ తల్లిదండ్రుల వలే ఏ విధంగా ఉంటారో చూపిస్తుంది. అదే విధంగా, దేవుడు క్రైస్తవులైన ప్రతి ఒక్కరికీ జన్మ ఇస్తాడు. మనమందరం ఒకే ఆత్మ నుండి పుట్టాము. దేవుని పిల్లలుగా ఉండే హక్కు మనకు ఇవ్వబడింది. క్రైస్తవులు దీనిని దేవుని కుటుంబంలోనికి దత్తత తీసుకోబడడం అని పిలుస్తారు. మనం క్రైస్తవులమైనప్పుడు, మనం దేవుని సార్వ వ్యాపిత కుటుంబంలోనికి దత్తత తీసుకోబడ్డాము.

ఒక కుటుంబం జీవశాస్త్రపరంగా తమది కాని చిన్న బిడ్డను తమ కుటుంబంలోనికి దత్తత తీసుకున్న విధముగానే, దేవుడు మనకు కూడా అదే చేస్తాడు. దేవుడు మనలను సజీవులనుగా చేస్తాడు, దేవుని కుటుంబంలోనికి దత్తత తీసుకుంటాడు. మనం ఆత్మీయంగా తండ్రి లేనివాళ్ళం, ఇప్పుడు మనం అలా కాదు. మనందరికీ దేవుడు, అందరికీ ప్రభువైన తండ్రి ఉన్నాడు. మనం పెరిగేకొద్దీ మనం మరింత ఎక్కువగా మన తండ్రిలా కనిపిస్తాము.

ఇలా చెప్పడానికి మరొక మార్గం, మనం నూతన తెగ ప్రజలలో భాగం. మనం లుండా, లోజీ, బెంబా, న్యాంజా, షోనా, న్డెబెలె, టోంగా (ఇక్కడ మీకు కావలసినన్ని తెగ పేర్లను మీరు ఉపయోగించవచ్చు). ఇప్పుడు మనమందరం ప్రభువైన యేసు గోత్రంలో భాగం. మనం ఏ సంఘు శాఖ అయినా, మనకు ఎలాంటి నేపథ్యం ఉన్నా, మనం ధనవంతులమైనా, పేదవారమైనా, నల్లజాతీయులమైనా, తెల్లవారిమైనా మనమంతా ఒకే తెగకు చెందినవారమే.

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

హోప్* ఎనిమిది మంది పిల్లలలో చిన్నది. చిన్న బిడ్డగా, ఆమె చుట్టూ తల్లిదండ్రులు, ఆమె తోబుట్టువుల ప్రేమతో నింపివెయ్యబడింది. ఇప్పుడు, ఆమెకు ముగ్గురు ఎదిగిన పిల్లలు ఉన్నారు. వారికి అదే ప్రేమ, దయ చూపగలుగుతున్నారు.

హోప్ ఇప్పుడు నైరోబీలో నివసిస్తున్నారు, అక్కడ దాదాపు 60,000 మంది పిల్లలు వీధుల్లో నివసిస్తున్నారని, వారిలో అనేక మంది డ్రగ్స్ తీసుకుంటున్నారనీ, జిగురును పీల్చడం చేస్తున్నారనీ, ప్రమాదకరమైన ముఠాలతో పాలుపంచుకుంటున్నారనీ ఆమె నమ్ముతుంది.

హోప్ మొదట నైరోబీకి మారినప్పుడు, ఎంత మంది వీధి పిల్లలను చూసింది అనే దాని విషయంతో ఆమె నిజంగా ఆశ్చర్యపోయింది. ఆమె ఈ పిల్లలను చూసి అయోమయంలో పడింది, వారు ఎందుకు అంతగా ప్రేమించబడరు. ఆమె వారి గురించి ఆలోచించినప్పుడు ఆమెకు శాంతి లభించలేదు కాబట్టి ఆమె వారి గురించి తెలుసుకోవడం, ఆమె చేయగలిగిన ఏదైనా సాధారణ మార్గంలో వారిని చూసుకోవడం ప్రారంభించింది. కాలక్రమేణా, పిల్లలు ఆమెను తెలుసుకోవడం, గౌరవించడం ప్రారంభించారు. ఆమె రావడం చూసిన వారు సాధారణంగా పోట్లాడుకోవడం మానేసేవారు.

ఒక రోజు ఇద్దరు అబ్బాయిలను చూసినప్పుడు అక్కడ గొడవలు జరుగుతున్నట్టు ఆమెకు తెలిసింది.ఆమె వారి వద్దకు వెళ్ళినప్పటికీ, ఒకరిని తోసివేసి అపస్మారక స్థితికి వచ్చే వరకు వారు పోరాడుతూనే ఉన్నారు.

ఈ సమయంలో, మరింత పని జరగవలసిన అవసరం ఉందని హోప్‌కు తెలుసు. వీధి పిల్లలకు సహాయం చేయడానికి కలిసి పనిచేయడానికి ఆమె 15 మంది మహిళలతో కూడిన బృందంతో కలవడం ప్రారంభించింది. ఇతరులతో కలిసి, ఆమె ఇప్పుడు 20 ఏళ్లుగా నైరోబీ వీధులలో నివసిస్తున్న పిల్లలకు సహాయం చేస్తోంది.

ఈ సమస్య నైరోబీలో ప్రారంభం కాలేదని, పిల్లలు వస్తున్న సమాజాలలోనే ప్రారంభమవుతుందని హోప్ చూసింది. విచారకరంగా, సవతి తల్లులు, తండ్రులు తమ సవతి పిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించడం లేదా పట్టించుకోకపోవడం అసాధారణం కాదు. పిల్లలు తప్పించుకోవడానికి నగరానికి పారిపోతారు. పిల్లలు తరచుగా వచ్చి పెద్ద నగరంలో కొంత డబ్బు సంపాదించడానికి ప్రయత్నిస్తారు. కొద్దిరోజులకోసారి వచ్చి డబ్బు సంపాదించి ఇంటికి తిరిగి రావచ్చునని అనుకుంటారు. అయితే వాస్తవంగా చాలా త్వరగా, తరచుగా కేవలం 2 వారాలలోనే, బ్రతకడానికి వీధి ముఠాలో చేరాలని వారు గ్రహిస్తారు. అలాంటి ముఠాలు తమ కార్యాలకు ప్రసిద్ధి చెందారు.

సమస్యను పరిష్కరించడానికి మనం మూలానికి వెళ్లాలి అని హోప్ చెప్పింది. పిల్లలు వచ్చే గ్రామాలతో కలిసి వారు వదిలి వెళ్లకుండా ఆపాలి. ఆమె సంవత్సరాలుగా అనేక రకాలుగా దీనిని ప్రయత్నించింది. పిల్లలు ఇంటికి తిరిగి రావడానికి సహాయం చేయడంలో కొంత విజయాన్ని సాధించింది, అయితే ఆ సంఘాలను కలిసి సమస్యలను పరిష్కరించడానికి ఆమె చాలా కష్టపడింది.

క్రైస్తవులు తమ సంఘములు తమ నాలుగు గోడల వెలుపల చూసేందుకూ, చుట్టుపక్కల వారి విషయంలో శ్రద్ధ చూపేందుకూ లైఫ్ గ్రూపులు సహాయపడతాయని హోప్ నమ్ముతుంది. లైఫ్ గ్రూపులు సృష్టించగల ఐక్యత, చర్యలు ఒక గొప్ప మార్పు అనీ, పిల్లలు ఇంట్లో సురక్షితంగా ఉండడానికి సహాయపడుతుందని ఆమె నమ్ముతుంది.

**గోప్యత కోసం పేరు మార్చబడింది*

**ప్రశ్నలు: లైఫ్ గ్రూపు వృత్తాంతం**

?

- హోప్ వృత్తాంతం మనకు ఏమి నేర్పుతుందని మీరు అనుకుంటున్నారు?
- ఆమె ఎలాంటి చర్యలు తీసుకుంది?

- హోప్ చర్యలు పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపాయి?
- హోప్ చర్యలు గ్రామాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయి?
- ఆమె చర్య తీసుకోకపోతే ఏమి జరిగేది?

*"మా గ్రామంలోని ప్రజలు మనమందరం దేవుని తెగలో భాగమని గ్రహిస్తే వారు చాలా భిన్నంగా వ్యవహరిస్తారని నేను భావిస్తున్నాను. వివిధ సంఘములకు చెందిన వ్యక్తుల మధ్య విభేదాలు ఉండవు, ధనికులు, పేదల మధ్య విభజనలు ఉండవు, ప్రజలు తక్కువ స్వార్థపరులుగా ఉంటారు, ఇతరులకు సహాయం చేయడానికి ఎక్కువ ఇష్టపడతారు."- **ఆగ్నెస్***

**ప్రశ్నలు: దేవుని కుటుంబం**

- మనుష్యులందరూ దేవుని తెగకు చెందినవారని తెలుసుకోవడంలోవారు ఏ విధంగా స్పందిస్తారని మీరు అనుకుంటున్నారు?
- మీ గ్రామం ఒక కుటుంబంగా మారేందుకు లైఫ్ గ్రూపు ఏ విధంగా సహాయపడుతుంది?
- మీ గ్రామంలో మీరు గుర్తించిన కొన్ని విభజనలను లైఫ్ గ్రూపు ఏ విధంగా అధిగమించుతుంది?
- మీరు ఎవరిని లైఫ్ గ్రూపుకి ఆహ్వానించాలి**,** తద్వారా వారు దేవుని కుటుంబంలో భాగం కాగలరని వారికి తెలుస్తుంది?

*"నేను ప్రేమగల శ్రద్ధగల కుటుంబంలో పెరిగాను. ప్రతి ఒక్కరికి అలాంటి అనుభవం ఉందని నేను అనుకున్నాను. నేను కొంచెం పెద్దయ్యాక కుటుంబాలు లేని లేదా వారి కుటుంబాలు వారిని బాగా ప్రేమించని వ్యక్తులు అనేక మంది ఉన్నారని నేను గ్రహించాను. ఇది నాకు చాలా బాధను కలిగించింది. మనమందరం దేవుని కుటుంబంలో భాగం కాగలమని విన్నప్పుడు నేను అందరినీ దేవుని కుటుంబంలోనికి ఆహ్వానించాలని కోరుకున్నాను. సంఘంలోని కొందరు వ్యక్తులు దేవుడు ప్రత్యేక వ్యక్తులను, లేదా ధనవంతులను లేదా మతపరమైన వ్యక్తులను మాత్రమే కోరుకుంటున్నారని నేను భావిస్తున్నాను. అయితే దేవుడు అందరినీ కోరుకుంటున్నాడు! ఈ విషయం నా లైఫ్ గ్రూపుకి చెప్పినప్పుడు, మరుసటి వారం మేము వెళ్లి గ్రామంలో కుటుంబం లేని వారందరినీ, లేదా ఎవరూ విలువ ఇవ్వని లేదా ప్రజలు పట్టించుకోని వారందరినీ ఆహ్వానించాము. వారు మా లైఫ్ గ్రూపుకి వచ్చారు. మేము వారిపై ప్రేమను చూపించాము, దేవుని కుటుంబం గురించి వారికి చెప్పాము - వారందరూ మరింత తెలుసుకోవాలనుకున్నారు!"- **ఆగ్నెస్***

**ప్రార్థించండి**
మీ గ్రామంలో విస్మరించబడిన వారిని దేవుడు మీకు చూపించాలనీ, మీరు వారితో దేవుని ప్రేమను పంచుకోగలరనీ, ఆయనను విశ్వసించడం ద్వారా వారు దేవుని కుటుంబంలో భాగమవుతారనీ వారికి

చెప్పడానికి ప్రతిరోజు ప్రార్థించండి!

**ఈ వారం చేయడానికి**

లైఫ్ గ్రూపుని ప్రారంభించడంలో మీతో కలిసి పని చేయడానికి మీ ఆహ్వానాన్ని అంగీకరించిన వ్యక్తులతో కలవడానికి ఈ వారం సమయాన్ని ఏర్పాటు చేసుకోండి. లైఫ్ గ్రూపుని ప్రారంభించడం ద్వారా మీరు ప్రేమించాలని దేవుడు మిమ్ములను కోరుతున్నాడని మీరు భావించే వారి కోసం ప్రార్థిస్తూ, మాట్లాడటానికి కొంత సమయం కేటాయించండి. మీ సమాజంలో చిన్నచూపు చూడబడుతున్నవారు, లేదా విలువ లేని వ్యక్తుల గుంపుల గురించి ఆలోచించండి, ప్రభువైన యేసును యెరుగని వ్యక్తుల గురించి ఆలోచించండి. ఈ లైఫ్ గ్రూపు ద్వారా తన కుటుంబంలో చేరడానికి దేవుడు ఎవరిని ఆహ్వానించాలని కోరుకుంటున్నాడో చెప్పమని దేవుణ్ణి అడగండి.

మీరు కొత్త గ్రూపుని ప్రారంభించాలని ఆలోచిస్తున్నప్పుడు ఈ గ్రూపు ఎవరి కోసం అని ఆలోచించాలి. కొత్త గుంపు ఎక్కడ కలుసుకోవచ్చో కూడా మీరు ఆలోచించాలి. మనం సులభంగా చేరుకోగలిగే ప్రదేశంలో మనకు నచ్చిన వ్యక్తులతో గుంపును ప్రారంభించడం సులభం. ఇవి సరైన విషయాలు కావచ్చు - మనం చేసే పనిని ఆస్వాదించడం, మన దేవుడు ఇచ్చిన వరములతో పాటు మనం కలిసి పనిచేస్తున్న వ్యక్తులను ప్రేమించడం సులభమే - అయితే దేవుడు మన శత్రువులను ప్రేమించమని, మనలను హింసించే వారి కోసం ప్రార్థించమని కూడా అడుగుతున్నాడు. కష్టమైనప్పటికీ ఇతరులను ప్రేమించడానికి, సేవ చేయడానికి మనం సిద్ధంగా ఉండాలి.

గుంపుగా కలవడానికి మంచి ప్రదేశం ఎక్కడ ఉంటుందనే దాని గురించి మాట్లాడండి, ప్రార్థించండి. ఈ వ్యక్తులకు సురక్షితంగా భావించే, వారికి అనుకూలమైన స్థలం గురించి మీరు ఆలోచించాలి.

ఈ ఎంపికలు చేయడానికి మీరు కొన్ని త్యాగాలు చేయవలసి ఉంటుంది. ఆ వ్యక్తులను దేవునికి వలే చూసేందుకూ, వారి కోసం సమాజాన్ని సృష్టించేందుకూ మీకు ఆపేక్షను అనుగ్రహించడానికి మీకు సహాయం చేయమని దేవుణ్ణి ప్రార్థించండి.

మీరు కలిసి దీనిని ఏ విధంగా చేయవచ్చో చర్చించడానికి వచ్చే వారం మరల కలవడానికి ఆసక్తి ఉందా అని గుంపును అడగండి.

**దానిని వ్రాయండి**

- కలిసి పని చేస్తూ, మీరు లైఫ్ గ్రూపుకి ఎవరిని ఆహ్వానించాలని నిర్ణయించుకున్నారు?
- లైఫ్ గ్రూపు ఎక్కడ, ఎప్పుడు కలవడానికి ఉత్తమమైన ప్రదేశం అని ఎక్కడ నిర్ణయించారు? మీరు దీనిని ఎందుకు నిర్ణయించుకున్నారు?

**ఈ వారం, మీ పరిచయ వ్యక్తితో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయండి**

- లైఫ్ గ్రూపుని ప్రారంభించడంలో మీకు సహాయం చేయడానికి మీరు ఎవరిని ఆహ్వానించారో వారికి చెప్పండి.

- మీరు నేర్చుకున్న విషయాల గురించి, వారు మీ సమాజానికి ఏ విధంగా సహాయం చేయగలరో వారికి చెప్పండి.
- డిగ్నిటీ లేదా లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని సిద్ధం చేయండి.

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికి ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: తల్లిదండ్రులైన కొంతమంది స్నేహితులతో మాట్లాడండి. వారి కుటుంబం ఏ విధంగా ఉందో తెలుసుకోండి:

- కుటుంబంలో భాగం కావడంలో మీరు ఎక్కువగా ఆనందించే అంశాలు ఏమిటి?
- కుటుంబం ఏ విధంగా కలిసి పని చేస్తుంది?
- మీరు మీ కుటుంబంలోనికి ఇతర వ్యక్తులను ఆహ్వానిస్తున్నారా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
- కుటుంబంగా మీరు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటారు?
- మీ పిల్లలు మీలాగే ఏ విధంగా ఉన్నారు?

**ఎంపిక 2**: మీకు ఎవరితోనైనా విభేదాలు ఉంటే, ఆ వ్యక్తిని కలవడానికీ, వారితో సమాధానం కలిగియుండడానికీ నిబద్ధతతో ఉండండి. దీనికి మీరు ధైర్యంగా ఉండాలి, మీరు ఒకరినొకరు క్షమాపణలు అడగాలి, క్షమించాలి. ఇది కష్టంగా అనిపించవచ్చు అయితే అది కుటుంబంలో చేయవలసిన ముఖ్యమైన విషయం.

**ఎంపిక 3**: వారి స్వంత కుటుంబం లేని వారిని ప్రోత్సహించండి, వారితో సమయం గడపండి. వారు దేవుని ఆత్మీయ కుటుంబంలో భాగం కాగలరని వారికి వివరించండి. పాఠం 3 నుండి వారితో సువార్తను పంచుకోండి.



# టూల్ కిట్: దేవుని ప్రజలను సన్నద్ధం చేయడం

నార్త్ వెస్ట్రన్ జాంబియాలో మ్వినిలుంగ పట్టణం, విస్తృత గ్రామాలు ఉన్నాయి. జాంబియాలోని తొలి క్రైస్తవ మిషనరీలు ఉన్న ప్రాంతాలలో ఇది ఒకటి. ఇటీవల, వారి స్థావరాలు లేదా మిషను పరిచర్య కేంద్రాలు చుట్టుపక్కల పట్టణాలు, గ్రామాలలో అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న జాంబియనులకూ, అంతర్జాతీయ మిషనరీలకూ ఆతిథ్యం ఇచ్చాయి. మ్వినిలుంగ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో స్థానిక ఆసుపత్రులు నిర్మించబడ్డాయి, నీటి పంపులు వేయబడ్డాయి, క్రైస్తవ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ప్రజలు బోధించడానికీ, ప్రభువైన యేసుకు మనుష్యులను పరిచయం చేయడానికీ, నూతన సంఘములను ప్రారంభించడానికీ ప్రయాణం చేస్తున్నారు.

సంఘ స్థాపకుల బృందంతో మాట్లాడడం ఒక ఆశ్చర్యకరమైన విషయం వెల్లడించింది. చాలా పని, అనేక విజయాలు ఉన్నప్పటికీ ఈ సంఘ స్థాపకులు నిరుత్సాహపడ్డారు. వారు ఏకంగా, *"మనం చేసేది ఏదీ శాశ్వతం కాదు! మనం ఒక ప్రదేశానికి వెళ్తాము, మనకు మార్పు కనిపిస్తుంది, అది ఆగిపోతుంది. నిధులు ఆగిపోతాయి. మౌలిక సదుపాయాలు క్షీణిస్తాయి. జనం వెళ్ళిపోతారు. మనం చేసే పని ఎప్పుడూ చచ్చిపోతుంది!"* అని అన్నారు.

అది సామాజిక సహాయమైనా లేదా సువార్త బోధించడం అయినా, ఆ ప్రాంతంలో సేవ చేయడానికి తమ జీవితాన్ని అర్పించిన వారి నుండి ఇది చాలా నిరుత్సాహకరమైన అంచనా. సమస్య స్పష్టంగా ఉంది. రెండు సమస్యల కారణంగా వారు చేసే పనిలో ఎక్కువ భాగం దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపదు. మొదటిది, స్థానిక గ్రామస్తులకు సువార్త తెలియదు, దానిని తమకు తాముగా బోధించలేరు. రెండవది, దానిని చేయడానికి వారికి సహాయం చేసే నిర్మాణం లేదు. సంవత్సరాలుగా, ఆఫ్రికా ఖండం అంతటా సువార్త పరిచర్య పని ఇదే వృత్తాంతాన్ని చెపుతుంది.

పరిష్కారం సరళమైనది అయినప్పటికీ అది లోతైనది. దేవుడు మనుష్యులను వారి స్వంత సంఘంలో నీతి వృక్షాలుగా ఎన్నుకున్నాడు. ఈ వ్యక్తులు సువార్త ప్రకటించడం, శిష్యులను చేయడం, సమాజంలో దేవుని రూపాంతరం చెందడం వంటి పనిని నిర్వహించేలా వారిని సన్నద్ధం చేయడం, బలపరచడం మన బాధ్యత. బైబిలులో హెబ్రీయులు 13:20-21లో దీని గురించి మాట్లాడుతుంది:

> *[20]గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు,[21]యేసు క్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్తప్రకారము చేయుటకు*

*మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగునుగాక. ఆమేన్.*

ఈ వచనాలు దేవుని ప్రజలకు ప్రార్థనగా ఉంది. దేవుణ్ణి యెరిగిన ప్రతీ ఒక్క వ్యక్తి దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి పిలువబడ్డాడు. ప్రతి కోణంలో దేవుని ప్రేమను తెలుసుకోవడం కోసం మనుష్యులు ఆయన వైపూ, సంఘం వైపూ తిరగేలా చూడడమే మన సంఘాల కోసం దేవుని హృదయం. ఆయన తన పిల్లలను అద్దంలా చూడాలనుకుంటున్నాడు, వారి జీవితంలో తన ప్రతిరూపాన్ని ప్రతిబింబించేలా వారి పొరుగువారికి సేవ చేయడం, నశించిన వారిని చేరుకోవడం.

దీనిని చేయడానికి ప్రజలు సన్నద్ధం కావాలి. వారు దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని పెంచుకోవాలి, బైబిలుగురించి తెలుసుకోవాలి. దేవుడు వారిని ఏమి చేయమని పిలుస్తున్నాడో అర్థం చేసుకోవాలి. దీనిని చేయడానికి వారు విశ్వాసుల శరీరంలో భాగం కావాలి, ఒక కుటుంబం. లైఫ్ గ్రూపులు ఉపయోగించే వనరులు, పరికరాలు, మనుష్యులు విశ్వాసులుగా అభివృద్ధి చెందడానికి అవసరమైన వాటిని అందిస్తాయి. ఇది ప్రతి ఒక్కరికీ వ్యత్యాసాన్ని కలిగిస్తుంది.

డిగ్నిటీ ఉపయోగించే ప్రతి వనరు బైబిలు బోధనను అందిస్తుంది. తమ సమాజాన్ని చేరుకోవాలనుకునే ఎవరికైనా బలమైన పునాదిని అందిస్తుంది. వారు శిష్యత్వం చుట్టూ కేంద్రీకృతమై ఉన్నారు, ఇది కేవలం ప్రభువైన యేసును తెలుసుకోవడం, మీ జీవితాన్ని ఆయన ద్వారా మార్చడానికి అనుమతిస్తుంది. మీ లైఫ్ గ్రూప్‌లలో డిగ్నిటీ వనరులను ఉపయోగించడం వల్ల వ్యక్తులు కలిసి దీనిని మరింత లోతుగా చేయడానికి ఒక మార్గం లభిస్తుంది. మీ ప్రాంతంలో శిష్యత్వం జరగవచ్చు.




***మూలాధారాలు*** మా కేంద్ర వనరు, మనుష్యులు దేవునితో వారి సంబంధాన్ని అన్వేషించడంలోనూ, అభివృద్ధి చేయడంలోనూ ఇది సహాయపడుతుంది. వారి సమాజానికి సేవ చేసేలా వారిని ప్రోత్సహిస్తుంది. ***మూలాధారాలు*** నాలుగు పుస్తకాల సముదాయం, వీటిలో ప్రతి ఒక్కటి పదమూడు పరస్పర సంభాషణ గుంపు బైబిలు అధ్యయన తరగతులను కలిగి ఉంటుంది, కంఠత వచనాలు, వృత్తాంతములు, ఆటలు, కార్యకలాపాలను ఉపయోగించడం ద్వారా లైఫ్ గ్రూపులు ప్రభువైన యేసుతో జీవితం గురించి అర్థం చేసుకోవడంలో సహాయపడతాయి. ***మూలాధారాలు*** ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద అతిథి రచయితలచే వ్రాయబడ్డాయి. డిగ్నిటీ ద్వారా సంకలనం చేయబడ్డాయి, సవరించబడ్డాయి.

***రూటెడ్ ఇన్ జీసస్*** – ప్రభువైన యేసులో వేరుపారడం (www.rootedinjesus.net) అని మరింత విస్తృతంగా అనువదించబడిన సారూప్య వనరుని కూడా మేము ఉపయోగిస్తాము. ప్రజలు తమ సొంత భాషలో దేవుణ్ణి తెలుసుకోవడం చాలా ముఖ్యం అని మేము నమ్ముతున్నాము. రెండు వనరులు ఏ గ్రామస్థుడైనా ప్రజలను చేరుకోవడానికీ, బోధించడానికీ, వారి స్వంత గుంపును ఏర్పరచుకోవడానికీ సహాయపడతాయి.




ఎవరైనా ఉపయోగించగల వనరు **ప్లాంట్,**ఇది లైఫ్ గ్రూపును ఏ విధంగా ప్రారంభించాలో అనేదాని బలమైన పరిచయాన్ని ఇస్తుంది. లైఫ్ గ్రూపులు ఎందుకు శక్తివంతమైన ఆలోచనగా ఉంది, లైఫ్ గ్రూపును ఏ విధంగా ప్రారంభించాలి? ఏ విధంగా అమలు చేయాలి అనే దాని గురించిన అంతర్దృష్టిని ఇది అందిస్తుంది. మీరు ఎవరికైనా ఇవ్వడానికి మార్గదర్శిని కావాలనుకుంటే, ఉపయోగించడానికి ఇది గొప్ప వనరు. మీరు మీ స్వంత గ్రామంలో లైఫ్ గ్రూపుని నడుపుతున్నా లేదా సమీపంలో స్థాపించాలని తలంచినా, మీ కోసం, ఇతరులతో పంచుకోవడానికి **ప్లాంట్** ను ఒక మార్గదర్శినిగా ఉపయోగించండి.







**లవ్ యువర్**... పాఠ్య క్రమం ఆచరణాత్మక దృష్టితో కూడిన బైబిలు అధ్యయనాల సముదాయం. దేవుణ్ణి ప్రేమించమని, మన పొరుగువారిని ప్రేమించమని ప్రభువైన యేసు చెప్పాడు. ఈ సూత్రాలు ప్రతి లైఫ్ గ్రూప్‌లో ఉండాలి. మనం కేవలం క్రైస్తవులమని చెప్పలేము, ప్రభువైన యేసులా ప్రేమించాలి, జీవించాలి. ఈ క్రమంలో ప్రస్తుతం రెండు పుస్తకాలు ఉన్నాయి, **లవ్ యువర్ విలేజ్** (మీ గ్రామాన్ని ప్రేమించండి) పుస్తకం మన గ్రామాన్ని ఏ విధంగా ప్రేమించవచ్చో వివరిస్తుంది, **లవ్ యువర్ చిల్డ్రన్** (మీ పిల్లలను ప్రేమించండి) పుస్తకం మన సమాజంలోని పిల్లలను చేరుకోవడం, వారి గురించిన శ్రద్ధ తీసుకోవడంలోని స్థానం, ప్రాముఖ్యతను వివరిస్తుంది.

ప్రభువైన యేసు సందేశంతో ప్రజలను చేరుకోవడం ద్వారా, లైఫ్ గ్రూపును ఏర్పాటు చేయడం ద్వారా, మనుష్యులను బయటకు పంపడం ద్వారా, మేము మా ప్రాంతంలో దేవుని పనిని చేస్తాము. ఈ వనరులు మనందరికీ, దీని కోసం మెరుగుగా సన్నద్ధం కావడానికి సహాయపడతాయి. వాటిని ఉపయోగించడం ద్వారా, మీరు మీ ప్రాంతంలోని వ్యక్తులను మీకు మించిన, శాశ్వతంగా ఉండే వాటిలో భాగం అయ్యేలా వారిని శక్తివంతం చేయవచ్చు.

**దాని గురించి ఆలోచించండి**

మీ సమాధానాలను మీ నోట్‌బుక్‌లో రాయాలని జ్ఞాపకం ఉంచుకోండి.

- మీ లైఫ్ గ్రూపులోని వ్యక్తులు, మీ గ్రామం అవసరాలు ఏమిటి? ఈ సమయంలో మీ గ్రూపులో ఏ పాఠ్యాంశాలు ఉపయోగిస్తే బాగుంటుందని మీరు అనుకుంటున్నారు?
- ఈ విధంగా ప్రజలను సన్నద్ధం చేయడం మనం సాధారణంగా సంఘంలో చూసేదానికి ఎందుకు భిన్నంగా ఉంటుంది? ఇది ఎక్కువ సేపు ఉండడానికి లేదా మరింత ముందుకు వెళ్లడానికి గల కారణాల గురించి మీరు ఆలోచించగలరా?
- మీరు త్వరలో లైఫ్ గ్రూపుని ప్రారంభించినప్పుడు మీకు ***మూలాధారాలు*** పుస్తక ప్రతి అవసరం అవుతుంది. మీ వద్ద ***మూలాధారాలు*** ప్రతి లేకుంటే**,** మీరు మీ పరిచయ వ్యక్తి లేదా డిగ్నిటీ వాలంటీర్‌తో మాట్లాడవచ్చు. ప్రత్యామ్నాయంగా**,** మీరు hello@dignityonline.org.ukకి ఇ మెయిల్

ద్వారా లేదా+44 7340 573 937లో WhatsApp ద్వారా డిగ్నిటీని సంప్రదించవచ్చు.

# 5



# ప్రతి ఒక్కరికీ స్థలం ఉంది

అయితే నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువ రాలేదు. గనుక–కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరు వెళ్లి నేర్చుకొనుడని చెప్పెను.

మత్తయి9:13

**లక్ష్యం**

కుటుంబంలో ప్రతి ఒక్కరికీ ఒక పాత్ర ఉంటుంది, ప్రతి వ్యక్తికి ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చే పాత్ర ఉంటుంది, మీరు దీనిని గ్రహించడంలో వ్యక్తులకు సహాయపడగలరు.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు:**

- 'క్రీస్తుశరీరం' అంటే ఏమిటో అర్థమవుతుంది.
- ప్రభువైన యేసుక్రీస్తులో అందరూ సమానులేనని, ప్రతివ్యక్తికి ఉపయోగించడానికి వరములు ఉన్నాయని అర్థంచేసుకుంటారు.
- వారి గ్రామంలో లైఫ్ గ్రూపు భౌతికంగా ఏ విధంగా పని చేస్తుందో తెలుసుకుంటారు.

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికీ, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్ములను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- కుటుంబంగా జీవితం గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు ఈ వారం ఏదైనా కుటుంబాలతో మాట్లాడారా? కుటుంబంలో భాగం కావడం గురించి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు నేర్చుకున్న వాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**వృత్తాంతము: ది బిగ్ క్యాబేజీ**

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

మీరు ఈ వృత్తాంతమును చెప్పే సమయంలో మీరు రైతు పాత్రను పోషించడానికి ఒక వాలంటీర్‌ని ఎంచుకోవచ్చు. ప్రతి ఒక్కరూ చూడగలిగేచోట నిలబడి క్యాబేజీని నేలనుండి బయటకు లాగినట్లు నటించడానికి వాలంటీర్‌ను ఆహ్వానించండి. ఈ వాలంటీర్ వెళ్లి అతని భార్య పాత్రను పోషించడానికి ఒకరిని ఎంచుకోమని అడగండి. ఈ రెండవ వాలంటీర్ కుమారుడి పాత్రను పోషించే వ్యక్తిని ఎంచుకోవచ్చు. వృత్తాంతం ముగిసేవరకు ఎవరైనా ఎలుకగా ఉండవచ్చు. పాత్రలను పోషించడం వల్ల ప్రజలు జరుగుతున్న దానిని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. ఇది చాలా ఉత్సాహంగా కూడా ఉంటుంది. వృత్తాంతాన్ని అనుసరించండి, మీరు కొనసాగిస్తున్నప్పుడు ప్రతిఒక్కరూ ఆసక్తికరంగా నటించేలా చేయండి.

వాలంటీర్లు సంతోషంగా ఉంటే, ముందు ఉన్న వ్యక్తి నడుము పట్టుకుని వరుసలో రైతు వెనుక నిలబడటం మంచిది. మీరు కలిసి లాగుతున్నట్లు ఇది కనిపిస్తుంది.

నేలలో ఒక పెద్ద క్యాబేజీ ఉంది. ఇది చాలా పెద్దది, రైతు దానిని తీసి డబ్బులకు అమ్మడానికి వేచి

ఉండలేకపోయాడు.

రైతు భూమి నుండి క్యాబేజీని బయటకు తీయడానికి వెళ్ళాడు. అతడు లాగాడు, అతడు లాగాడు, మరల అతడు లాగాడు. అతడు తన శక్తితో లాగాడు - అయితే అది బయటికి రాలేదు! అతడు క్యాబేజీని బయటకు తీయలేకపోయాడు.

తనకు ఎవరు సహాయం చేయగలరని రైతు ఆలోచించాడు. "నేను వెళ్లి నా భార్యను తీసుకువస్తాను," అతడు తనలో తాను చెప్పుకొన్నాడు.

రైతు, అతని భార్య కలిసి లాగి లాగి గట్టిగా లాగారు. అయితే క్యాబేజీ బయటకు రాలేదు. అందుకని వారు వెళ్ళి తమ కుమారుడిని తీసుకువచ్చారు.

రైతు, అతని భార్య, కుమారుడు కలిసి ఆ క్యాబేజిని లాగి లాగి గట్టిగా లాగారు. అయితే క్యాబేజీ బయటకు రాలేదు. అందుకని వారు వెళ్ళి తమ కుమార్తెను తీసుకువచ్చారు. వేడి ఎండలో ఈ పెద్ద క్యాబేజీని బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్న ఈ వ్యక్తులందరినీ మీరు ఊహించగలరా?

రైతు, అతని భార్య, కుమారుడు, కుమార్తె అందరూ కలిసి లాగి లాగి గట్టిగా లాగారు అయితే దానిని బయటకు తీయలేకపోయారు. వారు చెమటలు పట్టి అలసటగా ఉన్నారు. తరువాత ఎవరిని అడగాలో తెలియలేదు!

అప్పుడు రైతుకు జంతువులు గుర్తొచ్చాయి! అతడు సహాయం కోసం కుక్కను తీసుకురావడానికి వెళ్ళాడు.

రైతు, అతని భార్య, కుమారుడు, కుమార్తె, కుక్క కలిసి లాగి లాగి లాగారు. అయితే క్యాబేజీ ఇప్పటికీ అస్సలు కదలలేదు!

కాబట్టి భార్య వెళ్లి పిల్లిని తీసుకువస్తుంది.

రైతు, భార్య, కుమారుడు, కుమార్తె, కుక్క, పిల్లి కలిసి లాగి, లాగి, ఇక లాగలేనంత వరకు లాగారు. వారు విడిచిపెట్టేయ్యాలని సిద్ధంగా ఉన్నారు! అప్పుడు కుమారుడు ఎలుకను అడగాలనే ఆలోచన వస్తుంది. రైతు నవ్వుతాడు ఎందుకంటే చిన్న ఎలుక సహాయం చేయలేదని అతడు భావించాడు, అయితే అతనికి మరో మంచి ఆలోచన లేకపోవడంతో వారు వెళ్లి ఎలుకను తీసుకురండి.

కాబట్టి రైతు, భార్య, కుమారుడు, కుమార్తె, కుక్క, పిల్లి, ఎలుక కలిసి లాగి లాగి లాగారు. క్యాబేజీ కదలడం ప్రారంభించింది, అది కదలడం, వదులుగా అనిపించడం ప్రారంభించింది, ఆపై అకస్మాత్తుగా 'వూష్' శబ్దంతో అది నేల నుండి బయటకు వచ్చింది!

చివరకు ఎలుక సహాయంతో క్యాబేజీని బయటకు తీశారు.

**ప్రశ్నలు: ది బిగ్ క్యాబేజీ**

- పెద్ద క్యాబేజీ వృత్తాంతం మనకు ఏమి నేర్పుతుందని మీరు అనుకుంటున్నారు?
- రైతు తనంతట తానుగా క్యాబేజీని బయటకు తీయడానికి ఎందుకు ప్రయత్నించాడు?
- సహాయం కోసం ఎలుకను అడిగినప్పుడు రైతు ఏమి ఆశించాడు?
- మనిషి లేదా ఎలుక ఎవరు బలంగా ఉన్నారు?
- చివరికి క్యాబేజీ బయటకు వచ్చేలా చేసింది ఎవరి సహాయం?(సూచన: సమాధానం వృత్తాంతంలోని ఏ ఒక్క పాత్రకాదు!)

**బైబిలు వచన భాగం**

గలతీయ, కొరింథీయులలోని సంఘములకు పత్రికలు రెండూ అపొస్తలుడైన పౌలుచే వ్రాయబడ్డాయి. అతని పత్రికలలో ఐక్యత, కలిసి పనిచేయడం, సమానత్వం చాలాసార్లు కనిపించే ఇతివృత్తాలు. అంటే అవి ముఖ్యమైనవి అని అర్థం. రెండు భాగాలను పూర్తిగా చదవడం చాలా ముఖ్యం. మనం ఇప్పుడే విన్న పెద్ద బిగ్ క్యాబేజీ వృత్తాంతముకు మీరు గలతీయ పత్రికలోని భాగాన్ని సంబంధపరచాలని అనుకోవచ్చు. కొరింథీయులలోని వచనభాగం దీని నుండి అనుసరిస్తుంది.

> *26 యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. 27 క్రీస్తులోనికి*
> *బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. 28 ఇందులో యూదుడని గ్రీసు*
> *దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు ;ప్రభువైన యేసుక్రీస్తునందు*
> *మీరందరును ఏకముగా ఉన్నారు. 29 మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క*
> *సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు.*
>
> *గలతీయులు 3:26-29*

> *12 ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము*
> *యొక్క అవయవములన్నియు అనేకములైయున్నను ఒక్క శరీరమైయున్నవో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు.*
> *13 ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను,*
> *మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క*
> *ఆత్మను పానము చేసిన వారమైతిమి. 14 శరీరమొక్కటే అవయవముగా ఉండక అనేకమైన*
> *అవయవములుగా ఉన్నది.15–నేను చెయ్యి కాను గనుక శరీరములోని దానను కానని పాదము*
> *చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. 16 మరియు–నేను కన్ను కాను గనుక శరీరములోని*
> *దానను కానని చెవి చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. 17 శరీరమంతయు కన్నయితే*
> *వినుట ఎక్కడ? అంతయు వినుటయైతే వాసన చూచుట ఎక్కడ? 18 అయితే దేవుడు అవయవములలో*
> *ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను. అవన్నియు ఒక్క అవయవమైతే శరీరమెక్కడ?*
> *19 అవయవములు అనేకములైనను శరీరమొక్కటే. 20-21 గనుక కన్ను చేతితో–నీవు నాకక్కరలేదని*
> *చెప్పజాలదు; తల, పాదములతో– మీరు నాకక్కరలేదని చెప్పజాలదు. 22 అంతేకాదు,*
> *శరీరముయొక్క అవయవములలోఏవిమరిబలహీనములుగాకనబడునోఅవిమరిఅవశ్యములే.*

*[23] శరీరములోఏఅవయవములుఘనతలేనివనితలంతుమోఆఅవయవములనుమరిఎక్కువగాఘనపరచు*
*చున్నాము. సుందరములు కాని మన అవయవములకు ఎక్కువైన సౌందర్యము కలుగును. [24-*
*25] సుందరములైన మన అవయవములకు ఎక్కువ సౌందర్యమక్కరలేదు. అయితే శరీరములో*
*వివాదములేక, అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించులాగున, దేవుడు తక్కువ*
*దానికే యెక్కువ ఘనత కలుగజేసి, శరీరమును అమర్చియున్నాడు. [26] కాగా ఒక అవయవము*
*శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితోకూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత*
*పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడ సంతోషించును. [27] అటువలె, మీరు క్రీస్తుయొక్క*
*శరీరమై యుండి వేరు వేరుగా అవయవములై యున్నారు [28] మరియు దేవుడు సంఘములో మొదట*
*కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను,*
*అటుపిమ్మట కొందరిని అద్భుతములు చేయువారిని గాను, తరువాత కొందరిని స్వస్థపరచు*
*కృపావరములుగలవారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు*
*చేయువారిని గాను, కొందరిని నానా భాషలు మాటలాడువారినిగాను నియమించెను. [29] అందరు*
*అపొస్తలులా? అందరు ప్రవక్తలా? అందరు బోధకులా? అందరు అద్భుతములు చేయువారా? అందరు*
*స్వస్థపరచు కృపావరములుగలవారా? [30] అందరు భాషలతో మాటలాడుచున్నారా? అందరు ఆ భాషల*
*అర్థము చెప్పుచున్నారా? [31] కృపావరములలో శ్రేష్ఠమైన వాటిని ఆసక్తితోఅపేక్షించుడి. ఇదియుగాక*
*సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను.*

*1 కొరింథీయులు 12:12-31*

**బోధన: మనమందరం పాల్గోనడానికి ఒక భాగం ఉంది**

గ్రామంలో నివసించేవారు, ప్రభువైన యేసును యెరిగిన మనలో ప్రతి ఒక్కరూ అద్భుతమైన పనులు చేయడానికి ఆయన చేత ఉపయోగించబడవచ్చు. దేవుని కోసం ఏదైనా చేయాలంటే మీరు తప్పనిసరిగా అనుభవజ్ఞులు, కాపరి లేదా సువార్తికుడుగా ఉండాలి అనే నమ్మకం ఉంది. సమాజంలోని సాధారణ సభ్యులకు తమ సంఘంలో దేవుని కోసం పనులు చేయడానికి అనుమతి ఉండదనే నమ్మకం కూడా ఉంది. ఇది అస్సలు నిజం కాదు!

మనం ఇప్పుడే చదివిన గలతీయులలోని వచనాల గురించి ఆలోచిద్దాం. ఈ వచనాల సారాంశం, మనందరికీ ఒకే ప్రభువు ప్రభువైన యేసుక్రీస్తు ఉన్నందున మన మధ్య విభజన, తెగ, ప్రాముఖ్యత, జాతి, విద్య లేదా మరేదైనా వ్యత్యాసం ఉండదు. దేవుని దృష్టిలో మనమందరం పూర్తిగా సమానమే. ఒక కాపరి తన సంఘానికి ఏమి చేయాలో చెప్పలేడు, అతని అధికారం అలా ఉండకూడదు. సంఘంలోని ధనవంతుడు పేద సభ్యుని కంటే ఎక్కువ మాట్లాడలేడు. మనమందరం సమానమే అంటే అందరినీ సమానంగా చూసే పద్ధతిలో మన సంఘములను, లైఫ్ గ్రూపులను నడపాలి.

దీనిని అర్థం చేసుకోవడానికి అపొస్తలుడైన పౌలు మన స్వంత శరీరం యొక్క ఉదాహరణను ఉపయోగిస్తున్నాడు. 1 కొరింథీయులకు 12:12-31 క్రీస్తు శరీరము యొక్క వర్ణన. మన శరీరం సక్రమంగా నడవడానికి ప్రతి వ్యక్తి, ప్రతి భాగం కీలకం.

**ప్రశ్నలు: మనమందరం పాల్గొనడానికి ఒక భాగం ఉంది**

- మనమందరం ఒకే శరీరంలో భాగమైతే, మన సంఘాలకు దీని అర్థం ఏమిటి?
- మనం లైఫ్ గ్రూపును ఏర్పాటు చేయడం గురించి ఆలోచిస్తున్నప్పుడు దీని అర్థం ఏమిటి?
- 'సాధారణ' వ్యక్తులు దేవుని కోసం అద్భుతమైన పనులు చేయగలరా లేదా మీరు 'ప్రత్యేక' వ్యక్తిగా ఉండాలా?
- ప్రభువైన యేసును అనుసరించే వ్యక్తుల మధ్య ఎందుకు విభేదాలు ఉండకూడదు?

**బోధన: ఎవరూ మినహాయించబడకూడదు**

కొరింథీయులకు రాసిన లేఖలో ఒక అద్భుతమైన వాస్తవం, శరీరంలోని బలహీనమైన లేదా తక్కువ ఘనత కలిగిన భాగాలకు ప్రత్యేక ఘనత ఇవ్వబడుతుంది. అంటే, మనం బలహీనమైనవి లేదా తక్కువ ప్రదర్శించదగినవి అని మనం భావించే భాగాలు వాస్తవానికి దేవుడు ఘనపరచే భాగాలు. మన గుంపులు, గ్రామంలోని వ్యక్తుల గురించి దేవుడు ఆలోచించే విధానానికి వారి గురించి మనం ఆలోచించే విధానానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. తక్కువ ప్రాముఖ్యతగల వ్యక్తులతో ఇది తలక్రిందులుగా ఉంటుంది.

చిన్న బొటనవేలు చాలా అప్రధానంగా అనిపించవచ్చు. మీరు కొడవలిని తీసుకొని, దానితో కత్తిరించగలరని మీరు నమ్మవచ్చు. దానిలో ఎటువంటి వ్యత్యాసం ఉండదు. మీరు చాలా తప్పుగా ఉన్నారు. చిన్న బొటనవేలు లేకుండా సమతుల్యం చేయడం కష్టం. చిటికెన బొటనవేలు కోల్పోయిన వ్యక్తులు మళ్లీ నడవడం నేర్చుకోవాలి.

లేదా మీ బొటనవేలు గురించి ఏమిటి? ఇది శరీరం యొక్క పెద్ద లేదా శక్తివంతమైన భాగం కాదు. అయినప్పటికీ, మీరు దానిని పోగొట్టుకుంటే, మీరు సులభంగా వస్తువులను పట్టుకొని వాటిని ఉపయోగించలేరు. ఇది చిన్నది అయినప్పటికీ, ఇది చాలా ముఖ్యమైనది!

**మనమందరం మన వరములను ఉపయోగించాలి**

ప్రభువైన యేసు శిరస్సుగా శరీరంలో సమానంగా ఉండటం అంటే, మనందరికీ వరములు ఉన్నాయి. చేయవలసిన సహకారం ఉందని అర్థం. మనం కొరింథీలోని వాక్యభాగాన్ని పరిశీలిస్తే, మనకు కొన్ని ఉదాహరణలు కనిపిస్తాయి:

- అపొస్తలులు
- ప్రవక్తలు
- బోధకులు
- అద్భుతాలు
- స్వస్థత
- సహాయం
- మార్గదర్శకత్వం
- భాషలలోమాట్లాడడం

బైబిలులో ఇంకా చాలా వరములు ప్రస్తావించబడ్డాయి. ఈ జాబితాలో పౌలు కొరింథీ సంఘానికి ఉదాహరణలు ఇస్తున్నాడు. ఈ పనులన్నీ ఎవరైనా చేస్తారా అని అడిగాడు. సమాధానం లేదు!

అదే విధంగా మనకు ఒకరికొకరు, దేవుడు మనలో ప్రతి ఒక్కరికి ఇచ్చిన వరములు అవసరం. కలిసి మనం మరింత బలంగా ఉన్నాము. తద్వారా ఆయన మనలను మరింత సమర్థవంతంగా చేయమని కోరిన దానిని మనం చేయగలము.

**సంఘం వెలుపల ఉన్నవారు విడిచిపెట్టబడకూడదు!**

**ప్రశ్నలు: ఎవరూ మినహాయించబడకూడదు**

- ప్రతిఒక్కరూ పాల్గొనడానికి ఒక పాత్రను కలిగిఉంటే, ప్రతిఒక్కరూ దేవునికి ముఖ్యమైనవారు అయితే, సంఘం వెలుపల ఉన్న వ్యక్తుల విషయంలో దీని అర్థం ఏమిటి?
- వారిని బయటి వ్యక్తులుగా పరిగణించాలా లేక కుటుంబంలో భాగస్వామ్యంగా ఉండేలా ప్రోత్సహించాలా?

**బైబిలు వచన భాగం**

మత్తయి మన కోసం ప్రభువైన యేసు జీవితంలో జరిగిన సంఘటనలను వ్రాసాడు, తద్వారా ఆయనకు ఏది ముఖ్యమైనదో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ పఠనం దేవుని ప్రజలకు వెలుపల ఉన్నవారిని ప్రభువైన యేసు ఆలింగనం చేసుకుని వారితో సమయం గడిపే ఉదాహరణ. ఇది దేవునికి చాలా ముఖ్యమైనది.

> [9]యేసు అక్కడనుండి వెళ్లుచు సుంకపు మెట్టు నొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని
> చూచి– నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను. [10]ఇంటిలో
> భోజనమునకు ప్రభువైన యేసు కూర్చుండియుండగా ఇదిగో సుంకరులును పాపులును అనేకులు వచ్చి
> ఆయన యొద్దను ఆయన శిష్యుల యొద్దను కూర్చుండిరి. [11]పరిసయ్యులు అదిచూచి–మీ బోధకుడు
> సుంకరులతోను పాపులతోను కలిసి యెందుకు భోజనము చేయుచున్నాడని ఆయన శిష్యులనడిగిరి.
> [12]ఆయన ఆ మాట విని రోగులకేగాని ఆరోగ్యముగలవారికి వైద్యుడక్కరలేదు గదా. [13]అయితే నేను
> పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు. గనుక–కనికరమునే కోరుచున్నాను
> గాని బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరు వెళ్లి నేర్చుకొనుడని చెప్పెను.

మత్తయి *9:9-13*

**బోధన: బయటి వ్యక్తులను స్వాగతించడం**

తరచుగా సంఘం, క్రైస్తవ మతంలో, మనం 'పాపు'లుగా చూసే వారికి దూరంగా ఉంటాము. వారికి దూరంగా ఉండాలనే నమ్మకం ఉంది. వాళ్లలో కొందరు దుర్మార్గులనీ, వాళ్లతో సమయం గడిపితే వారు మనలను ఏ విధంగాగైనా తప్పు త్రోవ పట్టిస్తారనీ నమ్ముతాం. ఇది నిజం కాదు. ప్రభువైన యేసు మనలను చేయమని కోరింది అది కాదు.

ఈ ఉదాహరణలో ప్రభువైన యేసు పన్ను వసూలు చేసేవారు, పాపులుగా ఉన్న వారితో కలిసి విందు

చేస్తున్నాడు. పన్ను వసూలు చేసేవారిని చాలా దుర్మార్గులుగా చూశారు. ఆయన నివసించిన ప్రదేశం, ఇప్పుడు ఇశ్రాయేలు అని పిలుస్తున్నారు. రోమా సైన్యం ఆ ప్రదేశాన్ని ఆక్రమించింది. ప్రజలు దీనిని అసహ్యించుకున్నారు. పన్ను వసూలు చేసేవారు రోమనుల కోసం పనిచేశారు, డబ్బు వసూలు చేసి రోమనులకు ఇచ్చారు. వారు కూడా తరచుగా మోసం, అవినీతి చేసారు. తమ కోసం డబ్బు సమృద్ధిగా కూడబెట్టుకున్నారు. వీరు పాలస్తీనాలో అత్యంత అసహ్యించుకునే వ్యక్తుల గుంపులలో ఒకరు. అయినప్పటికీ, ప్రభువైన యేసు వారితో సమయం గడపడానికి తన మార్గం నుండి బయలుదేరాడు.

మనం అందరూ సమానమైన శరీరం మాత్రమే కాదు. చేరడానికి బయట ఉన్నవారిని స్వాగతించే శరీరంగా కూడా మనం ఉద్దేశించబడ్డాము. మనతో, ప్రభువైన యేసుతో సమయం గడపడానికి మనం మనుష్యులను ఆహ్వానిస్తాము. మన లైఫ్ గ్రూపులు విస్తృత సమాజాలలో ఎవరికైనా, వారు ఎవరైనప్పటికీ, వారు ఏమి చేసినా వారికి అందుబాటులో ఉండాలి.

ప్రభువైన యేసు తనను యెరిగినవారు వారి వద్దకు కాదు, ఆయనను తెలియని వారి వద్దకు వచ్చాడు. మనం కూడా అలాగే చేయాలి.

**ప్రశ్నలు: బయటి వ్యక్తులను స్వాగతించడం**

- మీ గ్రామంలో సాధారణంగా ఏ రకమైన వ్యక్తులు దూరంగా ఉంటారు లేదా వదిలివేయబడతారు?

*"రోజంతా నది ఒడ్డున కూర్చుని మద్యం సేవించే ఒక గుంపు ఉంది, ఎవరూ వారి దగ్గరికి వెళ్లి పట్టించుకోలేదు. లైఫ్ గ్రూపుకి ఎవరిని పిలవాలి అని దేవుణ్ణి అడిగినప్పుడు నేను వెళ్లి వారితో మాట్లాడాలని అనిపించింది. వారు భయంకరమైన వాసన కలిగి ఉన్నందున నేను మొదట కోరుకోలేదు, ఇతరులు నా గురించి ఏమనుకుంటారో అని నేను ఆశ్చర్యపోయాను. అయితే దేవుడు వారిని ప్రేమిస్తున్నాడనీ, వారిని తన కుటుంబంలోనికి ఆహ్వానించాలనీ నాకు తెలుసు. నేను వెళ్లి వారితో ఒక గంట కూర్చున్నాను, నేను వారి జీవితాల గురించి వారిని అడిగాను, వారు తిరస్కరణలో బాధాకరమైన అనుభవాలను నాతో పంచుకున్నారు. దేవుడు తన కుటుంబంలో వారికి స్థానం ఉందనీ, వారు మా లైఫ్ గ్రూపులో మరింత తెలుసుకోవచ్చుననీ నేను వారికి చెప్పాను. వారు చాలా సంతోషించారు! వారు ప్రతివారం వస్తున్నారు, వారు చర్చలకు సహకరిస్తారు, అందరూ వారిని స్వాగతించారు, వారు ప్రభువైన యేసు కోసం జీవించాలనుకుంటున్నారు, తాగడం మానివేసి ఇతర గ్రామస్థులకు కూడా సహాయం చేయాలనుకుంటున్నారు!"* – **ఆగ్నెస్**

**వృత్తాంతం: ప్రతి ఒక్కరూ తమ వరములను ఉపయోగిస్తున్నారు**

లైఫ్ గ్రూపు ఏ విధంగా పని చేస్తుందో ఈ వృత్తాంతం చూపిస్తుంది. ప్రజల విభిన్న వరములను కలిసి ఉపయోగించినప్పుడు ఎంత ప్రోత్సాహకరంగా ఉంటాయో, వారు పరిచర్య జీవితాన్ని, పనిని ఏ విధంగా బలపరుస్తారో కూడా ఇది చూపిస్తుంది.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

*ఇద్దరు వాలంటీర్లను ముందుకి రమ్మని చెప్పండి, ఒకరు మగ, ఒక ఆడవారు. ఈ ఇద్దరు వ్యక్తులు తమ గ్రామంలో లైఫ్ గ్రూపుని నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, వారి పేర్లు ఇప్పుడు నైరెండా, మాసియే అని వివరించండి.*

*మీ ఇద్దరు వాలంటీర్‌లను వారి గ్రూపు సభ్యులుగా ఉండే మరో ఆరుగురిని ఎంచుకోమని అడగండి. వారందరూ ముందు వరుసలో గుంపుకు ఎదురుగా నిలబడాలి.*

*నాటకీయంగా వృత్తాంతమును చదవండి, ప్రతిగుంపు సభ్యుడిని పరిచయం చేయండి, వారి వివిధ వరములను కనుపరచేలా చేయండి.*

నైరెండా, మాసియే వివాహం 5 సంవత్సరాలు, వారికి 4 గురు పిల్లలు ఉన్నారు. వారు మాబంగా గ్రామంలో నివసిస్తున్నారు. వారి జీవితమంతా అక్కడే ఉన్నారు. వారు గ్రామంలోని ప్రజలను ప్రేమిస్తున్నారు, అయినప్పటికీ పరిస్థితి మారవలసి ఉందని వారికి స్పష్టంగా ఉంది. గ్రామంలో ప్రజలు విస్మరించబడతారు, ప్రజలను విడిచిపెడతారు, ప్రజలు వాదించుకుంటారు. సమీపంలోని గ్రామంలోని సమాజానికి లైఫ్ గ్రూపు సహాయం చేస్తుందని వారు విన్నారు కాబట్టి వారు స్వయంగా ఒకదానిని ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. వారు ఆలోచనను ఇష్టపడిన వారి స్నేహితులతో మాట్లాడారు. వారు వివిధ సంఘములు, విస్తృత సమాజం నుండి కొంతమంది వేరు వేరు వ్యక్తులను ఆహ్వానించారు. కేవలం 6 నెలల తరువాత గుంపు సంఖ్య పెరిగింది, వివిధ సంఘముల నుండి వచ్చిన వ్యక్తులు, సంఘమునకు వెళ్ళని ముగ్గురు వ్యక్తులు కూడా ఉన్నారు! ప్రతి వ్యక్తికి దేవుని పట్ల అవగాహన, ఇతరుల పట్ల ప్రేమ పెరుగాయి. ప్రతి ఒక్కరికి సహాయం చేయడానికి వారు గ్రామంలో చాలా పనులు చేయడం ప్రారంభించారు.

వారి లైఫ్ గ్రూప్‌లో 16 మంది ఉన్నారు. మీరు ఇప్పుడు వారిలో కొందరిని కలవబోతున్నారు...

ఫెయిత్, బీట్రిస్ ఇద్దరూ ముగ్గురు పిల్లలకు తల్లులు, వారు వేరు వేరు సంఘములకు వెళ్ళినప్పటికీ వారు మంచి స్నేహితులుగా మారారు. నైరెండా, మాసియే ఇద్దరూ పిల్లలతో మాట్లాడడం, వారికి నేర్పించడంలో చాలా మంచివారని గమనించారు. సంఘంతో సంబంధం లేని పిల్లలకు ఏ విధంగా సహాయం చేయవచ్చో ఆలోచించమని వారిని ప్రోత్సహించారు. ఫెయిత్, బీట్రిస్ ఇతర పిల్లల జీవితాల్లో మార్పు తీసుకురాగలరని సంతోషిస్తున్నారు. వారు ప్రభువైన యేసు గురించి పిల్లలకు బోధించడం ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు, వారు చెప్పే చిన్న చిన్న కథలను తమ పిల్లలు నటించేలా చేసారు. వారు నేర్చుకోవడానికి ఉల్లాసంగా ఆటలను చేర్చారు! వారు తమ వరములను ఉపయోగించమని, ఏదైనా చేయమని ప్రోత్సహించబడినందున ఇది జరిగింది.

తాండిపే పెద్దవాడిన వితంతువు. అందరికీ 'హలో' అంటూ ఊరంతా తిరుగుతూ ఆనందిస్తాడు. లైఫ్ గ్రూపుని కలిసినప్పుడు థాండీపే పాఠ్యంశాలను చాలా త్వరగా అర్థం చేసుకున్నాడు. తాను నేర్చుకున్న వాటిని

ఇతరులకు చెప్పడంలో ఆనందిస్తున్నాడు. అతడు అధ్యయనానికి నాయకత్వం వహించడంలో కొన్ని ప్రయత్నాలు చేసాడు, దానిని నిజంగా ఆనందించాడు! తనకు దేవుడు బోధించే వరమును అనుగ్రహించాడని భావిస్తున్నామని, పక్క గ్రామానికి వెళ్లి అక్కడ లైఫ్ గ్రూపుని ప్రారంభించమని, ఇతర వ్యక్తులకు నేర్పించమని నైరెండా, మాసియేలు తనను ప్రోత్సహించారని అతడు చెప్పాడు.

ఎలిజా తన జీవితమంతా తోటమాలిగా ఉన్నాడు. మంచి పంటను పండించే అందమైన తోటను కలిగి ఉన్నాడు. చార్లెస్ అతని కుమారుడు, తోటపనిని కూడా ఇష్టపడతాడు. వాళ్లిద్దరూ గ్రామంలోని సంఘముకు హాజరవుతారు. లైఫ్ గ్రూప్‌లో చేరమని వారు తమ స్నేహితుడు రాయ్‌డ్‌ని ఆహ్వానించారు, అతడు సంఘముకు వెళ్లడు, అయితే గ్రామానికి సహాయం చేయాలనుకుంటున్నాడు. అతడు తోటపనిని ఇష్టపడతాడు కాబట్టి అతడు వారి గుంపుతో పాటు రావడం ప్రారంభించాడు. ఒకరోజు వారు కలిసి తోటపని చేస్తున్నప్పుడు వారికి తోటపనిలో మెళకువలు నేర్పించడం ద్వారా ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచన వచ్చింది. వారు తమతోచేరడానికి మరికొంత మందిని ఆహ్వానించడం ద్వారా, వారికి ప్రాథమిక నైపుణ్యాలను నేర్పించడం ద్వారా ప్రారంభించారు. అనేక మంది ఆసక్తి కనబరిచారు, వారు ఇప్పుడు కొంత భూమిని పొందారు. వారు కలిసి పని చేయవచ్చు. వారు పేదలకు ఇవ్వడానికి ఆహారాన్ని పండిస్తారు. సహాయం చేస్తున్న కొంతమంది వ్యక్తులు లైఫ్ గ్రూపుకి రావడం ప్రారంభించారు. ప్రభువైన యేసు గురించి మరింత తెలుసుకోవాలనుకుంటున్నారు.

నైరెండా, మాసియే ఎంతగానో ప్రోత్సహించబడ్డారు, లైఫ్ గ్రూపు సభ్యులు దేవుడు వారికి ఇచ్చిన వరములను కనుగొని గ్రామంలో దేవుని పని చేయడానికి వాటిని ఉపయోగిస్తున్నారు!

**ఈ లైఫ్ గ్రూపు ఏ విధంగా కలిసి పని చేసిందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్నవారిని ప్రేమించేందుకు వారి విభిన్న వరములను ఉపయోగించమని ప్రోత్సహించారు. మీరు ఈ వృత్తాంతమును అర్థం చేసుకోవడానికి మరల చదవండి.**



*"మా లైఫ్ గ్రూపుకి ఒక యువకుడు రావడం ప్రారంభించాడు, అతడు చాలా నిశ్శబ్దంగా, భయాందోళనతో ఉన్నాడు. అతని వరములను ఉపయోగించమని నేను అతనిని ఏ విధంగా ప్రోత్సహించగలనని మొదట నాకు తెలియలేదు, ఇతర వ్యక్తులు అతని వద్ద వరములు లేవని చెప్పారు. అయితే దేవుడు అందరినీ ఉపయోగించాలనుకుంటున్నాడు, కాబట్టి అతడు ఏమి చేయాలనుకుంటున్నాడు అని అడిగాను. తనకు ఫుట్‌బాల్ అంటే చాలా ఇష్టమని చెప్పాడు. ప్రభువైన యేసును ప్రేమించడానికీ ఆయనను పంచుకోవడానికి ఫుట్‌బాల్‌లో తన ప్రేమను, నైపుణ్యాన్ని ఏ విధంగా ఉపయోగించాలో దేవుణ్ణి అడగమని నేను అతనిని ప్రోత్సహించాను. కొన్ని వారాల తరువాత అతడు ఒక ఫుట్‌బాల్ టీమ్‌ని ప్రారంభించానని, అతడు సాధారణంగా కలిసి సమయం గడపని వివిధ సంఘముల నుండి యువకులను, అమ్మాయిలను ఆహ్వానించాడని చెప్పాడు. వారు ప్రతి వారం ఆడటానికి వెళ్తున్నారు. ప్రతి వారం అతడు ఫుట్‌బాల్ జట్టు అంతా దేవుని కుటుంబం లాంటిదని వారికి చెప్పాడు, ఎందుకంటే ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చు, ప్రతి వ్యక్తికి భిన్నమైన నైపుణ్యం ఉంటుంది. అతని ఫుట్‌బాల్ జట్టు కారణంగా ఇద్దరు యువకులు మా లైఫ్ గ్రూపుకి*

*రావడం ప్రారంభించారు."*- ***అసిసి***

**కార్యాచరణ: క్రీస్తు శరీరం**

మీ నోట్‌బుక్‌లో, ఒక వ్యక్తి యొక్క పెద్ద చిత్రాన్ని గీయండి

- తలపై 'యేసు' అని వ్రాయండి
- ఇతర వ్యక్తుల పేర్లను వారికి ఎక్కువగా సంబంధించినదని మీరు భావించే శరీరభాగంలో వ్రాయండి
- మీరు ప్రతి వ్యక్తి పేరును నిర్దిష్ట స్థలంలో ఎందుకు ఉంచారో వ్రాయండి

ఉదాహరణకు, వ్యవసాయం చేయడంలో నేర్పరి, ఇతరులకు వ్యవసాయం చేయడం నేర్పించగల వ్యక్తి, పొలంలో కష్టపడి పనిచేస్తున్నందున వారి పేరును చేతుల్లో రాయండి. బోధించడంలో నిష్ణాతులైన ఎవరైనా వారి పేరును నోటి దగ్గర రాయండి.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

మీ నోట్‌బుక్‌లో శరీరం యొక్క రూపురేఖలను కనుగొనండి. గుంపులో కాగితం, పెన్నులు ఉంటే, వారి స్వంత శరీరం యొక్క రూపురేఖలను గీయండి. కాకపోతే, మీ నోట్‌బుక్‌ని ఉపయోగించండి. గుంపులో లేదా గ్రామంలోని వ్యక్తుల గురించి, వారి వరము ఏమిటి, వారు దానిని ఏ విధంగా ఉపయోగించవచ్చో ఆలోచించమని గుంపును అడగండి. మీరు ఎక్కువగా వారికి సంబంధించినదిగా భావించే శరీర భాగంలో వారి పేరును వ్రాయండి.

ఉదాహరణకు, వ్యవసాయం చేయడంలో నేర్పరి, ఇతరులకు వ్యవసాయం చేయడం నేర్పించగల వ్యక్తి, పొలంలో కష్టపడి పనిచేస్తున్నందున వారి పేరును చేతుల్లో రాయండి. బోధించడంలో నిష్ణాతులైన ఎవరైనా వారి పేరును నోటి దగ్గర రాయండి.

**బోధన: మనం మాత్రమే అది జరిగేలా చేయగలం!**

మనం బలమైన నీతి వృక్షాలు, సజీవ రాళ్ళు అని జ్ఞాపకం ఉంచుకోండి. ఇతరులను ప్రేమించడానికీ, సహాయం చేయడానికి దేవుడు ఎంచుకొని, మన గ్రామంలో ఉంచిన వ్యక్తులం మనం. బయటి నుంచి వచ్చిన వారు వచ్చి మన గ్రామంలోని సమస్యలు తీరుస్తారని మనం ఆశించడం తప్పించి ఏమీ జరగదు. ఇది పెద్ద సమస్య అవుతుంది. దేవుడు మనలను ఎవరుగా చేసాడో మనం జ్ఞాపకం ఉంచుకోవాలి. ఆయన జీవితాన్ని మన సంఘానికి తీసుకురావడానికి చర్య తీసుకోవడానికి మనం సిద్ధంగా ఉండాలి.

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

చల్వే* కాసెంపలో నివసిస్తున్నారు, 3 లైఫ్ గ్రూపులను ఏర్పాటు చేయగలిగారు, మొదటిది 2016లో ప్రారంభించబడింది. ప్రతి సంవత్సరం ఒకటి. త్వరలో మరొకటి ఏర్పాటు కాబోతుందని అతడు ఆశిస్తున్నాడు.

అతడు డిగ్నిటీ సమావేశానికి వెళ్ళాడు, లైఫ్ గ్రూపులు గ్రామాలను ఏకం చేసి, పరివర్తన ఏ విధంగా తీసుకువస్తాయో విన్నాడు. అతడు అద్భుతమైన దానిని ప్రారంభించాలనే కోరికతో తన సంఘానికి తిరిగి వచ్చాడు. తన స్వంత వనరులు, ప్రేరణను ఉపయోగించి, అతడు లైఫ్ గ్రూప్‌లో ప్రజలను సేకరించడం ప్రారంభించాడు.

అతని సంఘంలో విశ్వాసం గురించిన జ్ఞానం చాలా తక్కువగా ఉంది. ప్రజలు సంఘాన్ని వారానికి ఒకసారి మాత్రమే చేసే పనిగా చూశారు. అయితే లైఫ్ గ్రూపులు కలిసినప్పుడు ప్రతి ఒక్కరూ తమ జీవితాలను, ఆత్మీయతను, కష్టాలను ఒకరితో ఒకరు పంచుకోవాలని ఛల్వే ప్రోత్సహిస్తారు, తద్వారా వారంలోని ఇతర ఆరు రోజులలో ఒకరికొకరు సహకారాన్ని అందించుకొంటారు.

చాల్వేకు వ్యవసాయం చేసే వరం ఉంది. అతని వరాన్ని సమాజానికి సహాయం చేయడానికీ, అన్ని గ్రామాలకు ఆహారం అందించడానికీ ఆపేక్ష కలిగియున్నాడు. అతడు ఫౌండేషన్స్ ఫర్ ఫార్మింగ్ నుండి లైఫ్ గ్రూపులలో బోధనను చేర్చాలని నిర్ణయించుకున్నాడు.[5] మరింత సురక్షితంగా వ్యవసాయం చేయడం నేర్చుకోవడం, ఆహారాన్ని చిన్న భాగాలలో పండించడం అనేది ప్రధాన ఆలోచన, తద్వారా ప్రతి వ్యక్తి వారి కుటుంబానికి, స్నేహితులకు, అవసరమైన వారికి మరింత ఎక్కువ ఇవ్వాలి. చాల్వేస్ లైఫ్ గ్రూపులు ఇప్పుడు ప్రతి వ్యక్తి 5 కిలోల మొక్కజొన్నను గ్రూపుకి తీసుకురావడం అలవాటు చేసుకున్నారు, వారు వర్షాకాలంలో ప్రజలకు సహాయం చేయడానికి పంపిణీ చేస్తారు.

మద్యానికి బానిసై వ్యవసాయం చేయని ఓ యువకుడు ఇటీవల లైఫ్ గ్రూప్‌లో చేరాడు. అతడు క్రైస్తవుడు అయ్యాడు. దేవుని కుటుంబంలోనికి స్వాగతించబడ్డాడు. దేవుని కుటుంబంలో భాగంగా అతడు తనకు వ్యవసాయం చేసే వరం ఉందని గ్రహించాడు. తన స్వంత కూరగాయలను పండించడం, తన పొరుగువారితో ఆహారం పంచుకోవడం ప్రారంభించాడు.

**గోప్యత కోసం పేర్లు మార్చబడ్డాయి*

**ప్రశ్నలు: లైఫ్ గ్రూపు వృత్తాంతం**

- చాల్వే వృత్తాంతం మనకు ఏమి బోధిస్తుంది అని మీరు అనుకుంటున్నారు?
- చాల్వే ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
- చాల్వే చర్యలు ఎలాంటి ప్రభావం చూపాయి?
- చాల్వే తన వరమును ఇతరులకు సహాయం చేయడంలో ఉపయోగించకపోతే ఏమి జరిగేది?
- లైఫ్ గ్రూపులో దేవుని కుటుంబంలోనికి స్వాగతించబడినట్లు యువకుడు ఏ విధంగా భావించాడని మీరు అనుకుంటున్నారు?

**ప్రార్థించండి**

మన గ్రామంలో అనైక్యత, శత్రుత్వం, క్షమించలేనితనం తొలగిపోవాలని దేవుణ్ణి ప్రార్థించాలి. ఈ విషయాల గురించి

[5]https://foundationszambia.org/portfolio/foundations-for-farming మరింత తెలుసుకోండి

ప్రార్థిస్తూ కొంత సమయం గడపండి:

- లైఫ్ గ్రూపుని ప్రారంభించడం ద్వారా దేవుడు వివిధ సంఘములను ఏకం చెయ్యాలని అడగండి.
- గ్రామంలో ఉన్న ఏదైనా శత్రుత్వం గురించి ప్రార్థించండి, దానిని అంతం చేయమని అడగండి.
- సంఘంలో గతంలో జరిగిన ఏవైనా సంఘటనల విషయంలో క్షమాపణ కోసం ప్రార్థించండి.

**ఈ వారం చేయడానికి**

ఈ వారం మీ లైఫ్ గ్రూప్‌లోని మొదటి సభ్యులతో సమావేశం. ప్రతి వ్యక్తి కలిసి లైఫ్ గ్రూపును ప్రారంభించడానికి వారి వరములను ఉపయోగించగల ఆచరణాత్మక మార్గాల గురించి ఆలోచించండి. కలిసి మాట్లాడండి. గుంపులోని ప్రతి వ్యక్తి వారి వరములు, నైపుణ్యాల గురించి ఆలోచించమని ప్రోత్సహించండి, వారు ఇప్పుడు వాటిని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు. లైఫ్ గ్రూప్‌లో భాగంగా వాటిని ఏ విధంగా ఉపయోగించగలరు అని ఆలోచించాలి. ఎవరైనా ఇబ్బంది పడుతుంటే, ఆ వ్యక్తి వరములు ఏమిటో వాటిని గురించి గుంపు వారు ఏమనుకుంటున్నారో గుంపును అడగండి. ఆ వ్యక్తి వారి వరములను ఇంకా గ్రహించి ఉండకపోవచ్చు, వారి వరములను ఉపయోగించడం చేత గుంపు ద్వారా అధికంగా ప్రోత్సహించబడతాడు.

మీరు సమూహాన్ని ఈ ప్రశ్నలను అడగవచ్చు:

- ఎవరైనా వినడంలో ఆసక్తిగా ఉన్నారా? బహుశా వారు పెళ్లి గ్రామపెద్దతో మాట్లాడవచ్చు, లైఫ్ గ్రూపు ప్రారంభం గురించి చెప్పవచ్చు, అతడు ఏమనుకుంటున్నాడో, సంఘం సమాజానికి ఏ విధంగా సహాయం చేయగలరని అడగవచ్చు.
- ఎవరైనా వంట చేయగలరా? బహుశా వారు కలిసి భోజనం వండవచ్చు, వివిధ సంఘముల నుండి వ్యక్తులను ఆహ్వానించవచ్చు, వారు లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి పంచుకోవచ్చు, దానిలో భాగం కావాలని వారిని అడగవచ్చు.
- సంబంధాలు ఏర్పరచుకోవడంలో మంచిగా ఉన్నవారు ఎవరైనా ఉన్నారా? సమాజంలో ఎవరితో సంబంధ పరచబడాలనే దాని గురించి వారు ఆలోచించవచ్చు, వారిని లైఫ్ గ్రూపుకి ఆహ్వానించవచ్చు.
- ప్రణాళిక చేయడంలో మంచిగా ఉన్న వారు ఎవరైనా ఉన్నారా? లైఫ్ గ్రూపు కోసం ప్రతి వారం తరగతి యొక్క ఆచరణాత్మ కథను ప్రణాళిక చెయ్యడంలో ఈ వ్యక్తి మీకు సహాయపడవచ్చు, లైఫ్ గ్రూపు ఎప్పుడు, ఎక్కడ ఉందో అందరికీ తెలియజేయడంలో, తరగతికి కావలసినవన్నీ మీ వద్ద ఉన్నాయని నిర్ధారించుకోవడంలో వారు మీకు సహాయపడగలరు.
- చర్చలకు నాయకత్వం వహించడంలో మంచిగా ఉన్నవారు ఎవరైనా ఉన్నారా? మీరు ఇతరులతో లైఫ్ గ్రూపును ప్రారంభించినప్పుడు చర్చలను నడిపించడంలో ఈ వ్యక్తి మీకు సహాయపడవచ్చు. ప్రముఖ చర్చల గురించి మరింత వివరించే ఈ పుస్తకంలోని తదుపరి పాఠాన్ని వారు మీతో చదవాలనుకుంటున్నారా అని వారిని అడగండి.
- కథా వృత్తాంతం చెప్పడంలో మంచిగా ఉన్న వారు ఎవరైనా ఉన్నారా? మీరు ఇతరులతో కలిసి లైఫ్ గ్రూపును ప్రారంభించినప్పుడు కథా వృత్తాంతములు చెప్పడం, నాటకాన్ని జోడించడంలో ఈ వ్యక్తి

మీకు సహాయపడవచ్చు.

- ఆతిథ్యమిచ్చే వరముతో ఎవరైనా ఉన్నారా? లైఫ్ గ్రూపు ప్రారంభంలో వ్యక్తులను స్వాగతించడంలో సహాయపడే వ్యక్తి బహుశా వారు కావచ్చు, వారు కొత్తగా, భయాందోళనలతో ఉన్న వారితో మాట్లాడగలరు.

మీకు దీని కంటే ఎక్కువ ఆలోచనలు ఉండవచ్చు, ఇవి ప్రతి వ్యక్తి వారి వరములను ఏ విధంగా ఉపయోగించవచ్చో ఆలోచించడంలో మీకు సహాయపడతాయి!

వచ్చే వారం మీరు ఇతరులను ఆహ్వానించడం ద్వారా లైఫ్ గ్రూపుని ప్రారంభిస్తారు. తరగతులకు నాయకత్వం వహించడానికి డిగ్నిటీ వ్రాసిన వనరులను ఉపయోగిస్తున్నారు. గ్రూప్‌లోని మొదటి సభ్యులను వారి వరములను ఉపయోగించడానికి సిద్ధంగా ఉండమని అడగండి. వారు సిద్ధం చేయడానికి ఈ వారం ఏమి చేయాలో ప్రణాళిక చేయండి.

**దానిని వ్రాయండి**

- మీరు కలిసి మీ వరములను గురించి మాట్లాడినప్పుడు, వారి వరములకు పేరు పెట్టడం ఎవరికి సులువుగా అనిపించింది? ఎవరు కష్టపడ్డారు? మీరు వారికి ఏ విధంగా సహాయం చేసారు?
- ఎవరైనా వారి వరములను కనుగొన్న తరువాత, వాటిని ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే విషయంలో వారు ఏ విధంగా ప్రతిస్పందించారు? వారు ఉత్సాహంగా ఉన్నారా? ఆందోళనగా ఉన్నారా? ఆశ్చర్యంగా ఉందా?
- మీరు కలిసిన లైఫ్ గ్రూపులోని మొదటి సభ్యుల పేర్లను వ్రాయండి. లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి వారు సహాయం చేయాలని మీరు చర్చించిన వరములను వారి పేర్ల పక్కన రాయండి. మీరు ఈ జాబితాకు తిరిగి వెళ్లవచ్చు.

**అదనపు కార్యకలాపాలు**
మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికీ, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికీ ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్మును ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1:** మనం దేవుని పిల్లలం, పిల్లలు వారి తల్లిదండ్రుల వంటివారు. దేవుడు మనలను తనలా ఉండమని, ఇతరులను ప్రేమించమని పిలిచాడు. ఈ ప్రశ్నల గురించి ఆలోచన చెయ్యండి:

- దేవునిలా ఉండేందుకు నేను నా కళ్లను ఏ విధంగా ఉపయోగించగలను?
- దేవుడిలా ఉండేందుకు నేను నా చెవులను ఏ విధంగా ఉపయోగించగలను?
- దేవునిలా ఉండేందుకు నేను నా నోటిని ఏ విధంగా ఉపయోగించగలను?

- దేవుడిలా ఉండేందుకు నేను నా మనస్సును ఏ విధంగా ఉపయోగించగలను?
- దేవునిలా ఉండేందుకు నేను నా పాదాలను ఏ విధంగా ఉపయోగించగలను?
- దేవునిలా ఉండేందుకు నేను నా చేతులను ఏ విధంగా ఉపయోగించగలను?

**ఎంపిక 2:** మీ గ్రామం కోసం ప్రార్థన చేయడానికి మీ చేతిని ఉపయోగించండి! మీ నోట్‌బుక్ పేజీపై మీ చేతిని ఉంచండి. దాని చుట్టూ గీయండి. ప్రతి రోజు ప్రార్థనలను పునరావృతం చేయండి, ఏ వేలు అంటే ఏమిటో గుర్తుంచుకోండి.

- **చిటికెన వేలు**: మీ గ్రామంలోని పిల్లలకు వారి కుటుంబాలు, గ్రామం నుండి ప్రేమ చూపబడాలని ప్రార్థించండి
- **ఉంగరపు వేలు**: సంఘములు కలిసి పనిచేయడం ప్రారంభించాలని, తమను తాము దేవుని పెద్ద కుటుంబంలో భాగంగా ఉండేలా చూడడానికి ప్రార్థించండి.
- **మధ్యవేలు**: ప్రధానుల కోసం ప్రార్థించండి, వారు గ్రామాన్ని చక్కగా నడిపించాలని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో పాత్ర పోషించడానికి ప్రార్థించండి.
- **ముందరి వేలు**: కుటుంబం, ప్రేమ ప్రదేశంగా ఉండే లైఫ్ గ్రూపును ప్రారంభించడంలో మీకు సహాయం చేయమని దేవుణ్ణి ప్రార్థించండి.

  **బొటనవేలు:** తరచుగా విస్మరించబడే వారి కోసం ప్రార్థించండి, వారు దేవుని కుటుంబంలో భాగం కావాలని ప్రార్థించండి. వారికి ప్రేమ, అంగీకారం చూపబడేలా ప్రార్థించండి.

**ఎంపిక 3:** ***మూలాధారాలు 1*** పుస్తకాన్ని చూడడం కోసం కొంత సమయాన్ని వెచ్చించండి. దానిలోని అంశములతోనూ, 'పుస్తకాన్ని ఏ విధంగా ఉపయోగించాలి' అనే విషయాలతో మిమ్ములను మీరు పరిచయం చేసుకోండి. మీరు మీ కొత్త లైఫ్ గ్రూప్‌తో త్వరలో దీనిని చేయబోతున్నందున మీరు పాఠం 1ని అభ్యసించవచ్చు.

6



# గొప్ప లైఫ్ గ్రూపులను నడిపించడం

*మరియు, వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి.*

*రోమా* 16:5

**లక్ష్యం**

మీ గ్రామంలో దేవుడు పనిచెయ్యడానికి లైఫ్ గ్రూపులు చాలా ముఖ్యమైనవి, అవి ప్రజలను ఒకచోట చేర్చి సువార్తను సజీవంగా తీసుకువస్తాయి! ఈ పాఠం మీ గ్రామంలో లైఫ్ గ్రూపును ఆచరణాత్మకంగా అమలు చేయడంలో మీకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు:**

- చిన్న గుంపులు కేవలం బోధించడం కంటే మెరుగ్గా పనిచేస్తాయని అర్థం చేసుకుంటారు.
- చిన్నగుంపు తరగతిని ఏ విధంగా అమలు చేయాలనే సాంకేతికతలను నేర్చుకుంటారు.
- లైఫ్ గ్రూపు ప్రతి వారం ఏ విధంగా కలుసుకోవచ్చో తెలుసుకుంటారు.

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికి, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్ములను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- కుటుంబంలో ప్రతివ్యక్తి బాధ్యత వహించడం గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు ఈ వారం ఎవరికైనా వారికి వరములు ఉన్నాయని, వాటిని దేవుని కోసం ఉపయోగించాలని మీరు భావిస్తున్నారా? ఏం జరిగింది?
- మీరు నేర్చుకున్న వాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**వృత్తాంతం: పూరిల్లు మంటల్లో ఉంది!**

ఒకప్పుడు లోతైన పొదల్లో ఒక గ్రామం ఉంది. వర్షాకాలం ముగిసింది. గ్రామం చుట్టూ గడ్డి చాలా పొడవుగా ఉంది. చాలా పాములు, చిన్న జంతువులు వేడి ఎండ నుండి గడ్డిలో దాక్కున్నాయి.

ప్రెషియస్, ఫిరి గ్రామంలో ఇద్దరు చిన్న పిల్లలు. ఒక విధమైన చిన్న జంతువులను పట్టుకోవడం వారు రోజు నుండి ఇష్టపడే పని. వాటిని కనుగొనడానికి ప్రెషియస్ పొదల్లో ఒక చివరలో మంటలు వెలిగించేవాడు, జంతువులన్నీ ఫిరీ వైపు పరిగెత్తేవి, అతడు వాటిని పట్టుకొనేవాడు. వారు ఇలా చేయడం వాళ్ళ అంతులేని ఆనందాన్ని పొందేవారు. కొంత ఆహారాన్ని కూడా పట్టుకున్నారు. వారు ఎల్లప్పుడూ దానిని వండుతారు, తరువాత తింటారు!

తరచుగా ఆదివారం ఉదయం ప్రెషియస్, ఫిరీ అదృశ్యమయ్యేవారు. సంఘం వారికి చాలా విసుగుగా అనిపించింది, అది వారికి సుదీర్ఘంగా ఉంది.

ఒకరోజు ప్రెషియస్, ఫిరీ మంటలను వెలిగిస్తున్నారు, అయితే ఇతర రోజులకు భిన్నంగా గాలి వీచింది. మంటలు చెలరేగడంతో, గాలి పుంజుకుంది, మంటలు గతంలో కంటే చాలా పెద్దవిగా మండుతున్నాయి. ఇంకేముంది గడ్డి ప్రాంతమంతా కాలిపోయింది. అది అదుపు తప్పింది.

ప్రెషియస్, ఫిరి మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు, అయితే అది వారికి చాలా వేడిగా ఉంది. మంటలు చాలా పెద్దవిగా ఉన్నాయి. కొద్దిసేపటికే గుడిసెల గుంపు కూడా అగ్నికి ఆహుతైంది. ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడ్డాయి.

ప్రెషియస్, ఫిరి వారికి సహాయం చేయడంలో కొంతమందిని కనుగొనడానికి వారు పరిగెత్తారు, అయితే చుట్టూ ఎవరూ కనిపించలేదు. అది ఆదివారం అని, అందరూ సంఘంలో ఉన్నారని జ్ఞాపకం చేసుకున్నారు. వారు సంఘం భవనానికి వచ్చే సమయానికి, ప్రసంగం ప్రారంభమైంది. పురుషులు ఒకవైపు, స్త్రీలు మరోవైపు కూర్చున్నారు. వాళ్ళందరూ బోధిస్తున్న కాపరి మాటలు వింటున్నారు. ప్రెషియస్, ఫిరి చాలాసార్లు అంతరాయం కలిగించడానికి ప్రయత్నించారు, అయితే ప్రతిసారీ ప్రతి ఒక్కరూ నిశ్శబ్దంగా ఉండమని, అంతరాయం కలిగించవద్దని చెప్పారు. వాళ్ల మాట ఎవరూ వినడం లేదనిపించింది.

చివరికి కాపరి వారి విషయంలో విసికిపోయాడు. భవనం నుండి బయటికి వెళ్ళమని వారిని ఆదేశించాడు. వారు నిశ్శబ్దంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి ఇద్దరు సహాయకులు వచ్చారు. ఈ సమయంలో ప్రెషియస్ గట్టిగా అరిచాడు, “మీకు అర్థం కాలేదు. మీ గుడిసెలు కాలిపోతున్నాయి!” అంటూ ఏం జరుగుతుందోనని బయటకు పరుగులు తీయడంతో అందరూ నిర్ఘాంతపోయారు.

నిజమే, చాలా గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. సంఘంలోని వ్యక్తులు కలిసి మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. వారు అనేక గుడిసెలను, వాటిలోని ఆస్తులను కాపాడుకోగలిగారు. కొన్ని గుడిసెలు కాలిపోవడంతో వాటిలో నివసించే కుటుంబాలకు మొత్తం జీవనోపాధి పోయింది.

ప్రజలు కోపంగా ఉన్నారు, వారు "మీరు మాకు ఎందుకు చెప్పలేదు?" అని అడిగారు. ప్రెషియస్, ఫిరి ఏడవడం ప్రారంభించారు. "మేము ప్రయత్నించాము" అని వారు చెప్పారు, "అయితే మీరు వినలేదు. మీరు మా మాటలు వినలేనంతగా సందేశాన్ని వింటూ చాలా ఒత్తిడిగా ఉన్నారు.” ప్రెషియస్, ఫిరీ ప్రమాదవశాత్తు మంటలను ఆర్పినప్పటికీ, వారు త్వరగా క్షమించబడ్డారు. సమస్తమూ కోల్పోయిన వారికి సహాయం చేయడానికి అందరూ కలిసి సహాయం చేశారు. ఇకనుండి ఒకరి మాట ఒకరు మరింత శ్రద్ధగా వింటారని అందరూ వాగ్దానం చేసారు!

**ప్రశ్నలు: పూరిల్లు మంటల్లో ఉంది!**

- ప్రెషియస్, ఫిరి వృత్తాంతం మనకు ఏమి నేర్పుతుందని మీరు అనుకుంటున్నారు?
- ప్రెషియస్, ఫిరి మాటలు ఎవరైనా విన్నారా? ఎందుకు వినలేదు?
- ప్రజలు ప్రెషియస్, ఫిరి మాటలు విని ఉంటే పరిస్థితులు ఏ విధంగా భిన్నంగా ఉండేవి?
- ప్రెషియస్, ఫిరి సంఘంలో చోటు కలిగి ఉంటే విషయాలు ఏ విధంగా భిన్నంగాఉండేవి?

**బోధన: బైబిలులోని చిన్న గుంపులు**

బైబిలులో క్రైస్తవులు చిన్న చిన్న గుంపులుగా గృహాలలో, ఇతర ప్రదేశాలలో కలుసుకోవడం గురించి మనం చదువుతాము. ఒక చిన్న గుంపు మనం ఇప్పటివరకు మాట్లాడుకుంటున్న లైఫ్ గ్రూపు లాంటిది. ఇది తరచుగా కలిసి సమావేశమయ్యే వ్యక్తుల గుంపు:

- బైబిలు అధ్యయనం
- వారి జీవితాలను కలిసి పంచుకోవడం
- ప్రభువైన యేసును జ్ఞాపకం చేసుకోండి, కలిసి సంభాషించండి
- కలిసి ప్రార్థించండి
- ధారాళంగా ఉండండి, డబ్బునూ, సమయాన్నీ ఇవ్వండి.
- కలిసి ఆరాధించండి
- కలిసి సాక్ష్యం ఇవ్వండి[6]

మనం చూసినవిధంగా, లైఫ్ గ్రూపులతో మనం ఖచ్చితంగా ఉపయోగించే పద్ధతులు ఇవి.

చిన్న గుంపు ఆలోచన ఎక్కడ నుండి వస్తుంది అని అనేక మంది ఆశ్చర్యపోతారు. ఇది బైబిలులో మనం చూసే ఆదిమ క్రైస్తవ అభ్యాసం నుండి వచ్చింది. బైబిలులోని ఆదిమ సంఘాలు పెద్ద సంఘాలు కావు, సాధారణంగా 50 మంది కంటే తక్కువ. ఉదాహరణకు మీరు గలతీయులకు వ్రాసిన పత్రికను చదివినప్పుడు, అది బహుశా మీరు ఊహించిన దానికంటే చాలా తక్కువ మంది వ్యక్తులకు వ్రాయబడి ఉండవచ్చు.

క్రైస్తవ గుంపులు గృహాలలో, వెలుపల ఆలయ ఆవరణలు, లేదా ప్రార్థనా మందిరాలలో (యూదు సంఘములు) సమావేశమయ్యాయి. ఈ రోజు మనకు ఉన్నట్లుగా వారికి సంఘ భవనం అవసరం లేదు. నిజానికి, కొత్త నిబంధనలో క్రైస్తవ సంఘ భవనాల ప్రస్తావన నిజంగా లేదు. క్రైస్తవులు గృహాలలో చిన్న చిన్న గుంపులుగా కలిసేవారు. మనం బైబిలు నుండి రెండు ఉదాహరణలను పరిశీలిస్తాము.

**బైబిలు వచన భాగం**

రోమా పత్రిక, ఫిలేమోను పత్రికలలోని సంఘములు రోమాలో ఉన్నాయి. బహుశా కొలొస్సే నగరంలో ఉన్నాయి. ఈ సంఘములు సంఘ భవనాల్లో కాకుండా ప్రజల గృహాలలో సమావేశమయ్యాయి.

*3 క్రీస్తు యేసు నందు నా జతపని వారైన ప్రిస్కిల్లకును, అకులకును నా వందనములు చెప్పుడి. 4 వారు నా ప్రాణముకొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి. మరియు, వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి; నేను మాత్రము కాదు అన్యజనులలోని సంఘములవారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు. 5 ఆసియలో క్రీస్తుకు ప్రథమఫలమైయున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు.*

*రోమా 16:3-5*

[6] Pastors.com/Rick Warren, 2012. *Seven Marks of a Healthy Small Group*, 28 జూన్2017న తీసుకోబడింది. http://pastors.com/seven-marks-of-a-healthy-small-group లో అందుబాటులోఉంది

మన సహోదరియైన అప్పియకును, తోడియోధుడైన అర్ఖిప్పునకును, నీ యింట ఉన్న సంఘమునకును శుభమని చెప్పి వ్రాయునది.

ఫిలేమోను *1:2*

మీ గ్రామంలో లైఫ్ గ్రూపు వంటి చిన్న గుంపులో కలవడం పూర్తిగా ఆమోదయోగ్యమైనది. ఇది ఖచ్చితంగా బైబిలు అభ్యాసం.

**వృత్తాంతం: పొడవైన చెంచాల ఉపమానం**

గ్రామస్థుల బృందం పొదలో ఒక నూతన సమాజాన్ని ప్రారంభించడానికి వెళ్ళింది. వారు ప్రతి ఒక్కరు కొత్త ప్రారంభం, కొత్త జీవితపు అవకాశం గురించి ఉత్సాహంగా ఉన్నారు. వారు నది నుండి స్వచ్ఛమైన నీరు, అన్ని రకాల రుచికరమైన పండ్లను పెంచే చెట్లు, రుచికరమైన కూరగాయలను పండించడానికి సారవంతమైన నేలతో స్థిరపడేందుకు ఒక స్థలాన్ని కనుగొన్నారు. రుచికరమైన విందులు చేసి తినుబండారాలు తింటూ ఉత్సాహంగా ఉన్నారు. అయినప్పటికీ వారికి ఒక సమస్య ఉంది: ఆహారం తినడానికి వారికి చెంచాలు అవసరం, అయితే వారి వద్ద ఉన్న చెంచాలు చాలా పొడవుగా ఉన్నాయి, వారి చేతుల కంటే కూడా పొడవుగా ఉన్నాయి!

ప్రతి భోజన సమయానికి గుంపు మరింత చిరాకు, ఆకలితో ఉంటుంది ఎందుకంటే ప్రతి భోజన సమయంలో వారు చెంచాను నోటిలోకి తరలించలేరు కాబట్టి వారు ఏమీ తినలేరు. వారు వెంటనే పాలిపోయారు, అనారోగ్యానికి గురయ్యారు. వారు ఒకరిపై ఒకరు విసుగు చెందారు. కొత్త గ్రామం నివసించడానికి సరైన స్థలం కాదు.

వారు తయారుచేసిన ఆహారాన్ని తినడానికి ఒక మంచి మార్గం ఉండాలని ఒక మహిళ నిర్ణయించుకుంది. ప్రతి ఒక్కరూ తమ స్వంతంగా తినడానికి ప్రయత్నిస్తున్నారు, అయితే ఖచ్చితంగా కలిసి వారు ఒక పరిష్కారాన్ని కనుగొనగలరు. తరువాతి భోజన సమయంలో, ఆ మహిళ తన పొడవాటి చెంచా తీసుకొని దానిని ఆహారంలోనికి త్రవ్వడానికి ఉపయోగించింది, తనకు తాను వాటితో తినడానికి ప్రయత్నించే బదులు తన ఎదురుగా ఉన్న వ్యక్తికి ఆహారం ఇవ్వడానికి ముందుకు సాగింది. అతడు ఆశ్చర్యపోయాడు అయితే ఆమె చెంచా నుండి ఆహారాన్ని తిని ఆనందంగా కనిపించాడు! మిగతావాళ్ళు ఏమి జరిగిందో చూశారు. ఆ వ్యక్తి లాగా తినాలని కోరుకున్నారు, అయితే ఆమె మళ్లీ అలా చేయడం చూసి వారు ఇతరుల అవసరాలకు మొదటి స్థానంలో ఉంచాలని, అందరూ కలిసి పనిచేయాలని గ్రహించారు. మరికొంత మంది ప్రజలు తమ పొరుగువారికి ఆహారం ఇవ్వడానికి విస్తరించారు. వారు ఆహారాన్ని త్రవ్వి, వారికి ఆహారం ఇవ్వడానికి సాగిపోతారు.

గ్రామం ప్రతి భోజన సమయంలో ఒకరికొకరు ఆహారం ఇవ్వడానికి కట్టుబడి ఉంది. అందరూ నిండుగానూ, ఆరోగ్యంగానూ ఉన్నారు! గ్రామం నివసించడానికి అద్భుతమైన ప్రదేశంగా మారింది. ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ప్రేమగా చూసుకోవడం, ఒకరినొకరు శ్రద్ధ వహించడం ప్రారంభించారు.

ఇతరులకు సహాయం చేయడానికి మనకు ఉన్నదానిని ఉపయోగించుకునే అవకాశం మనకు ఉందని ఈ వృత్తాంతం మనకు బోధిస్తుంది, అయితే సమస్య, మనం తరచుగా మన స్వంత అవసరాల గురించి మాత్రమే ఆలోచిస్తాము. అదే గ్రామం ఒకే రకమైన వనరులను కలిగి ఉంటుంది. ప్రజలతో మంచిగా ప్రవర్తించవచ్చు,

తద్వారా ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహిస్తారు లేదా వారు స్వార్థపరులుగా ఉంటారు. ఇది జీవించడానికి ప్రతి ఒక్కరికీ భయంకరమైన, కష్టతరమైన ప్రదేశం అవుతుంది.

మీరు ఇప్పటికే చిన్న గుంపు సమావేశాన్ని కలిగి ఉన్న సంఘంలో భాగమై ఉండవచ్చు. మీరు కేవలం మీ కోసం కలిసి ఉన్నారా లేదా విశాలమైన సంఘం, సమాజం కోసం వేరే విధంగా కలవమని దేవుడు మిమ్మల్ని అడుగుతున్నాడా?

ప్రభువైన యేసును గురించి అధ్యయనం నేపథ్యం, లేదా సంఘం సంబంధం లేకుండా ఎదగడానికి, ఇతరులను ప్రేమించడానికి ప్రతి ఒక్కరినీ స్వాగతించే లైఫ్ గ్రూపుని మీరు మీ గ్రామంలో ప్రారంభించవచ్చు. విస్తృత సంఘానికి, సమాజానికి మీరు చెయ్యగలిగిన దానిని కలిసి మీరు అన్వేషించవచ్చు. పొడవాటి చెంచాల వృత్తాంతంలో వలె మీరు ప్రభువైన యేసు గురించి నేర్చుకోడానికి ఇతర నేపథ్యాల వారితో ఏకం కావచ్చును. మీరు మీ సంఘ క్షేమం కోసం కలిసి పని చేయగలరా?

**ప్రశ్నలు: పొడవైన చెంచాల ఉపమానం**

- ప్రతి ఒక్కరికీ ఒక సమస్యను పరిష్కరించడానికి వ్యక్తులు కలిసి పనిచేయడం గురించి మీరు ఏ ఉదాహరణను చూశారు?
- వ్యక్తులు తరచుగా కలిసి పని చేయకుండా ఏది ఆపుతుందని మీరు అనుకుంటున్నారు?
- మరింత కలిసి పనిచేయడానికి ప్రజలను ఏది ప్రోత్సహిస్తుంది?

**బైబిలు వచన భాగం**

యాకోబు పత్రిక ఆచరణాత్మక ఆదేశం, జ్ఞానంతో నిండి ఉంది. యాకోబు ప్రధాన ఆందోళనలలో ఒకటి, మనుష్యులు తరచుగా తమ విశ్వాసాన్ని ఆచరణలో పెట్టరు, వారు దాని గురించి మాత్రమే మాట్లాడతారు! లైఫ్ గ్రూపులు వ్యక్తుల గురించి ఆలోచించడానికి, వారి విశ్వాసాన్ని క్రియలో ఉంచడానికి సహాయపడతాయి, వారు ఇతరులతో కలిసి దీనిని చేయగలరు.

> *22 మీరు వినువారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడ. 23 ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపని వాడైతే, వాడు అద్దములో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. 24 వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవును గదా 25 అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరిచూచి నిలుకడగా ఉండు వాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడై యుండి తన క్రియలో ధన్యుడగును.*
>
> *యాకోబు 1:22-25*

**ప్రశ్నలు: వినడం కంటే ఎక్కువ**

- బైబిలు వచనభాగం ఎటువంటి అర్థాన్ని తెలియజేస్తుంది, యాకోబు మనలను ఏమి చేయమని ప్రోత్సహిస్తున్నాడు?

- మనం అలా చేస్తే ఏమి జరుగుతుంది?
- మీరు మీ విశ్వాసాన్ని ఏ విధంగా ఆచరణలో పెట్టవచ్చు?
- ఇతరులు తమ విశ్వాసాన్ని కార్యరూపంలో ఉంచేందుకు లైఫ్ గ్రూపు ఏ విధంగా సహాయపడుతుంది?



*"ఈ భాగంలో, బైబిలులో మనం చదివిన వాక్యాలను జ్ఞాపకం ఉంచుకోవాలని, వాటిని ఆచరణలో ఉంచాలని యాకోబు ప్రోత్సహిస్తున్నాడు. ఇలా చేస్తే మనం చేసే పనిలో ధన్యత పొందుతాము. నేను బైబిలు చదవడం ద్వారా, దేవుడు నన్ను ఏమి చేయమని అడుగుతున్నాడో ఆలోచించడం ద్వారా, దానిని చేయడం ద్వారా నేను దీనిని చేయగలను! మనం దీనిని మన లైఫ్ గ్రూప్‌లో కూడా చేయవచ్చు. ఇతరులు తమ విశ్వాసాన్ని కార్యరూపంలోనికి తీసుకురావడానికి సహాయం చేయాలంటే, వారు చేస్తానని చెప్పినట్లు వారు చేశారా అని వారిని అడగడం ప్రారంభించాలనుకుంటున్నాను. దానిని చేయడానికి వారికి సహాయం చేయాలనుకుంటున్నాను." -* ***అసిసి***



**బోధన: ఇప్పటి వరకు మనం నేర్చుకున్నది**

ఇప్పటివరకు మేము నేర్చుకున్నాము:

- లైఫ్ గ్రూపుల వంటి చిన్న గుంపులలో కలిసి సమావేశం కావడంలో బైబిలు నమూనా
- లైఫ్ గ్రూపులు ప్రతి ఒక్కరూ సంఘంలో భాగం కావడానికి ఒక మార్గం
- లైఫ్ గ్రూపులు బైబిలును అధ్యయనం చేయడానికి, కలిసి జీవితాలను పంచుకోవడానికి, ప్రభువైనయేసును జ్ఞాపకం చేసుకోవడానికి, కలిసి సంభాషణ చేయడానికి, కలిసి ప్రార్థించడానికి, ఉదారంగా ఉండడానికి, డబ్బు, సమయాన్ని ఇవ్వడానికి, కలిసి ఆరాధించడానికి, కలిసి సాక్ష్యమివ్వడానికి ఒక స్థలం
- లైఫ్ గ్రూపులు విస్తృత సంఘం, సమాజం కోసం సహాయం చేసే మార్గం
- లైఫ్ గ్రూపులు అనేక విభిన్న నేపథ్యాల వ్యక్తులను స్వాగతిస్తాయి, ఏకం చేస్తాయి
- లైఫ్ గ్రూపులు వ్యక్తులు తమ విశ్వాసాన్ని ఇతరులతో కలిసి క్రియలో ఉంచడానికి సహాయ పడతాయి

**కాబట్టి సంగ్రహంగా: లైఫ్ గ్రూప్స్ అంటే ప్రతి ఒక్కరూ సంఘంలో భాగమే, కలిసి రావడం, నేర్చుకోవడం, స్వాగతించడం, ఇతరులకు సహాయం చేయడం, వారి విశ్వాసాన్ని అమలు చేయడం!**



**బోధన: లైఫ్ గ్రూపును ఏ విధంగా నడిపించాలి**

ఈ విభాగంలో మనం లైఫ్ గ్రూపుని ఏ విధంగా నిర్వహించాలో, నడిపించాలో నేర్చుకోబోతున్నాం.

<u>ఎక్కడ? ఎప్పుడు కలవాలి?</u>

లైఫ్ గ్రూపు గ్రామంలో ఎక్కడైనా కలుసుకోవచ్చు. వారు చెట్టు కింద, పాఠశాలలో, పూరి గుడిసెలో లేదా పొలంలో కూడా కలుసుకోవచ్చు. ముఖ్యమైన విషయం, ఇది అందరూ కలిసే సౌకర్యవంతమైన ప్రదేశం, ప్రతి ఒక్కరూ

కలుసుకునే సమయంలో జరుగుతుంది. మీరు సంఘ భవనాన్ని నివారించాలను కోవచ్చు, అది ప్రజలను రాకుండా చేస్తుంది.

<u>లైఫ్ గ్రూపు సమావేశాలను ఏ విధంగా నిర్వహించాలి</u>

సంఘ ఆరాధనలో బోధకుడు చాలా మాట్లాడతాడు, ప్రజలు వింటారు. కొన్నిసార్లు ప్రజలు అర్థం చేసుకోలేరు, కొన్నిసార్లు వారు అలసిపోయి వినడం మానేయవచ్చు. సాధారణంగా ప్రజలు ప్రశ్నలు అడగడానికి సమయం ఉండదు. నాయకుడిని చూసి ప్రజలు నేర్చుకుంటారు.

లైఫ్ గ్రూప్‌లో నాయకుడు విషయాలు వివరించడానికి కొంచెం మాట్లాడతారు. దాని అర్థం గురించి ఇతరులతో చర్చించడానికి, మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. ప్రజలు ప్రశ్నలు అడగగలరు. ప్రజలు తాము కష్టపడుతున్న విషయాల గురించి లేదా ప్రభువైన యేసును మెరుగ్గా సేవించగల మార్గాల గురించి కలిసి ప్రార్థించగలరు. ప్రజలు బైబిలు చెప్పేదాన్ని స్వీకరించడానికీ, వారి జీవితాలలో దాని అర్థం గురించి ఆలోచించడానికీ అవకాశం ఉంటుంది.[7]

<u>స్నేహితుడిగా ఉండండి: లైఫ్ గ్రూపు సమావేశాల మధ్య వ్యక్తులను కలవడం చాలా ముఖ్యం</u>

కేవలం లైఫ్ గ్రూపు సమావేశంలోనే కాకుండా మనం అందరం ఇచ్చే ప్రోత్సాహం చాలా ముఖ్యం. ఎవరికైనా సమస్య ఉండవచ్చు లేదా దేవుడు వారికిచ్చిన వరమును ఉపయోగించడానికి ప్రోత్సహించాల్సిన అవసరం ఉండవచ్చు. గుంపు నిర్వాహకుడిగా లేదా గుంపులో విశ్వసనీయ సభ్యుడిగా, మీరు ప్రతి వారం గ్రూపు సభ్యులను సందర్శించవచ్చు. ఇది గుంపుకు హాజరయ్యే, ఇంకా క్రైస్తవులు కాని వ్యక్తులకు కూడా వర్తిస్తుంది. వారిని సందర్శించండి, వారిని ప్రోత్సహిస్తూ వారితో సమయాన్ని పంచుకోండి. ఇది వారిని ప్రోత్సహిస్తుంది.

<u>గుంపు స్థిరంగా లేదా సమయానికి నడపాలి</u>

లైఫ్ గ్రూపు తరగతులు 2 గంటల కంటే ఎక్కువ ఉండకూడదు. ఈ విధంగా ప్రజలు సులభంగా హాజరు కాగలరు. వారు కూడా ప్రతి వారం ఒకే సమయంలో ఉండాలి. మనం ప్రతి వారం కలవకపోతే, ప్రజలు నిరుత్సాహపడతారు. అవి నిలకడగా కొనసాగించలేనట్లయితే ప్రజలు విడిచిపెట్టే అవకాశం ఉంది. గ్రామీణ ఆఫ్రికాలో కూడా సమయం మరింత సరళంగా ఉంటుంది, ఈ విషయాలు ముఖ్యమైనవి.



**కార్యాచరణ**: **బంతి ఆట**[8]

మీ వద్ద ఒకటి లేదా చిన్న ఫలం ఉన్నట్లయితే, వెళ్లి ఒక బంతిని తీసుకోండి. లైఫ్ గ్రూప్‌లో జరిగే కొన్ని పరిస్థితులను మేము వివరించబోతున్నాము.

---

[7]రూటెడ్ ఇన్ జీసస్ టీం ట్రైనింగ్ మాన్యువల్ నుండి తీసుకోబడిన '*స్పీకింగ్ ఎ లిటిల్ అండ్ ఎ లాట్*' ఉదాహరణ. రెవరెండ్ డాక్టర్ ఎ. మోర్గాన్. ది మాథెట్స్ ట్రస్ట్. (www.rootedinjesus.net)

[8]ఈ కార్యాచరణ ది ఆల్ఫా కోర్స్ ట్రైనింగ్ సెషన్ నుండి తీసుకోబడింది: ఒక చిన్న సమూహాన్ని ఎలా నడిపించాలి. ఆల్ఫా ఇంటర్నేషనల్.. .

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**
ఈ విభాగం మీరు ఇతరులతో బంతితో ఆడడాన్ని ఊహించుకోమని చెప్పినప్పుడు, మీరు ఇతరులతో ఇలా వ్యవహరించవచ్చు, అంశములను వివరించడానికి బంతిని ఉపయోగించవచ్చు. అంటే మీరు మీ బంతిని పట్టుకోవడంలో కొంత సమయం వెచ్చిస్తారు, కొందరు దానిని మీకూ, మరొకరికీ మధ్య విసురుతారు. కొంత సమయం మొత్తం గుంపు చుట్టూ విసిరివేస్తారు. ఎల్లప్పుడూ మీ వద్దకు తిరిగి విసిరే బదులు ఒకరికొకరు దానిని పంపేలా వ్యక్తులను ప్రోత్సహించండి.

మీరు మీ లైఫ్ గ్రూప్‌తో ఉన్నారని, మీరు తరగతికి నాయకత్వం వహిస్తున్నారని ఊహించుకోండి. మీ బంతితో మీరు మీ స్వంతంగా ఆడటం ప్రారంభించండి, దానిని గాలిలో విసిరి తిరిగి తిరిగి పట్టుకోండి.

మీరు మీ స్వంతంగా బంతితో ఆడితే, మీరు సరదాగా ఉంటారు, అయితే మరెవరూ ఏ విధంగా ఆడాలో నేర్చుకోరు. కొద్దికాలం తరువాత మీరు మీ స్వంతంగా ఆడుకోవడం చూసి ప్రజలు విసుగు చెందుతారు. గుంపు నాయకుడు ఎక్కువ మాట్లాడితే ఇలా ఉంటుంది. కొంతకాలం తరువాత ప్రజలు వినడం మాని వేస్తారు. కొంచెం మాత్రమే అర్థం చేసుకుంటారు.

ఇప్పుడు మరొక వ్యక్తితో బంతిని ముందుకు వెనుకకు విసిరినట్లు నటించండి - మీరు దానిని గోడకు వ్యతిరేకంగా బౌన్స్ చేయవచ్చు, తద్వారా అది మీ వద్దకు తిరిగి వస్తుంది.

మీరు మరొక వ్యక్తితో బంతితో ఆడితే, బంతి ఆట ఏ విధంగా ఉంటుందో వారు అర్థం చేసుకోవడం ప్రారంభిస్తారు. బహుశా వారు ప్రశ్నలు అడుగుతారు లేదా బైబిలు వాక్యం తమ జీవితానికి ఏ అర్థాన్ని ఇస్తుందో వివరిస్తారు. వారు ఆటలో పాల్గొంటారు. అయితే, ఇది మీ గురించి, ఆ వ్యక్తి గురించి మాత్రమే. అందరి ప్రమేయం లేదు. మీరు ఇప్పటికీ బోధన, మాట్లాడడం అంతా చేస్తున్నారు.

మీరు ఇప్పుడు బంతిని అందరితో ముందుకు వెనుకకు విసిరినట్లు నటించవచ్చు - మీరు దానిని 2 లేదా 3 వేరు వేరు గోడలకు వ్యతిరేకంగా ఎగిసిపడేలా కొట్టవచ్చు.

లైఫ్ గ్రూప్‌లో అందరూ పాల్గొనడం మంచిది. ఇప్పుడు గుంపులోని ప్రతి సభ్యుడు ప్రశ్నలు అడగడానికీ, వారి జీవితంలో బైబిలు వచనభాగం ఎటువంటి అర్థాన్ని ఇస్తుందో చెప్పడానికి అవకాశం ఉంది. అందరూ నేర్చుకుంటున్నారు. అందరూ పాల్గొంటారు. ఇది ఉత్తమం.
అన్ని ప్రశ్నలకు ఎల్లప్పుడూ నాయకుడు సమాధానం ఇవ్వకపోతే అది మరింత మెరుగైన మార్గం. కొన్నిసార్లు వ్యక్తులు ఒకరి ప్రశ్నలకు మరొకరు సమాధానమిచ్చి, తమ స్వంత జీవితంలో సమస్యలను ఏ విధంగా నిర్వహించారో వివరిస్తే మంచిది. ఒకరి నుండి మరొకరికి మొదలైన వ్యక్తుల గుంపు వారి మధ్య బంతిని విసిరినట్లు మీరు ఊహించవచ్చు. ఇది మెరుగైన బంతి ఆట.

**ప్రశ్నలు: బంతి ఆట**

- బంతి ఆటను ఆడటం లేదా గుంపును నడపడంలో ప్రతి ఒక్కరూ పాల్గొనడానికి, ఎక్కువ నేర్చుకోవడానికి ఏ విధానం సహాయపడుతుంది?
- మీరు ఇలాంటి గుంపు ఏర్పాటులో ఏదైనా నేర్చుకున్న సమయం గురించి ఆలోచించగలరా? అలా అయితే, మీరు ఏమి నేర్చుకున్నారు, ఈ విధంగా నేర్చుకోవడం ఏ విధంగా అనిపించింది?

*"లైఫ్ గ్రూపును నడిపించడంలో నేను నిజంగా ధైర్యంగా ఉన్నాను. నేను ఇప్పటికే నా సంఘంలో విషయాలను నడిపించాను. అయితే నేను లైఫ్ గ్రూపుకు నాయకత్వం వహించడం ప్రారంభించినప్పుడు ఇది భిన్నంగా ఉందని నేను గ్రహించాను ఎందుకంటే నేను మాత్రమే కాకుండా అందరూ మాట్లాడాలని దేవుడు కోరుకున్నాడు! నేను ఇతరుల ప్రశ్నలకు సమాధానమివ్వడం, అందరినీ మాట్లాడేలా చేయడం నేర్చుకోవాలి. ఇప్పుడు ప్రజలు ఆరాధన చెయ్యడానికి లేదా పేదలకు డబ్బు ఇవ్వాలన్న తలంపులతో నా దగ్గరకు వస్తున్నారు."*–**ఆగ్నెస్**

**బోధన: సాధారణ సమస్యలు, వాటిని ఏ విధంగా పరిష్కరించాలి**

గుంపును బలపరచడానికి నాయకుడు ఖచ్చితంగా వ్యవహరించాల్సిన సమస్యలు కొన్ని గుంపులలో ఉంటాయి. ఒక గుంపు చెడుగా కొనసాగడం ప్రారంభిస్తే ప్రజలు రావడానికి ప్రోత్సహించబడరు.

ఇవి కొన్ని ఉదాహరణలు:

<u>ఒక వ్యక్తి ఎక్కువగా మాట్లాడతాడు</u>

గుంపులో చర్చను వివరించడానికి మీరు బంతిని ఏ విధంగా ఉపయోగించారో జ్ఞాపకం ఉందా? బంతిని పట్టుకుని ముందుకూ, వెనుకకూ పంపడానికి ఇష్టపడని వ్యక్తి ఎవరైనా ఉన్నారా అని ఆలోచించండి. తరచుగా ఒక గుంపులో ప్రతి ప్రశ్నకు సమాధానమివ్వడానికీ, ప్రతిదానిపై వ్యాఖ్యానించడానికి ఇష్టపడే వ్యక్తి కనీసం ఒకరు ఉంటారు. వారు చాలా మాట్లాడగలరు, ఇతరులకు ఏమీ మాట్లాడే అవకాశం లేదు.

నాయకుడిగా, ఈ విషయంలో మీరు ఏమి చేస్తారు? వాటిని ఆపడానికి మీరు ఏమి చెప్పగలరు?

"జాన్ నువ్వు చాలా ఎక్కువ మాట్లాడావు ఇప్పుడు మాట్లాడడం మానేయండి" అని మీరు చెబితే, అది జాన్‌కు ఏ విధంగా అనిపిస్తుంది? అతడు మనస్తాపం చెందుతాడు. అతడు గుంపులోనికి తిరిగి రాకపోవచ్చు.

బదులుగా మీరు ఇలా చెప్పవచ్చు, "అది మంచి సమాధానం జాన్, అయితే దాని గురించి అందరూ ఏమి చెపుతారో చూద్దాం?" అని చెప్పినప్పుడు జాన్ మనస్తాపం చెందడు, అయితే అందరినీ మాట్లాడనివ్వడానికి అతడు ఇప్పుడు నిశ్శబ్దంగా ఉండాలని తెలుసుకుంటాడు.

<u>ప్రశ్నలకు సమాధానం ఇవ్వని లేదా మాట్లాడని సిగ్గుపడే వ్యక్తి</u>

ఒక గుంపు చుట్టూ బంతిని విసిరినట్లు ఊహించండి. ఒక వ్యక్తి ఎల్లప్పుడూ తప్పిపోతాడు లేదా బంతిని పట్టుకోవడం ఇష్టం లేదు. ఈ వ్యక్తి మాట్లాడటానికి ఇష్టపడడు, బహుశా వారు తప్పుగా మాట్లాడటానికి సిగ్గుపడవచ్చు లేదా భయపడవచ్చు.

ఈ వ్యక్తి మాట్లాడడంలో సహాయం చేయడానికి మీరు ఏమి చెప్పగలరు?

"ఎందుకు మాట్లాడవు, నువ్వు మూర్ఖురాలివా?" అని అన్నాతో మీరు అన్నట్లయితే ఆమె తాను తెలివితక్కువదని భావిస్తుంది. బహుశా గ్రూపుకి మరల రాదు. బదులుగా ఇలా చెప్పండి, "అన్నా మీకు మంచి ఆలోచనలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. దీని గురించి నీవు ఏదైనా చెప్పాలనుకుంటున్నావా?" అప్పుడు ఆమె మాట్లాడగలిగేలా భావించవచ్చు.

కొన్నిసార్లు ప్రజలు, "లేదు, నేను ఏమీ చెప్పదలచుకోలేదు." ఇది అలా అయితే, వారు వింటూ ఉండనివ్వండి. తరచుగా గుంపు వెళ్ళిన కొద్దిసేపటి తరువాత, ఈ వ్యక్తులు మరింత నమ్మకంగా ఉంటారు, తరువాతి వారాల్లో చర్చలలో చేరడం ప్రారంభించవచ్చు.

<u>సమాధానం తప్పు అని చెప్పే వ్యక్తి</u>

"ప్రభువైన యేసు దేవుడని నేను నమ్మను" అని ఎవరైనా చెబితే.

అప్పుడు మీరు ఇలా ప్రతిస్పందించవచ్చు, "నేను ఆయనను కలిసేంత వరకు నేను దానినే నమ్మాను అయితే నా జీవితాన్ని మార్చివేశాడు." లేదా "ఇక్కడ మనలో కొంతమంది భిన్నంగా నమ్ముతాము, అధ్యయనం కొనసాగించండి, బైబిలు ఏమి చెపుతుందో చూద్దాం."

ఎవరైనా పూర్తిగా వ్యతిరేకంగా చెప్పినట్లయితే, మీరు ఇలా చెప్పవచ్చు, "ఇది ఆసక్తికరంగా ఉంది, ఇంతకు ముందు ఎవరూ అలా చెప్పడం నేను వినలేదు."

"నువ్వు తప్పు చేశావు, ఏ విధంగా నమ్మగలవు!" అనే మాట వారికి చాలా బాధ కలిగించేలా చేస్తుంది. వారు బహుశా గ్రూపుకు తిరిగి రాలేరు, మీరు వారితో ప్రభువైన యేసు సత్యాన్ని పంచుకునే అవకాశాన్ని కోల్పోతారు. మొదటి వారంలో ప్రజలు ప్రతిదీ తెలుసుకుంటారని చింతించకండి. మనలో చాలా కొద్దిమంది మాత్రమే అకస్మాత్తుగా ప్రభువైన యేసును తెలుసుకున్నారు. మనలో చాలామంది కొద్దికొద్దిగా నేర్చుకుంటారు.

<u>ప్రజలు మా లైఫ్ గ్రూపును వ్యతిరేకిస్తున్నారు</u>

ఒక్కోసారి గ్రామంలో మనం లైఫ్ గ్రూపు ని ప్రజలు వ్యతిరేకిస్తారు. ప్రజలు సులభంగా అనుమానించవచ్చు. దీనిని అధిగమించడానికి ఉత్తమ మార్గం ప్రజలతో బాగా సంభాషణ చేసి తెలియపరచడం, దాని గురించి ప్రార్థించడం. మీరు ఏమి చేస్తారు? ఏ విధంగా చేస్తారు? అనే దాని గురించి బహిరంగంగా ఉండండి. ప్రజలకు వివరించడానికి సమయం కేటాయించండి. మీరు ఏదైనా తప్పుగా విన్నట్లయితే, మీరు వెళ్లి మీరు విన్న వ్యక్తికి సరిగ్గా వివరించడానికి నిర్ధారించుకోండి. ఈ పరిస్థితిని అధిగమించడం మనం చాలాసార్లు చూశాం.

ఈ పాఠం ప్రారంభంలో ప్రెసియస్, ఫిరి వృత్తాంతం జ్ఞాపకం ఉందా? గామస్థులు వారి మాటలు విని ఉంటే గ్రామం కలిసి వచ్చేది, లేదా అంతకన్నా ఉత్తమంగా ప్రెసియస్, ఫిరీ సంఘంలో చోటు సంపాదించేవారు. వారు సంఘంలో ఉన్నప్పుడు వారు ఎప్పుడూ మంటలతో ఆడుకునేవారు కాదు!

"లైఫ్ గ్రూపును నడిపించడం గురించి నేను భయపడిపోయాను, అయితే దేవుడు నాకు దీనిని చేసే విశ్వాసాన్ని ఇచ్చాడు. ఇప్పుడు నేను దానిని ప్రేమిస్తున్నాను! డిగ్నిటీ మీకు అందించే వనరులు నిజంగా సరళమైనవి, సహాయకరంగా ఉన్నాయి. నేను ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాను. తరగతులను నడిపించడంలో ఇతరులకు నేర్పించడం ప్రారంభించాను, తద్వారా వారు వారి స్వంత లైఫ్ గ్రూపులను ప్రారంభించగలరు."-***ముతాంబో***

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

మాబో* లైఫ్ గ్రూపు నాయకుడు. అతడు ఒక వారం తన గ్రూపుకి నోవహు వృత్తాంతమును చెప్పాలని కోరాడు. అతడు దానిని చిరస్మరణీయంగానూ, ఆకర్షణీయంగానూ, ఉల్లాసంగానూ ఉండాలని కోరుకున్నాడు, తద్వారా వారు వృత్తాంతమును జ్ఞాపకం ఉంచుకోవాలి, దానిని క్రియలో చూపించాలి. అతడు దానిని నటించి చూపాలని, అతడు నోవహు వలె నటించాలని, ఫోనులో దేవునితో మాట్లాడాలని నిర్ణయించుకున్నాడు.

కాబట్టి లైఫ్ గ్రూపు సమావేశంలో అందరి ముందు నిలబడి దేవుడికి ఫోన్ చేస్తున్నట్టు నటించాడు. దేవుడు తనని ఏమి చేయమని అడుగుతున్నాడో దానికి ప్రతిస్పందిస్తూ నోవహు కోణం నుండి అతడు ఆ వృత్తాంతం చెప్పాడు. అతని స్వరం బిగ్గరగా వినిపించింది. అది నిశ్శబ్దంగా ఉంది, అతడు చుట్టూ నడిచాడు, చుట్టూ పరిగెత్తాడు. అందరూ చాలా శ్రద్ధగా విన్నారు, చాలా తమాషాగా అనిపించినా వృత్తాంతముకు జీవం కలిగించాడు. దేవుడు కోరినది చేయడం నోవహుకు ఎంత ధైర్యంగా ఉందో వారికి అర్థమైంది.

మరో నాయకుడు కూడా మాబో వృత్తాంతమును అభినయించడం చూస్తున్నాడు. అతడు దానిని ఎంతగానో ఇష్టపడ్డాడు, అతడు తన లైఫ్ గ్రూపుకి ఇతర వృత్తాంతములను నేర్పడానికి దానిని ఉపయోగించాలని నిర్ణయించుకున్నాడు!

**గోప్యత కోసం పేరు మార్చబడింది*

**ప్రార్థించండి**

మీ నోట్‌బుక్‌లో లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీరు ఉత్సాహంగా ఉన్న అన్ని విషయాలు, లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీరు భయపడే అన్ని విషయాలను వ్రాయండి. మీ ఉత్సాహం, భయాందోళనల గురించి దేవునికి చెప్పండి. ఆయన జ్ఞానం, మార్గదర్శకత్వం కోసం ఆయనను అడగండి. గుంపులోనికి ఆహ్వానించడానికి మీకు వ్యక్తులను బయలుపరచమని ఆయనను అడగండి.

**ఈ వారం చేయడానికి**

కొత్త లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి ఇది సమయం! మీరు కలుసుకునే సమయం, రోజును, స్థలాన్ని మీరు

ఏర్పాటు చేయాలి. మీరు చేరుతున్న వ్యక్తులకు సులభంగా ఉండే విధంగా ఎక్కడ, ఎప్పుడు కలుసుకోవాలనే దాని గురించి మీరు తీసుకున్న నిర్ణయాలను తిరిగి ఆలోచించండి.

మీ గుంపును ప్రణాళిక చేయడంలో మీకు సహాయం చేస్తున్న వారు వెళ్లి, వారు ఇప్పటికే ఆహ్వానించిన సంఘంలోని వారితో లైఫ్ గ్రూపు వివరాలను పంచుకోమని చెప్పండి. మీరు మీ సంఘంలో సంబంధంలో ఉన్నవారిని, కొన్ని కారణాల వల్ల మీ సంఘం నుండి మినహాయించబడిన వారిని కూడా మీరు ఆహ్వానించవచ్చు. దేవుని కుటుంబంలోనికి వారిని స్వాగతించడానికి ఇది ఒక అవకాశం.

మీ కొత్త గ్రూపుకి దాదాపు 20 మందిని ఆహ్వానిస్తే బాగుంటుంది. అది ఏ విధంగా ఉంటుందో, మీరు కలిసినప్పుడు ఏమి జరుగుతుందో వారికి వివరించండి.

మీరు మీ లైఫ్ గ్రూప్‌లోని ప్రతి తరగతికి నాయకత్వం వహించడానికి డిగ్నిటీ ద్వారా వ్రాయబడిన **మూలాధారాలను** ఉపయోగించవచ్చు. మీరు మునుపటి టూల్‌కిట్ వృత్తాంతం, **దేవుని ప్రజలను సన్నద్ధం** చేయడంలో దాని గురించి కొంచెం చదివారు. మీ వద్ద **మూలాధారాలను** ప్రతి లేకుంటే, మీరు మీ సంప్రదింపు వ్యక్తి లేదా డిగ్నిటీ వాలంటీర్‌తో మాట్లాడవచ్చు లేదాhello@dignityonline.org.uk వద్ద ఇమెయిల్ ద్వారా లేదా +44 7340 573 937లో WhatsApp ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**దానిని వ్రాయండి**

- మీరు ఈ వారం లైఫ్ గ్రూపుగా కలుసుకున్నారా? ఏది బాగా జరిగింది?
- తదుపరిసారి మీరు భిన్నంగా ఏమి చేస్తారు?
- మీ లైఫ్ గ్రూపుని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నప్పుడు, మీలో ప్రతి ఒక్కరికి ఎలాంటి వరములు ఉన్నాయో చర్చించారు. ఈ వారం మీరు వీటిని ఏ విధంగా ఉపయోగించారు?

**ఈ వారం, మీ పరిచయ వ్యక్తితో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయండి**

- మీ సంఘంలో ఎవరిని సంప్రదించమని దేవుడు మిమ్ములను అడుగుతున్నాడని మీరు అనుకుంటున్నారని వారికి చెప్పండి.
- లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీరు ఏ విధంగా భావిస్తున్నారో చర్చించండి.
- డిగ్నిటీ లేదా లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని సిద్ధం చేయండి.

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికి, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికి ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు

అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: మీతో బంతి ఆట ఆడమని 3 లేదా 4 మంది స్నేహితులను అడగండి. విభిన్న దృశ్యాలను పరిశీలించి, వివిధ మార్గాల్లో ఆటను ఆడండి, ప్రతి ఒక్కటి అర్థం ఏమిటో మీ స్నేహితులకు వివరిస్తుంది.

**ఎంపిక 2**: లైఫ్ గ్రూప్‌లో సంభవించే విభిన్న పరిస్థితులను క్రింద చదవండి, మీరు నేర్చుకుంటున్న వాటిని తిరిగి చూడండి. మీరు పరిస్థితిని ఏ విధంగా నిర్వహించాలో ఆలోచించండి. మీ ఆలోచనలను మీ నోట్‌బుక్‌లో వ్రాయండి.

1. ఇటీవల సమావేశాలు 2 గంటలకు పైగా జరుగుతున్నాయి, ప్రజలు ఏకాగ్రత కోల్పోయి విసుగు చెందుతున్నారు. ఇద్దరు సభ్యులు తరచుగా చాలా మాట్లాడడం, సంభాషణను అంశం నుండి తప్పించడం చేస్తున్నారు, దీనికి కారణమును మీరు గమనించారు. ఇద్దరు సభ్యులతో మీరు దీనిని ఏ విధంగా పరిష్కరిస్తారు?
2. సభ్యుల్లో ఒకరు ఎల్లప్పుడూ ప్రశ్నలకు ముందుగా సమాధానమిస్తారు, వారు ఉత్సాహంగా ఉంటారు అయితే మీరు ఇతరులను కూడా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి అనుమతించాలనుకుంటున్నారు. మీరు ఏమి చేస్తారు?
3. సభ్యులలో ఒకరు 5 వారాలుగా లైఫ్ గ్రూపుకి వస్తున్నారు, అయినప్పటికీ ఆమె చాలా నిశ్శబ్దంగా ఉంది, చర్చకు సహకరించదు. సహకరించమని మీరు ఆమెను ఏ విధంగా ప్రోత్సహించగలరు?
4. సభ్యుల్లో ఒకరు తాము ప్రభువైన యేసును నమ్మడం లేదని సమావేశంలో చెప్పారు. మీరు ఏ విధంగా స్పందిస్తారు?
5. సభ్యులలో ఒకరు వారు నిజంగా కుటుంబ సంబంధంతో పోరాడుతున్నారని మీకు చెప్పారు. మీరు వారికి ఏ విధంగా సహాయం చేయవచ్చు?

# టూల్ కిట్: కాపరిగా ఉండండి



ఒకప్పుడు తన గ్రామంలో ఒక చిన్న సంఘానికి నాయకత్వం వహించే వృద్ధుడైన కాపరి ఉండేవాడు. ఈ కాపరి చాలా సంవత్సరాలు సంఘాన్ని నమ్మకంగా నడిపించాడు, అయితే ఇప్పుడు నడిపించడానికి చాలా పెద్దవాడు అయ్యాడు. అతడు త్వరలో పదవీ విరమణ చేయాలనుకున్నాడు. అతడు వెళ్ళినప్పుడు తన కుమారుడు బాధ్యతలు స్వీకరించడానికి ఏర్పాట్లు చేశాడు.

అతని కుమారుడు నగరం నుండి రావడానికి కొన్ని నెలలు గడిచాయి. ఈ వ్యక్తి తన తండ్రికి అన్ని విధాలుగా చాలా భిన్నంగా ఉన్నాడు. అతడు తన కారు, సూట్‌లో తల తిప్పుతూ గ్రామస్థులను ఉత్తేజపరిచాడు. ఈ కొత్త కాపరి అధికమొత్తంలో డబ్బు వెచ్చించి, సహాయం చేసి, తమ సంఘాన్ని నగరంలో చూసినట్లుగా తీర్చిదిద్దాలని వారు రహస్యంగా ఆశించాడు.

కుమారుని మొదటి సేవ అతని నూతన సంఘంతో విజయవంతమైంది. అతడు తన సంఘం కోసం చేసిన ప్రణాళికల గురించి వారికి చెప్పాడు. గ్రామం మధ్యలో పెద్ద కొత్త భవనం నిర్మించాలన్నారు. అతనికి విదేశాలలో గొప్ప స్నేహితులు ఉన్నారు, వారు కొత్త పరికరాలు, వనరులతో వారికి సహాయం చేస్తారు. ఈ వ్యక్తి స్పష్టంగా 'దేవుని మనిషి' అని అందరూ అనుకున్నారు.

ఒక సంవత్సరం, సంఘం పూర్తిగా భిన్నంగా ఉంది. కొత్త కాపరి కొత్త భవనం విషయంలో తన కోరికను నెరవేర్చుకొన్నాడు. తన సంఘం అభివృద్ధి చెందుతోందని అతడు భావించాడు. ప్రతి ఆదివారం, అతడు ఉత్సాహంగా ముందు నుండి నడిపించడంతో చుట్టుపక్కల ప్రజలు అతని పరిచర్య వద్దకు తరలివచ్చారు. బయటి నుండి, ప్రతిదీ పరిపూర్ణంగా అనిపించింది, ఇంకా కొన్ని పెద్ద సమస్యలు ఉన్నాయి.

యువ కాపరి తన శక్తిని ఇష్టపడ్డాడు. తన సంఘంలో ఎవరినీ నమ్మడం లేదు, ఎవరినీ ఏమీ చేయనివ్వడం లేదు. సంఘం నాయకులు, పెద్దలు అతనికి సన్నిహిత స్నేహితులు, అయితే అతడు సంఘంలో ఎవరినీ నమ్మడు. సంఘంలో ప్రతిదీ అతని మార్గంలో జరిగింది. ఏదైనా సూచించడానికి లేదా సహాయం చేయడానికి ప్రయత్నించిన వారు ఎవరైనా వారు పక్కకు తొలగించబడతారు లేదా విస్మరించబడతారు. తత్ఫలితంగా, సంఘంలో ఎవరూ ప్రభువైన యేసును లోతుగా తెలుసుకునేలా ఎదగలేదు.

యువ కాపరి తన మీదకు గమనాన్ని ఇష్టపడ్డాడు. కాలక్రమేణా అతడు చాలా అహంకారి అయ్యాడు. అతని ప్రజలు అతని వైపు చూస్తున్నప్పుడు, అతడు వారిని తక్కువగా చూస్తున్నాడు. అతడు కూడా ఒక వేషధారి అయ్యాడు. మద్యపానం, విందులలో జీవితాలను వృథా చేసుకోవద్దని తన ప్రసంగాలలో అతడు ప్రజలకు

చెపుతాడు, అయినప్పటికీ అతడు రాత్రిపూట నగరంలోని బార్‌లు, క్లబ్‌లను రహస్యంగా సందర్శిస్తాడు.

తరువాత, యువ కాపరికి నగరంలోని పెద్ద సంఘంలో ఉద్యోగం ఇవ్వబడింది. అతని ఆశయం నెరవేరింది! అదే రోజు, అతడు తన సంచులు సర్దుకుని, ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోయాడు. సేవ చేయడం కొనసాగించడానికి ప్రస్తుతం ఉన్న తన సంఘం చాలా ముఖ్యమైనదని అతడు భావించలేదు. గ్రామస్థులు అతనిని మరల చూడలేదు, అతడు అదృశ్యం కావడం చూసి చాలా బాధపడ్డారు. సంఘంలో నిజమైన కుటుంబం, బోధన లేకపోవడం వల్ల గ్రామస్థులు సంఘంగా ఉండలేరు. ఈ విషయంలో సంఘం నేటికీ పోరాడుతూ ఉంది.

నాయకత్వం ఇలా ఉండకూడదనేదానికి ఈ వృత్తాంతం ఒక నిలువెత్తు ఉదాహరణ. యువ కాపరి గర్వంగా, మూర్ఖంగా, మితిమీరిన అధికారాన్ని కలిగి ఉన్నాడు. ప్రతి ఒక్కరూ తననూ, అతని పాలననూ అనుసరించాలని అతడు కోరుకున్నాడు, మరొకటి అతనికి ముఖ్యం కాదు. అతడు అన్ని తప్పు విషయాలపై దృష్టి పెట్టాడు, తన ప్రజలను పట్టించుకోలేదు కాబట్టి అతడు బాధ్యత, విశ్వాసం పెరగడానికి వారికి సహాయం చేయలేదు.

1 పేతురు 5:2-4 నిజమైన నాయకుడు ఏ విధంగా ఉండాలో విధివిధానాలను నిర్దేశిస్తుంది.

> [2] *బలిమి చేత కాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను, మీ మధ్య నున్న దేవుని మందను పైవిచారణ చేయుచు దానిని కాయుడి.* [3] *మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువునైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి;* [4] *ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు.*

నాయకులు తమ గొర్రెల మందలను చూసుకునే గొర్రెల కాపరులుగా అభివర్ణించబడ్డారు. ప్రతిదినం వారు గొర్రెలను సరైన మార్గంలో నడిపిస్తారు. వారు గొర్రెలను మేపడానికి వీలుగా ఉన్న పచ్చిక బయళ్లకు, అవి త్రాగగలిగే నీటి వద్దకు నడిపిస్తారు, వేటాడే జంతువుల దాడి నుండి వారు గొర్రెలను కాపాడతారు. గొర్రెల కాపరులు తమ గొర్రెలను పోషించి, అవి పెరగడానికి సహాయం చేస్తారు.

నాయకుని పాత్ర గొర్రెల కాపరి పాత్రతో సమానమని వచన భాగం చూపిస్తుంది. దేవుడు మన జీవితాలను ప్రజలలో ఉంచాడు, మనం ఈ వ్యక్తులకు మార్గనిర్దేశం చేయడంలో సహాయం చేయాలి, వారిని రక్షించడంలో సహాయం చేయాలి, వారి విశ్వాసంలో ఎదగడానికి సహాయం చేయాలి. మీ గ్రామంలో ఇతరులకు సహాయం చేసే హృదయం మీకు ఉంటే, అది ఇక్కడే ప్రారంభమవుతుంది.
యోహాను 10:14లో, "*తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో ఆలాగే నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును, నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును.*" అని ప్రభువైన యేసుతాను మంచి కాపరిగా తన గురించి తాను మాట్లాడుతున్నాడు. మనం మన గ్రామాల్లో లైఫ్ గ్రూపులను నడిపిస్తున్నప్పుడు, వారిలో భాగమైన వ్యక్తులను తెలుసుకోవాలి, వారిని అర్థం చేసుకోవాలి, వారి జీవితాలపై నిజమైన శ్రద్ధ చూపడం, వారి కోసం సమయాన్ని వెచ్చించడం చెయ్యాలి.

మన ఉద్దేశాలు ముఖ్యమైనవి. నాయకత్వంలో నిజాయితీ లేని లాభాన్ని వెంబడించకూడదని, సేవ చేయడానికి ఉత్సాహంగా ఉండాలని మనం సవాలు చేయబడుతున్నాము. నాయకులుగా మనం ఎందుకు నాయకత్వం వహించాలనుకుంటున్నామో మనలను మనం ప్రశ్నించుకోవాలి. మన స్థానం నుండి మనం ఏదో ఒకవిధంగా ప్రయోజనం పొందవచ్చని భావిస్తున్నందుకా?

వ్యక్తిగత ఖర్చుతో అయినా కూడా మనం సేవ చేసే వ్యక్తుల పట్ల మనకు ఎంతో శ్రద్ధ ఉండడం, వారు ఎదగడానికి సహాయం చేయాలనుకోవడం వల్ల మనం ఆవిధంగా చేస్తున్నామా?

నాయకులుగా మన గుంపులోని వ్యక్తులపై మనం ప్రభువులముగా ఉండకూడదు. ప్రజలు తరచూ నాయకులను 'దేవుని పురుషులు', అత్యంత ముఖ్యమైన వ్యక్తులుగా చూడవచ్చు, అయితే ఈ భావన బైబిలుపరమైనది కాదు. కొరింథీయులకు రాసిన పత్రికలో, నాయకుల పాత్రను వర్ణించడానికి పౌలు గ్రీకు పదం "*హుపెరెట్స్*"ని ఉపయోగించాడు. ఇది నేరుగా 'దిగువ-రోవర్లు' (పడవను తెడ్డుతో నడుపువారు) అని అర్థాన్ని ఇస్తుంది. - వీరు పడవ అట్టడుగు భాగంలో ప్రయాణించే బానిసలు. ఇది అత్యల్ప స్థానం, అతి తక్కువ ప్రాముఖ్యమైన పాత్ర, నాయకులుగా మనం ప్రభుపైన యేసు 'అండర్-రోవర్స్' అని పిలువబడతాము.

దేవుడు మన జీవితాలలో ఉంచిన ప్రజలకు సేవ చేయడమే మన ప్రాధాన్యత అని దీని అర్థం. దేవుడు మీ ద్వారా ఏమి చేయగలడు అనే దాని గురించి మాత్రమే కాదు, అది మీ జీవితాన్ని దాటి ఇతరుల జీవితాలలోనికి వెళ్లాలి. ఈ వ్యక్తులు వారి సంబంధంలో ఎదగడానికి మనం సహాయం చేయాలి, వారి విషయంలో దేవుడు కోరుకున్న విధంగా ఉండేలా వారిని శక్తివంతులుగా చెయ్యాలి, వారిని బలపరచాలి.

అంతిమంగా గొర్రెల కాపరులముగా మనం ప్రభుపైన యేసును అనుసరించడానికి సరైన ఉదాహరణను కలిగి ఉన్నాము. ఆయన తన గొర్రెల కోసం తన ప్రాణాలను అర్పించిన మంచి కాపరి. తన మరణం గురించి మాట్లాడుతున్నప్పుడు, మనుష్యకుమారుడు సేవ చేయడానికి రాలేదు, సేవ చేయడానికి వచ్చాడని ప్రభుపైన యేసు ప్రముఖంగా చెప్పాడు (మత్తయి 20:28). మనం నడిపించే లైఫ్ గ్రూపులలో ప్రభుపైన యేసు మాదిరిగానే అదే మనస్తత్వం కలిగి ఉండాలి; ప్రేమించడం, సేవ చేయడం, ఇతరులను శక్తివంతం చేయడం.

**దాని గురించి ఆలోచించండి**

మీ సమాధానాలను మీ నోట్‌బుక్‌లో రాయాలని జ్ఞాపకం ఉంచుకోండి

- లైఫ్ గ్రూపుని ప్రారంభించి, దానిని నడిపించాలని తలంచడంలో మీ కారణాలు ఏమిటి? ఈ కారణాలు దేవుని చేత నడపబడుతున్నాయా లేక స్వీయ ఇష్టప్రకారమా?
- మీ లైఫ్ గ్రూపులో మీరు ఇష్టపూర్వకంగా ఉన్న సేవకులా? మీరు సేవ చేయడానికి నడిపిస్తున్నారా లేదా సేవచేయించుకోడానికి నడిపిస్తున్నారా?
- మీ లైఫ్ గ్రూపులోని వ్యక్తులను దేవుడు ఏమిచేయమని పిలుస్తున్నాడు? ఇతరులకు కూడా సేవచేయడానికి సిద్ధంగా ఉండేలా మీరు ఈ వ్యక్తులకు ఏ విధంగా సహాయం చేయవచ్చు?

# 7



# ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ పంచుకోవడం

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి.

*మత్తయి 28:20*

**లక్ష్యం**

సువార్త అద్భుతమైన వార్త, ఈ వార్తను ఇతరులతో పంచుకోవడానికి దేవుడు మనలను పిలిచాడు, తద్వారా వారు నూతన జీవితాన్ని అనుభవించగలరు! ప్రభువైన యేసు ప్రేమ, ఆయన సందేశాన్ని ఇతరులతో పంచుకోవడానికి ఈ పాఠం మీకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు**:

- క్రైస్తవులు ఇతరులతో సువార్తను ఎందుకు పంచుకుంటారు అని అర్థమవుతుంది.
- మీ స్వంత వృత్తాంతాన్ని ఏ విధంగా పంచుకోవాలో తెలుసుకుంటారు.
- వ్యక్తులతో స్నేహం చేయడం, వారిని ప్రేమించడం, వారు తమ కోసం జీవితాన్ని కనుగొనడానికి వారిని సంఘంలోనికి ఆహ్వానించడం ఎంత ముఖ్యమో అర్థమవుతుంది.

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికీ, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్మలను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- లైఫ్ గ్రూపును ఆచరణాత్మకంగా నడిపించడం గురించి గతపాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు గతవారం లైఫ్ గ్రూపుగా కలుసుకున్నారా**?** ఏది బాగా జరిగింది**?** తదుపరిసారి మీరు భిన్నంగా ఏమి చేస్తారు?
- మీరు నేర్చుకున్నవాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**కార్యాచరణ**: **ఒకరికి సువార్త ఎందుకు చెప్పాలి?**

పాఠం 3, సువార్త అంటే ఏమిటి. మనం ఇతరులతో సువార్తను పంచుకోవాలని మీరు భావించే అన్ని కారణాలను మీ నోట్‌బుక్‌లో వ్రాయండి.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతి వ్యక్తి వారి సమాధానాలను వ్రాసుకునేలా చేయండి, ఆపై ప్రతి ఒక్కరూ వారి సమాధానాలను ఒకరితో ఒకరు పంచుకోగలరు, తద్వారా సభ్యులు అందరి సమాధానాలను వినగలరు.

కొంతమంది వ్యక్తులు ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి కష్టపడవచ్చు, వారికి మరింత సమయం లేదా సహాయం అవసరం అవుతుంది.

**బోధన: మనం సువార్తను ఎందుకు పంచుకుంటాము?**

మనం చెయ్యడానికి మనకు చాలా ప్రాముఖ్యమైన పని ఉంది, ప్రపంచంలోనే గొప్ప ఉద్యోగం! ప్రభువైన యేసు శిష్యులను తయారు చెయ్యడం, వారికి బాప్తిస్మం ఇవ్వడం, ఆయనకు లోబడేలా వారికి సహాయం చేయడం. దీనిని చేయడం అంత సులభమైన పని కాకపోవచ్చును. అయితే ఇది చాలా సరళమైనది, ప్రభువైన యేసు

అడుగడుగునా మనతో ఉంటానని వాగ్దానం చేశాడు. మనం ఇక్కడ భూమిపై దేవుని రాయబారులం, మనం ఎక్కడ ఉన్నా ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తాము.

ప్రతి క్రైస్తవుడు సువార్తను పంచుకోవడానికీ, ప్రభువైన యేసును శిష్యులను చేయడానికి కట్టుబడి ఉన్నట్టుగా ఊహించండి. అది ఎంత వ్యత్యాసాన్ని కలిగిస్తుందో! మీ గ్రామం దేవుణ్ణి యెరిగియుండి, ఆయనను అనుసరిస్తూ, ఇతరులను ప్రేమించి, ఇతరులకు సహాయం చేయడానికి వారి వరములను ఉపయోగిస్తూ, సమాధానం, ఆనందాన్ని కలిగి ఉంటూ, ప్రతి ఒక్కరి క్షేమం కోసం పనిచేసే వ్యక్తులతో నిండి ఉన్నట్లయితే - మీ గ్రామం చాలా భిన్నమైన ప్రదేశంగా ఉంటుందని ఊహించవచ్చు!

ప్రభువైన యేసు పాత నిబంధన నుండి యెషయా ప్రవచన మాటలను చెప్పాడు. వాటిని నెరవేర్చడానికి తాను వచ్చానని చెప్పాడు:

> *18 ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలో*
> *నున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని*
> *19 విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు అని*
> *వ్రాయబడిన చోటు ఆయనకు దొరకెను.*


*లూకా 4:18-19*

ప్రభువైన యేసు సందేశం పేదలకు శుభవార్త, ఇది స్వేచ్ఛనూ, స్వస్థతనూ తీసుకొని వస్తుంది! ప్రభువైన యేసు పేదలను ఒకచోట చేరుస్తాడు, కలిసి నిలబడటానికి వారిని సమకూరుస్తాడు. మనం ప్రభువైన యేసును ఇతరులతో పంచుకున్నప్పుడు, ప్రజలు ప్రభువైన యేసును కలుసుకోవడం, వారి జీవితాలు రూపాంతరం చెందడం వల్ల ఈ విషయాలు సాధ్యమవుతాయి. ప్రభువైన యేసు ప్రేమ, ఆయన సందేశం మొత్తం సంఘాలను మారుస్తుంది అంటే ఎక్కువ మంది ప్రజలు ఆయనను అనుభవించగలరు.

ఈ పాఠంలో మనం ప్రభువైన యేసు ప్రేమ, సందేశం రెండింటినీ పంచుకోవడానికి కొన్ని మార్గాలను చూడబోతున్నాం.

ప్రభువైన యేసు సందేశాన్ని మన మాటలతో పంచుకోవడం చాలా ముఖ్యం ఎందుకంటే బైబిలు 'వినడం వల్ల విశ్వాసం కలుగుతుంది' (రోమా 10:17) అని చెపుతుంది.

ప్రభువైన యేసు ప్రేమను ఇతరులకు చూపించడం కూడా చాలా ముఖ్యం, ఎందుకంటే బైబిలు ఆ విధంగా చెపుతుంది, '*మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును*' *(1 కొరింథీయులకు 13:1).*




**కార్యాచరణ: మనం ఎవరితో సువార్తను పంచుకుంటాము?**

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ప్రతి వ్యక్తి ఈ కార్యకలాపాన్ని పూర్తి చేసేలా చూడండి. ఆపై వారికి సమీపంలో ఉన్న వ్యక్తితో పంచుకోనివ్వండి. జంటలుగా వారు వ్రాసిన వ్యక్తుల కోసం ప్రార్థన చేయవచ్చు.

మీ నోట్‌బుక్‌లో కొత్త పేజీని ప్రారంభించండి.


**మధ్యలో ఒక వృత్తం గీసి అందులో మీ పేరు రాయండి.**




ప్రభువైన యేసు మనకొరకు ప్రార్థించినప్పుడు, ఆయన మన కొరకు ప్రార్థించడమే కాకుండా, మనము ఇతరులతో పంచుకుంటున్నందున ఆ సందేశాన్ని విశ్వసించే ప్రజల కొరకు ప్రార్థించాడు.

> *వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచువారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను.*
>
> *యోహాను17:20*

కాబట్టి ఇప్పుడు దేవునికి దూరంగా ఉన్నవాడెవరో మీకు తెలుసిన వారి గురించి ఆలోచించండి. బహుశా అది ఒక స్నేహితుడు, లేదా కుటుంబ సభ్యుడు లేదా మీరు పని చేసే వ్యక్తి కావచ్చు. మొదటిదాని చుట్టూ కొన్ని వృత్తాలను గీయండి. ఈ వృత్తాలలో వారి పేర్లను వ్రాయండి. ఇది కొంచెం ఇలా ఉండాలి:





ఇప్పుడు మీరు వ్రాసిన వ్యక్తుల గురించి, వారు ఎవరితో సంబంధ పడ్డారో ఆలోచించండి. వారికి భార్య/భర్త ఉన్నారా? వారికి పిల్లలు ఉన్నారా? వారికి కుటుంబం ఉందా? వారికి స్నేహితులు ఉన్నారా? వారు ఇతర వ్యక్తులతో పని చేస్తారా?

మీ రేఖాచిత్రంలో ప్రతి వ్యక్తులకు సంబంధపరచబడిన కొన్ని వృత్తాంతాలను గీయండి. వారు ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ పంచుకోగల వ్యక్తుల పేర్లను వ్రాయండి. ఇది తరువాతి పేజీలోని రేఖాచిత్రం వలె కనిపించాలి.

మీరు మీ స్నేహాల చిత్రాన్ని గీసేటప్పుడు మనం ప్రభువైన యేసు సందేశాన్ని ఇతరులతో పంచుకుంటే, వారు ఇతరులతో పంచుకోవాలని కూడా వారికి బోధిస్తే మనం కలిగి ఉండే పెద్ద ప్రభావాన్ని మీరు చూడవచ్చు. ప్రభువైన యేసు సందేశం, సువార్త ఇతరులకు చెప్పడం మనకు చాలా ముఖ్యం, అయితే వారు ఇతరులకు సువార్తను పంచుకోవడానికి నేర్పించడం కూడా ముఖ్యం.

ఈ రేఖాచిత్రం మీ గ్రామంలో మీకు తెలిసిన వ్యక్తుల పక్షి వీక్షణ వంటిది. ప్రతిరోజు ప్రజల కోసం ప్రార్థించడానికి కట్టుబడి ఉండండి. వారు సువార్తను వినడానికి సిద్ధంగా ఉండాలని ప్రార్థించండి. దేవుడు మిమ్ములను ధైర్యంగా మారుస్తాడు. వారితో ప్రేమ, ఆచరణాత్మక సహాయం, ప్రభువైన యేసు సందేశాన్ని పంచుకోవడానికి మీకు అవకాశాలను ఇస్తాడు.




**కార్యాచరణ: మీ వృత్తాంతం శక్తివంతమైనది**

మీరు ప్రభుపైన యేసుపై మీ విశ్వాసాన్ని ఉంచిన మీ స్వంత వృత్తాంతమును చెప్పడం చాలా శక్తివంతమైనది. ఇతరులు మీ అనుభవాలతో సంబంధం కలిగి ఉంటారు, ప్రభుపైన యేసు మీ జీవితంలో చేసిన మార్పుకు నిజ జీవిత ఉదాహరణను వింటారు.

ప్రజలు ప్రభుపైన యేసును కలుసుకోవడం, ఆయనపై విశ్వాసం ఉంచడం, వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవడం వంటి వృత్తాంతాలు బైబిలులో ఉన్నాయి. ఒక స్త్రీ ఒక బావి వద్ద ప్రభుపైన యేసును కలుసుకుంది, ఆమె తనను తీర్పు తీర్చే ఇతర స్త్రీలను నివారించడానికి పగటిపూట బావి వద్దకు వెళ్తుంది. ప్రభుపైన యేసు ఆమెను ప్రేమతో చూసాడు, ఆమె జీవితం గురించి మరెవరికీ తెలియని విషయాలు చెప్పాడు. ఆయన ఆమెకు తనను తాను రక్షకునిగా వెల్లడిపరచుకొన్నాడు. ఆమె విశ్వసించింది. ఈ శుభవార్తతో ఆమె ఎంతగానో సంతోషించి, తిరిగి పట్టణానికి వెళ్లి, తనకు తెలిసిన ప్రతి ఒక్కరికీ చెప్పింది, వారు కూడా విశ్వసించారు. మీరు

దీనిని యోహాను 4:1-26, 39-42లో చదవగలరు.

> *నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి.*
>
> *యోహాను 4:39*

ప్రతి ఒక్కరి వృత్తాంతం చాలా భిన్నంగా ఉంటుంది - కొందరు వ్యక్తులు ప్రభువైన యేసును కలుసుకున్నట్లుగా వారి జీవితాలను అద్భుతంగా మార్చిన వృత్తాంతాలను కలిగి ఉంటారు, మరికొందరు తమ జీవితమంతా ప్రభువైన యేసును యెరిగియుంటారు.

మీ వృత్తాంతాన్ని మూడు భాగాలుగా పంచుకోవడానికి ఈ సులభమైన మార్గాన్ని ఉపయోగించడం సహాయకరంగా ఉండవచ్చు. లేదా మీరు ఎల్లప్పుడూ ప్రభువైన యేసును ఏ విధంగా తెలుసుకున్నారు, దాని ప్రభావం ఎలాంటిది అనే మీ వృత్తాంతాన్ని మీరు పంచుకోవచ్చు.

- **ప్రభువైన యేసు ముందు:** మీరు ప్రభువైన యేసును కలవడానికి ముందు మీ జీవితం ఏ విధంగా ఉండేది? బహుశా మీరు ఆందోళనగా ఉండవచ్చు, నియంత్రించడం లేదా తప్పు అని మీకు తెలిసిన పని చేయడం. మీరు మంచి జీవితాన్ని గడుపుతున్నారని మీరు భావించి ఉండవచ్చు, అయితే మీరు పూర్తి స్థాయిలో లేరని లేదా నశించిపోయారని భావించారు.
- **ప్రభువైన యేసును కలవడం:** మీరు ప్రభువైన యేసును ఏ విధంగా కలుసుకున్నారు**?** ఏం జరిగింది? బహుశా ఎవరైనా మీకు సువార్త చెప్పి ఉండవచ్చు లేదా మీరు సంఘానికి వెళ్లి ప్రభువైన యేసును వెంబడించాలని నిర్ణయించుకున్నారు. అది ఏ విధంగా ఉండేది?
- **ప్రభువైన యేసును కలుసుకొన్న తరువాత:** ఇప్పుడు మీరు ప్రభువైన యేసును కలుసుకున్న మీ జీవితం ఏ విధంగా ఉంది? బహుశా మీరు ఇప్పుడు ఆనందంగానూ, శాంతియుతంగానూ ఉండవచ్చు, మీరు ప్రేమించబడ్డారనీ, క్షమించబడ్డారనీ, మీ జీవితంలో మీకు ఉద్దేశ్యం ఉందని మీకు తెలుసు. ప్రభువైన యేసు వల్ల మీ జీవితంలో ఎలాంటి మార్పు వచ్చింది?

మీ నోట్‌బుక్‌లో, పై ప్రశ్నలకు సమాధానాలు రాయండి, ఆపై మీ వృత్తాంతాన్ని ఇతరులతో పంచుకోవడానికి మీరు జ్ఞాపకం ఉంచుకోవలసిన అంశాలు ఉన్నాయి.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**
గుంపును జంటలుగా చేసి వారు ఒకరితో ఒకరు తమ వృత్తాంతాన్ని పంచుకోవడం సాధన చేయండి.




*"నా వృత్తాంతమును ప్రజలతో పంచుకోవడానికి నేను ఎప్పుడూ భయపడుతున్నాను ఎందుకంటే ఇది ఇబ్బందికరంగా ఉందని నేను భావించాను. ప్రజలు నన్ను చూసి నవ్వడం నాకు ఇష్టం లేదు. నేను*

*దానిని కొన్ని సార్లు పంచుకొన్నాను. ఒక వ్యక్తి మా లైఫ్ గ్రూప్‌లో చేరి, ప్రభువైన యేసు కోసం జీవించాలని నిర్ణయించుకున్నాడు! నేను చాలా ప్రోత్సహించబడ్డాను, నా వృత్తాంతమును అందరికీ చెప్పాలని నేను కోరుకున్నాను, కొన్ని సార్లు ప్రజలు నన్ను చూసి నవ్వుతారు, అయితే నేను ప్రభువైన యేసు కోసం ఇలా చేస్తున్నాను కాబట్టి అది మంచిది. కొంతమంది నా వృత్తాంతమును వింటారు. ప్రభువైన యేసు గురించి తెలుసుకోవాలని కోరుకుంటారు, ఇది అద్భుతమైనది!"- **అసిసి***

**బోధన: ఒకరికి చెప్పండి**
మీరు ఈ వారం మీ వృత్తాంతాన్ని ఎవరితో పంచుకోవచ్చు?

సువార్తను వివరించడానికి సహాయపడే ***4 అంశముల*** గురించి తెలుసుకున్నట్లు మీకు జ్ఞాపకం ఉందా?. ఇక్కడ అంశాలు ఉన్నాయి –వాటి అర్థం ఏమిటో మీరు జ్ఞాపకం ఉంచుకోగలరా?



మీరు వాటన్నింటినీ జ్ఞాపకం ఉంచుకొనక పోయినట్లయితే, ***పాఠం 3: సువార్త అంటే ఏమిటి?*** తిరిగి చూడడానికి సమయం తీసుకోండి?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

జంటలుగా ***4 అంశములను*** ఒకరితో చెప్పడం, అభ్యాసం చేయడానికి గుంపును సిద్ధపరచండి.

మీ స్వంత వృత్తాంతం, **4 అంశములు** మీరు ప్రభువైన యేసు సందేశాన్ని వ్యక్తులతో పంచుకునేటప్పుడు ఉపయోగించే రెండు శక్తివంతమైన సాధనాలు. ఈ వారం మీరు మీ వృత్తాంతాన్ని, **4 అంశములను** ఎవరితో పంచుకోవచ్చు?

పాఠం 3లో, క్షమించబడడం కంటే సువార్త చాలా అధికం అని కూడా తెలుసుకున్నాము. ఇది ప్రతి ఒక్కరి కోసం ఉంది. ఇది పూర్తి గ్రామం లేదా సంఘంలో గొప్ప మార్పును కలిగిస్తుంది. ఒకసారి మనం దేవుని ప్రేమనూ, క్షమాపణనూ అంగీకరించాలని నిర్ణయించుకున్నప్పుడు మనం దేవునితో సమాధానపరచబడ్డాము. మనము వెళ్లి మన గ్రామంలో విషయాలను సరిదిద్దవచ్చు. మనం ఆయన ప్రేమను పంచుకోవచ్చు.

సువార్త శుభవార్త. ఇది నిరీక్షణ, క్షమాపణ, ప్రేమ, జీవం గురించి చెపుతుంది. సువార్త సందేశాన్ని అర్థం చేసుకోవడానికి, సంఘాలు దేవుని సత్యాన్ని నిర్వచించడానికీ, అంగీకరించడానికీ సమావేశాలను నిర్వహిస్తాయి. వారు ప్రభువైన యేసు గురించి మనం కలిగి ఉన్న ప్రధాన విశ్వాసాలైన 'ప్రమాణాలను' సిద్ధపరచారు. ప్రతి పంక్తి ఒక ముఖ్యమైన సత్యం, ఇది మనలనూ, మన సమాజాన్నీ మార్చే శక్తిని కలిగి ఉంటుంది. అపొస్తలుల విశ్వాస

ప్రమాణం విశ్వాసం ప్రారంభ ప్రకటనలలో ఒకటి. అపొస్తలులందరూ చనిపోయిన 150 సంవత్సరాల తరువాత ఇది వ్రాయబడింది. క్రైస్తవులు విశ్వసిస్తున్న దానిని అది మనకు జ్ఞాపకంచేస్తుంది కాబట్టి ఇది నేటికీ మనకు సహాయకరంగా ఉంది.

**అపొస్తలుల విశ్వాస ప్రమాణం**

> ***ఆకాశమును భూమిని సృష్టించిన, సర్వశక్తిగల తండ్రి ఆయిన దేవునిలో మరియు తన అద్వితీయ కుమారుడు, మన ప్రభువైన, యేసు క్రీస్తులో నేను విశ్వసించుచున్నాను.***

వందలాది దేవుళ్ళు లేదా పూర్వీకులు కాదు, దేవుడు ఒక్కడే అని ఇది మనకు జ్ఞాపకంచేస్తుంది. అయన సమస్తానికీ సృష్టికర్త.

> ***ఆయన, యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా జన్మించి, కన్య మరియకు పుట్టెను,***

ప్రభువైన యేసు సంపూర్ణంగా పూర్తిగా దేవుడు, ఆయన దేవుని కుమారుడు, మనలను క్షమించే శక్తి గలవాడు, ప్రభువైన యేసు సంపూర్ణంగా దేవుడు, అని ఇది మనకు జ్ఞాపకంచేస్తుంది.

> ***పొంతి పిలాతు కింద శ్రమపడెను;***
> ***సిలువవేయబడి, మరణించి, సమాధి చేయబడెను.***
> ***మూడవ రోజు మృతులలో నుండి ఆయన లేచెను***
> ***ఆయన పరలోకానికి ఆరోహణుడై, దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను***
> ***అక్కడ నుండి సజీవులకును, మృతులకును***
> ***తీర్పు తీర్చుటకు ఆయన వచ్చును.***

దేవుడు తన ప్రజలను రక్షించడానికి ఒక ప్రణాళికను కలిగి ఉన్నాడు, మన పాపానికి వెల చెల్లించడానికి ప్రభువైన యేసు మరణించాడు. ఆయన తిరిగి సజీవుడై మరణాన్ని జయించాడు అని ఇది మనకు జ్ఞాపకం చేస్తుంది

> ***పరిశుద్ధాత్మలో నేను విశ్వసించుచున్నాను,***

త్రిత్వములో పరిశుద్ధాత్మ మూడవ 'వ్యక్తి' అని ఇది జ్ఞాపకం చేస్తుంది, తండ్రి నుండి ప్రభువైన యేసు ద్వారా ఇవ్వబడ్డాడు, ఎల్లప్పుడూ మనతో ఉంటాడు.

> ***పరిశుద్ధుల సమాజమైన,***
> ***పరిశుద్ధమైన సార్వత్రిక సంఘములో***
> ***నేను విశ్వసించుచున్నాను***
> ***పాప క్షమాపణలో,***

*శరీరం యొక్క పునరుత్థానంలో,*
*నిత్యజీవితంలో నేను విశ్వసించుచున్నాను.*
*ఆమేన్*[9]

ప్రభువైన యేసును విశ్వసించే వారందరికీ, అన్ని సమయాలలో, వెల చెల్లించబడింది కాబట్టి దేవుడు మన మధ్య తన గృహాన్ని సిద్ధపరుస్తాడు, మనం ఆయన ప్రజలుగా ఉండగలము అని ఇది మనకు జ్ఞాపకంచేస్తుంది.

**ప్రశ్నలు: అపొస్తలుల విశ్వాస ప్రమాణం**

- మీ గ్రామానికి నిరీక్షణను తీసుకొనివచ్చే ఈ విశ్వాసం నుండి మూడు వాక్యాలను వ్రాయండి. ఎందుకు? ఉదాహరణకు, ఆయన 'పొంతి పిలాతు కింద శ్రమపడెను' వాక్యముమనకు నిరీక్షణని ఇస్తుంది, ఎందుకంటే ప్రభువైన యేసుకు శ్రమలు ఏ విధంగా ఉంటాయో తెలుసు, నా గ్రామంలో అనేకమంది మనుష్యులు శ్రమపడుతున్నారు, వారితో నేను దీనిని పంచుకోగలను.
- దేవునికి తమ జీవితాన్ని ఇవ్వని వ్యక్తి గురించి ఆలోచించండి. ఏ వాక్యం వారికి శుభవార్త అవుతుంది? ఇది వారికి ఎందుకు శుభవార్త అవుతుంది?
- తమ విశ్వాసంలో పోరాడుతున్న వారి గురించి ఆలోచించండి. ఏ వాక్యం వారికి శుభవార్త అవుతుంది? ఇది వారికి ఎందుకు శుభవార్త అవుతుంది?

**బోధన: స్నేహితులుగా ఉండండి**

ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ పంచుకోవడమంటే ప్రజలతో ప్రేమపూర్వక స్నేహాన్ని ఏర్పరచుకోవడమే! మనం ఇతరులతో సువార్తను పంచుకున్నప్పుడు, ఆ వ్యక్తిని లక్ష్యంగా లేదా పాపిగా చూడకూడదు, అయితే స్నేహితునిగా చూడాలి. మనం శత్రువులముగా కాకుండా తన స్నేహితులుగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు. కాబట్టి మనం ఇతరులతో కూడా స్నేహంగా ఉండాలని కోరుకోవాలి. స్నేహం అంటే మీ జీవితాన్ని ఒకరితో పంచుకోవడం, వారితో సమయం గడపడం, వారిని బాగా ప్రేమించడం, వారికి నిబద్ధత కలిగి ఉండటం అని అర్థం. ప్రజలను తెలుసుకోవడం, వారినీ, వారి జీవితాలనూ అర్థం చేసుకోవడం, ప్రశ్నలు అడగడం, వారిని ప్రేమించడం, సువార్తను అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడటానికి మనం సమయాన్ని వెచ్చించాలి. బహుశా మీరు వారితో మీ వృత్తాంతమును పంచుకున్నారు. వారితో సువార్తను పంచుకున్నారు, అయితే వారు ఇప్పటికీ విశ్వసించలేదు. అది సరే. మనం చూడలేనప్పుడు కూడా దేవుడు కార్యాన్ని జరిగిస్తున్నాడని మనం నమ్ముతాము. ఆ వ్యక్తి కోసం ప్రార్థిస్తూ ఉండండి, వారి స్నేహితునిగా ఉండండి. వారిపై ప్రేమను చూపండి.

ప్రజలు ప్రభువైన యేసు సందేశాన్ని వెంటనే అంగీకరించలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఉదాహరణకు, ఎవరైనా తమ తండ్రితో దుర్వినియోగ సంబంధాన్ని కలిగి ఉండవచ్చు. వారు తమ తండ్రిగా

[9]అపొస్తలుల విశ్వాస ప్రమాణం సంఘం యొక్క ప్రారంభ శతాబ్దాలలో అభివృద్ధి చేయబడింది. మేము ఈ క్రింది వెబ్‌సైట్ నుండి పాఠాన్ని కాపీ చేసాము: ది చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్, వాట్ వి బిలీవ్, యాక్సెస్ చేయబడినది 6 అక్టోబర్ 2020. ఇక్కడ లభిస్తుంది: https://www.churchofengland.org/our-faith/what-we-believe/apostles-creed.

దేవునితో సంబంధం కలిగి ఉండటం చాలా కష్టం. లేదా ఎవరైనా తమ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులచే ప్రేమించబడలేదని భావించి ఉండవచ్చు, కాబట్టి వారు దేవుని నుండి ప్రేమను అంగీకరించడం కష్టం. ఈ వ్యక్తుల కోసం వారు తమ బాధతో దేవుని వద్దకు వచ్చి దేవునికి సమర్పించుకోడానికి సమయం పడుతుంది. ఒకసారి వారు అర్పించుకొన్న తరువాత దేవుడు వారి బాధను స్వస్థపరుస్తాడు. వారికి అద్భుతమైన ప్రేమను చూపుతాడు.

థెస్సలొనీకయుల పత్రికలో, వారు సువార్తను పంచుకోవడమే కాకుండా, ప్రజలను ప్రేమించి వారితో వారి జీవితాలను పంచుకున్నారని పౌలు వ్రాశాడు.

> *7 అయితే స్తన్యమిచ్చుతల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి. 8 మీరు మాకు బహు ప్రియులై యుంటిరి గనుక మీ యందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రముగాక మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్ధపడియుంటిమి.*
>
> *1 థెస్సలొనీకయులు 2:7-8*

**ప్రశ్నలు: స్నేహితులుగా ఉండండి**

మీ స్నేహం చిత్రాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే తదుపరి కొన్ని ప్రశ్నలకు మీకు సహాయపడవచ్చు.

- మీరు ఇప్పుడు ఎవరితో స్నేహితులుగా ఉన్నారు?
- ఒక తల్లి తన బిడ్డపట్ల శ్రద్ధవహిస్తున్నట్లుగా మీరు వారి పట్ల ఏ విధంగా శ్రద్ధ వహించగలరు, వారితో మీ జీవితాన్ని వారి స్నేహితునిగా పంచుకోవడం ద్వారా ప్రభువైన యేసును వారితో ఏ విధంగా పంచుకుంటున్నారు?

*"సువార్త సంఘంలోని వ్యక్తుల కోసమేనని నేను ఎప్పుడూ అనుకునేవాడిని, సంఘానికి వెళ్లని వ్యక్తులతో నేను ప్రభువైన యేసు గురించి ఎప్పుడూ పంచుకోలేదు. సువార్త పాఠం చేసిన తరువాత, ప్రభువైన యేసు గురించి మనం ఇతరులకు చెప్పవలసిన అవసరం ఉందని నేను గ్రహించాను ఎందుకంటే ఆయన స్వేచ్ఛనూ, స్వస్థతనూ తీసుకొని వస్తాడు. జీవితాలను, గ్రామాలను మారుస్తాడు! నా పొరుగువారికి స్నేహితునిగా ఉండడం ద్వారా ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ వారితో పంచుకోవాలని నేను నిర్ణయించుకున్నాను. నేను వారిని భోజనానికి పిలుస్తాను, వారి జీవితాల గురించి అడిగి తెలుసుకుంటాను, వారి పిల్లలను చూసుకుంటాను. వ్యవసాయంలో వారికి సహాయం చేస్తాను. మేము ఎంత ఎక్కువ స్నేహితులుగా ఉన్న సమయంలో వారు నన్ను ప్రభువైన యేసు గురించి ఎక్కువ ప్రశ్నలు అడిగారు. నేను వారికి '4 అంశములు' చెప్పగలిగాను, వారు మరింత తెలుసుకోవాలనుకున్నారు!"–* ***ఆగ్నెస్***

**బోధన: ప్రేమగా ఉండండి**

మనం ఇతరులను ప్రేమించడానికి ఏకైక కారణం, దేవుడు మనలను మొదట ప్రేమించడమే.

*ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము.*

*1 యోహాను 4:19*

ఇతరులను ఏ విధంగా ప్రేమించాలో మనం దేవునిని మాదిరిగా ఉదాహరణగా చూస్తాము. దేవుడు మనలను అత్యధికంగానూ, త్యాగపూరితంగానూ, ఉదారంగానూ ప్రేమిస్తున్నాడు. ఆ విధంగా మనం ఇతరులను ప్రేమించాలని ఆయన మనలను పిలుస్తున్నాడు. మనం ఇతరులకు ప్రేమను చూపినప్పుడు, మనం వారికి దేవుని ప్రేమను చూపుతాము.

**ప్రశ్నలు: ప్రేమగా ఉండండి**

- ఈ వారం మీరు ఎవరికి ప్రేమ చూపగలరు?
- మీరు ఎవరిని ప్రేమించడం కష్టంగా భావిస్తారు, ఈ వారం మీరు వారికి ప్రేమను ఏ విధంగా చూపగలరు?

**బోధన: సమాజంగా ఉండండి**

ఇతరులను ప్రేమించడంలో ఒక భాగం వారిని మన సమాజములోనికి ఆహ్వానించడం. మనం వారిని లైఫ్ గ్రూపుకి ఆహ్వానించే ముందు వారు ప్రభువైన యేసును అంగీకరించే వరకు మనం వేచి ఉండాల్సిన అవసరం లేదు. తరచుగా సమాజం అనేది ప్రజలు ప్రభువైన యేసును తెలుసుకునే మార్గం. ప్రభువైన యేసులోని నూతన జీవితాన్ని ప్రజలకు తెలియపరచడం, మన సమాజంలో ఉన్న నూతన జీవితాన్ని వారికి చూపించడం మన కర్తవ్యం.

ఈ పాఠం ప్రారంభంలో, మీ గ్రామంలోని ప్రతి క్రైస్తవుడు సువార్తను పంచుకుంటున్నాడని, ప్రజలు దేవుని కోసం జీవించాలని నిర్ణయించుకుంటున్నారని ఊహించుకోమని మేము మిమ్ములను అడిగాము. మీ గ్రామం మొత్తం దేవుని కోసం జీవిస్తుందా అని ఆలోచించండి. అంటే అనేక మంది! మీరు సువార్తను పంచుకోడానికి మీరే ఏకైక వ్యక్తి కాలేరు, అయితే ప్రతి క్రైస్తవుడు వారి వృత్తాంతమును పంచుకోవచ్చు, సువార్తను పంచుకోవచ్చు, ఇతరులతో స్నేహం చేయవచ్చు, వారికి ప్రేమను చూపవచ్చు, వారిని లైఫ్ గ్రూపుకి ఆహ్వానించవచ్చు.

**ప్రశ్నలు: సమాజంగా ఉండండి**

- ఇంకా విశ్వసించని వారు ఎవరిని మీ లైఫ్ గ్రూపుకి ఆహ్వానించగలరు?
- ప్రభువైన యేసులో మీ నూతన జీవితాన్ని వారికి చూపించడంలో భాగంగా మీరు వారిని ఏ విధంగా స్వాగతించగలరు, సౌలభ్యం ఉండేలా చేయవచ్చు?
- ప్రభువైన యేసు సందేశం, ప్రేమ రెండింటినీ పంచుకోవడానికి మీరు ఇతరులకు ఏ విధంగా సహాయం చేయవచ్చు? మీరు ఇప్పటి వరకు నేర్చుకున్న సాధనాలు, పాఠాల గురించి ఆలోచించండి – మీరు వాటిని ఇతరులకు ఏ విధంగా బోధించవచ్చు, వారిచుట్టూ ఉన్న వ్యక్తులకు చేరువయ్యేలా వారిని ఏ విధంగా ప్రోత్సహించవచ్చు?

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

పెటాక్ నుండి కంఫర్ట్* ఆమె లైఫ్ గ్రూప్‌తో కలిసి ఒక బైబిలు సదస్సుకు వెళ్లింది. ఒక రాత్రి బైబిలు క్విజ్ ఉంది. ఆమె లైఫ్ గ్రూపు చాలా బాగా జవాబులు చెప్పింది. ప్రజలు వారి సమాధానాలపై చాలా ఆసక్తి చూపారు. వారు ఎక్కువ ప్రశ్నలకు సమాధానమిచ్చినప్పుడు, వారు ఎక్కువగా గమనించబడ్డారు. త్వరలోనే వారి రహస్యం ఏమిటో ప్రజలు అడగడం ప్రారంభించారు. ఇది వారికి ప్రభువైన యేసు గురించి, వారి లైఫ్ గ్రూపు గురించి మాట్లాడే అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చింది. ప్రతివారం గ్రామాల్లో సమావేశమై దేవుని వాక్యం గురించి మరింత తెలుసుకోవాలని ప్రజలను ఆహ్వానిస్తున్నామని వారు వివరించారు. కొంతమంది వ్యక్తులు ఆహ్వానాన్ని స్వీకరించారు, కొన్ని వారాల పాటు లైఫ్ గ్రూపుని సందర్శించారు. వారు బయటకు వెళ్లి, వారి స్వంత గ్రామానికి తిరిగి వెళ్లి, అక్కడ వారి స్వంత లైఫ్ గ్రూపులను ప్రారంభించడానికి ప్రోత్సహించబడ్డారు.

లైఫ్ గ్రూపులు వ్యక్తుల జీవితాలలో కలుగ జేసిన మార్పు చాలా ఉన్నతమైనదని కంఫర్ట్ చెప్పారు. క్రమం తప్పకుండా మద్యపానం, ధూమపానం చేసే వ్యక్తులు గుంపుకు హాజరైన తరువాత వాటిని నిలిపి వేస్తారు. లైఫ్ గ్రూపు వంటి ప్రేమగల సమాజంలో కలిసి ప్రభువైన యేసును అనుసరించడం వ్యక్తిగత వ్యక్తులపై ఎంత వ్యత్యాసం ఉందో చూడడం ఆశ్చర్యంగా ఉంది.

**గోప్యత కోసం పేరు మార్చబడింది*

**ప్రార్థించండి**

ఈ వారం మీ స్నేహాల చిత్రంలో ఉన్న వారందరి కోసం ప్రార్థించండి, వారితో సువార్త సందేశం, సత్యం, ప్రేమను పంచుకోవడానికి మీకు అవకాశాలు ఉండాలని ప్రార్థించండి. వారు దేవుని కోసం జీవించాలని నిర్ణయించుకుంటారు, ఆపై వారికి తెలిసిన వ్యక్తులతో ప్రభువైన యేసును పంచుకుంటారు.

**ఈ వారం చేయడానికి**

ఈ వారం మీ వృత్తాంతమును ఉపయోగించి ప్రభువైన యేసు సందేశాన్నీ, మీరు ప్రభువైన యేసు గురించి ఎన్నడూ మాట్లాడని ***4 అంశములను*** స్నేహితునితో పంచుకోండి. మీరు ప్రారంభించిన లైఫ్ గ్రూపు గురించి వారికి చెప్పండి, మీతో చేరమని వారిని ఆహ్వానించండి.

ఈ వారం ఎవరికైనా ప్రభువైన యేసు ప్రేమను చూపించండి. మీరు ప్రత్యేకంగా ఒకరిని ఏ విధంగా ప్రేమించగలరో ఆలోచించండి - వారికి ఏమి కావాలి? బహుశా మీరు వారికి భోజనం వండి పెట్టవచ్చు లేదా వారి కోసం ఏదైనా సరిదిద్దడానికి లేదా మీ వాహనాన్ని వారికి అప్పుగా ఇవ్వవచ్చు లేదా కాసేపు వారి మాటలు విని వారి కోసం ప్రార్థించవచ్చు. మీరు వారికి ఎందుకు సహాయం చేస్తున్నారని వారు అడిగితే ***4 అంశములు*** ఉపయోగించి మీ వృత్తాంతం లేదా సువార్త వారికి చెప్పండి.

**ఈ వారం ఒకే స్థలం, ఒకే రోజు, ఒకే సమయంలో లైఫ్ గ్రూప్‌గా కలుసుకోవడం కొనసాగించండి.**

**దానిని వ్రాయండి**

- మీరు **4 *అంశములు*** లేదా మీ వృత్తాంతాన్ని ఉపయోగించి ఎవరితో సువార్తను పంచుకున్నారు? మీరు

దానిని సులభంగా లేదా కష్టంగా కనుగొన్నారా? వారు ఏ విధంగా స్పందించారు? వారు తమ జీవితాన్ని దేవునికి అప్పగించాలనుకున్నారా?

- ఈ వారం మీరు ఎవరిని ప్రేమించారు? మీరు వారిని ఏ విధంగా ప్రేమించారు? మీరు వారితో సువార్త పంచుకున్నారా?



**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికి ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: మీ సంబంధ చిత్రంలో మీరు వ్రాసిన వ్యక్తుల కోసం ప్రతిరోజూ ప్రార్థించండి.

- వారు సువార్త వినడానికి సిద్ధంగా ఉండాలని ప్రార్థించండి
- దేవుడు మిమ్ములను ధైర్యవంతులను చేసి, వారితో ప్రేమ, ఆచరణాత్మక సహాయాన్ని ప్రభుపైన యేసు సందేశాన్ని పంచుకోవడానికి మీకు అవకాశాలను ఇవ్వాలని ప్రార్థించండి

**ఎంపిక 2**: ఈ వారం ఎవరైనా, బహుశా ఒక స్నేహితుడు లేదా కుటుంబ సభ్యుడు చెప్పేది వినడం అభ్యాసం చేయండి. వారు చెప్పేది నిజంగా వినండి, వారిని ప్రశ్నలు అడగండి, తద్వారా మీరు మరింత అర్థం చేసుకోవచ్చు, వారికి అంతరాయం కలిగించవద్దు, ఎక్కువ మాట్లాడనివ్వండి.

**ఎంపిక 3**: మీరు ఈ వారంలో మీ స్నేహితులను చూసేందుకు ఏర్పాటు చేసుకుంటే, మీతో సమయం గడపడానికి మీరు ఎవరినైనా ఆహ్వానించగలరా అని వారిని అడగండి, తద్వారా మీరందరూ కూడా ఆ వ్యక్తికి స్నేహితులు కావచ్చు.

**ఎంపిక 4**: ప్రేమ, న్యాయం మధ్య నిర్ణయం తీసుకోవాల్సిన ప్రధాని వృత్తాంతమును ఎవరికైనా చెప్పండి (పాఠం 3 చూడండి: సువార్త అంటే ఏమిటి?). దానిని మనోహరంగా చెప్పడం, పరిస్థితి గురించి ప్రధాని భావాలను విస్తరించడం, తల్లి ఏ విధంగా అనుభూతి చెందిందో చెప్పడం అభ్యాసం చెయ్యండి.

# 8



# ప్రజల కోసం ప్రార్థించడం

*వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.*

*అపొస్తలుల కార్యములు* 4:31

**లక్ష్యం**

ప్రార్థన మార్పును కలిగిస్తుంది, ఇతరులతో కలిసి ప్రార్థించడం శక్తివంతంగా ఉంటుంది. ప్రార్థన దేవునితో మన సంబంధాన్ని అభివృద్ధి చేస్తుంది! ప్రార్థన శక్తిని అర్థం చేసుకోవడానికి ఈ పాఠం మీకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు**:

- ప్రార్థన అంటే ఏమిటో, మనం ఏ విధంగా ప్రార్థిస్తామో అర్థం చేసుకుంటారు
- ప్రజలు కలిసి ప్రార్థన చేయడం గురించిన ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు
- ఇతరుల కోసం ఏ విధంగా ప్రార్థించాలో నేర్చుకుంటారు

**వెను తిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గతపాఠాన్ని తిరిగి చూడడానికీ, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్ములను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- ప్రభువైన యేసు ప్రేమ, సందేశాన్ని పంచుకోవడం గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు *4* ***అంశములను*** ఎవరితోనైనా పంచుకున్నారా? అది మీకు సులభంగా ఉందా? లేదా కష్టంగా ఉందా? వారు ఏ విధంగా స్పందించారు? వారు తమ జీవితాన్ని దేవునికి అప్పగించాలనుకున్నారా?
- మీరు నేర్చుకున్న వాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**కార్యాచరణ**: **ప్రార్థన అంటే ఏమిటి?**

మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

- ప్రార్థన అంటే ఏమిటి? మనసుకు వచ్చే ఏవైనా పదాలు, ఏవైనా పదబంధాలు, మీరు ప్రార్థన చేయగల వివిధమార్గాలను వ్రాయండి.
- మీరు ఏ విధంగా ప్రార్థిస్తారు, మీరు ప్రార్థన చేసే విధానం కాలక్రమేణా ఏ విధంగా మారిపోయింది?
- ప్రార్థనకు మీరు ఏ సమాధానాలను చూశారు?
- మీరు ఇతర వ్యక్తులతో కలిసి ప్రార్థించారా? అది ఏ విధంగా ఉండేది?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతి వ్యక్తి వారి సమాధానాలను వ్రాసుకునేలా చేయండి, ఆపై ప్రతి ఒక్కరూ వారి సమాధానాలను ఒకరితో ఒకరు పంచుకోగలరు, తద్వారా సభ్యులు అందరి సమాధానాలను వినగలరు.

**బోధన: ప్రార్థన అంటే ఏమిటి?**

*'ప్రార్థన మనలను మారుస్తుంది, అది మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మారుస్తుంది, ఎందుకంటే అది మనలను ప్రభువైన యేసుక్రీస్తులా చేస్తుంది.'*

జస్టిన్ వెల్బీ, కాంటర్బరీ ఆర్చ్ బిషప్[10]

అనేక మంది ప్రార్థన చేస్తారు, ఆ ప్రార్థన 'సహాయం చెయ్యి' అనే దానికంటే ఎక్కువేమీ కాదు. ప్రార్థన అనేది దేవునితో సంభాషించడానికి అత్యంత సహజమైన మార్గం. ఇది దేవునికి మన 'జీవనాధారం,' మన విశ్వాసాన్ని వ్యక్తపరచడానికి అత్యంత ప్రాథమిక మార్గం. ప్రార్థన చేయడానికి ఒక నిర్దిష్ట మార్గం లేదు. ప్రార్థనకు నిర్వచించబడిన నిర్మాణం లేదు, అది మనం విశ్వాసంలో పరిణత చెందుతున్నప్పుడు మనం ఎదగగల, అభివృద్ధి చేయగల విషయం.

ప్రార్థన ఇది కావచ్చు:

- అవసరమైన సమయాలలో దేవునికి మొరపెట్టడం.
- ఒక బహుమతిని అందజేయడం ఫలితంగా ఆనందంతో కూడిన పొడవైన ఎత్తైన ధ్వని.
- ఇతరుల అవసరాల కోసం ప్రార్థించడం.
- దేవునితో దైవ భక్తి సమయం.
- దేవుని సన్నిధిలో కేవలం వినే సమయం.
- కేవలం దేవుని ప్రేమను పొందుతూ సమయాన్ని వెచ్చించడం.

ప్రార్థన అనేది మనం బిగ్గరగా చేసేదీ, ఫలితాన్ని పొందడానికి చేసే పని మాత్రమే కాదు. ప్రార్థన దేవునితో సంబంధం నుండి ప్రవహిస్తుంది. ఇది మొదట కష్టంగా అనిపించవచ్చు, అయితే ప్రభువైన యేసు మనతో ఉన్నాడని, మనం నేరుగా ఆయనతో మాట్లాడగలమని గ్రహించిన తరువాత అది చాలా సులభం అవుతుంది. మనం సాధన చేస్తున్నప్పుడు, మన ప్రార్థనలు అభివృద్ధి చెందుతాయి, పెరుగుతాయి. మన లోతైన భావాలు, మనలను మనం కనుగొన్న పరిస్థితులు, మన చుట్టూ ఉన్న ప్రపంచం గురించి దేవునితో ఏ విధంగా సంభాషణ చేయాలో మనం నేర్చుకుంటాము. మన ప్రార్థనలు చర్యగా మారుతాయి. అవి మార్పును కలిగిస్తాయి. ప్రార్థన అనేది మనం వినడం, పని చేయడం, దేవుని ఆత్మలో కదలడం నేర్చుకునే మార్గం. మనం ఇతరులతో కలిసి ప్రార్థించినప్పుడు దేవుని ఆత్మ మన సమాజంలోనూ, గ్రామంలోనూ ఈ విధంగా సంచరిస్తాడు.

**బైబిలు వచన భాగం**

*9 కాబట్టి మీరీలాగు ప్రార్థన చేయుడి, –పరలోకమందున్న*
*మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడు గాక,*
*10 నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు*

[10]@ఆర్చ్ బిషప్ కాంటర్బరీ, 29 జులై 2020. యాక్సెస్ చేయబడిన తేదీ 6 అక్టోబర్ 2020. ఇక్కడ అందుబాటులో ఉంది:

https://www.facebook.com/archbishopofcanterbury/posts/prayer-changes-us-and-it-changes-the-world-around-us-because-it-makes-us-more-li/3109601985760593/

*నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును గాక,*

*11 మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.*

*12 మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము*

*మా ఋణములు క్షమించుము.*

*13 మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము.*

*మత్తయి 6:9-13*

ప్రభువైన యేసు తన తండ్రి దేవునికి ప్రార్థిస్తూ చాలా సమయం గడిపాడు. ఈ బైబిలు భాగంలో ఆయన తన అనుచరులకు ఒక ప్రార్థనను బోధిస్తున్నాడు, దానిని మనం ఇప్పుడు 'ప్రభువు ప్రార్థన' అని పిలుస్తున్నాము. ఏ విధంగా ప్రార్థించాలో నేర్పించడంతో పాటు, ఎలాంటి విషయాల కోసం ప్రార్థించాలో కూడా ఇది బోధిస్తుంది.

దేవుడు ఎవరో, మనం ఎవరిమో, ఆయన ప్రాధాన్యతలు ఏమిటో, ఆయన నుండి మనకు ఎలాంటి సహాయం అవసరమో తెలుసుకోవడానికి ప్రభువు ప్రార్థనలోని ప్రతి పదబంధాన్ని మనం చూడబోతున్నాం. మీరు వివిధ మార్గాలలో ప్రార్థన చేయడానికి ప్రభువు ప్రార్థనను మార్గదర్శినిగా ఉపయోగించవచ్చు:

- మీరు మీ స్వంతంగా ప్రార్థన చేయవచ్చు, మీరు బిగ్గరగా లేదా మీ మనసులో ప్రార్థన చేసినా, మీకు ఏ భాషలో అయినా అత్యంత సౌకర్యవంతంగా ప్రార్థన చెయ్యవచ్చు.
- మీరు దృష్టి కేంద్రీకరించడంలో సహాయపడడానికి మీరు మీ ప్రార్థనలను వ్రాసుకోవచ్చును.
- మీరు దీనిని మరొక వ్యక్తితో కలిసి ప్రార్థించవచ్చు, ప్రతి అంశమును, దేవుడు ఏమిచెప్తున్నాడో చర్చిస్తూ, మీ ప్రార్థనలను పంచుకుంటూ, ఒకరికోసం ఒకరు ప్రార్థించవచ్చు.



**బోధన: ప్రభువు ప్రార్థన**

ప్రభువు ప్రార్థనలోని ప్రతి పదబంధాన్ని అది మనకు ఏమి చెపుతున్నదానిని చూడబోతున్నాం. మీరు ఈ విభాగాన్ని చదివేటప్పుడు, మీ నోట్‌బుక్‌లో ప్రార్థనలోని ప్రతి పంక్తిని వ్రాసి, సూచించిన విధంగా ప్రార్థించడానికి ఆగండి. మీరు ప్రత్యేకంగా ప్రార్థించే అంశం ఏదైనా రాయండి. ఈ విధంగా మీరు వెనుకకు తిరిగి చూడవచ్చు. దేవుడు ప్రార్థనలకు ఎప్పుడు జవాబిస్తాడో చూడవచ్చు.

**'పరలోకంలో ఉన్న మా తండ్రీ'**

దేవుడు ఎవరో, మనం ఆయనను ఏ విధంగా సంబోధించవచ్చో జ్ఞాపకం ఉంచుకోవాలని ఈ వచనం మనకు చెపుతుంది. మన తండ్రిగా, పరలోకంలో. ఆయన ప్రభువైన యేసు తండ్రి మాత్రమే కాదు, ఆయన మన తండ్రి కూడా. ఆయన మన పట్ల శ్రద్ధ వహిస్తాడు: ఆయన మన నుండి వినాలనుకుంటున్నాడు. ఆయనను అంగీకరించే ప్రతి ఒక్కరికీ కూడా ఆయన పరలోకపు తండ్రి.

- ఆయన మన తండ్రి అని, మనం ఆయన కుటుంబంలో భాగమైనందుకు దేవునికి వందనములు.
- ప్రతి మేలైన సంగతి మన తండ్రి నుండి అని బైబిలు లో చెప్పబడింది. మీరు దేనికి కృతజ్ఞతలు తెలుపుతున్నారో, ఏ ప్రార్థనకు సమాధానమిచ్చాడో దేవునికి చెప్పండి.

**'నీ నామము పరిశుద్ధపరచబడును గాక'**

దేవుడు పరిశుద్ధుడు, ఆయన మన తండ్రి అయితే ఆయన లోక సృష్టికర్త, మనం ఊహించిన దానికంటే గొప్పవాడు అని ఇది మనకు చెపుతుంది.

- దేవునికి ఆయన సృష్టి కోసం, మిమ్ములను సృష్టించినందుకు కృతజ్ఞతలు.
- ఆయన ఇతరులను ఏ విధంగా సృష్టించాడు, ఇతర వ్యక్తులలో మీరు దేనికి కృతజ్ఞతలు తెలుపుతున్నారో దానిని బట్టి దేవునికి వందనములు.

**'నీ రాజ్యం వచ్చుగాక'**

ఆయన ఒక ప్రణాళికను కలిగి ఉన్నాడనీ, దానిని అమలులోనికి తీసుకురావాలని ఇది మనకు తెలియజేస్తుంది. పరలోక రాజ్యం సమీపించిందని ప్రభువైన యేసు బోధించాడు: ఆయన రాజ్యం, భూమిపై ఉన్న అన్నిటిపై ఆయన అధికారం పూర్తి అయ్యే సమయం త్వరలో రావాలని మేము కోరుకుంటున్నాము.

- దేవుడు ప్రవేశించాలని మీరు కోరుకునే వ్యక్తులు, పరిస్థితులు, స్థలాల కోసం ప్రార్థించండి.

**'నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక'**

పరలోకంలో దేవుని చిత్తం జరుగుతుంది, కాబట్టి భూమిపై కూడా అలా ఉండాలని - భూమి రూపాంతరం చెందాలని మనం ప్రార్థిస్తున్నాము.

- మీ స్వంత ప్రణాళికలు కాకుండా, దేవుని ప్రణాళికలను అనుసరించడానికి దేవుడు మీకు సహాయం చెయ్యాలని ప్రార్థించండి, ఆయన తన చిత్తం ఏమిటో మీకు చూపిస్తాడు.
- అతడు తన ఇష్టాన్ని ఇతర వ్యక్తులకు కూడా చూపించాలని ప్రార్థించండి.

**'మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము'**

మనకు రోజురోజుకు అవసరమైన వాటి కోసం మనం దేవుణ్ణి విశ్వసించాలని ఈ వచనం చెపుతుంది. ఆ విధంగా మనం ఆయన మీద ఆధారపడతాము, మన మీద కాదు.

- మీకు అవసరమైన దానికోసం దేవుణ్ణి అడగండి. నిర్దిష్టంగా, ధైర్యంగా ఉండండి.
- ఇతరుల అవసరాల కోసం దేవుణ్ణి అడగండి.

**'మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము'**

దేవుడు మనలను క్షమించాడని ఇది మనకు తెలియజేస్తుంది. ఇది గొప్ప వార్త అయితే ఈ క్షమాపణ మనలను బాధపెట్టిన వారికి లేదా మనకు కూడా రుణపడి ఉన్న వారికి తప్పక అందించబడాలి.

- గత దినం గురించి ఆలోచించండి. మీరు ఏదైనా తప్పు చేసి ఉండవచ్చని మీకు చూపించమని దేవుణ్ణి అడగండి. ఆ విషయాలకు క్షమాపణ చెప్పండి. మీరు ఇతరులతో ఉన్నట్లయితే, మీరు ఈ

విషయాలను ఇతరులతో ఒప్పుకొని కలిసి ప్రార్థించవచ్చు.

- ఈ రోజు మీరు క్షమించవలసిన అవసరం ఉన్నవారు ఎవరైనా ఉన్నారా అని దేవుణ్ణి అడగండి? వారిని పూర్తిగా క్షమించడానికి, వారిని ప్రేమించడానికి మీకు సహాయం చేయమని దేవుణ్ణి అడగండి. బహుశా మీరు వెళ్లి ఆ వ్యక్తికి క్షమాపణ చెప్పాలి.

'**మమ్ము‌ను శోధనలోకి తేక దుష్టునినుండి మమ్ము‌ను తప్పించుము**'

శోధన నుండి రక్షణ కొరకు, సాతాను నుండి విడుదల కొరకు ప్రార్థించమని ఇది మనకు చెపుతుంది.శోధనల నుండి, సాతాను కార్యం నుండి దేవుడు మిమ్ము‌లను కాపాడాలని ప్రార్థించండి.

- ఇది **'మమ్మల్ని నడిపించండి,' 'మమ్మల్ని విడిపించండి'** అని చెపుతుంది కాబట్టి మీ స్నేహితులు, కుటుంబం**,** లైఫ్ గ్రూపు కోసం, గ్రామం కోసం, వారి రక్షణ కోసం కూడా ప్రార్థించండి.



*"నేను ఎదుగుతున్నప్పుడు, ప్రార్థన అనేది దేవుణ్ణి విషయాలు అడగడానికి ఒక మార్గం అని నేను ఎప్పుడూ భావించాను. ప్రార్థన అంటే మనం దేవునితో సంబంధాన్ని కలిగి ఉండే మార్గం. ఆయన చిత్తానికి మనం లొంగిపోయే మార్గం అని ఇప్పుడు నేను అర్థం చేసుకున్నాను. నేను ఇప్పుడు దేవుణ్ణి ఆయన పని చేయమని అడుగుతున్నాను, నేను చేయాలనుకున్న పని కాదు. ఇతరులు కూడా దీనిని గ్రహించడంలో సహాయపడటానికి నేను ఆసక్తిగా ఉన్నాను. ప్రతి వారం మా లైఫ్ గ్రూపు సభ్యులు అనారోగ్యంతో ఉన్న వారి కోసం ప్రార్థిస్తూ గ్రామం చుట్టూ తిరుగుతారు, దేవుడు అద్భుతమైన ఆశ్చర్య కార్యాలు చేయడం మేము చూశాము!"* - ***ముతాంబో***



**వృత్తాంతం: దేవుడు ప్రార్థనకు సమాధానం ఇస్తాడు**

*'మానవ త్యాగం ద్వారా ఆదివాసీ దేవుళ్లతో ఒడంబడికలు చేసుకున్న దేశంగా ఉగాండాకు చారిత్రక గుర్తింపు ఉంది. ఈ అబద్ధపు ఆచరణ ఈ పచ్చని దేశంపై మరణం, విధ్వంసం యొక్క స్ఫూర్తిని విడుదల చేసింది. ఇడీఅమీన్ దాదా, మిల్టన్ ఒబోటే, ఇతరుల అణచివేత నాయకత్వం ప్రతిరోజూ సాధారణ ప్రజలను భయంతో వదిలివేస్తుంది. 1984లో, ఖైదు, హింస, మరణం సైన్యం ద్వారా సంఘానికి కేటాయించబడ్డాయి: లక్షలాది మంది మరణించారు. దీనిపైన, ప్రపంచ ఆరోగ్యసంస్థ 1997 నాటికి జనాభాలో మూడింట ఒక వంతు మంది ఎయిడ్స్ ద్వారా తుడిచిపెట్టుకుపోతారని ప్రకటించింది.*

*ఈ హింసే ఉగాండా అంతటా భూగర్భ ప్రార్థనా సమావేశాలు పెరగడానికి కారణమైంది. దేశం అంతటా ఉన్న సంఘాలు దేవుడు కనిపించాలని, మరణం, విధ్వంసాన్ని ఆపాలని తీవ్రంగా, తీరని ప్రార్థనలో ఏకం చేయడం ప్రారంభించాయి.'*[11]

ఇది డేనియల్ బెర్నార్డ్ రాసిన పుస్తకంలోని ఒక విభాగం. ఈ ప్రార్థనల ఫలితంగా ఉగాండాలో హెచ్.ఐ.వి,

---

[11]డేనియల్ బెర్నార్డ్, *ప్రేయింగ్ అప్ ఎ స్టార్మ్* (షిప్పెన్స్‌బర్గ్, PA.: డెస్టినీ ఇమేజ్ పబ్లిషర్స్ ఇంక్., 2004), పేజీ 122

ఎయిడ్స్ ప్రాబల్యం తగ్గినట్లు జాతీయ నేరాల రేటు తగ్గిందని బెర్నార్డ్ సాక్ష్యమిచ్చాడు. ప్రార్థన ఒక వైవిధ్యాన్ని కలిగిస్తుంది, ప్రత్యేకించి వ్యక్తుల సమూహాలు కలిసినప్పుడు.

**బోధన: కలిసి ప్రార్థించడం**

మనలో అనేక మందిమి తరచూ ఒంటరిగా ప్రార్థిస్తాము. మనం అలా చేయటానికి ఇష్టపడతాము ఎందుకంటే అది మనకు సహాయం చేస్తుంది, మన అవసరాల కోసం ప్రార్థించడం తప్పు కాదు. అయినప్పటికీ మనం కలిసి ప్రార్థించినప్పుడు సంఘం బలంగా ఉంటుంది. ఉగాండాలో మనం చదివినట్లుగా, ప్రజలు కలిసి ప్రార్థించడంలో ఉన్న తేడా గురించి మనం చదివినట్లుగా, విశ్వాసులు ఒకచోట చేరి ప్రార్థన చేసినప్పుడు ఇది చాలా శక్తివంతమైనదిగా ఉంటుంది. ఒక లైఫ్ గ్రూపు ప్రజలు కలిసి ప్రార్థించే అవకాశాన్ని ఇస్తుంది, బహుశా వారు ఎప్పుడూ కలిసి ప్రార్థించకపోయినా లేదా సంవత్సరాలుగా ప్రార్థించినా.

ఈ క్రింది బైబిలు వాక్యం దీనిని చాలా స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ భాగం సంఘానికి చాలా కష్టమైన సమయంలో వ్రాయబడింది. సంఘం అధికారులచే హింసించబడుతోంది (1984లో ఉగాండాలోని సంఘం వలె). ఆ సమయంలో సంఘ నాయకులైన పేతురు, యోహానులు ప్రమాదంలో ఉన్నారు. అప్పుడే జైలు నుండి విడుదలయ్యారు. ప్రభువైన యేసుక్రీస్తుకు ప్రాతినిధ్యం వహించడం మాని వెయ్యడానికి వారు చాలా ఒత్తిడికి గురయ్యారు. నిరాశాపూరితమైన ఈ సమయాలలో పేతురు, యోహానులకు సంఘం తమ సహకారాన్ని అందించారు.

**బైబిలు వచన భాగం**

*23 వారు విడుదల నొంది తమ స్వజనులయొద్దకు వచ్చి, ప్రధానయాజకులును*
*పెద్దలును తమతో చెప్పిన మాటలన్నిటిని వారికి తెలిపిరి.*
*24 వారు విని, యేక మనస్సుతో దేవుని కిట్లు బిగ్గరగా మొఱపెట్టిరి.*
*–నాథా, నీవు ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోని*
*సమస్తమును కలుగజేసిన వాడవు.*
*25 –అన్యజనులు ఏల అల్లరి చేసిరి?*
*26 ప్రజలెందుకు వ్యర్థమైన ఆలోచనలు పెట్టుకొనిరి?*
*ప్రభువు మీదను ఆయన క్రీస్తు మీదను భూరాజులు*
*లేచిరి,అధికారులును ఏకముగా కూడుకొనిరి*
*అని నీవు పరిశుద్ధాత్మ ద్వారా మా తండ్రియు నీ సేవకుడునైన దావీదునోట పలికించితివి.*
*27-28 ఏవి జరుగవలెనని నీ హస్తమును నీ సంకల్పమును ముందు నిర్ణయించెనో, వాటినన్నిటిని*
*చేయుటకై నీవు అభిషేకించిన నీ పరిశుద్ధ సేవకుడైన ప్రభువైన యేసునకు విరోధముగా హేరోదును*
*పొంతిపిలాతును అన్యజనులతోను ఇశ్రాయేలు ప్రజలతోను ఈ పట్టణమందు నిజముగా కూడుకొనిరి.*
*29 ప్రభువా, ఈ సమయము నందు వారి బెదరింపులు చూచి*
*30 రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన ప్రభువైన యేసు నామము ద్వారా*
*సూచకక్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యిచాచి యుండగా, నీ దాసులు బహు*

*ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము.*

*31 వారుప్రార్థనచేయగానేవారుకూడియున్న చోటుకంపించెను;*

*అప్పుడువారందరుపరిశుద్ధాత్మతోనిండినవారైదేవునివాక్యమునుధైర్యముగాబోధించిరి.*

*అపొస్తలుల కార్యములు 4:23-31*

**బోధన: కలిసి ప్రార్థించడం**

23వ వచనం మన గురించి శ్రద్ధ వహించే వ్యక్తులను కలిగి ఉండటంలోని ప్రాముఖ్యతను జ్ఞాపకం చేస్తుంది. ఈ వ్యక్తులు క్రీస్తు శరీరాన్ని (లేదా కుటుంబం) సిద్ధపరుస్తారు. పేతురు, యోహానులు ఇక్కడ ప్రభువైన యేసును విశ్వసించే, అనుసరించే వ్యక్తుల గుంపును, వారి సహకారాన్ని కలిగి ఉన్నారు. మనం సామూహిక ప్రార్థన అని పిలిచే దానిలో ఆ వ్యక్తులు చేరారు. విడుదలైన ఆనందంలో భాగస్వామ్యమై తమ భారాలను కూడా పంచుకున్నారు. నమ్మకమైన సహోదర సహోదరీలు వారికి సహకారాన్ని ఇవ్వడం కంటే వారు ఊహించిన గొప్ప విషయం ఖచ్చితంగా ఉండదు.

25, 26 వచనాలలో విశ్వాసులు కలిసి కీర్తన 2:1-2 వచన భాగాన్ని ప్రార్థించారని మనం చూస్తాము. 27 - 29 వచనాలలో వారు ఆ గ్రంథంలోని భాగాన్ని తీసుకొని తమ పరిస్థితి గురించి ప్రార్థించారు, దేవునికి వ్యతిరేకంగా ఏదైనా కుట్రలు చేసినా లేదా ఆయనకు వ్యతిరేకమైన ప్రతిఘటన వ్యర్థమైనదని తమను తాము జ్ఞాపకంచేసుకున్నారు. వారు తమ తదుపరి ప్రార్థనలకు వెళ్లడానికి ముందు ఈ సత్యం వారిని ప్రోత్సహించింది.

29, 30 వచనాలు వారు తదుపరి ఏమి ప్రార్థించారో వినడానికి అనుమతిస్తాయి. వారి ప్రార్థనలో మనం ప్రార్థించదగిన 3 విభిన్న విషయాలను చూస్తాము:

- **తమ తరపున దేవుడు జోక్యం చేసుకోవాలని వారు ప్రార్థించారు.**
  ఆయనకు అంతిమ శక్తి ఉందని వారు గుర్తించారు; ఆయన సార్వభౌముడు (ఆయనకు సర్వోన్నత శక్తి ఉంది). ఆయన అన్నింటికంటే పైవాడు, వారికి వచ్చిన బెదిరింపులను ఆయన చూస్తున్నాడు, ఆయనకు తెలుసు.
- **దేవుని వాక్యాన్ని మాట్లాడగలిగే ధైర్యం కోసం వారు ప్రార్థించారు.**
  సహజంగానే వారు హింస నుండి దూరంగా ఉండడానికి ప్రార్థిస్తారని లేదా వారి జీవితాల రక్షణ కోసం అడుగుతారని మనం ఎదురుచూస్తాము, అయితే పరిశుద్ధాత్మ నేతృత్వంలో, వారు మరింత ఎక్కువగా మాట్లాడటానికి ధైర్యం కోసం ప్రార్థించారు.
- **వారు ప్రభువైన యేసు క్రీస్తు హస్తం ద్వారా అద్భుతాల కోసం ప్రార్థించారు.**
  భయపెట్టబడినప్పుడు, వారు ఎల్లప్పుడూ తర్కబద్ధంగా ప్రతిస్పందించినట్లు అనిపిస్తుంది: ఇక్కడ వారు తమ ద్వారా మరిన్ని అద్భుతాలు చేయమని దేవుణ్ణి ప్రార్థించారు. దేవుని అద్భుతాలు మన మధ్య కనిపించినప్పుడు మాత్రమే ఇది ఐక్యతను పెంచుతుంది.

పేతురు, యోహాను, మిగిలిన ప్రభువైన యేసు అనుచరులు విపరీతమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ, దేవుని రాజ్యాన్ని ప్రకటించడానికి, కనుపరచడానికి మరిన్ని అవకాశాల కోసం ప్రార్థించారు. ప్రజలు ప్రభువైన యేసు

గురించి విని ఆయన కార్యాన్ని చూడగలిగితే వాటిని అంగీకరిస్తారని వారికి తెలుసు. అలా జరిగితే ఆయనకు వ్యతిరేకంగా ఏదీ నిలబడదు. 31వ వచనంలో వారి ప్రార్థనకు తక్షణ సమాధానాన్ని మనం చూస్తాము ఎందుకంటే మనం ప్రార్థన చేసినప్పుడు దేవుడు వింటాడు.

రెండు విషయాలు జరిగినట్లు మాకు చెప్పబడింది:

- **ఒక అద్భుతం**

  వారు కలుసుకున్న ప్రదేశం కదిలింది: అది ఒక అద్భుతం. ఇది ప్రపంచంలోని దేవుని ప్రత్యక్ష చర్య.
- **ప్రార్థనకు ప్రత్యక్ష సమాధానం**

  వారు ధైర్యం కోసం ప్రార్థించారు. పరిశుద్ధాత్మ చేత నింపడం ద్వారా వారు దానిని పొందారు.

మొత్తంమీద మనం కలిసి ప్రార్థన చేయడంలోని ప్రాముఖ్యతనూ, శక్తినీ చూపించే సంఘమును చూస్తున్నాము. మనం ఒంటరిగా ప్రార్థించడం కంటే, కలిసి ప్రార్థించే చర్య మనలను విభిన్నమైన, తరచుగా శక్తివంతమైన మార్గంలో దేవుని సన్నిధిలోనికి తీసుకువస్తుందని ఇప్పుడు మనం అర్థం చేసుకున్నాము.

**ప్రశ్నలు: లైఫ్ గ్రూప్‌లో ప్రార్థన చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

- గుంపులో కలిసి ప్రార్థన చేయడం వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలు ఏమిటి?
- మీరు ఇంతకు ముందు ఇతరులతో కలిసి ప్రార్థించారా? మీరు ఏ ప్రయోజనాలను అనుభవించారు?
- కలిసి ప్రార్థించడం మంచి ఆలోచనగా ఉండే సమయాల ఉదాహరణలు ఇవ్వండి.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

కలిసి ప్రార్థించడంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి వ్యక్తి రాసుకునేలా చేయండి, ఆపై ప్రతి ఒక్కరూ తమ సమాధానాలను ఒకరితో ఒకరుపంచుకోగలరు, తద్వారా సభ్యులు అందరి సమాధానాలను వినగలరు.

కొంతమంది వ్యక్తులు ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి కష్టపడవచ్చు, వారికి మరింత సమయం లేదా సహాయం అవసరమై ఉండవచ్చు.

కలిసి ప్రార్థన చేయడం వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. మీరు అనుకున్నవి ఇంకా చాలా ఉన్నాయి!

- మనం దేవునితో మన సామూహిక సంబంధాన్ని పెంపొందించుకుంటాము, వ్యక్తిగత సంబంధాలను కూడా పెంచుకుంటాము.
- ప్రతి వ్యక్తి ఇతరుల నిబద్ధతను చూసి, ఇతరులలో దేవుడు ఏమి చేస్తున్నాడో విన్నప్పుడు మనం గుంపు విశ్వాసాన్ని పెంపొందించుకుంటాము.
- మన ప్రార్థనలు పంచుకోబడతాయి, సమిష్టిగా ప్రార్థించబడతాయి. ప్రతి ప్రార్థన ప్రత్యేకమైనది, ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది.
- మనమందరం కలిసి అద్భుతాలను అడుగుతున్నాము, చూస్తున్నాము!

- మన అవసరాలు, సంఘం, దేశం యొక్క అవసరాల కోసం కలిసి ప్రార్థించే అవకాశం మనకు ఉంది.
- ఇది సమాజం యొక్క లోతైన భావాన్ని పెంచుతుంది, ప్రతి ఒక్కరికి వారు ఒంటరిగా లేరని జ్ఞాపకం చేస్తుంది, అయితే వారు ఒక గొప్ప ప్రయోజనంలో అవసరమైన భాగమై ఉన్నారు.
- మనం దేవుని సన్నిధిని అనుభవిస్తాము, కలిసి దేవుని ఆత్మను నడిపింపును వినడం నేర్చుకుంటాము.
- అందరూ కలిసి వేడుక జరుపుకోవచ్చు, ప్రార్థనకు సమాధానాల కోసం దేవుణ్ణి స్తుతించవచ్చు!

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

కెన్* తన భార్య, పిల్లలతో జాంబియా రాజధాని లుసాకాకు ఉత్తరాన 90కి.మీ దూరంలో ఉన్న చిబోంబో అనే సందడిగా ఉన్న మార్కెట్ గ్రామంలో నివసిస్తున్నాడు. కెన్ ఒక రైతుగా పని చేస్తాడు. లున్‌సెమ్‌ఫ్వా వ్యవసాయ ప్రాంతంలో ఎక్కువ సమయం ఇంటి నుండి దూరంగా గడుపుతాడు. కుటుంబ పోషణ కోసం పంటలు, కూరగాయలు పండిస్తున్నాడు. అతడు దేవుని పని కోసం సమయాన్ని కూడా వెచ్చిస్తున్నాడు. లైఫ్ గ్రూపులను ప్రారంభించడంలో వ్యక్తులకు సహాయం చేయడానికి అతడు తన సమయాన్ని గడుపుతున్నాడు.

లైఫ్ గ్రూపులను ఏ విధంగా ప్రారంభించాలో ప్రజలకు తెలియజేసేందుకు కెన్ క్వెక్వేలో తర్ఫీదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. అతడు వచ్చినప్పుడు, కెన్, అతనికి సహాయం చేస్తున్న వారు గ్రామంలో అనారోగ్యంతో ఉన్న స్త్రీ గురించి విన్నారు. ఆమె పేరు లూసీ* ఆమె ఒక నెలపాటు మంచం పట్టింది, నిలబడలేక, తినలేక, మాట్లాడలేక పోయింది. కెన్, ఇతర జట్టు సభ్యులు ఆమె కోసం ప్రార్థించాలని ఆమె కుటుంబ సభ్యులు కోరుకున్నారు, అది ఆమెకు ఉన్న ఏకైక ఆశ. అదే రోజు నడవలేని స్థితిలో ఆమెను తర్ఫీదు జరుగుతున్న ప్రదేశానికి తీసుకెళ్లారు.

కెన్, ఇతర జట్టు సభ్యులు లూసీ కోసం స్వయంగా ప్రార్థించడం చాలా సులభం. వారు ఇంతకు ముందు ఇలాంటి పని చేసారు. ఇది వారికి కొత్త కాదు. అయితే, కెన్‌కి ఒక ఆలోచన తట్టింది, ఆమె కోసం మొత్తం సమాజాన్ని ఎందుకు ప్రార్థించ నివ్వకూడదు? విశ్వాసులు కలిసి బలంగా ఉంటారు. ప్రజలందరూ దేవునికి సమానంగా ముఖ్యమైనవారు. తర్ఫీదులో భాగంగా లూసీ కోసం తాము ప్రార్థిద్దామని కెన్ సభ్యులకు చెప్పాడు. ప్రతి ఒక్కరినీ దేవుడు ఉపయోగించుకోగలడని, వారి ప్రార్థనలు తన ప్రార్థన వలెనే ముఖ్యమైనవని అతడు నొక్కి చెప్పాడు.

కెన్, జట్టు సభ్యుల ఒత్తిడి తరువాత, తర్ఫీదుకు హాజరైన వారందరూ కలిసి లూసీ కోసం ప్రార్థించటానికి అంగీకరించారు. వివిధ గ్రామాల నుండి, వివిధ వయస్సుల, వివిధ వర్గాల ప్రజలు అందరూ దేవుణ్ణి ఆరాధించారు. వారు ప్రార్థిస్తున్నప్పుడు లూసీపై చేయి వేశారు.

ఆశ్చర్యకరంగా, ఆ రోజు లూసీ పూర్తిగా స్వస్థత పొందింది. ఆమె ఇంటికి నడిచింది! మరుసటి రోజు, మంచం పట్టి నడవలేని స్థితిలో ఉన్న అదే స్త్రీ వచ్చి తన కోసం ప్రార్థించిన వారందరికీ తన కృతజ్ఞతలు తెలియజేయగలిగింది. ముఖ్యంగా, ఆమె కెన్, జట్టు సభ్యులకు, సంఘం, ఆమె జీవితం రెండింటిలోనూ చేసిన మార్పుకు ధన్యవాదాలు చెప్పాలనుకుంది. జట్టు సభ్యులు ప్రతిగా దేవునికి మహిమను అర్పించారు. దేవుడే ఆమెను ఏ విధంగా స్వస్థపరిచాడు, ఆమె జీవితంలో అద్భుతమైన పనులు చేయాలనుకుంటున్నాడని వారు లూసీతో మాట్లాడారు.

*గోప్యత కోసం పేరు మార్చబడింది*

**ప్రశ్నలు: లైఫ్ గ్రూపు వృత్తాంతం**

- ఈ వృత్తాంతం మనకు ఏమి నేర్పిస్తుందని మీరు అనుకుంటున్నారు?
- కెన్ ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
- కెన్ చర్యలు లూసీపై, ఆమె కోసం ప్రార్థించిన వ్యక్తులపై ఎలాంటి ప్రభావం చూపాయి?
- కెన్ తనంతట తానుగా ప్రార్థించినట్లయితే ఏమి జరిగి ఉండేది?
- కెన్ ఏమీ చేయకపోతే ఏమి జరిగి ఉండేది?

**బోధన:మనం కలిసి ఏ విధంగా ప్రార్థించవచ్చు?**

మనం కలిసి ప్రార్థించగల వివిధ మార్గాలు ఉన్నాయి; కొన్ని వీటిని కలిగి ఉండవచ్చు:

- కలిసి పాడడం
- బైబిలు నుండి వచనాలను ప్రార్థించడం (ఉదాహరణకు, మీరు ఒక కీర్తనను ప్రార్థించవచ్చు)
- ఒకరితో ఒకరు ప్రభువు ప్రార్థన ద్వారా ప్రార్థన చేయడం, అంశముల ద్వారా ప్రార్థన చేయడం
- కొన్నిసార్లు ఒక వ్యక్తి ప్రార్థిస్తాడు, ఇతరులు అంగీకరిస్తారు లేదా కొన్నిసార్లు అందరూ ఒకేసారి ప్రార్థన చేయవచ్చు
- మీ ప్రార్థనలకు నాయకత్వం వహించడానికి దేవుని ఆత్మ నుండి ప్రేరణ కోసం అడగండి, ఆయన ఒక వచనాన్ని సభ్యులకు జ్ఞాపకం చేయవచ్చు లేదా దేవుడు గుంపుతో పంచుకోవాలనుకునే వచనం లేదా చిత్రాన్ని వారికి ఇవ్వవచ్చు.

మీరు మీ నోట్‌బుక్‌లో వ్రాసుకొనగలిగి మీరు ఆలోచించగల మరిన్ని ఆలోచనలను కలిగి ఉండవచ్చు.

మీరు లైఫ్ గ్రూప్‌తో సహా ఇతరులతో ప్రార్థన చేయడానికి కలిసినప్పుడు, ప్రజలు కలిసి ప్రార్థన చేయడం అలవాటు చేసుకోవడానికి సమయం పట్టవచ్చు కాబట్టి మీరు కలిసి గడిపిన సమయం విషయంలో తొందరపడకండి. ప్రతి వ్యక్తికి వారు కావాలనుకుంటే ప్రార్థన చేయడానికి అవకాశం ఉండాలి, కొంతమంది మొదటిసారి బిగ్గరగా ప్రార్థన చేయడానికి భయపడవచ్చు. మనం కలిసి ప్రార్థిస్తున్నప్పుడు సుదీర్ఘమైన, విస్తృతమైన ప్రార్థనలు చేయవలసిన అవసరం లేదు. కొన్ని పదాలు లేదా శైలులు ఒక వ్యక్తి ప్రార్థనను మరొక వ్యక్తి ప్రార్థన కంటే మెరుగ్గా చేయవు. నిశ్శబ్దానికి భయపడవద్దు, ఇది ప్రజలు కోరుకున్నప్పుడు ప్రార్థన చేయడానికి సమయాన్ని వారికి దొరుకుతుంది. ప్రతి వ్యక్తి పరిశుద్ధాత్మకూ, ఆయన చెపుతున్నదానికీ చెవియొగ్గడానికి సహాయపడుతుంది.

**ఆచరణాత్మకమైన మార్గదర్శిని**

మనం కలిసి ప్రార్థిస్తున్నప్పుడు గుంపులోని ప్రతి ఒక్కరినీ చూసుకోవడానికి కొన్ని విషయాలను గుర్తుంచుకోవడం ముఖ్యం:

- కొన్నిసార్లు మీరు ఒక గుంపుగా కలిసి ప్రార్థన చేయవచ్చు, కొన్నిసార్లు మీరు ఇద్దరు లేదా ముగ్గురుగా ప్రార్థన చేయవచ్చు. మీరు మరింత వ్యక్తిగత విషయాలకు సంబంధించి ఒకరి కోసం ఒకరు ప్రార్థిస్తున్నట్లయితే, మగవారు మగవారితో, ఆడవారు ఆడవారితో ప్రార్థన చేయడాన్ని పరిగణించండి. ఈ విధంగా, ప్రతి వ్యక్తి ప్రార్థన చెయ్యడం విషయంలో సౌకర్యవంతంగా ఉంటారు. ఎవరైనా రహస్యంగా కలిసి ప్రార్థించడాన్ని నివారించండి.
- మీరు ఎవరి కోసమైనా స్వస్థత కోసం ప్రార్థిస్తున్నట్లయితే, మీరు వారిపై లేదా బాధిత ప్రాంతంపై చేయి వేయాలనుకోవచ్చు. ఇది సముచితమైనదని నిర్ధారించుకోండి, వారి అనుమతి కోసం వారిని అడగండి. మీరు ఆడపిల్ల కోసం ప్రార్థిస్తున్న మగవారైతే, మీరు ప్రార్థిస్తున్నప్పుడు వారిపై చేయివేయమని మరొకస్త్రీని అడగవచ్చు లేదా మీరు మగవారి కోసం కోసం ప్రార్థిస్తున్న స్త్రీ అయితే, మీరు ప్రార్థిస్తున్నప్పుడు వారిపై చేయి వేయమని మరొక పురుషుని అడగవచ్చు.
- మీరు ప్రార్థిస్తున్న వ్యక్తి వారి జీవితం గురించి మీకు రహస్య విషయాలు చెప్పవచ్చు. ఆశ్చర్యపోయినట్లు కనిపించ వద్దు, వారిని తీర్పు తీర్చవద్దు. గోప్యత చాలా ముఖ్యం, కాబట్టి వెళ్లి మిగతా గ్రూప్‌లకు చెప్పకండి. వారు పంచుకున్నది మీకు ఆందోళన కలిగిస్తే, మీరు దానిని వేరొకరితో పంచుకోగలనా అని వారిని అడగండి, తద్వారా వ్యక్తికి ఉత్తమంగా సహకారం దొరుకుతుంది. సరైన సంరక్షణను పొందవచ్చు.

**ప్రశ్నలు: మనం కలిసి ఏ విధంగా ప్రార్థించవచ్చు?**

- ఇతరులతో కలిసి ప్రార్థించడం గురించి మీకు ఏ విధంగా అనిపిస్తుంది?
- కలిసి ప్రార్థించమని మీరు ప్రజలను ఏ విధంగా ఆహ్వానించవచ్చు, ప్రోత్సహించవచ్చు?
- మీరు కలిసి ప్రార్థిస్తున్నప్పుడు అందరూ సౌకర్యవంతంగా ఉన్నట్లు మీరు ఏ విధంగా నిర్ధారించుకోవచ్చు?

*"మొదట నేను నా గుంపును కలిసి బిగ్గరగా ప్రార్థించమని అడగడం గురించి భయపడ్డాను, వారు అసౌకర్యంగా ఉండకూడదని నేను కోరుకున్నాను. వారిలో కొందరు మొదట్లో సిగ్గుపడేవారు, అయితే ఇప్పుడు అందరూ కలిసి ప్రార్థించడాన్ని ఇష్టపడతారు, మేము ఒక గుంపుగా సన్నిహితంగా ఉన్నాము ప్రార్థనలకు చాలా సమాధానాలను చూసినందున మా విశ్వాసం పెరిగింది. గుంపు ఇప్పుడు కలిసి ప్రార్థన చేయడానికి ప్రతి వారం కలిసి సమావేశామవుతున్నాము. అలాగే లైఫ్ గ్రూపు సమయంలో కూడా కలుస్తున్నాము. వారు ప్రార్థన చేయడానికి ఆసక్తిగా ఉన్నారు, వారి ప్రార్థనలు ధైర్యంగా ఉన్నాయి!"-*
***అసిసి***

**ప్రార్థించండి**

ఇప్పుడు ప్రభువు ప్రార్థన ద్వారా ప్రార్థించండి, మీ సమయాన్ని వెచ్చించండి. మీ ప్రార్థనలకు మార్గనిర్దేశం చేయమని పరిశుద్ధాత్మను అడగండి.

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

కలిసి ప్రార్థిస్తున్నప్పుడు, మీ అందరి ఆలోచనలను ఉపయోగించండి.

**ఈ వారం చేయడానికి**

ఒకే స్థలం, రోజు, సమయంలో లైఫ్ గ్రూప్‌గా కలుసుకోవడం కొనసాగించండి.

ఈ వారం లైఫ్ గ్రూప్‌లోని కొంతమంది సభ్యులతో కలిసి ప్రార్థన చేయడానికి మరొక సమయంలో కలుసుకోవడానికి ఏర్పాటు చేసుకోండి.

ఆయన ఇప్పటికే చేసిన దానికి దేవునికి కృతజ్ఞతలు చెప్పడంతో ప్రారంభించండి. మీరు కలిసి ఒక పాట పాడవచ్చు.

మీ గ్రామం కోసం కలిసి బిగ్గరగా ప్రార్థించండి. మీరు ఇప్పటివరకు ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ పంచుకున్న ప్రజలందరి కోసం ప్రార్థించండి, వారు సువార్త వినడానికి సిద్ధంగా ఉండాలని ప్రార్థించండి. దేవుడు మిమ్ములను ధైర్యంగా చేసి, పంచుకోడానికి మీకు అవకాశాలను ఇస్తాడు.

మీరు ప్రత్యేకంగా ప్రార్థించాలని ఆయన కోరుకునేది ఏదైనా లేదా ఎవరైనా ఉన్నారా అని దేవుణ్ణి అడగమని గుంపును ప్రోత్సహించండి. మీరు గుంపుగా చేయాలనుకున్నది ఏదైనా ఉంటే. ఉదాహరణకు, మీరు ఎవరికోసమో స్వస్థత కోసం ప్రార్థించాలని దేవుడు కోరుకుంటున్నాడని మీకు అనిపించవచ్చు అయితే మీకు నమ్మకం లేదు. మీరు ఒక అడుగు వేయాలి, ఆయనను విశ్వసించి ప్రార్థించాలి.

**దానిని వ్రాయండి**

- మీరు లైఫ్ గ్రూపు సభ్యులతో కలిసి ప్రార్థన చేశారా? మీరు ఏమి చేసారు?
- కలిసి ప్రార్థించడం వల్ల ఏవైనా ప్రయోజనాలను మీరు గమనించారా? గుంపు దేవునికి, ఒకరికొకరు సన్నిహితంగా ఉన్నట్టు భావిస్తున్నారా? ఏ విధంగా?

**ఈవారం, మీ పరిచయవ్యక్తితో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయండి**

- మీరు ప్రారంభించిన లైఫ్ గ్రూపు గురించి వారితో మాట్లాడండి, మిమ్ములను ప్రోత్సహిస్తున్న వాటినీ, మీరు కష్టపడుతున్న వాటిని పంచుకోండి.
- మీ కోసం, మీ స్నేహితులు, మీ సంఘం కోసం మీరు ప్రార్థిస్తున్న కొన్ని విషయాలను వారికి చెప్పండి.
- డిగ్నిటీ లేదా లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని సిద్ధం చేయండి.

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికీ ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: ప్రార్థన గురించి వారితో మాట్లాడటానికి ఈ వారం ఎవరితోనైనా కలవడానికి ఏర్పాట్లు చేయండి. మీరు కలిసి ప్రభువు ప్రార్థన ద్వారా వెళ్లి ఒకరికొకరు ప్రార్థించవచ్చు.

**ఎంపిక 2**: గ్రామం కోసం మీ ప్రార్థనల జాబితాను వ్రాయండి. మునుపటి పాఠాలను తిరిగి చూసుకోండి. మనం ఇప్పటికే ప్రార్థించిన విషయాలను నోట్ చేసుకోండి. గ్రామంలో లేదా పరిస్థితులలో నిర్దిష్ట వ్యక్తుల కోసం మీరు చేసే ప్రార్థనలను వ్రాయండి. మీరు ప్రార్థిస్తున్నప్పుడు దేవుడు మిమ్ములను వెళ్లి ఎవరినైనా సందర్శించమని, వారి కోసం ప్రార్థించమని మిమ్ములను ప్రేరేపిస్తాడు.

**ఎంపిక 3**: సబ్-సహారా ఆఫ్రికా అంతటా డిగ్నిటీ పని కోసం ప్రార్థించండి. వివిధ దేశాల్లోని గ్రామాలలో లైఫ్ గ్రూపులు స్థాపించడానికి ప్రార్థించండి. ప్రజలు కలిసి ప్రార్థించడం ద్వారా దేవునితో సంబంధాన్ని పెంపొందించుకోవడంలో సహాయం చేయడం ద్వారా వారు తమ గ్రామాలలో మార్పు తీసుకురాగలరు.

జాంబియా నైరుతిలో మటోండో గ్రామం ఉంది. అనేక మంది గ్రామస్థులు జీవనోపాధి కోసం వ్యవసాయం చేస్తారు, వారి ఉత్పత్తులను క్రమం తప్పకుండా వాహనాలపై సమీపంలోని పట్టణాలకు తీసుకువెళ్లి లాభాల కోసం విక్రయిస్తారు. ఒక సంవత్సరం, ఈ ప్రాంతం భారీ వర్షాలతో అతలాకుతలమైంది. ఈ ప్రాంతంలో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించింది, నది ఒడ్డు పగిలిపోయింది, ఈ ప్రాంతంలోని ప్రధాన వంతెన కూలిపోయింది.

జాంబియా నైరుతిలో మటోండో గ్రామం ఉంది. అనేక మంది గ్రామస్థులు జీవనోపాధి కోసం వ్యవసాయం చేస్తారు, వారి ఉత్పత్తులను క్రమం తప్పకుండా వాహనాలపై సమీపంలోని పట్టణాలకు తీసుకువెళ్లి లాభాల కోసం విక్రయిస్తారు. ఒక సంవత్సరం, ఈ ప్రాంతం భారీ వర్షాలతో అతలాకుతలమైంది. ఈ ప్రాంతంలో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించింది, నది ఒడ్డు పగిలిపోయింది. ఈ ప్రాంతంలోని ప్రధాన వంతెన కూలిపోయింది.

జాంబియా నైరుతిలో మటోండో గ్రామం ఉంది. అనేక మంది గ్రామస్థులు జీవనోపాధి కోసం వ్యవసాయం చేస్తారు, వారి ఉత్పత్తులను క్రమం తప్పకుండా వాహనాలపై సమీపంలోని పట్టణాలకు తీసుకువెళ్లి లాభాల కోసం విక్రయిస్తారు. ఒక సంవత్సరం, ఈ ప్రాంతం భారీ వర్షాలతో అతలాకుతలమైంది. ఈ ప్రాంతంలో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించింది, నది ఒడ్డు పగిలిపోయింది. ఈ ప్రాంతంలోని ప్రధాన వంతెన కూలిపోయింది.

దీంతో గ్రామస్థులకు పెద్ద సమస్యగా మారింది. వారు అకస్మాత్తుగా మిగిలిన ప్రాంతాలనుండి నుండి సంబంధాల్ని పూర్తిగా కోల్పోయారు. ఎటువంటి సామాగ్రిని కొనుగోలు చేయలేకపోయారు లేదా ఉత్పత్తులను విక్రయించలేదు. స్థానిక సంఘాలలో



# ముగింపు: విభేదించడం నేర్చుకోవడం

రెండు సంఘాలు దానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించాయి, వారు విరిగిన వంతెనను పునర్నిర్మిస్తామని చెప్పారు. అయితే, మొదటి నుండి ఒక సమస్య ఉంది. రెండు గుంపులు దేనికీ ఏకీభవించలేకపోయాయి.

ఒక సంఘం సిమెంటు కాంక్రీటుతో వంతెనను నిర్మించాలని కోరుకుంది, మరొకటి కలప మంచి ఎంపిక అని భావించింది. ఒకరు కొంతమంది వంతెన నిర్మాణదారులను నియమించాలని కోరుకున్నారు, మరొకరు స్థానిక ప్రజలతో కలిసి ఈ కార్యక్రమంలో పని చేయవచ్చని భావించారు. ఏ వర్గమూ తమ మార్గంలో జరిగితే తప్ప డబ్బు పెట్టడానికి ఇష్టపడలేదు.

వారి మధ్య ఉన్న ఈ అసమ్మతి వంతెన కంటే లోతుకు వెళ్లింది. రెండు సంఘాలు చాలా భిన్నమైనవి, ఒకటి సాంప్రదాయకంగా, మరొకటి ఆకర్షణీయంగా ఉన్నాయి. వంతెన గురించిన అసమ్మతి వారు దేవుణ్ణి, ఒకరినొకరు ఏ విధంగా యెంచుతున్నారు అనే దానిని ప్రతిబింబిస్తుంది.

వంతెన పని వెంటనే ఆగిపోయింది. అన్ని సంభాషణలు నిలిచిపోయాయి. ఇంకా వర్షాలు కురుస్తుండటంతో పరిష్కారం అవసరమని తేలిపోయింది. సామాగ్రి దొరక్క గ్రామంలో జీవనం చాలా కష్టంగా మారింది. ఒక గ్రామస్థుడు నదిలో ఈత కొట్టడానికి ప్రయత్నించి మునిగిపోయాడు. దీని గురించి ఏదో ఒకటి చేయాలని రెండు సంఘాలకు తెలుసు. ప్రతి ఒక్కరికీ వంతెన నిర్మించాల్సిన అవసరం ఉంది, కాబట్టి అయిష్టంగానే వారు మళ్లీ కలవాలని నిర్ణయించుకున్నారు. సంఘాలు అంగీకరించలేదు. గంటల తరబడి వాదించాయి, అందరూ పూర్తిగా నిరుత్సాహపడ్డారు. రెండు గంటల తరువాత స్థానిక రైతు ఒకరు సభను అడ్డుకున్నారు. రెండు సంఘాల మధ్య విభేదాలతో అతడు విసిగిపోయాడు. "దయచేసి వాదించడం ఆపండి!" అని వేడుకున్నాడు. "మా గ్రామానికి ఈ వంతెన అవసరం, మనం ఏమి చేయాలో మనమందరం ఎందుకు ఓటు వేయకూడదు?"

ఏ గుంపు కూడా చాలా సంతోషంగా లేదు, వారి పరిష్కారం ఓటు వేయబడుతుందని వారు ఆందోళన చెందారు. అయినా ఏదో ఒకటి చేయాలని వారికి తెలుసు! కాబట్టి అక్కడ ఓటింగ్ జరిగింది. వంతెన ఏ విధంగా నిర్మించాలో గ్రామస్థులు నిర్ణయించారు. సంఘాలు వంతెన కట్టడంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయి.

విషయాలు సులభం కాదు. రెండు వర్గాలు ఇప్పటికీ విభేదించాయి, అయితే వారు తమ గ్రామం, ఒకరి ప్రయోజనాల కోసం ఈ విభేదాలను పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నారు. కట్టడం పని పురోగమిస్తున్న కొద్దీ, వారు అంత భిన్నంగా లేరని చూడటం ప్రారంభించారు. ఎట్టకేలకు వంతెన నిర్మాణం పూర్తికావడంతో గ్రామంలో

అందరిలోనూ ఆనందం వెల్లివిరిసింది. సంఘాలు ముఖ్యమైన విషయం నేర్చుకున్నాయి; వారు తమ విభేదాలను పక్కనబెట్టి గ్రామంలోని ప్రజలకు ఏదైనా మంచి చేయగలిగారు.

విభేదించడం జీవితంలో ఒక భాగం. ఎలాంటి విభేదాలు లేదా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోకుండా మనం జీవితంలో నడవాలని ఆశించలేము. ఎల్లప్పుడూ ఖచ్చితమైన పరిష్కారం ఉండదు. మనం సరిగా విభేదించడం నేర్చుకోవాలి. ఎఫెసీయులకు 4:2-6లో, సంఘర్షణ, అసమ్మతితో ఏ విధంగా వ్యవహరించాలో పౌలు వివరించాడు.

> *[1]కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు,[2]. మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని,[3]ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను.[4]. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. [5].ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే,[6]. అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు.*

మన లైఫ్ గ్రూపులలో మనకు సంఘర్షణ ఎదురైనప్పుడు, మనం వినయంగా, మృదువుగా, ఓపికగా ఉండాలి. ప్రజలు వివిధ దృక్కోణాల నుండి పరిస్థితులను లేదా నమ్మకాలను చూసినప్పుడు చాలా భిన్నాభిప్రాయాలు తలెత్తుతాయి. చాలా సందర్భాలలో, మనం అవతలి వ్యక్తి యొక్క దృక్కోణాన్ని, దీనికి వారి కారణాలను అర్థం చేసుకుంటే, మనం సంఘర్షణకు చాలా తక్కువ మొగ్గు చూపుతాము. ఇతర వ్యక్తుల ఆలోచనలు, భావాలపై సానుభూతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ప్రేమలో ఒకరితో ఒకరు సహించమని మనం ఆదేశించబడ్డాము. అంటే మీరు వారితో పూర్తిగా ఏకీభవించనప్పటికీ, ప్రజలను మాట్లాడనివ్వడం, వారి అభిప్రాయాలను గౌరవించడం, మీరు వారిపట్ల శ్రద్ధవహిస్తున్నట్లు చూపించడం అని అర్థం. కొన్ని సందర్భాలలో, మీరు అల్పమైన లేదా అప్రధానంగా భావించే పనిని చేయడం అనేది మరొకరికి ముఖ్యమైనది అని కూడా అర్థం కావచ్చు. ఈ విధంగా క్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకోవడం ద్వారా, మనం దేవుని స్వభావాన్ని పరిస్థితిలోనికి తీసుకు వస్తాము.

మనం ఎవరితోనైనా విభేదిస్తే వారిని ప్రేమించలేమనే సాధారణ అపోహ ఉంది. ఇది నిజం నుండి మరింత దూరం కాలేదు. ప్రభువైన యేసు జీవితాన్ని చూడండి. ఆయన పరిసయ్యులు, రోమనులు, అవిశ్వాసులైన యూదులు వంటి అనేక మందితో విభేదించాడు. ఆయన ఎవరితోనైనా ఎంత విభేదించినా లేదా వారి చర్యలను ఇష్టపడకపోయినా, ఆయన ఇప్పటికీ వారిని ప్రేమిస్తున్నాడు, ఇప్పటికీ వారి కోసం మరణించాడు. వారికి క్షమాపణ పొందే అవకాశాన్ని అందించాడు. ఆయన జీవితం ఒక ఉదాహరణగా ఉండనివ్వండి.

విశ్వాసులుగా సమాధానం, ఐక్యతను కోరుకోవాలని మనకు మనవి చెయ్యబడింది. గెత్సేమనే తోటలో తన సిలువ కోసం ఎదురుచూస్తున్నప్పుడు ప్రభువైన యేసు ప్రత్యేకంగా దీని విషయం ప్రార్థించాడు. తానూ, తండ్రి ఒక్కటిగా ఉన్నట్లే మనం కూడా 'ఒకటిగా ఉండగలమని,' విశ్వాసులందరూ 'సంపూర్ణ ఐక్యతకు తీసుకురాబడతారని' ఆయన తండ్రిని ప్రార్థిస్తున్నాడు. (యోహాను 17:22-23). క్రైస్తవులుగా మనం ఒకే శరీరంగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు.

దీని అర్థం మనమందరం ఒకేలా కనిపిస్తామని, సరిగ్గా ఒకే విషయాలు చెపుతామని లేదా ప్రతిదాని గురించి ఒకేలా ఆలోచిస్తామని కాదు. మీ లైఫ్ గ్రూప్స్‌లో విభిన్నంగా ప్రార్థించేవారికి, విభిన్నంగా ఆరాధించేవారికి, విభిన్న విషయాలను విశ్వసించే వారికి ఎల్లప్పుడూ చోటు ఉండాలి. ముఖ్యమైనది, మన విశ్వాసంలోని ఒకే ముఖ్య సూత్రాలను మనం పంచుకోవడం, నమ్మని వారికి చోటు కల్పించడం. ఎఫెసీ పత్రికలో, మనం ఏ విధంగా ఐక్యంగా ఉండాలో పౌలు ఒక జాబితా చేశాడు: మనకు ఒకే శరీరం, ఒకే ఆత్మ, ఒకే నిరీక్షణ, ఒకే ప్రభువు, ఒకే విశ్వాసం ఉన్నాయి. ఒకే బాప్తిస్మం, ఒకే దేవుడు. విశ్వాసులముగా మనం పంచుకోవలసిన ముఖ్యమైన నమ్మకాలు ఇవి. ఇతర విషయాలు సాంస్కృతిక, సాంప్రదాయ, వ్యక్తిగత ప్రాధాన్యత కావచ్చు. తరచుగా క్రైస్తవులముగా మనం చిన్న, అప్రధానమైన సమస్యలలో చిక్కుకుంటాము, అదే సమయంలో మనకు ఉమ్మడిగా ఉన్న ఆత్మను మరచిపోతాము. క్రైస్తవులలో ఈ విధమైన సంస్కృతి, వైఖరి పూర్తిగా తప్పు. ప్రయాసపడమని దేవుడు కోరిన దానికి ఇది వ్యతిరేకం. సంఘర్షణకు బదులు సమాధానమును, విభజనకు బదులు ఐక్యతను కోరుకునే వ్యక్తులముగా మనం ఉండాలి.

రోమా 15:7 లో పౌలు ఇలా వ్రాశాడు,"*కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చు కొనుడి.*"మనం విభేదించు వారిని అంగీకరించి ప్రేమించడం ద్వారా దేవుణ్ణి మహిమపరచవచ్చు.

**దాని గురించి ఆలోచించండి**

మీ సమాధానాలను మీ నోట్‌బుక్‌లో రాయాలని జ్ఞాపకం ఉంచుకోండి.

- మీ గ్రామంలో అంగీకరించడానికి కష్టపడుతున్న వ్యక్తులు ఎవరు?
- మీరు ఏయే రంగాలు, అంశాల్లో విభేదిస్తున్నారు? అవతలి వ్యక్తి కోణం నుండి దీని గురించి ఆలోచించడానికి ప్రయత్నించండి. వారి ఆలోచనలు, భావాలు ఎక్కడ నుండి వస్తున్నాయో ఆలోచించండి.
- మీరు ఈ వ్యక్తితో ఏ విధంగా విభేదిస్తారు? పరిస్థితిని మెరుగు పరిచేందుకు మీరు ఏమి చేయవచ్చు?

# 9



# విశ్వాసం కలిగి ఉండండి

*విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క*
*నిజస్వరూపమును, అదృశ్యమైనవి*
*యున్నవనుటకు రుజువునై యున్నది.*

హెబ్రీయులు 11:1

**లక్ష్యం**

ఈ పాఠం బైబిలులో విశ్వాసం ఉన్న వ్యక్తులకు సంబంధించి కొన్ని ఉదాహరణలను అర్థం చేసుకోవడానికి మరియు మా గ్రామంలో మాకు వాటి భావాన్ని అర్థం చేసుకోవడానికి మాకు సహాయం చేస్తుంది.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు**:

- విశ్వాసం అంటే ఏమిటో తెలుసుకున్నారు
- బైబిల్‌లో విశ్వాసం ఉన్న వ్యక్తుల వృత్తాంతముల గురించి మరియు వారిలాగే మనం ఏవిధంగా విశ్వాసం కలిగి ఉండవచ్చో తెలుసుకున్నారు
- చిన్న మొత్తంలో విశ్వాసం కూడా భారీ ప్రభావాన్ని చూపుతుందని అర్థం చేసుకున్నారు

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గత పాఠాన్ని తిరిగి చూడడానికీ, మరియు మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించదానికి మేము మిమ్ములను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- ప్రార్థన మరియు ఇతరుల కోసం ప్రార్థించడం గురించి చివరి పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- ఈ వారం మీరు ఎవరి కోసమైనా ప్రార్థించారా? ఏవిధంగా జరిగింది? మీకు ఏవిధంగా అనిపించింది? ఏం జరిగింది?
- మీరు ఈ వారం లైఫ్ గ్రూప్‌గా కలిసి ప్రార్థన చేశారా? ఏవిధంగా జరిగింది? మీకు ఏవిధంగా అనిపించింది? ఏం జరిగింది?

**బైబిలువచన భాగం**

ఈ భాగాన్ని కొన్ని సార్లు బిగ్గరగా చదవండి మరియు పదాల గురించి జాగ్రత్తగా ఆలోచించండి.

*1 విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది... 6 విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా.*

హెబ్రీయులు *11:1* మరియు *6*

**బోధన: విశ్వాసం అంటే ఏమిటి?**

విశ్వాసం అంటే ఏమిటి? ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ విశ్వాసం అంటే "ఎవరిలోనైనా లేదా దేనిలోనైనా పూర్తి నమ్మకం లేదా విశ్వాసం" అని చెపుతుంది. విశ్వాసం అంటే దేవునిలో పూర్తి నమ్మకం లేదా విశ్వాసం.

విశ్వాసం యొక్క కొన్ని ఉదాహరణలు ఇక్కడ ఉన్నాయి:

- మనం రక్షింపబడ్డాము మరియు ఎప్పటికీ ప్రభువైన యేసుతో ఉంటాము అనే పూర్తి నమ్మకం

మరియు విశ్వాసం ఉంది. మనం రక్షించబడ్డామని మనకు నమ్మకం ఉంది.

- దేవుడు మన పట్ల పరిపూర్ణ ప్రేమతో వ్యవహరిస్తాడనే పూర్తి నమ్మకం మరియు విశ్వాసం ఉంది. ఆయన మనలను చెడుగా చూడడు. దేవుని పరిపూర్ణ ప్రేమ మరియు స్వభావంలో మనకు విశ్వాసం ఉంది.
- దేవుని చిత్తాన్ని చేయడానికి మనం అడుగు పెట్టినప్పుడు, మనం చేయలేనిది ఆయన చేస్తాడనే పూర్తి నమ్మకం మరియు విశ్వాసం ఉంది. ఆయన సమకూర్పులో మనకు విశ్వాసం ఉంది.
- పరిశుద్ధాత్మ మనతో ఉన్నాడని, మనకు జీవం పోస్తూ, దేవుని చిత్తాన్ని జీవించడానికి సహాయం చేస్తున్నాడని పూర్తి నమ్మకం మరియు విశ్వాసం ఉంది. ఆయన ఆత్మ ద్వారా దేవుని సహాయంపై మనకు విశ్వాసం ఉంది.

విశ్వాసం అనేది మన గురించి లేదా మన సామర్థ్యం గురించి కాదు. మనం దేనినైనా నమ్మడానికి ఎంత కష్టపడతాం అనే దాని మీద ఆధారపడి ఉండదు. అసాధ్యమైనది జరుగుతుందని గుడ్డి మాటలు కాదు, అది మూర్ఖత్వం.

బదులుగా, విశ్వాసం దేవుడు మరియు ఆయన స్వభావం గురించినది. విశ్వాసం అంటే మనల్ని ప్రేమిస్తున్న, మార్పులేని, నమ్మదగిన దేవుణ్ణి నమ్మడం. మనము విశ్వాసముతో ఆయన చిత్తానుసారముగా అడుగు పెట్టినప్పుడు, దేవుడు మనలను అనాథలుగా విడిచిపెట్టడు. అతడు అక్కడే ఉంటాడు. దేవుని స్వభావం గురించి మనం విశ్వసించేది మన నమ్మకం, విశ్వాసం మరియు ఆయన పట్ల మన ప్రవర్తనపై ప్రభావం చూపుతుంది.

ఆచరణాత్మక ఉదాహరణ ద్వారా ఒకరి స్వభావంలో నమ్మకం మరియు విశ్వాసం గురించి మనం ఆలోచించవచ్చు. ఒక స్నేహితుడు మీ నుండి కొంత డబ్బును అప్పుగా అడుగుతున్నాడని ఊహించుకోండి మరియు మీకు తిరిగి చెల్లిస్తానని వాగ్దానం చేసాడు. మీరు ప్రతిస్పందించే విధానం మీ స్నేహితుడి గురించి మీరు విశ్వసించే దానిపై ఆధారపడి ఉంటుంది.

- మీ స్నేహితుడు తన డబ్బును చూసుకోవడంలో మంచివాడని మరియు అతడు నిజాయితీపరునిగా ఉన్నాడని మీరు గమనించినట్లయితే, మీరు వారికి డబ్బు ఇవ్వడానికి ఎంచుకునే అవకాశం ఉంది. అతని స్వభావం గురించి మీకు తెలిసిన దాని ఆధారంగా మీరు డబ్బును తిరిగి పొందుతారనే నమ్మకం మీకు ఉంది.
- మీ స్నేహితుడు తన డబ్బును చూసుకోవడంలో మంచివాడు కాదని మరియు అతడు చెప్పేది ఎల్లప్పుడూ చేయడని మీరు గమనించినట్లయితే, మీరు అతనికి డబ్బు ఇవ్వకూడదని ఎంచుకునే అవకాశం ఉంది. అతని స్వభావం గురించి మీకు తెలిసిన దాని ఆధారంగా మీరు డబ్బును తిరిగి పొందుతారనే నమ్మకం మీకు లేదు.

దేవుడు మంచివాడని, దయగలవాడని, న్యాయవంతుడని, ప్రేమగలవాడని మనకు తెలుసు, కాబట్టి మనం ఆయన స్వభావమును విశ్వసించవచ్చు మరియు ఆయనలో విశ్వాసం ఉంచవచ్చు. ఆయన ఎల్లప్పుడూ

మంచివాడు, దయగలవాడు, న్యాయవంతుడు, ప్రేమగలవాడుగా ఉంటాడని తెలుసుకుని మనం ఆయనకు సేవ చేయవచ్చు. దేవునిలో మరియు ఆయన ఎవరై ఉన్నాడో మనకు విశ్వాసం ఉన్నప్పుడు, మంచి మరియు చెడు పరిస్థితులలో మనం ఆయనను అనుసరించవచ్చు.

**ప్రశ్నలు: విశ్వాసం అంటే ఏమిటి?**

- విశ్వాసం అంటే ఏమిటి?
- మీకు దేవుడిలో విశ్వాసం ఉందా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
- మీరు మీ చర్యల ద్వారా దేవునిపై లేదా వ్యక్తిపై మీకున్న విశ్వాసాన్ని ఎప్పుడు ప్రదర్శించారో ఉదాహరణగా చెప్పండి మరియు దీని ద్వారా మీరు నేర్చుకున్న వాటిని వివరించండి.

**బైబిలువచన భాగం**

హెబ్రీయులు 11 బైబిలు నుండి విశ్వాసాన్ని ప్రదర్శించిన కొంతమంది వ్యక్తుల గురించి చెపుతుంది. ఇది విశ్వాసాన్ని అర్థం చేసుకోవడానికి మనకు సహాయం చేస్తుంది.

*1 విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది.*
*2 దానినిబట్టియే పెద్దలు సాక్ష్యముపొందిరి.*
*3 ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము.*

*4 విశ్వాసమునుబట్టి హేబెలు కయీనుకంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలనుగూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమునుబట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసముద్వారా మాటలాడుచున్నాడు.*
*5 విశ్వాసమునుబట్టి హనోకు మరణము చూడకుండునట్లుకొని పోబడెను; అతడు కొనిపోబడకమునుపు దేవునికి ఇష్టుడై యుండెనని సాక్ష్యము పొందెను; కాగా దేవుడతని కొని పోయెను గనుక అతడు కనబడలేదు.*

*6 విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా.*

*7 విశ్వాసమునుబట్టి నోవహు అదివరకు చూడని సంగతులనుగూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై, తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధముచేసెను; అందువలన అతడు లోకముమీద నేరస్థాపనచేసి విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసుడాయెను.*

*8 అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్లెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలువెళ్లెను.*

*9 విశ్వాసమునుబట్టి అతడును, అతనితో ఆ వాగ్దానమునకు సమానవారసులైన ఇస్సాకు యాకోబు*
*అనువారును, గుడారములలో నివసించుచు, అన్యుల దేశములో ఉన్నట్టుగా వాగ్దత్తదేశములో*
*పరవాసులైరి.*
*10 ఏలయనగా దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో, మూలాధారాలుగల ఆ పట్టణముకొరకు*
*అబ్రాహాము ఎదురుచూచుచుండెను.*
*11 విశ్వాసమునుబట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను గనుక తాను*
*వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తిపొందెను.*
*12 అందుచేత మృతతుల్యుడైన ఆ యొకనినుండి, సంఖ్యకు ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి*
*లెక్కింప శక్యముకాని యిసుకవలెను సంతానము కలిగెను.*

*హెబ్రీయులు 11:1-12*

హెబ్రీయుల గ్రంథంలోని వ్యక్తులందరూ పాత నిబంధన నుండి వచ్చినవారే. వచనభాగం రచయిత ఈ వ్యక్తులందరినీ గుర్తించే యూదులకు వ్రాస్తున్నాడు. వీళ్ళ వృత్తాంతములు తెలుసుకోని మనం ఎదగలేదు గనుక వాళ్ళు చెప్పే గొప్ప ఉదాహరణలూ, వృత్తాంతములూ నేర్చుకోవాలి.

విశ్వాసం అంటే మనం చూడలేని వాటిని నమ్మడం మరియు విశ్వసించడం. విశ్వాసం లేకుండా దేవుణ్ణి సంతోషపెట్టడం అసాధ్యం. దేవుని పిల్లలుగా ఉన్న వ్యక్తులు ఇతరులకన్నా భిన్నమైన నియమాలకు అనుగుణంగా జీవించాలి. ఉదాహరణకు దేవుడు సమకూరుస్తానని చెప్పినప్పుడు, మనం దానిని విశ్వసించాలి మరియు తదనుగుణంగా ప్రవర్తించాలి. దేవుడు మనలను రక్షిస్తానని చెప్పినప్పుడు, మనం దానిని నమ్మాలి మరియు దాని ప్రకారం నడుచుకోవాలి.

పై భాగం నుండి ఇద్దరు వ్యక్తులను తీసుకుంటే, బైబిలులోని పాత నిబంధనలో ఇద్దరు వ్యక్తులకు విశ్వాసం అంటే ఏమిటో మనం చూస్తాము.

**బోధన: నోవహు వృత్తాంతం** (ఆదికాండము 6-9 అధ్యాయాలలో కనుగొనబడింది)

హెబ్రీయులు 11:7 నోవహు విశ్వాసం గురించి మాట్లాడుతుంది.

ఆదికాండము 6:22లో, “దేవుడు తనకు ఆజ్ఞాపించిన ప్రకారమే నోవహు ప్రతిదీ చేసాడు” అని చెప్పబడింది. దేవుడు వరదను పంపబోతున్నాడు మరియు ఇంకా దేవుడు తనను నమ్మిన వారిని రక్షించాలనికోరాడు. నీరు లేని చోట ఓడను నిర్మించమని నోవహును అడిగాడు. ప్రజలు నోవాను ఎగతాళి చేశారు మరియు అతడు వెర్రివాడని భావించారు. అప్పుడు నీరు వచ్చింది మరియు నోవహు మరియు అతని కుటుంబం తప్ప అందరూ చంపబడ్డారు. దేవునిలో నోవహుకున్న విశ్వాసం అతని ప్రాణాన్ని కాపాడింది.

విశ్వాసానికి క్రియ అవసరం. అంటే కారణాన్ని పూర్తిగా అర్థం చేసుకోక పోయినా దేవుడు మనలను అడిగేవాటిని మనం చేస్తాము అని అర్థం.

**ప్రశ్నలు: నోవహు వృత్తాంతం**

ఆదికాండము 6-9 మరియు హెబ్రీయులు 11:7 చదవండి మరియు మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

- నోవహు దేవునిలో తన విశ్వాసాన్ని ఏవిధంగా చూపించాడు మరియు అతని విశ్వాసం కారణంగా అతడు ఏ చర్య తీసుకున్నాడు?
- నోవహు విశ్వాసం కారణంగా ఏమి జరిగింది?
- నోవహుకు విశ్వాసం లేకపోతే ఏమి జరిగేది?
- నోవహుకు దేవునిలో నమ్మకం ఉందని మీరు ఎందుకు అనుకుంటున్నారు మరియు ఆయన మాదిరి నుండి మనం ఏమి నేర్చుకోవచ్చు?

*"దేవునికి తనకంటే గొప్ప ప్రణాళిక ఉందని నోవహుకు పూర్తి నమ్మకం మరియు విశ్వాసం ఉంది. నాకు అర్థం కాని పనిని చేయమని దేవుడు నన్ను అడిగినప్పుడు నేను ఆయన ప్రణాళికను విశ్వసించగలనని నమ్మడానికి నోవహులాగా నేను విశ్వసించగలను."* - ***ఆగ్నెస్***

**బోధన: అబ్రాహాము వృత్తాంతం** (ఆదికాండము 12 మరియు 17 అధ్యాయాలలో కనుగొనబడింది)

హెబ్రీయులు 11:8-12 అబ్రాహాము మరియు అతని భార్య శారా విశ్వాసం గురించి మాట్లాడుతుంది.

అబ్రాహాము వృద్ధుడైనా, అతని భార్య పిల్లలులేనిది అయినా అతనికి కుమారుడు పుడతాడని దేవుడు చెప్పాడు. అతని భార్య దీనిని అస్సలు నమ్మలేదు, ఆ విషయం చెప్పినప్పుడు ఆమె నవ్వింది మరియు నవ్వింది. అతని వంశస్థులు నక్షత్రాల వలె అనేక మంది ఉంటారని దేవుడు అతనికి చెప్పాడు. అబ్రాహాము నమ్మడానికి కష్టపడ్డాడు. అతడు తన సేవకురాలితో పరుండినప్పుడు అది తన సొంతగా జరిగించేలా ప్రయత్నించాడు. అయితే, అతడు చివరికి విశ్వసించాడు. దేవుడు అబ్రాహాము మరియు అతని భార్యకు ఒక బిడ్డను ఇచ్చాడు మరియు వారికి తన వాగ్దానాన్ని నెరవేర్చాడు.

అతడు సంపూర్ణ వాగ్దానాన్ని పొందకముందే చనిపోయినప్పటికీ అతనికి విశ్వాసం ఉంది. అతని వంశస్థులు ఇంకా ఆకాశంలోని అనేక నక్షత్రాల వలె మారలేదు. దేవుడు మన ప్రార్థనలకు జవాబివ్వడానికి లేదా తన వాగ్దానాన్ని నెరవేర్చడానికి కొన్నిసార్లు మనం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది. ఈనాడు అబ్రహాము వంశస్థులందరూ ఇశ్రాయేలు దేవునియందు విశ్వాసముంచినవారు. దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాడు.

**ప్రశ్నలు: అబ్రాహాము వృత్తాంతం**

ఆదికాండము 12 మరియు 17 మరియు హెబ్రీయులు 11:8-12 చదివి మీ నోట్‌బుక్‌లో ఈ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

- దేవునిలో విశ్వాసం లేనప్పుడు అబ్రాహాము ఏ చర్య జరిగించాడు?
- అబ్రాహాము దేవునిలో విశ్వాసం ఉంచినప్పుడు ఏ కార్యాన్ని జరిగించాడు?
- అబ్రాహాము విశ్వాసం కారణంగా ఏమి జరిగింది?
- అబ్రాహాముకు దేవునిలో విశ్వాసం ఉందని మీరు ఎందుకు అనుకుంటున్నారు మరియు ఆయన మాదిరి నుండి మనం ఏమి నేర్చుకోవచ్చు?

**బోధన: విశ్వాసంలో దృఢంగా నిలబడండి**

ప్రజలు అతనిని చూసి నవ్వినప్పటికీ, నోవహు ఎల్లప్పుడూ విశ్వాసం కలిగియున్నాడు మరియు దేవుణ్ణి విశ్వసించాడు. అతని జీవితం మరియు అతని కుటుంబం యొక్క జీవితాలు రక్షించబడ్డాయి! దేవుడు తన వాగ్దానాలను నెరవేర్చాలని చూడవలసి వచ్చింది.

శారా అబ్రహామును చూసి నవ్వింది మరియు అబ్రాహాముకు ఎప్పుడూ విశ్వాసం ఉండదు, అతడు దానిని తన సొంతగా జరిగించేలా ప్రయత్నించాడు. అయినప్పటికీ అతడు చివరికి విశ్వసించి ఒక బిడ్డను పొందాడు. అతడు తన కోసం శారా కోసం ఒక బిడ్డవిషయంలో దేవుని వాగ్దానం నెరవేరడం చూడవలసి వచ్చింది. అయితే అతని సంతానం నక్షత్రాల వలె అనేకమంది అవుతారనే వాగ్దాన నేరవేర్పును చూడలేకపోయాడు. అది అబ్రహం జీవితకాలం కంటే ఎక్కువ సమయం పడుతుంది.

కొన్నిసార్లు ప్రజలు మనలను చూసి నవ్వుతారు.
కొన్నిసార్లు మనకు విశ్వాసం లేదన్న భావన కలుగుతుంది.
కొన్నిసార్లు దేవుడు వాగ్దానం చేసినవన్నీ మనం ఎప్పుడూ చూడలేము.

అయితే నోవహు మరియు అబ్రాహాము వలే, మనం కూడా అదే దేవుణ్ణి సేవిస్తాము కాబట్టి మనం కూడా వారిలాగే విశ్వాసాన్ని కలిగి ఉండగలం!

**కార్యాచరణ: మీకు విశ్వాసం దేనికి అవసరం?**

మనం కొత్త లైఫ్ గ్రూప్‌ను ప్రారంభించడం కొనసాగిస్తున్నప్పుడు, మనం దేవునిలో విశ్వాసం ఉంచడం చాలా ముఖ్యం.

మీరు దేవునిలో నమ్మకం మరియు విశ్వాసాన్ని కలిగి ఉండవలసిన అవసరం ఏమిటి? దేవుడు అసాధ్యమైనదానిని చేయగలడని జ్ఞాపకం ఉంచుకోండి! మీ నోట్‌బుక్‌లో, మీ జీవితంలో మరియు మీ గ్రామంలోని నిర్దిష్ట విషయాల జాబితాను రూపొందించండి, ఉదాహరణకు ఎవరైనా స్వస్థత పొందడం కోసం, లేదా సమకూర్పు కోసం లేదా ఎవరైనా ప్రభువైన యేసును తెలుసుకోవడం కోసం. మీకు కావలసినంత దీర్ఘమైన జాబితాను వ్రాయండి!

మీ సమాజంలో లైఫ్ గ్రూప్ ఆమోదించబడటానికి అడ్డంకిగా మీరు చూస్తున్న నిర్దిష్ట పరిస్థితి ఉందా? మీ సమాజం ఎదుర్కొంటున్న అనేక మంది వ్యక్తులకు ఇబ్బందులు కలిగించే సవాలు ఉందా?

ఏదైనా కష్టాలు, బాధలు పడుతున్నవారు కొందరు ఉన్నారా?

పరిస్థితులు మరియు వ్యక్తుల కోసం ప్రార్థించడానికి విశ్వాసం అవసరం, ముఖ్యంగా పరిస్థితులు ఏవిధంగా మారతాయో మీరు చూడలేనప్పుడు. విశ్వాసం ద్వారా జీవించడం అంటే దేవుడు ఎంత మంచివాడనే విశ్వాసం ఆధారంగా మన జీవితాలలో మరియు సంఘంలో ఆచరణాత్మక చర్యలు తీసుకోవడం!

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

మీరు ప్రార్థన చేయాలనుకునే పరిస్థితులను మరియు వ్యక్తులను పంచుకుంటూ, గుంపుగా కలిసి ఈ కార్యాచరణను చేయండి. విశ్వాసంతో కలిసి నిలబడేందుకు కట్టుబడి, మీరు జాబితా చేసిన వాటి కోసం క్రమం తప్పకుండా ప్రార్థించండి.

*"మా గ్రామం మారుతుందని నేను నమ్మలేదు, బాధలు, అనారోగ్యం మరియు వాదించే వ్యక్తులు ఎల్లప్పుడూ ఉంటారని నేను అనుకున్నాను. దేవుడు దానిని మార్చగలడని నమ్మే విశ్వాసం నాకు లేదు. విశ్వాసం నా గురించి లేదా నా గ్రామం గురించి కాదు, అది దేవుని గురించి మరియు ఆయన ఏమి చేయగలడు అని నేను గ్రహించే వరకు! ఆయన నా గ్రామాన్ని ప్రేమిస్తున్నాడు మరియు గ్రామస్తులకు సహాయం చేయాలనుకుంటున్నాడు. కాబట్టి నేను అసాధ్యమని భావించిన వాటి కోసం ప్రార్థించడం ప్రారంభించాను - మరియు దేవుడు సమాధానం ఇచ్చాడు! ఆయన ఒక గ్రామస్థుడిని స్వస్థపరిచాడు మరియు సంఘములు కలిసి పనిచేయడానికి ఒక మార్గం చేసాడు. దేవుడు ప్రతి ప్రార్థనను వింటాడు, ఆయన వెంటనే సమాధానం చెప్పక పోవచ్చు, అయితే ఆయన అన్ని సమయాలలో పని చేస్తున్నాడని నేను నమ్ముతున్నాను." - **ముతాంబో***

**వృత్తాంతం**: **సోదరుడు ఆండ్రూ**

"ఒక కమ్మరి కుమారుడు, బ్రదర్ ఆండ్రూ హైస్కూల్ కూడా పూర్తి చేయలేదు. అయితే, అతని చెడు నేపథ్యంలో, పరిమిత విద్యతో, పోషణ, నిధులు లేకుండా పనులు జరగడం అసాధ్యమని అనేక మంది చెప్పినప్పటికీ దేవుడు ఈ సాధారణ డచ్ వ్యక్తినిఉపయోగించాడు. యుగోస్లేవియా నుండి ఉత్తర కొరియా వరకు, సహోదరుడు ఆండ్రూ విశ్వాసులకు బైబిళ్లను మరియు ప్రోత్సాహాన్ని తీసుకురావడానికి సువార్తకు విరుద్ధమైన దేశాలలోనికి చొచ్చుకుపోయాడు. అనేక మార్లు అతడు ఇతరుల కోసం చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో మరియు సమస్యలలో తనను తాను ఉంచుకున్నాడు.

"ఆండ్రూ తన వీసా కోసం చెల్లించాల్సిన అవసరం వచ్చినప్పుడు దేవుడు అద్భుతంగా అందించాడనడానికి ఒక ఉదాహరణ. వీసా కోసం తన దరఖాస్తును పంపడానికి ముందు రోజు ఆండ్రూ ఒక సందర్శకుడిని స్వీకరించినప్పుడు, వీసా కోసం చెల్లించడానికి సందర్శకుడు తనకు డబ్బు ఇవ్వడానికి వస్తాడని అతడు నమ్మకంగా ఉన్నాడు. అయితే సందర్శకుడు రిచర్డ్, ఆండ్రూ గ్లాస్గోలోని మురికివాడలో కలుసుకున్న వ్యక్తి. రిచర్డ్

ఇవ్వడానికి రాలేదు, అడగడానికి. రిచర్డ్‌కు ఇవ్వడానికి తన వద్ద డబ్బు లేదని ఆండ్రూ వివరించాడు, అయితే అతడు మాట్లాడుతున్నప్పుడు, ఆండ్రూ నేలపై షిల్లింగ్ చూశాడు. ఈ షిల్లింగ్ ఆండ్రూ తన వీసా కోసం చెల్లించవలసిని డబ్బు తద్వారా అతడు బైబిలు పాఠశాలలో ఉండగలడు. ఆండ్రూ షిల్లింగ్‌ను తన కోసం ఉంచుకునే బదులు రిచర్డ్‌కు షిల్లింగ్‌ను ఇచ్చాడు. ఆండ్రూ సరైనదని తనకు తెలిసిన దానిని చేసాడు, అయితే దేవుడు ఏవిధంగా అందిస్తాడు? నిమిషాల తరువాత, ఆండ్రూకు ఒక లేఖ వచ్చింది మరియు దానిలో 30 షిల్లింగ్‌లు ఉన్నాయి! దేవుడు తన మార్గంలో అందించాడు, సమకూర్పు (దైవ సహాయం)యొక్క అద్భుతమైన రూపం.

"తదుపరి సంవత్సరాలలో, ఆండ్రూ తన జీవితాన్ని కమ్యూనిస్ట్ దేశాలలోని సంఘం అవసరాలకు అంకితం చేశాడు. [కమ్యూనిస్ట్ దేశాలలో, బైబిలు అమ్మడానికి, ముద్రించడానికి లేదా చదవడానికి అనుమతించబడలేదు. ప్రభుత్వం క్రైస్తవులు మరియు సంఘాలను వ్యతిరేకించింది, కాపరులను ఖైదు చేయడం మరియు సాధారణ పురుషులు మరియు స్త్రీల జీవితాన్ని చాలా కష్టతరం చేసింది].

"దేవుడు ఆండ్రూకు కొత్త ఫోక్స్‌వ్యాగన్ బీటిల్ కారును అనుగ్రహించాడు, దానితో సహోదరుడు ఆండ్రూ అవసరమైన దేశాలకు బైబిళ్లు మరియు సాహిత్యాన్ని అక్రమంగా రవాణా చేశాడు. మొదటి కొన్ని సంవత్సరాలు ఒంటరిగా పని చేస్తూ, ఆండ్రూ కమ్యూనిస్ట్ దేశాలలో సంఘములకు సేవ చేయడంలో అవిశ్రాంతంగా పనిచేశాడు. ఆండ్రూ ఒక పర్యటన ముగించిన తరువాత హాలండ్‌కు తిరిగి వెళ్లి అక్కడ తన అనుభవాన్ని పంచుకుని, ఒక దేశం తరువాత దేశానికి తిరిగి వెళ్తుండేవాడు. ప్రతి యాత్రలో దేవుడు ఏవిధంగా అద్భుతంగా సమకూర్చాడు అనే అనేక వృత్తాంతాలను తనను కలిసిన దైవభక్తిగల విశ్వాసులతో పంచుకొనేవాడు."[12]

**బోధన: చిన్నగా ప్రారంభించడం**

విశ్వాసం యొక్క వరం అనేది ఆత్మీయ వరం. యాకోబు 1:6 మనం అడిగినప్పుడు, మనం నమ్మాలి మరియు సందేహించకూడదు. దేవుడు మనకు దానిని ఇస్తాడు అని తెలిసి మనం మరింత విశ్వాసం కోసం అడగవచ్చు!

పర్వతాలను కదిలించాలంటే మనకు ఆవగింజ అంత విశ్వాసం మాత్రమే అవసరమని ప్రభువైన యేసు చెప్పాడు. ఆవగింజ అతి చిన్న విత్తనం అయినప్పటికీ అది పెద్ద చెట్లలో ఒకటిగా ఎదిగింది కాబట్టి ఆయన ఇలా అన్నాడు! మీరు ఎప్పుడైనా మీ చేతిలో విత్తనం పట్టుకున్నారా? ఇది చిన్నది, అవునా? చాలా చిన్నది మీరు దానిని చూడలేరు. ఇంకా మీరు దానిని నాటినప్పుడు, దానిని పోషించినప్పుడు మరియు దానిని చూసుకున్నప్పుడు, అది పెరుగుతుంది మరియు పెరుగుతుంది మరియు పెరుగుతుంది! అది మన విశ్వాసం లాంటిదని దేవుడు చెప్పాడు. మనకు చిన్న విషయాలపై మాత్రమే విశ్వాసం ఉంటే, అప్పుడు ప్రోత్సహించబడండి మరియు మీరు చిన్న విషయాల కోసం దేవుణ్ణి విశ్వసిస్తే మీ విశ్వాసం పెరుగుతుంది. అప్పుడు మీరు పెద్ద విషయాల పట్ల విశ్వాసం కలిగి ఉంటారు.

[12]వోర్టెస్, డేవిడ్ ఎన్. (10 ఫిబ్రవరి 2012), బ్రదర్ ఆండ్రూ జీవచరిత్ర. 28 ఏప్రిల్ 2020న యాక్సెస్ చేయబడింది. లభ్యత స్థలం https://www.inspirationalchristians.org/evangelists/brother-andrew-biography/

చిన్న పాప పెద్ద బలమైన వ్యక్తిగా ఎదగగలదు.
చాలా చిన్న పురుగు పంటలకు భారీ విధ్వంసం కలిగిస్తుంది.
ఒక చిన్న ఇటుక భారీ భవనాన్ని పూర్తి చేయగలదు.
చిన్న విషయాలు ముఖ్యమైనవి మరియు అవి పెద్ద మార్పును కలిగిస్తాయి!

ఒక ఆవ చెట్టు పూర్తిగా పెరిగిన తరువాత అది దాని స్వంత విత్తనాలను ఉత్పత్తి చేయగలదు మరియు వాటిని నాటితే అవి కూడా పెద్ద వృక్షాలుగా పెరుగుతాయి! ఇతర వ్యక్తులలో విశ్వాసం యొక్క విత్తనాలను స్థాపించడానికి మరియు వారు కూడా ఎదగడానికి దేవుడు మిమ్ములను ఉపయోగించబోతున్నాడు. మీరు ఒక వ్యక్తి కోసం అలా చేశారా మరియు వారి విశ్వాసం పెరిగిందా అని ఆలోచించండి. మీరిద్దరూ మరో ఇద్దరు వ్యక్తుల కోసం చేశారా మరియు వారు పెరిగినప్పుడు వారు ఇతరులలో విత్తనాలు నాటారా అని ఆలోచించండి. అలా జరుగుతూ ఉంటే ఊహించుకోండి. అది ఏ తేడా చేస్తుంది? మీ గ్రామంలో చాలా మంది ప్రజలు ప్రభువైన యేసుపై విశ్వాసం కలిగి ఉంటారు, దేవుడు అద్భుతమైన పనులు చేయగలడు!

**లైఫ్ గ్రూప్ వృత్తాంతం**

ఫ్రాంక్ మరియు జియోఫ్రీ * ఇద్దరూ కప్విలాలో నివసిస్తున్నారు, ఇది టాంజానియా సరిహద్దుకు పక్కనే ఉన్న నాకొండేకు ఉత్తరాన 20కిమీ దూరంలో ఉంది.

ఫ్రాంక్ మరియు జాఫ్రీ ఇద్దరూ నాకొండలోని స్నేహితుని ద్వారా డిగ్నిటీ ఉద్యమం గురించి విన్న గ్రామీణ రైతులు. వారికి అన్ని రకాల వస్తువులు మరియు జీతాలు కూడా హామీ ఇస్తానని వారి స్నేహితుడు చెప్పగా, వారు అనుమానించారు.

సమాజానికి చెందిన ఒక బృందం ఫ్రాంక్ మరియు జియోఫ్రీని వెళ్లి నాకొండను సందర్శించిన డిగ్నిటీ టీమ్‌తో సమావేశమై నిజాన్ని తెలుసుకోవాలని కోరింది. వారి అనుమానాలు ఉన్నప్పటికీ, ఫ్రాంక్ మరియు జాఫ్రీ బృందంతో సమావేశమయ్యారు మరియు వారు పంచుకుంటున్న సందేశాన్ని విని ఆశ్చర్యపోయారు. ఇది డిగ్నిటీ వారికి ఏమి ఇస్తుందనే దాని గురించి కాదు లేదా జీతాల వాగ్దానాలను చేర్చలేదు - వారి స్నేహితుడు వారికి అబద్ధం చెప్పాడు. బదులుగా వారు బయట ముఖ్యమైన స్నేహితుడు లేదా స్పాన్సర్ ఉనికి అవసరం లేదని విన్నారు; వారు తమను, వారి సంబంధాలు, వారి వనరులు మరియు వారి చేతులు కలిగి ఉన్నారు. అయితే ముఖ్యంగా: వారికి దేవుడు ఉన్నాడు. ఫ్రాంక్ మరియు జియోఫ్రీ వింటున్నప్పుడు ఇది సరిపోతుందని అర్థం చేసుకోవడం ప్రారంభించారు! వారు తమ గ్రామానికి తిరిగి వచ్చినప్పుడు, వారు తమను ఎవరైనా విశ్వసించారని మరియు వారి దేవుడు జీవితాన్ని కనుగొనే సామర్థ్యాన్ని ఇచ్చాడని పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది.

ఫ్రాంక్ మరియు జాఫ్రీ ఇంటికి తిరిగి వచ్చారు మరియు వారు నేర్చుకున్న వాటిని తమను పంపిన వారితో పంచుకున్నారు మరియు వారు నేర్చుకున్న వాటిని వారి సంఘంలోని ప్రతి ఒక్కరికీ వివరించగలిగారు. ఒక సమాజంలో దేవుణ్ణి తెలిసిన వారు గ్రామంలోని కొన్ని భాగాలను ఏకం చేయగలరని, విశ్వాసం కలిగి ఉండేందుకు వారికి బోధించగలరని మరియు పరిష్కారాలను మరియు జీవితాన్ని కనుగొనడానికి కలిసి పనిచేయడం

ప్రారంభిస్తారనే నమ్మకాన్ని వారు పంచుకున్నారు.

వారి గ్రామంలో ఇప్పుడు మూడు లైఫ్ గ్రూప్‌లు ప్రభువైన యేసు గురించి తెలుసుకుని సంఘం కోసం కలిసి పనిచేస్తున్నాయి. దేవుడు అక్కడ నివసించే ప్రజల ద్వారా జీవితాన్ని మరియు పరివర్తనను సమాజం యొక్క హృదయంలో ఉంచాడు.

*గోప్యత కోసం పేర్లు మార్చబడ్డాయి

*"డిగ్నిటీ మీటింగ్‌కి వెళ్లిన తరువాత, లైఫ్ గ్రూప్‌ని ప్రారంభించమని దేవుడు నాకు చెప్పాడని నేను భావించాను, అయితే ప్రతి ఒక్కరినీ స్వాగతించడానికి నాకు డబ్బు, ఆహారం మరియు పెద్ద ఇల్లు కావాలని అనుకున్నాను. నేను నోవహు గురించి చదివినప్పుడు మరియు అతడు దేవుణ్ణి విశ్వసించగలడని మరియు ప్రభువు అతనికి ఆజ్ఞాపించిన ప్రతిదానిని చేయగలిగే విశ్వాసాన్ని కలిగి ఉన్నాడు - దేవుడు నాతో మాట్లాడుతున్నట్లు నాకు అనిపించింది! నాకు పూర్తిగా అర్థం కాకపోయినా దేవుడు నన్ను చేయమని కోరినట్లు నేను చేయాలనుకున్నాను. లైఫ్ గ్రూప్‌ని ప్రారంభించడానికి నాకు దేవునిపై నమ్మకం మరియు విశ్వాసం అవసరమని నేను గ్రహించాను, నాకు డబ్బు, ఆహారం లేదా పెద్ద ఇల్లు అవసరం లేదు!*
***– ఆగ్నెస్***

**ప్రశ్నలు: లైఫ్ గ్రూప్ వృత్తాంతం**

- తమ గ్రామంలో మార్పు తీసుకురావడానికి ఫ్రాంక్ మరియు జాఫ్రీకి ఏమి అవసరం?
- వారికి పెద్దవిగా అనిపించేవి (జీతం వంటివి) అవసరమా లేదా చిన్నవిగా అనిపించే (స్నేహం వంటివి) దేవుడు ఉపయోగించుకుంటాడనే విశ్వాసం వారికి ఉందా?
- ఫ్రాంక్ మరియు జెఫ్రీలు దేవునిపై తమ విశ్వాసాన్ని ఏవిధంగా చూపించారు మరియు వారి విశ్వాసం కారణంగా వారు ఏ చర్య తీసుకున్నారు?
- ఫ్రాంక్ మరియు జాఫ్రీ చర్యల ఫలితంగా ఏమి జరిగింది?
- వారి క్రియలు ఇతర వ్యక్తుల విశ్వాసంపై ఎలాంటి ప్రభావం చూపుతాయని మీరు అనుకుంటున్నారు?

**బోధన: సారాంశం**

ఈ పాఠంలో మనం విశ్వాసం ఉన్న వ్యక్తులకు సంబంధించిన అనేక ఉదాహరణలను పరిశీలించాము. నోవహు మరియు అబ్రాహాము విశ్వాసం కలిగి ఉన్నారు. సోదరుడు ఆండ్రూకు విశ్వాసం ఉంది. ఫ్రాంక్ మరియు జాఫ్రీ విశ్వాసం కలిగి ఉన్నారు.

వారు దేవునితో సంబంధాన్ని కలిగి ఉన్నందున, వారు దేవుని స్వభావాన్ని తెలుసుకున్నారు మరియు ఆయన నమ్మదగిన వాడు అని వారు విశ్వసించారు. వారు ఆయన స్వరాన్ని విన్నారు, ఆయన తమను నిరాశపరచడని వారికి తెలుసు, దేవుడు ఇంతకు ముందు అద్భుతమైన కార్యాలు చేయడాన్ని వారు చూశారు మరియు ఆయన మరల చేస్తాడని విశ్వాసం కలిగి ఉన్నారు. వారు దేవుని గురించి నమ్మిన దాని ఆధారంగా అందరూ చర్య తీసుకున్నారు.

విశ్వాసం అనేది దేవుని నుండి వచ్చిన వరం మరియు విశ్వాసం యొక్క ఈ వరం కాలక్రమేణా పెరుగుతుంది. మనం చిన్న విషయాల కోసం దేవుణ్ణి విశ్వసించడం ప్రారంభిస్తాము మరియు ఆయన అందించడాన్ని చూసినప్పుడు ఆయన పెద్ద మరియు పెద్ద మరియు పెద్ద క్రియలు చేయగలడని నమ్మడం మన విశ్వాసాన్ని పెంచుతుంది. మనం చర్య తీసుకున్నప్పుడు మరియు దేవుడు కార్యాన్ని జరిగిస్తున్న విధంగా మన విశ్వాసం పెరుగుతుంది.

**ప్రశ్నలు: సారాంశం**

- ఈ విభిన్న వ్యక్తుల వృత్తాంతముల గురించి మిమ్ములను ఏది ప్రోత్సహించింది?
- దేవుని పాత్ర కారణంగా మీకు ఈ నమ్మకం మరియు విశ్వాసం ఉందా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
- మీరు ఏ విశ్వాసాన్ని కలిగి ఉండాలనుకుంటున్నారు మరియు విశ్వాసాన్ని ఆచరించడం ప్రారంభించడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు?

**ప్రార్థించండి**

దేవుడు మార్పు తీసుకురావాలని మీరు కోరుకుంటున్న మీ గ్రామంలోని నిర్దిష్ట పరిస్థితుల జాబితాను తిరిగి చూడండి. దేవుడు మీకు విశ్వాస వరాన్ని ఇవ్వాలని మరియు మీరు ఇంతకు ముందు కంటే ఎక్కువ విశ్వాసం కోసం దేవుణ్ణి నమ్మడం ప్రారంభించడానికి ప్రార్థించండి. మీ జాబితాలోని పరిస్థితుల కోసం ప్రార్థించండి. ఈ పరిస్థితులలో కార్యం జరిగించాలని మరియు ఇతర వ్యక్తులలో విశ్వాసం యొక్క విత్తనాలను నాటమని దేవుణ్ణి అడగండి, అది పెరుగుతుంది మరియు పెరుగుతుంది మరియు పెరుగుతుంది!

**ఈ వారం చేయడానికి: విశ్వాసం కోసం కలిసి ప్రార్థించండి**

ఒకే స్థలం, రోజు మరియు సమయంలో లైఫ్ గ్రూప్‌గా కలుసుకోవడం కొనసాగించండి.

ఈ వారం, విశ్వాసం గురించి ఈ పాఠాన్ని చర్చించడానికి లైఫ్ గ్రూప్‌లోని కొంతమంది సభ్యులతో మరొక సమయంలో సమావేశమయ్యేలా ఏర్పాటు చేసుకోండి. ఈ పాఠంలో మీరు తయారుచేసిన ప్రార్థన జాబితాను వారితో పంచుకోండి, వారు జాబితాలో ఏమి జత చేస్తారో వారిని అడగండి. మీ గ్రామంలో నిర్దిష్ట వ్యక్తులు లేదా పరిస్థితులను మార్చడానికి మీరు గానీ లేదా మీ లైఫ్ గ్రూప్ గానీ విశ్వాసాన్ని కలిగియుండవచ్చు. మీ విశ్వాసాన్ని వృద్ధి చెయ్యమనీ, ఈ పరిస్థితులలో ప్రతిదాని విషయంలోనూ సహాయం చెయ్యమనీ దేవుణ్ణి ప్రార్థించండి.

ఉదాహరణకు, మీ గ్రామంలో మద్యానికి బానిసలైన వ్యక్తులు ఉండవచ్చు - వారి కోసం ప్రార్థించండి, ఈ పరిస్థితి మార్చబడడం చూడటానికి విశ్వాసం కోసం ప్రార్థించండి. మీ గ్రామంలో ఆహారం అవసరమయ్యే వ్యక్తులు ఉండవచ్చు - వారి కోసం ప్రార్థించండి, వారికి ఆహారం అందివ్వడానికి తగిన చర్యలు తీసుకోవడానికి విశ్వాసం కలిగి ఉండండి.

**దానిని వ్రాయండి**

- విశ్వాసం కోసం ప్రార్థించడానికి మీరు లైఫ్ గ్రూప్ సభ్యులను కలిశారా? గుంపు వ్యాయామం ఉపయోగకరంగా ఉందా? ఎందుకు?
- మీరు ఈ ప్రార్థనలకు ఏవైనా సమాధానాలు చూశారా?
- ఈ ప్రార్థనలకు సమాధానమివ్వడంలో భాగంగా ఉండటానికి మీరు ఏవైనా అవకాశాలను చూశారా?

**అదనపు కార్యకలాపాలు**
మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికి మరియు మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికి ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**: మీ ప్రార్థన జాబితాను చూడండి, రెండు లేదా మూడు మానవులను ఎంచుకోండి మరియు వాటి కోసం ప్రత్యేకంగా ప్రార్థించండి. ఆపై వాటిని ఒక కాగితంపై వ్రాసి, ఒక సంవత్సరం తరువాత మీరు తీసుకొనేలా ఆ కాగితాన్ని ఎక్కడైనా భద్రంగా దాచండి. ఒక సంవత్సరంలో దేవుడు ఏమి చేసాడో చూసి మీరు ప్రోత్సహించబడతారు!

**ఎంపిక 2**: ఒక విత్తనాన్ని తీసుకోండి, అది ఎంత చిన్నదిగా ఉందో చూడండి మరియు అది ఏ విధంగా పెరుగుతుందో ఆలోచించండి. విత్తనాన్ని నాటండి మరియు దానిని జాగ్రత్తగా చూసుకోండి, అది కాలక్రమేణా పెరుగుతుంది. మనం ఒకదానిని నాటినప్పుడు,ఏదైనా జరగబోతుంది అని నమ్ముతాము మరియు దాని నుండి ఒక మొక్క పెరుగుతుందని మనకు నమ్మకం ఉంటుంది. మీరు ఈ మొక్కను చూసిన ప్రతిసారీ, విత్తనం అంత చిన్న విశ్వాసం మనం దేవునిలో కలిగియుండవచ్చు అని జ్ఞాపకం చేసుకోండి. అయితే విశ్వాసం పెరగడానికి మరియు పెరగడానికి దేవుడు మనకు సహాయం చేస్తాడు.

**ఎంపిక 3**: యెహోషువా ఇశ్రాయేలీయులను యొర్దాను నది మీదుగా నడిపించినప్పుడు, యెహోషువా3లో, స్మారక చిహ్నంగా ఉంచడానికి నదిలో నుండి రాళ్లను తీసి వాటిని పోగు చేయమని పన్నెండు మంది వ్యక్తులకు చెప్పాడు. దేవుడు వారిని యొర్దాను నది గుండా ఏవిధంగా తీసుకువచ్చాడో జ్ఞాపకంచేసుకోవడానికి ఇది ఒక మార్గం మరియు ఇది తరువాతి తరానికి దేవుని విశ్వసనీయతను జ్ఞాపకం చేస్తుంది. దేవుడు మన ప్రార్థనలకు సమాధానమిచ్చిన సమయాలను జ్ఞాపకం ఉంచుకోవడం ముఖ్యం. కొన్నిసార్లు దేవుడు మీ ప్రార్థనలకు జవాబిచ్చాడని జ్ఞాపకం చేసుకోండి, ప్రతిసారీ మీరు ఈ సమయాలలో ఒకదానినిజ్ఞాపకం చేసుకొన్నకున్నప్పుడు ఒక చిన్న రాయిని కనుగొని మీ కిటికీ మీద ఉంచండి. మీరు ఒక చిన్న కుప్పను తయారు చేస్తారు, ఇది దేవుని విశ్వసనీయతను మీకు జ్ఞాపకం చేస్తుంది మరియు భవిష్యత్తు కోసం మీ విశ్వాసాన్ని పెంచుతుంది.

# 10



# సారాంశం– నేను ఏమి నేర్చుకున్నాను?

*మీలో ఈసత్క్రియ నారంభించినవాడు ప్రభువైన యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను.*

ఫిలిప్పీయులు 1:6

**లక్ష్యం**

మీరు ఇప్పుడు ***విలేజ్ జర్నీ*** పూర్తి చేసారు. మీరు నేర్చుకున్న దాని గురించి, మీ తదుపరి దశల గురించి ఆలోచించడానికి మేము ఇప్పుడు మీకు కొంత సమయం ఇవ్వాలనుకుంటున్నాము.

**ఈ పాఠం ముగిసే సమయానికి మీరు వీటిని కలిగి ఉంటారు:**

- గతంలో సహాయపడిన లేదా సహాయపడని వాటి గురించి ఆలోచిస్తారు.
- *విలేజ్ జర్నీ* లో మీరు నేర్చుకున్న వాటిని, చాలా సహాయకారిగా ఉన్న వాటిని జ్ఞాపకం చేసుకుంటారు.
- పట్టుదలతో ఉండడం, ఎప్పటికీ వదులుకోకపోవడం ఎంత ముఖ్యమో తెలుసుకుంటారు.

**వెనుతిరిగి చూడడం**

ప్రతి పాఠం ప్రారంభంలో, గతపాఠాన్ని తిరిగి చూడడానికీ, మీరు ఏమి చేసారు, దేవుడు మీకు ఏమి బోధించాడో ఆలోచించడానికి మేము మిమ్మలను ప్రోత్సహించాలనుకుంటున్నాము.

- విశ్వాసం గురించి గత పాఠం నుండి మీరు ఏమి నేర్చుకున్నారు?
- మీరు విశ్వసించవలసిన విషయాల జాబితాను రూపొందించడానికి మీ లైఫ్ గ్రూపులోని మొదటి సభ్యులను కలిశారా? మీరు ఈ వారం ప్రార్థనకు ఏవైనా సమాధానాలు చూశారా?
- మీరు నేర్చుకున్న వాటిని ఈ వారం ఎవరితోనైనా పంచుకున్నారా?

**వృత్తాంతము: ప్రయాణం**

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**

ములుబ్వా పాత్రను పోషించడానికి ఒక వాలంటీర్‌ని ఆహ్వానించండి. అతని ప్రయాణాన్ని కొనసాగించడానికి అతనికి చాలా వస్తువులను ఇవ్వండి. ప్రయాణాన్ని కొనసాగించడానికి అతనికి ఏదైనా ఇవ్వమని అందరినీ ఆహ్వానించండి. మీరు అతనికి ఇచ్చిన అనేక వస్తువులను తీసుకుని గది చుట్టూ తిరగడానికి ప్రయత్నించమని చెప్పండి!

ములుబ్వా తన ప్రయాణంలో పొదలోనికి బయలుదేరాడు. అతడు ఒక వారం మొత్తానికి సంచిని సర్దాడు. అతడు సంచిని సిద్ధం చేసాడు మరల సిద్ధం చేసాడు. ప్రయాణానికి కావాల్సినవన్నీ తన వద్ద ఉండేలా చూసుకోవాలనుకున్నాడు. అతడు తనతో తీసుకెళ్లడానికి తన ఇల్లు మొత్తం సర్దుకోవాలని నిర్ణయించుకున్నాడు!

వీపు మీద గోనె సంచి, చేతిలో రెండు బకెట్లు పెట్టుకుని బయలుదేరాడు.

కొన్ని రోజుల తరువాత, ములుబ్వా చాలా దూరం వెళ్ళలేదు! అతడు సంచిలో సర్దుకొన్నవన్నీ చాలా బరువుగా

ఉన్నాయి, అతడు చాలా నెమ్మదిగా నడుస్తున్నాడు.

అయితే అతడు ఇప్పటికీ తన మార్గంలో సహాయకరంగా ఉండవచ్చని భావించే వస్తువులను సేకరిస్తున్నాడు.

కాబట్టి ఇప్పుడు ములుబ్వా వీపుపై ఒక సంచి, తలపై ఒక బుట్ట, అతని చేతుల్లో మూడు బకెట్లు, అతని వెనుక ఒక మేక ఉంది.

ఇప్పటికీ అతడు మరింత ఎక్కువ సేకరిస్తున్నాడు, అతడు పొదలో జరిగే దేనికైనా సిద్ధంగా ఉండాలనుకుంటున్నాడు!

ములుబ్వా వీపుపై రెండు బస్తాలు, తలపై ఒక బుట్ట, చేతిలో మూడు బకెట్లు, తేనె, నీరు మూడుపాత్రలు, అతని వెనుక ఒక మేక, కోడి ఉన్నాయి.

ములుబ్వా ఇప్పుడు చాలా చాలా చాలా నెమ్మదిగా ముందుకు వెళ్తున్నాడు!

అనేకమంది తనను అధిగమిస్తున్నారని గమనించాడు. చిన్నసంచులు ఉన్న వ్యక్తులు చాలా వేగంగా కదలడాన్ని అతడు చూస్తున్నాడు.

ప్రయాణంలో ఒక చిన్న మార్గంలో అతడు చాలా కాలంగా పొదలో ఉన్న అనుభవజ్ఞుడైన ప్రయాణికుడిని కలుస్తాడు. వారు కలిసి రాత్రంతా గడుపుతారు, ఆ వ్యక్తి ములుబ్వాను తనతో చాలా వస్తువులను ఎందుకు తీసుకువెళుతున్నాడని అడిగాడు. ములుబ్వా మనిషికి అతడు ప్రారంభించిన అన్ని విషయాలు, అతడు మార్గంలో సేకరించిన అన్ని వస్తువులను చూపాడు. అతడు కొన్ని వస్తువులను సహాయకరంగా యెంచినందున ఉన్నందున కొన్ని వస్తువులు బాగా ఉపయోగించబడ్డాయి. ఇతర వస్తువులు ఉపయోగకరంగా లేవు. ములుబ్వాకు వాటి అవసరం లేదు! ఆ వ్యక్తి తన ప్రయాణానికి కొన్ని సాధారణ విషయాలు మాత్రమే అవసరమని చెప్పాడు, అతని మీద ఉన్న బరువు అంతా అతనిని నెమ్మదిస్తోంది. మనిషి చాలా ఉపయోగకరమైన వస్తువులను ఎత్తి చూపాడు.

కొన్ని రోజుల తరువాత ములుబ్వా ఒక విశ్రాంతి చోట ఆగాడు, తన సామాను మొత్తాన్ని తిరిగి సర్దాలని నిర్ణయించుకున్నాడు, అతడు ఇకపై ఇలా కొనసాగించలేడు! అతడు ఇప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి ఉంది - అతడు ఏ వస్తువులను తన వద్ద ఉంచుకుంటాడు? ఏ వస్తువులను వదిలించుకుంటాడు? అతడు తన ప్రయాణంలో ఏ కొత్త అంశాలను తీసుకుంటాడు?

**బోధన: మీ ప్రయాణం**

మీరు మీ సంఘంలో మార్పును చూడడానికి దేవుణ్ణి అనుసరించే ప్రయాణం ప్రారంభంలో ఉన్నారు!

ఏదైనా ప్రయాణంలాగే, మనంఒక సంచిని తీసుకొని, మనయాత్రకు అవసరమైన వాటిని జాగ్రత్తగా

సిద్ధపరుస్తాము. మనకు అవసరం లేనిదానిని దేనినీ సంచిలో ఉంచము. మనం మన సంచిలో చూసుకుని కొన్ని వస్తువులను బయటకు తీయాల్సి రావచ్చు.

మన సంచిలో గతంలో బాధ కలిగించే సంఘటనలు ఉండవచ్చు లేదా నిరుత్సాహపరిచే అనుభవం లేదా ఆలోచన ఉండవచ్చు. బహుశా మనం దేవుని గురించి తప్పుగా అర్థం చేసుకున్నాం. ములుబ్వా లాగా, మీరు ఈ పుస్తకాన్ని దేవునితో ఏ విధంగా చేయాలి. మీ గ్రామంలో ఏ విధంగా మార్చాలి అనే అన్ని రకాల పనికిరాని ఆలోచనలతో ప్రారంభించి ఉండవచ్చు. మనం ఈ అభిప్రాయాలు, అనుభవాలను మన సంచి నుండి తీసివేయాలి ఎందుకంటే మనం వాటిని మోస్తూ ఉంటే అవి మనలను నెమ్మదిపరుస్తాయి.

ప్రయాణంలో మనకు ఉపయోగపడే అభిప్రాయాలు, ఆలోచనలు కూడా ఉన్నాయి. అవి మనం వేగంగా వెళ్లేందుకు సహకరిస్తాయి. పెద్ద మార్పును కలిగించే కొన్ని సులభమైన మార్గాలను మీకు అందించడానికి మేము జర్నీని వ్రాసాము. మీకు చాలా సంక్లిష్టమైన అభిప్రాయాలు లేదా వివరణలు అవసరం లేదు. దేవుడే మీ కోసం నిర్దేశించిన మార్గంలో మీరు నడవాలి. ఇవి మనం ఉంచుకునేలా చూసుకోవాల్సిన అభిప్రాయాలు.

ఇప్పుడు మీరు కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి. ***విలేజ్ జర్నీ లో*** మీరు నేర్చుకున్న దాని నుండి, మీరు మీ ప్రయాణంలో ఎలాంటి అభిప్రాయాలు, ఆలోచనలను కొనసాగించబోతున్నారు? మీరు ఏ అభిప్రాయాలు, ఆలోచనలను వదిలించుకోబోతున్నారు?



*"వృత్తాంతములోని వ్యక్తి చాలా బరువైన సంచులు మోస్తున్నట్లు నేను భావించాను. నేను సంఘంలో బిజీగా ఉన్నాను, ఈ పనిని, ఆ పనిని చేస్తున్నాను. క్రైస్తవుడిగా ఉండడానికి, క్రైస్తవుని వలె జీవించాలని ఒత్తిడి తెచ్చాను. అయితే అది చాలా సామాన్యం అని అర్థం చేసుకోవడానికి ఈ వృత్తాంతం నాకు సహాయపడింది. నేను దేవుణ్ణి అనుసరించి, నేనేం చేయాలనుకుంటున్నానో ఆయనను అడగాలనుకుంటున్నాను, కాబట్టి నేను ఏమి చేయాలని ఆయన కోరుకుంటున్నాడో నాకు చూపించమని అడగడానికి నేను ప్రతిరోజూ సమయం తీసుకున్నాను. ఒక రోజు పొరుగువారికి సహాయం చేయడం, ఒక రోజు అనారోగ్యంతో ఉన్న నా స్నేహితుడి కోసం ప్రార్థించడం, ఒక రోజు నేను ప్రభువైన యేసును కలిసిన వృత్తాంతమును ప్రజలకు చెప్పడం."* - ***అసిసి***



**కార్యాచరణ: మీరు ఏమి తీసుకువెళుతున్నారు?**

మీ నోట్‌బుక్‌లో ఈ రెండు ప్రశ్నలకు సమాధానమివ్వడానికి 20 నిమిషాలు వెచ్చించండి.

- మీరు మీ ప్రయాణంలో ఎలాంటి అభిప్రాయాలను, ఆలోచనలను కొనసాగించబోతున్నారు?
- మీరు ఏ అభిప్రాయాలు, ఆలోచనలను వదిలించు కోబోతున్నారు?

మీరు ఈ ప్రశ్నలకు సమాధానమిచ్చేటప్పుడు, ఈ క్రింది విషయాల గురించి జాగ్రత్తగా ఆలోచించండి:

- దేవుడు ఎలాంటివాడు?

- మీ గ్రామంలో దేవుడు ఏ విధంగా పనిచేస్తాడు?
- మీరు ఇతర వ్యక్తులను ఏ విధంగా చూస్తారు? అవి ముఖ్యమైనవారా లేదా కేవలం దారిలో కలిసేలాంటి వారేనా?
- మీ జీవన విధానం మిమ్ములను వెనక్కు నెట్టిందా?
- మీరు సంఘాన్ని అర్థం చేసుకున్న విధానం మీకూ, మీ గ్రామానికీ సహాయపడిందా లేదా అడ్డంకిగా ఉందా?
- మీరు గతంలో ప్రయత్నించిన కార్యక్రమాలు లేదా ఆలోచనల వల్ల మీరు నిరుత్సాహానికి గురయ్యారా లేదా ప్రోత్సహించబడ్డారా?
- ఇతరులు మీ గురించి చెప్పిన దాని వల్ల మీరు బాధపడ్డారా లేదా మీరు చెప్పిన దానితో ఎవరినైనా బాధించారా?
- మీ జీవితంలో మీకు బాధాకరమైన అనుభవం జరిగిందా, మీరు ఇప్పటికీ ఆ బాధను అనుభవిస్తున్నారా?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**
ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతి వ్యక్తి వారి సమాధానాలను వ్రాసి, ఆపై చిన్న గుంపులలో పంచుకోండి.

**బోధన: వెనుతిరిగి చూడడం**

***విలేజ్ జర్నీ లో*** మనం నేర్చుకున్న ముఖ్య విషయాల సారాంశం ఇది.

**పాఠం 1: నీతి యొక్క శక్తివంతమైన వృక్షాలు, పాఠం 2: డిగ్నిటీ జర్నీ**

**దేవుని ప్రజలు నీతిగల బలమైన వృక్షాల వంటివారు,** వారు ఇతరులకు నీడను, ఆశ్రయాన్ని కల్పిస్తారు. మీరు ఒక శక్తివంతమైన వృక్షం, ప్రజలను ఏకం చేయడానికీ, ఇతరులను శక్తివంతమైన వృక్షాలుగా చేయడానికీ మీ గ్రామంలో మీకు ముఖ్యమైన పాత్ర ఉంది! **సాధారణ ప్రజలు ప్రభువైన యేసు కోసం అసాధారణమైన పనులు చేయగలరు**! మీరు మీ గ్రామంలో నూతనంగా ఒకదానిని ప్రారంభించవచ్చు. ఇతరులతో కలిసి పని చేయడంలో సహాయపడవచ్చు.

**పాఠం 3: సువార్త అంటే ఏమిటి? పాఠం 7 ప్రభువైన యేసు ప్రేమ & సందేశాన్ని పంచుకోవడం**

దేవుడు మనలను ఎంతగానో ప్రేమించాడనే శుభవార్త సువార్త. మనము ఈ క్షమాపణను అంగీకరించి శిక్ష నుండి విముక్తి పొందాలని నిర్ణయించుకోవచ్చు, మన జీవితాలను దేవునికి సమర్పించి, ఇప్పటి నుండి ఆయన మార్గంలో జీవించవచ్చు. మనం దీనిని నిర్ణయించుకున్నప్పుడు మనం దేవునితో సరిచేయబడతాము. మనం, మన గ్రామం, సంఘం, ప్రపంచంలోనికి వెళ్లి విషయాలను సరిదిద్దవచ్చు! **మన మాటలు, క్రియల ద్వారా ఇతరులతో సువార్త సందేశాన్ని, సత్యాన్నీ, ప్రేమనూ పంచుకోవచ్చు. ఇతరులు ప్రభువైన యేసులో జీవితాన్ని కనుగొనడంలో ఇది సహాయపడుతుంది,** ఇది సమాజాలను మారుస్తుంది. సువార్తను వినడానికీ, ప్రభువైన

యేసును కలుసుకోవడానికీ అనేకమందిని అనుమతిస్తుంది.

**పాఠం 4: జీవితం కుటుంబం ద్వారా, పాఠం 5: ప్రతి ఒక్కరికి ఒక స్థలం ఉంటుంది**

దేవుడు మనలను తన కుటుంబంలోనికి ఆహ్వానిస్తున్నాడు! కుటుంబాలు కలిసి పని చేస్తాయి, వారి విభాగాల ద్వారా పని చేస్తాయి, వారిని ఏకం చేసే వాటిపై దృష్టి పెడతాయి. ఇతర వ్యక్తులను కుటుంబంలోనికి ఆహ్వానిస్తాయి. **కుటుంబంలో ప్రతి ఒక్కరికీ ఒక పాత్ర ఉంటుంది,** ప్రతి వ్యక్తికి ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చే పాత్ర ఉంటుంది. ప్రజలు దీనిని గ్రహించడంలో సహాయపడే వ్యక్తిగా మీరు ఉండవచ్చు. **దేవుడు ప్రతి వ్యక్తిని తన కుటుంబంలో భాగంగా ఉండడానికి పిలిచాడు.** ఆయన ప్రతి వ్యక్తిని పిలిచినప్పుడు వారు తమ గ్రామాన్ని చేరుకోవడానికి, ప్రేమించడానికి దేవుని కుటుంబంగా ఏకం అవుతారు.

**పాఠం 6: గొప్ప చిన్న గుంపులను కొనసాగించడం**

మీ గ్రామంలో పనిచేసే దేవునికి లైఫ్ గ్రూపులు చాలా ముఖ్యమైనవి, అవి ప్రజలను ఒకచోట చేర్చి, సువార్తను సజీవంగా తీసుకువస్తాయి! మీ గ్రామంలో ఒక చిన్న గుంపు సమావేశం ఒక బైబిలు నమూనా: **ఒక లైఫ్ గ్రూపు, ఇది ప్రతి ఒక్కరూ భాగమై, కలిసి రావడం, నేర్చుకోవడం, స్వాగతించడం, ఇతరులకు సహాయం చేయడం, వారి విశ్వాసాన్ని కార్యరూపం దాల్చడం!**

**పాఠం 8: ప్రజల కోసం ప్రార్థించడం**

ప్రార్థన దేవునితో మనకున్న సంబంధం నుండి ప్రవహిస్తుంది. ప్రార్థన అనేది మనం వినడం, పని చేయడం, దేవుని ఆత్మలో కదలడాన్ని నేర్చుకునే మార్గం. **మనం ఇతరులతో కలిసి ప్రార్థించినప్పుడు ప్రతి ఒక్కరి విశ్వాసాన్ని పెంపొందిస్తాము.** ఒకరికొకరు, మన సమాజం కోసం మనం దేవుణ్ణి మాట వింటాము. మన గ్రామంలో దేవుని ఆత్మ ఏ విధంగా కదులుతాడో మనం చూస్తాము.

**పాఠం 9: విశ్వాసం కలిగి ఉండండి**

విశ్వాసం అంటే దేవునిలో పూర్తి నమ్మకం, విశ్వాసం. మనకు దేవునితో సంబంధం ఉన్నందున మనం విశ్వాసం కలిగి ఉండగలం, ఆయన స్వభావం మనకు తెలుసు, ఆయన మనలను నిరాశపరచలేదని మనకు తెలుసు. **ప్రజలు తమ విశ్వాసాన్ని కార్యరూపంలో ఉంచేలా లైఫ్ గ్రూపు సహాయం చేస్తుంది!**



*"**విలేజ్ జర్నీ** నుండి నాలో నిలిచిన చాలా ముఖ్యమైన విషయం, దేవుడు నన్ను బలమైన వృక్షంగా ఉండాలని, ఇతరులను బలమైన వృక్షాలుగా చేయమని కోరడం! నేను నూతనమైన దానిని ప్రారంభించగలనని లేదా అసాధారణమైన దానిని చేయగలనని నేను ఎప్పుడూ అనుకోలేదు, అయితే ఇది నాకు చేయగల విశ్వాసాన్ని ఇచ్చింది! ఇప్పుడు నేను ఇతరులు బలమైన వృక్షాలుగా ఉండేలా వారికి తర్ఫీదు ఇస్తున్నాను. ఇతర గ్రామాలలో నూతన సంగతులు ప్రారంభించాను, తద్వారా మనం ప్రభువైన యేసు ప్రేమ, సందేశాన్ని ప్రతిచోటా వ్యాప్తి చేయవచ్చు!" -**ముటాంబో***

**కార్యాచరణ: విలేజ్ జర్నీ నుండి మీరు మీ ప్రయాణంలో ఎలాంటి ఆలోచనలను మీతో పాటు తీసుకెళ్లబోతున్నారు**
మీ నోట్‌బుక్‌లో దిగువ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి 20 నిమిషాలు వెచ్చించండి. మీరు గుర్తుంచుకోవడంలో సహాయపడటానికి ఈ పుస్తకంలోని ప్రతి పాఠాన్ని మళ్లీ చూడండి.

- ఏ పాఠం నిజంగా ప్రత్యేకంగా నిలుస్తుంది? ఎందుకు?
- మీరు ఏ పాఠాన్ని చూసి చాలా ఆశ్చర్యపోయారు? ఎందుకు?
- మీ గ్రామంలో ఏ పాఠం సులభంగా అమలులోనికి వస్తుంది? ఎందుకు?
- మీ గ్రామంలో ఏ పాఠాన్ని అమలు చేయడం కష్టతరమైనది? ఎందుకు?
- మీ గ్రామంలో ఏ పాఠం ఎక్కువ మార్పు తెస్తుందని మీరు అనుకుంటున్నారు? ఎందుకు?
- ***విలేజ్ జర్నీ లో*** మీరు నేర్చుకున్న ముఖ్యమైన విషయాలు ఏవి మీరు మర్చిపోకూడదు**?** ఎందుకు?

**మీరు ఒక గుంపుతో అధ్యయనం చేస్తున్నట్లయితే**
ఈ కార్యకలాపంలోని ప్రశ్నలకు ప్రతి వ్యక్తి వారి సమాధానాలను వ్రాసి, ఆపై చిన్న గుంపులలో పంచుకొనేలా చెయ్యండి.

**బోధన: వదులుకోవద్దు!**
నూతన ప్రయాణం ప్రారంభంలో మనం ఉత్సాహం, నిరీక్షణ, విశ్వాసంతో నింపబడవచ్చు. నమ్మశక్యం కాని సందర్భాలు చాలా ఉన్నాయి - సంబంధాలను చక్కదిద్దడం, ప్రజలు ప్రభువైన యేసు వద్దకు రావడం, అనారోగ్యంతో ఉన్నవారు స్వస్థత పొందడం, బాధలో ఉన్నవారికి సహాయం చేయడం, సంఘముల మధ్య ఐక్యతను నిర్మించడం, గ్రామం ప్రేమగల సంఘంగా మారడం వంటివి ఉన్నాయి. దేవుడు మీ ద్వారా, మీ లైఫ్ గ్రూపు ద్వారా అద్భుతమైన పనులు చేయబోతున్నాడు!

ఏదేమైనప్పటికీ, ఒక ప్రయాణం వలె, ఇది ఎల్లప్పుడూ సులభం కాదు. ముందుకు సవాళ్లు ఉంటాయి. ఆ సమయాలలో మీరు కొనసాగడానికి ఓర్పు అవసరం.

దిగువ వచనంలో పౌలు థెస్సలొనీకలోని సంఘానికి వ్రాస్తున్నాడు. విశ్వాసం, ప్రేమ, నిరీక్షణతో ప్రేరేపించబడకుండా, ఎప్పటికీ వదులుకోవద్దని వారిని ప్రోత్సహిస్తున్నాడు.

> *విశ్వాసముతో కూడిన మీ పనిని, ప్రేమతో కూడిన మీ ప్రయాసమును, మన ప్రభువైన యేసుక్రీస్తు నందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియైన దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచున్నాము.*
>
> *1 థెస్సలొనీకయులు 1:3*

ప్రభువైన యేసుక్రీస్తులో మనకు నిరీక్షణ ఉంది కాబట్టి మనం ఓర్చుకోగలము. పట్టుదలతో ఉండగలము. ప్రతిదీ

మనపై మాత్రమే ఆధారపడదు. ఓర్పు అంటే ఎప్పటికీ వదులుకోకుండా ఉండడం, ఏమి జరిగినా కొనసాగించడం.

దేవుణ్ణి వెంబడించడం కష్టతరమైన సందర్భాలు ఉంటాయి. వదులుకోవాలనే కోరిక ఉంటుంది, అయితే దేవుడు మనలను కొనసాగించమని అడుగుతాడు, ఆయన మనలను విశ్వాసంలో బలపరుస్తాడు. మనం అద్భుతమైన విషయాలను చూస్తాము!

తట్టుకోవడంలో మాకు సహాయపడటానికి ఇక్కడ మూడు విషయాలు గుర్తుంచుకోవాలి:

**1. దేవుడు ప్రారంభించిన కార్యాన్ని పూర్తి చేస్తాడు**

> *[3-6] మొదటి దినమునుండి ఇది వరకు సువార్త విషయములో మీరు నాతో పాలివారై యుండుట చూచి, మీలో ఈ సత్క్రియ నారంభించిన వాడు ప్రభువైన యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను. గనుక మీ అందరి నిమిత్తము నేను చేయు ప్రతి ప్రార్థనలో ఎల్లప్పుడును సంతోషముతో ప్రార్థన చేయుచు, నేను మిమ్మును జ్ఞాపకము చేసికొనినప్పుడెల్లను నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.*

*ఫిలిప్పీయులు 1:3-6*

దేవుడు మీ జీవితంలో నూతనమైన దానిని ప్రారంభించాడు, **గ్రామ ప్రయాణం** అంతటా దేవుడు మిమ్మును చేయమని అడుగుతున్న నూతన సంగతులను గురించి మీతో మాట్లాడుతూ ఉంటాడు. తాను ప్రారంభించిన కార్యాన్ని పూర్తి చేస్తానని, అందులో మీరు భాగం అవుతారని వాగ్దానం చేస్తున్నాడు. దేవుడు మనలనూ, తన ప్రజలనూ ఎప్పటికీ విడిచిపెట్టడు!

**2. కలిసి సమావేశమవడం వదులుకోవద్దు**

> *[23] వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మనమొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. [24-25] కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరియెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచించుదము.*

*హెబ్రీయులకు 10:23-25*

ఈ పుస్తకంలో మనం నేర్చుకున్నట్లుగా, కలిసి కలుసుకోవడం, కలిసి ప్రార్థించడం చాలా ముఖ్యం. సంఘాన్ని మార్చే శక్తి ఉంది! ప్రభువైన యేసుక్రీస్తుపై మీకున్న నిరీక్షణను పట్టుకోండి, ఒకరినొకరు ప్రోత్సహించుకోండి, కలిసి కలుసుకోవడం ఎప్పటికీ వదులుకోవద్దు.

ఒక సామెత ఇలా ఉంది:*'నువ్వు వేగంగా వెళ్లాలంటే ఒంటరిగా వెళ్లు. మీరు చాలా దూరం వెళ్లాలనుకుంటే కలిసి వెళ్లండి.'*[13]

కష్ట సమయాలను తట్టుకోవడానికి, మన చుట్టూ ఉన్న వ్యక్తులు మనకు కావాలి, వారు దేవుని విశ్వసనీయతను జ్ఞాపకం చేస్తారు. ఏది ఏమైనా ముందుకు సాగాలని మనలను ప్రోత్సహిస్తారు.

**3. మంచి చేయడాన్ని వదులుకోవద్దు**

> *మనము మేలు చేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంటకోతుము.*
>
> *గలతీయులు 6:9*

మంచి పనులు చేసే వ్యత్యాసాన్ని మనం చూడనప్పుడు లేదా ప్రజలు మనలను విలువైనదిగా భావించనప్పుడు దానిని వదులుకోవడం సులభం. అయితే మనం కొనసాగితే పంట కోసుకుంటామని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. మీరు ఇతరుల పట్ల విశ్వాసం, ప్రేమతో ఏమి చేసినా, మీరు చూడలేకపోయినా, అది మార్పును కలిగిస్తుంది కాబట్టి దానిని ఎప్పుడూ చేయవద్దు! మీరు చేసేది దేవుడు చూస్తున్నాడు. దేవుని కోసం శ్రమించేవారికి ప్రతిఫలం ఉంటుంది, ఆర్థిక ప్రతిఫలం కాదు, దేవుని రాజ్యం రాబోయే ప్రతిఫలం.

చివరగా, పట్టుదలకు కీలకం ప్రభువైన యేసుపై దృష్టి కేంద్రీకరించడం. ప్రభువైన యేసు తన ముందు ఉంచిన ఆనందం కారణంగా సిలువకు వెళ్లడానికి కూడా అనేక పరీక్షలు, ఇబ్బందులు, వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. ప్రభువైన యేసు ద్వారా మనం కూడా జయించగలిగేలా అదంతా చేసి జయించినవానిపైనే మనం దృష్టి కేంద్రీకరిస్తాము.

ప్రభువైన యేసుక్రీస్తుపై మనకున్న నిరీక్షణ, ఈ జీవితంలో ఏది జరిగినా, ఆయన మనతోనే ఉంటాడు. మనం ఆయనతో శాశ్వతంగా ఉంటాము.

**ప్రశ్నలు**: **వదులుకోవద్దు!**

- ఇంతకు ముందు క్లిష్ట పరిస్థితుల్లో ఏది మిమ్ములను ప్రోత్సహించింది?
- మంచి ప్రోత్సహకులు ఎవరు అని మీకు తెలుసు? వారిని మంచి ప్రోత్సాహకునిగా చేసేది ఏమిటి?
- మీరు లైఫ్ గ్రూపుకి నాయకత్వం వహిస్తున్నప్పుడు మిమ్ములను ప్రోత్సహించమని అడగగలిగే మీ చుట్టూ ఉన్న వ్యక్తులు ఎవరు? (ఇది లైఫ్ గ్రూపులోని కొంతమంది వ్యక్తులు కావచ్చు)

**లైఫ్ గ్రూపు వృత్తాంతం**

జులై 2012 నుండి సియావోంగా గ్రామస్థులతో డిగ్నిటీ పని చేస్తోంది. కొన్ని లైఫ్ గ్రూపులు ప్రారంభమయ్యాయి

[13] తెలియనిది, తేదీ లేనిది, PassItOn 7 అక్టోబర్ 2020న యాక్సెస్ చేయబడింది. https://www.passiton.com/inspirational-quotes/7293-if-you-want-to-go-fast-go-alone-if-you-wantలో అందుబాటులో ఉంది.

అయితే అవి పెరగలేదు లేదా కొత్త లైఫ్ గ్రూపులను ప్రారంభించలేదు. జట్టు ఈ ప్రాంతంలో పట్టుదలతో ఉండాలి. దేవుడు వారికి సహాయం చేస్తాడని నమ్మాలి. వారు వదులుకోవాలనుకున్నప్పుడు, వారు కొనసాగించారు. జట్టు క్రమం తప్పకుండా సమాజాలను సందర్శించాలని, ఆ ప్రాంతంలో పరివర్తన తీసుకురావడానికి లైఫ్ గ్రూపులను నడిపించడానికి దేవుడు అక్కడ ఉంచిన వ్యక్తులను కనుగొనాలని నిర్ణయించుకుంది. దేవుని గొప్ప చెట్లు! ఆగస్ట్ 2018 నుండి కొత్త లైఫ్ గ్రూపులను ప్రారంభించడానికి స్వచ్ఛంద సేవకులు సిద్ధంగా ఉన్న వ్యక్తులను జట్టు కనుగొంది. అప్పటి నుండి కొత్త లైఫ్ గ్రూపులు ప్రారంభమయ్యాయి. జట్టులో ఒకరు ఇలా అన్నారు:
*"సియావోంగాలో మా పట్టుదల మేము ఎదుర్కొన్న ప్రతిఘటనను అధిగమించింది."*

**ప్రార్థించండి**

కష్ట సమయాల్లో ఎప్పటికీ వదులుకోకుండా పట్టుదల కోసం ప్రార్థించండి. మీ లైఫ్ గ్రూపు కలిసి సమావేశం కావడం, మేలు చేయడం ఎప్పటికీ విడిచిపెట్టకుండా ఉండేలా ప్రార్థించండి. ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ ఇతరులతో పంచుకోవడంలో మీకు సహాయపడే మీరు నేర్చుకున్న విషయాల కోసం దేవునికి వందనములు.

**ఈ వారం చేయడానికి**

ఒకే స్థలం, రోజు, సమయంలో లైఫ్ గ్రూప్‌గా కలుసుకోవడం కొనసాగించండి.

ఈ వారం, లైఫ్ గ్రూపు మీటింగ్‌కు ముందు లేదా తరువాత, కలిసి వేడుకలు జరుపుకోవడానికి కొంత సమయం కేటాయించండి. మీరు ***విలేజ్ జర్నీ*** పూర్తి చేశారని వివరించండి. ఇది జరుపుకోదగినది! మీరు కలిసి లైఫ్ గ్రూప్‌గా కూడా కలవడం ప్రారంభించారు. ఇది జరుపుకోదగినది! మీరు కలిసి ఉన్నప్పుడు దేవుడు మీకు బోధించిన అన్ని విషయాలను, ఆయన సమాధానమిచ్చిన ప్రార్థనలను జ్ఞాపకం ఉంచుకోవడానికి కొంత సమయం గడపండి.

కలిసి ఆయనను ప్రశంసించడానికి ఒక మార్గాన్ని కనుగొనండి. మీరు పాడవచ్చు లేదా ప్రార్థించవచ్చు, మీరు మీ వృత్తాంతంను ఇతరులతో పంచుకోవచ్చు, దేవునికి స్తుతిస్తూ తిరిగి ఇచ్చే మార్గంగా వేరొకరికి సహాయం చేయడానికి మీరు కొంత డబ్బు లేదా సమయాన్ని ఇవ్వవచ్చు.

మీ లైఫ్ గ్రూప్‌లో భాగమైన ప్రతి వ్యక్తి కోసం ప్రార్థించండి. వారికి నూతన జీవితాన్ని ప్రసాదించమని దేవుణ్ణి అడగండి, వారు ఇతరులకు ప్రభువైన యేసు ప్రేమనూ, సందేశాన్నీ వ్యాప్తి చేసే శక్తివంతమైన వృక్షాలుగా నిర్మించబడేలా ప్రార్థించండి. లైఫ్ గ్రూపు కలిసి నేర్చుకోడానికి, ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని, మీ గ్రామంలో మార్పు తీసుకురావడానికి కలిసి పనిచేయాలని ప్రార్థించండి.

**దానిని వ్రాయండి**

- మీరు మీ లైఫ్ గ్రూపుతో వేడుకలు జరుపుకోవడానికి, దేవునికి కృతజ్ఞతలు తెలియజేయడానికి సమయాన్ని వెచ్చించారా? మీరు ఏ విధంగా జరుపుకున్నారు?
- ఈ పుస్తకం విషయంలో దేవుడు చేసిన దానిని జ్ఞాపకం చేసుకోవడం ఏ విధంగా అనిపించింది?

- ఇది మీ లైఫ్ గ్రూపు భవిష్యత్తు కోసం మిమ్ములను ఉత్సాహ పరుస్తుందా?

**ఈ వారం, మీ పరిచయ వ్యక్తితో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయండి**

- మీరు విలేజ్ జర్నీ ని పూర్తి చేశారని, పాఠాలు మీకు నిజంగా ముఖ్యమైనవిగా ఉన్నాయని చెప్పండి.
- మీరు ప్రారంభించిన లైఫ్ గ్రూపు ఏ విధంగా పని చేస్తుందో వారికి చెప్పండి. మీరు ఏవైనా సవాళ్లను ఎదుర్కొంటున్నట్లయితే, మీరు వాటిని మీ పరిచయ వ్యక్తితో పంచుకోవచ్చు. వారు మిమ్ములను ప్రోత్సహించగలరు.
- డిగ్నిటీ లేదా లైఫ్ గ్రూపును ప్రారంభించడం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని సిద్ధం చేయండి.
- మీరు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలనుకుంటే, ఏరియా జర్నీ ని అధ్యయనం చేయాలనుకుంటే మీరు దీని గురించి మీ పరిచయ వ్యక్తితో మాట్లాడాలి. మీరు తదుపరి పుస్తకాన్ని ప్రారంభించే ముందు మీరు నేర్చుకున్న దంతా ఆలోచించి, లైఫ్ గ్రూపును నడిపించడం అలవాటు చేసుకోవడానికి కొంచెం సమయం కేటాయించడం మంచిది. అయితే, మీరు *ఏరియా జర్నీ* ని ఎప్పుడు ప్రారంభించాలో ప్రణాళిక చేసుకోవడం మంచిది. ఇది మీరు లక్ష్యపూరితంగా ఉండడానికి సహాయపడుతుంది.

**అదనపు కార్యకలాపాలు**

మీరు నేర్చుకున్న దాని గురించి ఆలోచించడానికి, ఆచరణలో పెట్టడానికీ, మీ అవగాహనను లోతుగా పెంచుకోవడానికీ ఇవి మీకు సహాయపడతాయి. మీరు అదనపు కార్యకలాపాలు అన్నిటినీ చేయనవసరం లేదు అయితే ప్రతి పాఠానికి ఒకటి లేదా రెండు చేయాలని మేము మిమ్ములను ప్రోత్సహిస్తున్నాము. చాలా సహాయకారిగా లేదా ఎక్కువ ఆనందించే వాటిని మీరు ఎంచుకోవచ్చు!

**ఎంపిక 1**:పాఠం 1, 2లను తిరిగి చూడండి. మీ గ్రామంలోని ప్రస్తుత పరిస్థితి గురించి ఆలోచించడంలో మీకు సహాయపడిన కార్యకలాపాలను తిరిగి చూడండి. మీరు ఇప్పటివరకు చూసిన మార్పులను వ్రాయండి.

- బాధలో ఉన్న ఎవరికైనా సహాయం చేశారా?
- ఎవరైనా క్రైస్తవులుగా మారారా?
- వివిధ సంఘములకు చెందిన వ్యక్తులు కలిసి పనిచేయడం ప్రారంభించారా?
- వ్యక్తులు ఒకరికొకరు సహాయం చేసుకోవడం ప్రారంభించారా? వారు దీనిని ఏ విధంగా చేస్తున్నారు?
- ప్రజలు తమ వరములను లైఫ్ గ్రూప్‌లో, గ్రామంలో ఉపయోగించడం ప్రారంభించారా?

మేము మీ వృత్తాంతాలను వినడానికీ, మీతో వేడుక జరుపుకోవడానికీ ఇష్టపడతాము, పైన ఉన్న ప్రశ్నలకు మీ సమాధానాల గురించి మీ సంప్రదింపు వ్యక్తికి తెలియజేయండి.

**ఎంపిక 2**: సవాలును ఎదుర్కొంటున్న వ్యక్తి, విడిచిపెట్టాలని తలస్తున్న వ్యక్తి గురించి ఒక చిన్న వృత్తాంతమును వ్రాయండి. మీ వృత్తాంతంలో, దేవుడు వారిని ఏ విధంగా ప్రోత్సహిస్తాడో వ్రాయండి, బహుశా మరొక వ్యక్తి ద్వారా, వారికి సహనం, కొనసాగించడంలో సహాయపడడం ద్వారా దేవుడు వారిని ప్రోత్సహిస్తాడు.

**ఎంపిక 3**: దేవుని ప్రేమనూ, సందేశాన్నీ వారి సంఘంలో పంచుకోవడానికి దేవుడు పిలుస్తున్న వ్యక్తులుగా మీరు భావించే వారికి ఈ పుస్తకాన్ని పంపండి. వారి ప్రయాణంలో వారి పరిచయ వ్యక్తిగా, స్నేహితుడిగా ఉండటానికి కట్టుబడి ఉండండి. దేవునితో అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించడంలో మీరు వారికి సహాయపడగలరు!

**అభినందనలు**!

మీరు ఇప్పుడు ***విలేజ్ జర్నీ*** పూర్తి చేసారు! మీరు చదివిన దాని ద్వారా మీరు ప్రేరణ పొందారని, సవాలు చేయబడ్డారని మేము ఆశిస్తున్నాము. మీ గ్రామంలో, గ్రామస్తుల జీవితాలలో పరివర్తన తీసుకురావడానికి దేవుడు మిమ్ములను ఉపయోగించాలని మేము ప్రార్థిస్తున్నాము.

మీరు ఈ పుస్తకాన్ని మరొక గ్రామంలో ఎవరికైనా పంపవచ్చు, తద్వారా వారు కూడా లైఫ్ గ్రూపుని ప్రారంభించవచ్చు.

మీ పరిచయ వ్యక్తితో సన్నిహితంగా ఉండండి. మీరు ఇప్పటివరకు ఏమి చేసారో వారికి తెలియజేయండి. మీకు సంప్రదింపు వ్యక్తి లేకుంటే, మీరు **hello@dignityonline.org.ukకి** ఇమెయిల్ చేయవచ్చు లేదా +**447340 573 937లో** WhatsAppలో మమ్మల్ని సంప్రదించవచ్చు.

ఇప్పటికి మీరు ఈ పుస్తకంలో నేర్చుకున్న ప్రతిదానిని ఆచరణలో పెట్టాలి. లైఫ్ గ్రూపుని నడుపుతూ ఉండాలి. తదుపరి పుస్తకానికి వెళ్ళడానికి ముందు, దేవుని పని గురించి కేవలం నేర్చుకోడానికి బదులు ఆచరణాత్మకంగా స్థాపించడానికి మిమ్ములను బలపరచాలని కోరుతున్నాము. మీ లైఫ్ గ్రూప్‌లో అలాంటి వ్యక్తులపై పెట్టుబడి పెట్టడానికి కొంత సమయం కేటాయించాల్సిన తరుణం ఇప్పుడు ఆసన్నమైంది, తద్వారా వారు బలమైన వృక్షాలుగా మారతారు. గ్రామంతో ప్రభువైన యేసు ప్రేమను పంచుకోవచ్చు!

మీరు ***విలేజ్ జర్నీ ని*** ఆస్వాదించినట్లయితే, మీ ప్రయాణాన్ని కొనసాగించాలనుకుంటే, మీరు తదుపరి పుస్తకం గురించి మీ సంప్రదింపు వ్యక్తిని అడగవచ్చు. ***ఏరియా జర్నీ*** వారి లైఫ్ గ్రూప్‌ల పని ఎదగడానికి, ఎక్కువకావడానికి, ఇతర లైఫ్ గ్రూపులను స్థాపించడానికి, లైఫ్ గ్రూపులు విస్తరించడంలో సహాయం చేయడానికి మిమ్ములను సన్నద్ధం చేస్తుంది.

# చిత్రాల జాబితా

| | |
|---|---|
| ముందు కవర్ | అన్‌స్ప్లాష్ లో కొంచా మాయో చేత ఫోటో |
| పాఠం 1 | అరటి చెట్టు - అన్‌స్ప్లాష్ లో జమెట్లీన్ రెస్కప్ చేత ఫోటో |
| పాఠం 1 | మర్రిచెట్టు - అన్‌స్ప్లాష్ లో బ్రాండన్ గ్రీన్ చేత ఫోటో |
| పాఠం 2 | అన్‌స్ప్లాష్ లో జోన్ టైసన్ చేత ఫోటో |
| టూల్‌కిట్:యేసుతో నడవండి | అన్‌స్ప్లాష్ లో హూచెన్ చేత ఫోటో |
| పాఠం 3 | అన్‌స్ప్లాష్ లో లోరెన్ జోసెఫ్ చేత ఫోటో |
| పాఠం 4 | అన్‌స్ప్లాష్ లో రోమన్ నూయెన్ చేత ఫోటో |
| టూల్‌కిట్: దేవుని ప్రజలను సన్నద్ధం చేయడం | అన్‌స్ప్లాష్ లో రతంజోట్ సింగ్ చేత ఫోటో |
| పాఠం 5 | అన్‌స్ప్లాష్ లో నిక్ ఫ్యూయింగ్ చేత ఫోటో |
| పాఠం 6 | అన్‌స్ప్లాష్ లో డెనిస్ ఆర్జిరియో చేత ఫోటో |
| టూల్‌కిట్: కాపరిగా ఉండండి | అన్‌స్ప్లాష్ లో నిక్ ఫ్యూయింగ్ చేత ఫోటో |
| పాఠం 7 | అన్‌స్ప్లాష్ లో ట్రెవర్ కోలే చేత ఫోటో |
| పాఠం 8 | అన్‌స్ప్లాష్ లో ట్రెవర్ కోలే చేత ఫోటో |
| టూల్‌కిట్: విభేదించడానికి నేర్చుకోవడం | అన్‌స్ప్లాష్ లో షేయిర్ హోలీ చేత ఫోటో |
| పాఠం 9 | అన్‌స్ప్లాష్ లో జోల్టన్ టసి చేత ఫోటో |
| పాఠం 10 | అన్‌స్ప్లాష్ లో మాక్సిం అగ్నెల్ చేత ఫోటో |
| వెనుక కవర్ | పిక్షాబయ్ నుండి ఫ్రీ-ఫోటోస్ చేత ఫోటో |

# - ప్రయాణం -

అపొస్తలులు ఆదిమ సంఘం చేత 'బయటికి పంపబడిన వారు'గా ఉన్నారు.. పౌలు, ఇతర అపొస్తలులు విశ్వాసంతో గొప్ప ప్రయాణాలు చేశారు. వారు ప్రభువైన యేసు గురించిన సందేశాన్ని మనుష్యులకు చెప్పడానికి మార్గాలను కనుగొన్నారు. అనేక సమాజాలు, గ్రామాలలో ప్రభువైన యేసు ప్రేమను, ఆయన శక్తిని చూపించడానికి సమయాన్ని వెచ్చించారు. ఆరంభం నుండి వారు ప్రభువైన యేసు సత్యాన్ని అనుసరించడానికి మనుష్యులను శిష్యులుగా చేసారు, ప్రభువైన యేసు సందేశాన్ని, ఆచరణాత్మక ప్రేమను తమ కోసం వ్యాప్తి చేశారు. ఇది అపొస్తలులపై ఆధారపడి ఉండదు, ఇది ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంటుంది.

మీరు ఇక్కడ ముఖ్యమైన అంశానికి వచ్చారు. డిగ్నిటీ ***జర్నీ***ని అభివృద్ధి చేసింది, ఇది ప్రభువైన యేసు ఆదిమ అనుచరుల అడుగుజాడలను అనుసరించడంలో మీకు సహాయపడే పాఠ్యక్రమం. మీ కోసం ఆ దశను ఏ విధంగా తీసుకోవాలో మీరు నేర్చుకోవాలని మేము కోరుకుంటున్నాము.

***జర్నీ***ని అధ్యయనం చేయడం మీ స్వంత గ్రామం లేదా సమాజంలో ప్రారంభించి దేవునితో పని చేయడం గురించి తెలుసుకోవడానికి మీకు అవకాశాన్ని ఇస్తుంది. మీరు పాఠశాలకు హాజరు కానవసరం లేదు. మీరు ఉన్నచోటే, మీ చుట్టూ ఉన్న స్నేహితులతో కూడా మీరు నేర్చుకోగలుగుతారు. ఈ పాఠ్యక్రమం అభివృద్ధి చెందుతున్నప్పుడు మీరు మీ చుట్టూ ఉన్న గ్రామాలకూ, సమాజాలకూ, ప్రభువైన యేసు సందేశాన్ని, దైనందిన ప్రేమను పంచుకుంటారు.

***జర్నీ*** అనేది నాలుగు పుస్తకాల శ్రేణి. ప్రతి పుస్తకంలో మీరు లైఫ్ గ్రూపులను స్థాపించడం ద్వారా లేదా అలా చేయడానికి ఇతరులకు సహాయం చేయడం ద్వారా ప్రభువైన యేసు ప్రేమ, సందేశాన్ని ఏ విధంగా పంచుకోవాలో నేర్చుకుంటారు. ఆచరణాత్మక కర్తవ్యాలు, పనిచేయడం ముఖ్యం. ఇది దేవుని పనిని గురించి కేవలం నేర్చుకోవడం కంటే ఆచరణాత్మకంగా స్థాపించడానికి మిమ్ములను అనుమతిస్తుంది. ఆచరణాత్మక పని పూర్తయిన తరువాత మీరు తదుపరి పుస్తకానికి వెళ్లవచ్చు.

***గ్రామప్రయాణం*** వ్యక్తులు తమ గ్రామంలోని ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, లైఫ్ గ్రూపు ప్రభువైన యేసు ప్రేమను ఏ విధంగా తీసుకురాగలదు, ఐక్యతను ఏ విధంగా నిర్మించగలదో అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది. ఈ పుస్తకం ముగిసే సమయానికి వ్యక్తులు లైఫ్ గ్రూపుని ప్రారంభిస్తారు.

hello@dignityonline.org.uk లేదా +447340 573 937లో మమ్మల్ని సంప్రదించండి.
మా శీర్షికలు, ధరల పూర్తి వివరాల కోసం మా వెబ్‌సైట్‌ను సందర్శించండి:
www.dignityonline.org.uk/publications

Telugu 2nd Edition

© డిగ్నిటీ. డిగ్నిటీ అనేది రిజిస్టర్డ్ చారిటి నెం. 1122656.
డిగ్నిటీ (వరల్డ్ వైడ్) బాధ్యత వహించిన లిమిటెడ్ కంపెనీ, ఇంగ్లాండు, వేల్స్ 6394480.

www.dignityonline.org.uk